# తెలుగులో వ్యాఖ్యాన సంప్రదాయం - ఉత్పత్తి, వికాసాలు

(తెలుగు పురాణ, ఇతిహాస, కావ్యప్రబంధ వ్యాఖ్యలు)


పరిశోధన

దంటు. హేమలత

పర్యవేక్షణ

ఆచార్య రవ్వా శ్రీహరి


హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయానికి

పిహెచ్.డి పట్టానికై

సమర్పించిన సిద్ధాంత వ్యాసం

జూన్ 1998

D. HEMALATHA
Research Scholar
Department of Telugu
University of Hyderabad
Central University P.O.
HYDERABAD - 500 046

***DATED. 22ND JUNE, 1999***

## CERTIFICATE

This is to certify that I, *DANTU HEMALATHA*, have carried out the Research embodied in the present thesis for the full period prescribed under Ph.D., Ordinances of the University. My topic of the Ph.D. programme is *'TELUGULO VYAKHYANA SAMPRADAYAM - UTPATTI, VIKASALU (TELUGU PURANA, ITIHASA, KAVYA PRABANDHA VYAKHYALU)'*.

---

I declare to the best of my knowledge that no part of this thesis was earlier submitted for the award of Research Degree of any University.

D. HEMALATHA

Ph.D. RegNo. 93HTPH01

Signature of the Supervisor

Head, Department of Telugu

Dr R. SRIHARI
Professor and Head
Department of Telugu
University of Hyderabad
Central University Post
HYDERABAD-500 134

Dean, School of Humanities
DEAN
SCHOOL OF HUMANITIES
University of Hyderabad
Hyderabad-500 134

# విషయసూచిక


| | పుట |
|---|---|
| కృతజ్ఞతలు | i - ii |
| ముందుమాట | iii - v |
| మొదటి అధ్యాయం | |
| 1:1. వ్యాఖ్యాన స్వరూపస్వభావాలు | 1 - 2 |
| 1:2. వ్యాఖ్యాన లక్షణాలు | 3 - 10 |
| 1:3. వ్యాఖ్యానం ఎవరికోసం ఎందుకోసం? | 11 - 16 |
| 1:4. వ్యాఖ్యానాలకు గల పేర్లు. | 17 - 24 |
| 1:5. వివిధ వ్యాఖ్యాన రూపాలు | 25 - 28 |
| 1:6. వ్యాఖ్యా-విమర్శల తత్త్వసంబంధాలు | 29 - 33 |
| 1:7. తెలుగు వ్యాఖ్యానాల్లో కనబడే సాధారణ అంశాలు | 34 - 38 |
| 1:8. వ్యాఖ్యాత లక్షణాలు | 39 - 42 |
| రెండో అధ్యాయం | |
| పురాణ వ్యాఖ్యలు | |
| 2:1. ఆంధ్ర మహాభాగవత వ్యాఖ్యలు | 43 - 70 |
| 2:2. విష్ణుపురాణ వ్యాఖ్య. | 71 - 72 |

## మూడో అధ్యాయం

### ఇతిహాస వ్యాఖ్యలు


3.1. ఆంధ్రమహాభారత వ్యాఖ్యలు 73-116

3:2. ఆంధ్ర వాల్మీకి రామాయణ వ్యాఖ్య 117-120


## నాల్గవ అధ్యాయం

### కావ్య ప్రబంధ వ్యాఖ్యలు


4:1. కుమారసంభవ వ్యాఖ్యలు 121-139

4:2. ఉత్తరహరివంశ వ్యాఖ్యలు 139-157

4:3. హరవిలాస వ్యాఖ్య 158-159

4:4. కాశీఖండ వ్యాఖ్య 159-164

4:5 శివరాత్రి మాహాత్మ్య వ్యాఖ్య 164-168

4:6. శృంగార నైషధ వ్యాఖ్య 168-174

4:7. హరిశ్చంద్రోపాఖ్యాన వ్యాఖ్య 174-177

4:8. శకుంతలాపరిణయ వ్యాఖ్య 177-179

4:9. ఆముక్తమాల్యద వ్యాఖ్యలు 179-205

4:10. మనుచరిత్ర వ్యాఖ్యలు 206-225

4:11. పారిజాతాపహరణ వ్యాఖ్యలు 226-237

4:12. శ్రీకాళహస్తి మాహాత్మ్య వ్యాఖ్యలు 237-246

4. 13. కళాపూర్ణోదయవ్యాఖ్యలు 247 254

4: 14. ప్రభావతీప్రద్యుమ్నవ్యాఖ్యలు 255-268

4: 15. వసుచరిత్ర వ్యాఖ్యలు 268-288

4: 16. పాండురంగ మాహాత్మ్య వ్యాఖ్యలు 288-297

4: 17. నిరంకుశో పాఖ్యాన వ్యాఖ్య 297-301

4: 18. సారంగచరిత్ర వ్యాఖ్యలు 302-314

4: 19. విజయవిలాస వ్యాఖ్యలు. 314-327

4: 20. చంద్రికాపరిణయవ్యాఖ్య 328-332

4: 21. భద్రాపరిణయవ్యాఖ్య 332-334

4: 22. ప్రద్యుమ్న చరిత్రవ్యాఖ్య 335-338

4: 23. దాశరథీ చరిత్ర వ్యాఖ్య 388-340

4: 24. కుమారాభ్యుదయ వ్యాఖ్య 340-343

## ఐదో అధ్యాయం

ద్వ్యర్థి త్ర్యర్థి కావ్యప్రబంధవ్యాఖ్యలు

5: 1. రాఘవపాండవీయ వ్యాఖ్యలు 346-365

5: 2. హరిశ్చంద్ర నలో పాఖ్యాన వ్యాఖ్య 366-369

5: 3. లంకావిజయ వ్యాఖ్య 370-372

5: 4. యాదవ రాఘవపాండవీయ వ్యాఖ్య 373-375

5.5 సారంగధరీయవ్యాఖ్య 376-378

ఆరో అధ్యాయం

గర్భకవిత్వకావ్యవ్యాఖ్య

6.1. నిర్వచన భారతగర్భ రామాయణ వ్యాఖ్య 379-382

ఉపసంహారము 383-384

అనుబంధము

1. పరిశోధనకు ఉపయోగించిన వ్యాఖ్యాగ్రంథ సూచి 385-400

2. పరిశోధనలో ఉపయోగించిన ఇతర గ్రంథసూచి 401-403

# కృతజ్ఞతలు

అత్యంత శ్రద్ధాసక్తులతో చదివిస్తున్న అమ్మా నాన్నలకు,

చదువుకునే అవకాశాన్ని కలిగించి నిరంతరం నా అభివృద్ధికి తోడ్పడుతున్న గురువర్యులు డా. మైలవరపు శ్రీనివాసరావు గారికి,

వ్యాకరణంపట్ల, ప్రాచీనాంధ్రసాహిత్యంపట్ల నాకున్న ఆసక్తిని గుర్తించి ప్రోత్సహిస్తూ, తమ పూర్తి సహాయ సహకారాలను అందిస్తున్న గురువర్యులు, నా పరిశోధన పర్యవేక్షకులు అయిన ఆచార్య రవ్వా శ్రీహరి గారికి,

ప్రత్యేక ఆదరాభిమానాలతో ఆప్యాయంగా పలకరించే శ్రేయోభిలాషులు, గురువర్యులు అయిన ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం గారికి, ఆచార్య కె.కె. రంగనాథాచార్యుల గారికి, ఆచార్య సి. ఆనందారామం గారికి, డా. ముదిగొండ వీరభద్రయ్య గారికి, డా. పరిమి రామనరసింహం గారికి, డా. ఎన్. ఎస్. రాజు గారికి, డా. శరజ్జ్యోత్స్నారాణి గారికి.

నాకున్న కొద్ది పరిజ్ఞానాన్ని గుర్తించి

'ఆంధ్రభాషాభూషణ' బిరుదాన్ని, బంగారుపతకాన్ని
బహూకరించి ప్రోత్సహిస్తున్న 'విద్యాసంవర్ధనీ పరిషత్తు'
కార్యదర్శి శ్రీ చన్నాప్రగడ తిరుపతిరావు గారికి,

జీవిత గమ్యాన్ని నిర్దేశిస్తూ తమ ఆశీస్సులతో
తరింపచేస్తున్న గురువర్యులు, పుష్పగిరి పీఠాధిపతులు
శ్రీశ్రీశ్రీ అభినవోద్దండ విద్యానృసింహభారతి స్వామివారికి,

పరిశోధన సమయంలో సహకరించిన
తెలుగుశాఖ కార్యాలయసిబ్బందికి, మానవీయశాస్త్ర అధ్యయన
కేంద్ర కార్యాలయసిబ్బందికి, పరిశోధనకు అవకాశమిచ్చి
సహకరించిన విశ్వవిద్యాలయ అధికారులకు,

వివిధగ్రంథాలయాల అధికారులకు,
సిబ్బందికి, వ్రాతప్రతి తయారుచేయడంలో సహకరించిన
మిత్రులు సుమతి, మురళి, రామచంద్రరావు, మాలతి,
ఝాన్సీలకు

నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనలు.

# ముందుమాట

తెలుగులోని వ్యాఖ్యాన సంప్రదాయం సంస్కృత వ్యాఖ్యాన సంప్రదాయం నుండి ఉద్భవించింది. ప్రారంభదశలో సంస్కృత గ్రంథాలకు తెలుగు వ్యాఖ్యానాలు వ్రాయబడ్డాయి. ఆ తర్వాత తెలుగు వాఙ్మయానికి తెలుగులో వ్యాఖ్యలు వెలిశాయి. సంస్కృతంలోని వేద, ఆయుర్వేద, జ్యోతిశ్శాస్త్రాదులకు, ఛందోలంకార వ్యాకరణాది గ్రంథాలకు, కావ్యనాటకాది సాహిత్య ప్రక్రియలకు తెలుగులో వ్యాఖ్యలున్నాయి.

ఇదే విధంగా తెలుగులోని పురాణ, ఇతిహాస కావ్యప్రబంధ, శతకాది ప్రక్రియలకు, వ్యాకరణ, అలంకారశాస్త్రాదులకు తెలుగు వ్యాఖ్యలు వ్రాయబడ్డాయి. వీటన్నింటినీ ఈ పరిశోధన పరిధిలోకి గ్రహించలేదు. ఈ వ్యాఖ్యల్లో కేవలం సాహిత్య ప్రక్రియల్లో ప్రాధాన్యం పొందిన పురాణేతిహాస కావ్య ప్రబంధ వ్యాఖ్యలనే పరిశీలించడం జరిగింది. తెలుగు సాహిత్యంపై కల విమర్శపూర్వక వ్యాఖ్యలనీ, శతక వ్యాఖ్యలనీ, ఆధునిక కావ్య వ్యాఖ్యలనీ, విద్యాలయాల్లో పాఠ్యభాగాలుగా ఉండి వివిధ ప్రచురణకర్తలు ముద్రించిన వ్యాఖ్యలనీ ఈ పరిశోధన పరిధిలోకి గ్రహించలేదు.

సంస్కృత వ్యాఖ్యాన సంప్రదాయంపైన ను,

తెలుగులో ప్రామాణిక వ్యాఖ్యాతయుగా పేరు పొందిన వేదం వేంకటరాయ శాస్త్రి గారి వ్యాఖ్యలపైన, తాపీధర్మారావుగారి హృదయోల్లాసవ్యాఖ్య పైన కొన్ని వ్యాసాలు, కొద్దిపాటి చర్చలు వెలువడ్డాయి. అంతేగాని తెలుగువ్యాఖ్యాన సంప్రదాయం అంతటి పైన జరుగవలసిన కృషి జరుగలేదు. ఈ కారణంచేత తెలుగులో ప్రాధాన్యంపొందిన ప్రాచీన సాహిత్య ప్రక్రియలైన పురాణ, ఇతిహాస, కావ్యప్రబంధ వ్యాఖ్యలపై పరిశోధన చేయ పూనుకోవడ మైంది.

ఈ పరిశోధన వ్యాసాన్ని ఆరు అధ్యాయాలుగా విభజించడమైంది.

మొదటి అధ్యాయంలో వ్యాఖ్యాన స్వరూప స్వభావాలు, వ్యాఖ్యాన, వ్యాఖ్యాతల లక్షణాలు, వ్యాఖ్యాన ప్రయోజనాలు, వ్యాఖ్య - విమర్శల తత్త్వసంబంధాలు, తెలుగు వ్యాఖ్యల్లో కనబడే సాధారణ అంశాలు మొదలైనవి వివరించడం జరిగింది.

రెండవ అధ్యాయంలో పురాణ వ్యాఖ్యలు, మూడవ అధ్యాయంలో ఇతిహాస వ్యాఖ్యలు, నాల్గవ అధ్యాయంలో కావ్యప్రబంధ వ్యాఖ్యలు, ఐదవ అధ్యాయంలో

ద్వ్యర్థి, త్ర్యర్థి కావ్యప్రబంధ వ్యాఖ్యలు ; ఆరవ అధ్యాయంలో గర్భకవిత్వ కావ్య వ్యాఖ్య పరిశీలించడమైంది.

ఈ వ్యాఖ్యల పరిశీలన ద్వారా తెలుగులోని వ్యాఖ్యాన సంప్రదాయపు ఉత్పత్తి, వికాసాలు విశ్లేషిస్తూ నిరూపించడమే ఈ పరిశోధనవ్యాస లక్ష్యం.

# మొదటి అధ్యాయం

# వ్యాఖ్యాన స్వరూపస్వభావాలు

## 1.1. వ్యాఖ్యానం - స్వరూప స్వభావాలు;

వ్యాఖ్యానం అంటే వివరించి చెప్పడం. 'వ్యాఖ్యాయతే అనేన ఇతి వ్యాఖ్యానమ్' అన్న వ్యుత్పత్తిని బట్టి ఏది మరోదాన్ని వివరించి చెప్తుందో అది వ్యాఖ్యానం. వ్యాఖ్యానం అనేది భాష పుట్టినప్పటి నుండే ఉండేదని చెప్పవచ్చు. కాని గురువు, శిష్యులు, అధ్యాయనం అనే భావాలతోపాటే ఈ వ్యాఖ్యాన సంప్రదాయం అన్నది ప్రారంభమైందనవచ్చు. సంస్కృత వాఙ్మయంలో వ్యాఖ్యాన సంప్రదాయం అతిప్రాచీనమైంది. వేదశాస్త్రాలకు అతి ప్రాచీనకాలం నుండి, కావ్యవ్యాకరణ నాటకాదులకు ప్రాచీనకాలంనుండి వ్యాఖ్యాగ్రంథాలు వెలసాయి. పతంజలి, మల్లినాథసూరి, అభినవగుప్తుడు, ఆనందవర్ధనుడు ... మొదలైన ఎందరో సంస్కృత వాఙ్మయ ప్రక్రియా వ్యాఖ్యాతలుగా ప్రఖ్యాతి గాంచి తెలుగు వ్యాఖ్యాన సంప్రదాయానికి మార్గదర్శకులైనారు. తెలుగు వ్యాఖ్యాతలందరూ

సంస్కృత వ్యాఖ్యాతలు చెప్పిన వ్యాఖ్యాన నియమ నిబంధలను పాటించినవారే. తెలుగు వాఙ్మయ ప్రక్రియలన్నీ సంస్కృతవాఙ్మయపు అడుగుజాడల్లో నడచి, వృద్ధిచెంది స్వతంత్ర ప్రతిపత్తిగల ప్రక్రియలుగా రూపు దాల్చి,

చరిత్రనీ, స్థిరత్వాన్నీ సంతరించుకున్నాయి తెలుగు
నసంప్రదాయానికి కూడా జనని సంస్కృతమే.

## 1.2. వ్యాఖ్యాన లక్షణాలు:

ఎందరో లక్షణకర్తలు, వ్యాఖ్యాతలు, విమర్శకులూ వ్యాఖ్యాన లక్షణాలను, వ్యాఖ్యానాలుండవలసిన విధానాలను పేర్కొన్నారు. వ్యాఖ్యాన లక్షణాలను తెలిపే క్రింది శ్లోకం చాల ప్రసిద్ధి చెందింది.

"1 పదచ్ఛేదః 2 పదార్థోక్తిః 3 విగ్రహో 4 వాక్యయోజనా,
5 ఆక్షేపస్య సమాధానం, వ్యాఖ్యానం పఞ్చలక్షణమ్॥"

ఈ శ్లోకం తెలియజేస్తున్న వ్యాఖ్యాన లక్షణాలు ఇవి:

1. పదచ్ఛేదము:- పదవిభాగం చేయడం వ్యాఖ్యాన మొదటి లక్షణం. శ్లేష, ద్వ్యర్థి, ప్రౌఢకావ్యాలకు ఇది చాల అవసరం.

2. పదార్థోక్తి:- పదాలకు అర్థాలు చెప్పడం. అంటే ప్రతిపదార్థ తెలియజేయటం వ్యాఖ్యానం రెండో లక్షణం. దీనికే టిప్పణి (టీక)గా చెప్పవచ్చు.

3. విగ్రహవాక్యాలు చెప్పడం:- సమాసగత పదాలకు విగ్రహవాక్యాలు వివరించడం మూడో లక్షణం. ఆముక్తమాల్యద, మనుచరిత్ర, శృంగారనైషధం, వసుచరిత్ర వంటి ప్రబంధాల్లో సంస్కృత పద భూయిష్ఠ సమాసాలు ఎక్కువగా ఉంటాయి. అటువంటివి సామాన్య పాఠకుడికి అర్థం కావడం కష్టమౌతుంది. అందువల్ల విగ్రహవాక్యాలను వివరించడం వలన కావ్యార్థాన్ని పాఠకుడు గ్రహించగలుగుతాడు.

4 వాక్యయోజనము: వాక్యసంబంధాన్ని తెల్పడం అన్వయానికి ఇబ్బందిగా ఉన్నచోట్ల వాక్యబంధాన్ని పేర్కొనడం నాల్గవ లక్షణం. ఈ కారణం చేతనే మల్లినాథసూరి వంటి ప్రామాణిక వ్యాఖ్యాతలు తమ వ్యాఖ్యని దండాన్వయక్రమంలో వెలయించారు.

5 ఆక్షేపాలకు సమాధానం చెప్పడం :- పద, వస్తు, రస, ధ్వని మొదలైన విషయాలలో ఏటువంటి ఆక్షేపాలకైనా ప్రామాణికంగా సమాధానం చెప్పడం ఐదో లక్షణం. మొదట చెప్పిన నాలుగు లక్షణాలు సమగ్రంగా, నిర్దుష్టంగా ఉంటేనే ఈ ఐదవ లక్షణం సాధించడంలో వ్యాఖ్యాత సఫలుడౌతాడు. ఈ అంశం దగ్గరే వ్యాఖ్యాత, విమర్శకుడు సామ్యాభావాన్ని కల్గిఉండేది. అందువల్లే వ్యాఖ్యానంలో విమర్శ, విమర్శలో వ్యాఖ్యానం ఇమిడి ఉంది. ఒకే కావ్యానికి అనేక వ్యాఖ్యలు రావడానికి కూడా ఈ లక్షణమే కారణమవడంలో అతిశయోక్తి లేదు.

పై శ్లోకం చెప్తున్న ఈ ఐదు లక్షణాలతోపాటు వివిధ వ్యాఖ్యాతలు, విమర్శకులు తెల్పిన వ్యాఖ్యాన లక్షణాలు ఇవి:-

న్యాయకోశం : ' అప్రతీత పదార్థాది నివారణ ప్రయోజకం

తత్సమానార్థక పదాన్తరేణ విస్తరేణ
తదర్థకథనం వ్యాఖ్యానమ్ '[1]

పాఠకుడికి అర్థం కాకపోవడాన్ని ఆలగించి, మూలంలోని పదాలకు సమానార్థాలు చూపి, మూలార్థాన్ని విస్తృతంగా వివరించడం వ్యాఖ్యానం.

అర్థశాస్త్రం:- 'అతిశయ వర్ణనా వ్యాఖ్యానమ్'[2]
పద్యాంలో పైకి కనబడని భావాన్ని వైశిష్ట్యాన్ని వర్ణించడం.

మహాభాష్యం:- 'న కేవలం చర్చాపదాని వ్యాఖ్యానమ్, వృద్ధిః ఆత్ ఐచ్ ఇతి కిం తర్హి? ఉదాహరణమ్, ప్రత్యుదాహరణమ్, వాక్యాధ్యాహారః ఇత్యేతత్సముదితం వ్యాఖ్యానం భవతి'[3]

కేవలం పదచ్ఛేదం చేస్తే చాలదు. ఉదాహరణ, ప్రత్యుదాహరణ, అధ్యాహారాలు --- మొదలైనవి చేస్తేనే వ్యాఖ్యానం.

ఉమాకాంత విద్యాశేఖరులు :-

'కావ్య వస్తువును పరిశీలించి ఔచిత్యానౌచిత్యములు స్పష్ట పరుప వచ్చును. అంగాంగిరసములు సందర్భములను తేట పరచ వచ్చును. ఇవన్నీ వ్యాఖ్యానమగును. కానీ, తెలుగు

---

1. న్యాయకోశం. పు 822
2. అర్థశాస్త్రం. (10-150)
3. పస్పశాహ్నికం.

మాటలకు తెలుగర్థములు వ్రాయుట ఈ కాలమున సహితము వ్యాఖ్యానము కానేరదు...'[1] అని అన్నారు. ఇదే అభిప్రాయాన్ని వీరభద్రయ్యగారు 'ప్రాచీన టీకా వ్యాఖ్యానాలకన్నా అధునాతన వ్యాఖ్యానాలే పాఠకులకు, రచనకు ఎంతో అవసరం... నవీన వ్యాఖ్యానంలో ఏ పద్యం కింద ఆ పద్యానికి అర్థం, వ్యాఖ్యానాలుండవు. కాని వాటి జ్ఞానం ఉన్నప్పుడే ఈ టీకా వ్యాఖ్యానాలలోని సౌరస్యం తెలుస్తుంది.'[2] అని అన్నారు.

ఆధునిక విమర్శకులు కొందరు తెలుగుపదాలకు తెలుగర్థాలు ఇవ్వడాన్ని నిరసించినా ప్రాచీన కావ్యాలను, వ్యాకరణాది గ్రంథాలను అర్థం చేసుకోవాలంటే శబ్దార్థ జ్ఞానం నేటి పాఠకునికి అందించాల్సిన అవసరం ఎంతో ఉంది. ఇదే అభిప్రాయాన్ని వీరభద్రయ్యగారు వ్యక్తపరిచారు. అప్పుడే ఔచిత్యానౌచిత్యాలు, అంగాంగి రసాలు స్పష్టమౌతాయి.

ఇలా యంటే: 'మనం ఎత్తి చూపకపోతే దొరకక పోయేది అనిపించే వాస్తవాలను పాఠకునికి అందించడం మాత్రమే వ్యాఖ్యానం. ఇట్లాంటి వ్యాఖ్యానం శ్రేయమైంది.'[3] అని అన్నారు.

---

1. ఏటుకూరి ప్రసాద్. తాపీ ధర్మారావు జీవితం - రచనలు. పుట:
2. ముదిగొండ వీరభద్రయ్య. విమర్శ మాలిక లక్షణాలు: పు. 105.
3. ముదిగొండ వీరభద్రయ్య. విమర్శ మాలిక లక్షణాలు: పు. 108.

అంటే కావ్యగత సౌందర్యాన్ని, విశేషాంశాలను తెరచి చూపడం వ్యాఖ్యాన లక్షణం.

ఈ సందర్భంలో పుల్లెల శ్రీరామచంద్రుడుగారు సంస్కృత కావ్యనాటకాది వ్యాఖ్యానాల ప్రధానలక్షణాలు పన్నెండింటిని ఈ విధంగా పేర్కొన్నారు![1]

1. శ్లోకంలో ఉన్న క్లిష్టపదాలన్నింటికి పర్యాయపదాలు చూపి అర్థాలు చెప్పడం.
2. చెప్పిన అర్థాన్ని సమర్థిస్తూ నిఘంటువులనుంచి ఉద్ధరణలు ఇవ్వాడం.
3. సూత్రోదాహరణ పూర్వకంగా వ్యాకరణ విషయాలను విశదీకరించడం.
4. అలంకారాలను చూపించి వాటికి ప్రాచీనాలంకారికులు ఇచ్చిన లక్షణాలు చూపడం.
5. వ్యంగ్యార్థాలను విశదీకరించడం
6. ఆ కావ్యంలోని ప్రధాన రసాదులను నాయకోపనాయకాదులను సూచించడం.
7. ఆ కవి రచన వైదర్భీ, గౌడీ - పాంచాలీ రీతులలో ఏ రీతిలో నడిచిందో సూచించడం.

---

1. పుల్లెల శ్రీరామచంద్రుడు - సంస్కృత వ్యాఖ్యాన విమర్శ సంప్రదాయం. పు. 23, 24

8 ద్రాక్షా నారికేల పాకాదులలో ఏ పాకం ఆ కావ్యంలో కనబడు తుందో సూచించడం.

9. నాటకంలో సంధ్యాదులువిస్పష్టం చేయడం

10. గుణాలను (శ్లేష - ప్రసాదాదులను) ప్రదర్శించడం

11. దోషాలు ఏవైనా ఉంటే చూపి పరిహరించడానికి వీలు ఉంటే పరిహరించడం.

12. రాజనీతి - ధర్మశాస్త్ర - సంగీత - కామశాస్త్ర - వివిధ శిల్పాదుల నిర్దేశాలు కావ్యాలలో ఉంటే వాటికి ప్రాచీన గ్రంథాలనుంచి ప్రమాణాలు చూపడం.

తెలుగు వ్యాఖ్యాతలు ఈ పన్నెండు నియమాలను తెలుగు వ్యాఖ్యానాలలో కనబరుస్తూ, వీటితో పాటుగా విమర్శ లక్షణాలను కూడా కలుపుకొని తెలుగు వ్యాఖ్యాన సంప్రదాయాన్ని విస్తృత పరచారు.

తెలుగు విశ్వ విద్యాలయం వారు 'వ్యాఖ్యాస్రవంతి' లో ప్రాచీన కావ్యాలకు వ్యాఖ్యానాలు సిద్ధం చేయించి ప్రకటించే ఒక ప్రణాళికా పథకం చేపట్టింది. ఈ పథకాన్ని అనుసరించి విశ్వ విద్యాలయం వారు వ్రాయించే వ్యాఖ్యానాలు ఎలా ఉండాలో వ్యాఖ్యాతలు అనుసరించదగిన సామాన్య నియమాలు ఏడింటి ని ప్రకటించి. ఈ నియమాలను చూస్తే వ్యాఖ్యానాలకు

ఉండవలసిన సామాన్య లక్షణాలు తెలియగలవు. అవి:[1]

1. అర్థతాత్పర్యాలు ప్రతి పద్యానికీ, వచన భాగానికీ కూడా ఇవ్వాలి.
2. విశిష్ట పదాలకు తప్పనిసరిగా అర్థాలివ్వాలి. కాని, అవి, అంత, ఇవ్విధంబున వంటి తేలిక మాటలకు పర్యాయ పదాల రూపాలు, అర్థాలు ఇవ్వవవసరం లేదు.
3. వ్యాఖ్యానం పాండిత్య స్ఫోరకంగా కాక, విషయ వివరణ చేసేట్లుగా ఉండాలి. 'ఇత్యామర:' వంటి సమర్థనలు అవసరం లేదు.
4. వ్యాఖ్యానంలో సాహిత్య సౌందర్యానికే అధిక ప్రాధాన్యం ఉండాలి. పాత్రచిత్రణ, విశేషాలు, భాషా వివరణ, వ్యాకరణ చర్చ, అలంకార, రస, చర్చలు అవసరమైతే చిన్న చిన్న అనుబంధాలుగా కూర్చవచ్చు. అలంకార విశేషాంశాల వివరణలు స్వల్పంగా వ్యాఖ్యానాల్లో ఉండవచ్చు.
5. పద ప్రయోగ వైచిత్ర్యం, పద్యరచనా శిల్పం, విశేషార్థసూచనలు, ధ్వని విశేషాలు - కావ్య సౌందర్యాన్ని వివరించే అంశాలు వ్యాఖ్యానంలోనే ఉండాలి.
6. వ్యాఖ్యానం సాధ్యమైనంతవరకు చిన్నచిన్న వాక్యాల్లో తేలిక మాటల్లో ఉండాలి.

---

1. తెలుగు విశ్వవిద్యాలయం. 'వ్యాఖ్యాతలు అనుసరించవలసిన సామాన్య నియమాలు.'

7. వ్యాఖ్యాన లక్ష్యం ప్రధానంగా ప్రాచీన కావ్యాల రచనా సౌందర్యంపై ఈ నాటి సాహిత్య విద్యార్థులకు అభిరుచి కలిగించేట్లు ఉండాలి.

పై పేర్కొన్న ఏడు లక్షణాలు ఉండే విధంగా పండితులచే వ్యాఖ్యలు వ్రాయించి తెలుగు విశ్వవిద్యాలయం వారు ముద్రిస్తున్నారు. ఈ కారణంగా వ్యాఖ్యాతలు, ప్రాచీన కావ్యాలకుగల ప్రాచీన వ్యాఖ్యలను క్రోడీకరిస్తూ, ఆధునిక వ్యాఖ్యాన విధానాలను జతపరుస్తూ సమగ్రవ్యాఖ్యలు వ్రాస్తున్నారు.

## 1.3. వ్యాఖ్యానం ఎవరి కోసం? ఎందుకోసం?

ఒక గ్రంథానికి వ్యాఖ్యానం ఎందుకు వ్రాయాలి? ఎవరి కోసం వ్రాయాలి? అనే ప్రశ్నల సమాధానమే వ్యాఖ్యాన ప్రయోజనాలను తెలియ చెప్తుంది. అనేకులు తెలుగు కావ్య వ్యాఖ్యాతలు తమ వ్యాఖ్య విద్యార్థుల నిమిత్తమే అని పేర్కొన్నారు. చాలా మంది వ్యాఖ్యాతలు, ప్రచురణకర్తలు తమ వ్యాఖ్య ద్వారా పాఠకులనుండి ఆశించిన ప్రయోజనాలను క్రింది విధంగా పేర్కొన్నారు.

వసుచరిత్ర పీఠికలో శేషాద్రి రమణ కవులు ఈ విధంగా అన్నారు. "ఈ ఉత్తమగ్రంథము వ్యాఖ్యాన సహాయము లేకున్నచో, గవి భావములన్నియు నవగత మగుట కష్టము..." ప్రౌఢ కావ్యాలకు వ్యాఖ్య అవసరమని వీరి అభిప్రాయం. అందుకేనేమో తెలుగు వ్యాఖ్యాన సంప్రదాయం మూడు ప్రౌఢ కావ్య వ్యాఖ్యలతో ప్రారంభమైంది.

వసుచరిత్ర చతుర్థ పీఠికలో నిడదవోలు వేంకటరావు - "వసుచరిత్ర కఠినము కాకపోయినను శ్రుతి మనోహరముగ నున్నను, శ్లేష కావ్యము గావునను సంగీత శాస్త్ర సంప్రదాయ సమ్మిళితము గావునను దాని వ్యాఖ్య అవసరమయ్యెను" అన్నారు. అంటే ఈ కావ్యాంలోని

శ్లేషార్థాలు, సంగీతశాస్త్ర విషయాలు పాఠకులందరికీ అర్థం కావు కనుక వాటిని వివరించడమే ఈ వ్యాఖ్యకు ప్రయోజనమన్న మాట.

బృందావనం రామానుజాచార్యులు; గుమ్మా శంకరరావు గారలు నేటి విద్యావిధానాన్ని దృష్టిలో ఉంచుకొని వ్యాఖ్యాన ప్రయోజనాన్ని ఈ విధంగా పేర్కొన్నారు. "గురుముఖతః అందరూ కావ్యాలు నేర్చుకోవడం సాధ్యం కాదు. అప్పుడు ఈ వ్యాఖ్యానం గురురూపమై అందరికీ అందుబాటులో ఉంటుంది. బహుళ వ్యాప్తికి కూడా మంచి వ్యాఖ్యానాలు అవసరమే."[1] పాఠకుడికి వ్యాఖ్యానాల గురుస్థానాన్ని పొంది ఉన్నాయంటే వ్యాఖ్యానాల మహత్త్వం తెలుసుకోవచ్చు.

నన్నయ భారతంలోని ఉదంకుని ఉపాఖ్యానానికి వ్యాఖ్య వ్రాస్తూ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి ఈ విధంగా పేర్కొన్నారు. "--- నీరస భాగాన్ని తీసుకొని భట్టారకులు సరసకథాకావ్యంగా దిద్దితీర్చిన తీరు చూడదగ్గది.... ఈ వ్యాఖ్య సామాన్య సాహిత్యాభిమానులకోసం

---

1. బృందావనం రామానుజాచార్యులు; గుమ్మా శంకరరావు. మల్లినాథసూరి జీవితము రచనలు. పుట 52.

ఉద్దేశించినది నన్నయ కవితమీద ఆప్యాయత ఉండి, ఆయన రచనామాధుర్యాన్ని కొంత వరకైనా ఆస్వాదించ దలచిన వారికి ..."[1] అన్నారు. నన్నయ కవితా మాధుర్యాన్ని ఆస్వాదించ కోరే జిజ్ఞాసువులకు తమ వ్యాఖ్య మార్గదర్శకం కాగలదని వీరి ఆశయం.

నలోపాఖ్యానానికి వ్యాఖ్య వ్రాసిన ధూళిపాళ్ళ శ్రీరామమూర్తిగారు ఈ విధంగా అన్నారు. "... సరళమైన గ్రాంథిక భాషనుపయోగించి ఆని... వ్యాకరణ చర్చలు, నలంకార చర్చలు మొదలైనవి సామాన్య పాఠకులకు అందుబాటులో నుండవను తలంపున వదలి ఆని....."[2] సామాన్య పాఠకునికి తమ వ్యాఖ్య ద్వారా కావ్యం అర్థమైతే చాలని శ్రీరామమూర్తిగారు భావించారు.

ఆముక్తమాల్యదకు అమూల్యమైన ప్రామాణికమైన వ్యాఖ్యనందించిన వేదం వేంకటరాయశాస్త్రిగారు ఈ విధంగా తమ వ్యాఖ్యాన ప్రయోజనాన్ని ప్రకటించారు. "... ఏ మత తత్త్వమును వెలకొల్పుటకై మహాభినివేశముతో ఈ కావ్యము నిర్మితమో ఆ విశిష్టాద్వైత తత్త్వమును ఈ పూర్వవ్యాఖ్యానములలో నేదియు

---

1. ప్రసన్న కథా విపంచి. పుట 3.
2. ప్రసన్న కథా విపంచి. పుట 255

ఛేదనమయింజేసి ఆ మతమును సరిగా వివరించుటకే టీక మఱియు వ్యాఖ్య ఆవశ్యకమయినది. కడప కేవల కావ్య మార్గమందు సయితము విస్తరము వలసి వచ్చినది....[1] కావ్య పరమార్థాన్ని, కవితపస్సును గుర్తించి, రాయల కావ్యానికి న్యాయం కూర్చే ఉద్దేశంతో వేదం వెంకటరాయ శాస్త్రిగారు వ్యాఖ్యాన రచనకు పూనుకున్నారు.

శ్రీకాళహస్తిమాహాత్మ్యమునకు చిలుకూరి పాపయ్యశాస్త్రిగారు వ్యాఖ్య వ్రాశారు. దానిని ప్రకటించిన వేంకటరామగ్రంథమాల వారు ఈ వ్యాఖ్యచే తాము ఆశించిన ప్రయోజనాన్ని ఈ విధంగా వెలిబుచ్చారు. "....తొలికూర్పులో మేము సంతరింపచేసిన లఘుటీకను పాఠకోత్తముల సలహాల ననుసరించి ఈ ముద్రణమున విస్తృతము చేయించి అందించుచున్నాము. ఇందు టీకా తాత్పర్యములే గాక, వ్యాకరణ విశేషములు, అలంకారములు కూడా వివరింపబడుటచే భాషాప్రవీణ బి.ఏ; ఎం.ఏ మొదలగు పరీక్షలనిచ్చు వారికిని ఇది మిక్కిలి యుపకరింపగలదని విశ్వసింతము..."[2]

---

1. ఆముక్తమాల్యద. ఉపోద్ఘాతం. పుట ।
2. శ్రీకాళహస్తిమాహాత్మ్యము. ప్రకాశకులు. పుట ।

సామాన్య పాఠకులతో పాటు, పరీక్షా విద్యార్థులకు కూడా ఈ వ్యాఖ్య ప్రయోజనకరంగా ఉండాలని వీరి కోరిక.

ఆచార్య ధర్మారావు గారు విజయవిలాసానికి వ్యాఖ్య వ్రాయవలసిన అవసరాన్ని ఈ విధంగా చెప్పుకొన్నారు. "వేదం వారు అనేక పద్యాలలో సరైన వ్యాఖ్యానం ఇవ్వలేదు. ఎన్నో అందాలను ప్రకటింపలేదు. కవి ప్రక్రమాది కావ్యగుణాలను, నియమాలను పూర్తిగా వారు గుర్తించలేక పోయారు... ఈ వ్యాఖ్య ఫలితంగా పాఠకులకు కవి మీద ఇతోధికమైన గౌరవం కలిగితే నేను ధన్యుణ్ణి ..."[1] అని. అంటే చేమకూర వారి కవితా వైభవాన్ని పాఠకుడు గుర్తించి చవిచూడాలన్నది వీరి ఆశయమైంది.

ఈ విధంగా అనేక మంది వ్యాఖ్యాతలు వ్యాఖ్యానప్రయోజనాలను, ఆయవ్యాఖ్యానాల ఆశయాలను ప్రకటించుకున్నారు. పదవిభాగం, అన్వయక్రమ ప్రతిపదార్థంతో ఉన్న వ్యాఖ్యలు ముఖ్యంగా సామాన్య పాఠకులను, విద్యార్థులను దృష్టియందుంచుకొని వ్రాయబడినవి. కాగా, విశేషాలు, వివరణలు గల వ్యాఖ్యలు పాఠకుడిని కావ్యాంతరమార్థంలోకి తీసుకువెళతాయి.

---

1. విజయవిలాసము. నా కోరిక. పుట 13

ఈ కారణం చేతనే తెలుగు వ్యాఖ్యాన సంప్రదాయం
ద్వ్యర్థి శ్లేష కావ్యాలతో ప్రారంభమైంది. ప్రౌఢ కావ్యాలకు
అవసరమని ప్రారంభమైన వ్యాఖ్యాన సంప్రదాయం ఆధునిక
కావ్యాలవరకు వ్యాపించి తెలుగు వాఙ్మయంలో విశిష్ట
స్థానాన్ని పొందింది. కావ్య పరమార్థం పాఠకునికి
తెలిసే విధంగా చేయడమే, వ్యాఖ్యానాల ప్రయోజనం.

## 1: 4. వ్యాఖ్యానాలకు గల పేర్లు:

ప్రతి మనిషికి పేరున్నట్లే సాహిత్య లక్షణ గ్రంథాలకు కూడా ఇతివృత్తాన్ని బట్టి వివిధ నామాలున్నాయి. ఇదే విధంగా ఆయా గ్రంథాలకు వెలసిన కొన్ని వ్యాఖ్యానాలకు కూడా పేర్లు ఉండటం గమనిస్తాం. సార్థక నామధేయులలాగే, నామౌచిత్య గ్రంథాలవలెనే, సార్థక నామ వ్యాఖ్యలు తెలుగు వ్యాఖ్యాన సంప్రదాయంలో ఉన్నాయి. తెలుగు వ్యాఖ్యానాలకు పేర్లు పెట్టే ఈ సంప్రదాయం కూడా సంస్కృత వ్యాఖ్యాన సంప్రదాయం నుండి సంక్రమించింది.

---

తెలుగులోని వివిధ సాహిత్య లక్షణ గ్రంథాలకున్న వ్యాఖ్యానాలకు ఆయా వ్యాఖ్యాతలు తమ తమ వ్యాఖ్యాన పటుత్వాన్ని బట్టి, లక్షణాలను బట్టి, తమతమ ఆశయానుగుణంగా వివిధ నామాలని పెట్టారు. కొంతమంది వ్యాఖ్యాతలు తమ వ్యాఖ్యానానికి ఆ పేరు ఎందుకు పెట్టారో వ్యాఖ్యానం ముందు మాటల్లో వివరించారు. కొందరు వివరించనూ లేదు. అయితే విమర్శకులు మాత్రం ఆయా వ్యాఖ్యాతలు ఆ వ్యాఖ్యానానికి ఆ పేరు ఎందుకు పెట్టి ఉంటారో, ఆ యా పేర్లు ఎంతవరకు సార్థకమైనవో చర్చించారు.

తెలుగు వ్యాఖ్యాన గ్రంథాలకు గల కొన్ని పేర్లను చూడండి:

గ్రంథంపేరు - వ్యాఖ్యాతపేరు - వ్యాఖ్యానం పేరు

1. రాఘవ పాండవీయము. ముద్దరాజు పెదరామన - ఆదర్శము వ్యాఖ్య
2. ఆంధ్రమహాభారతము. వేలటూరిపార్థసారథి - ఆమ్నాయ కళానిధి
3. వసుచరిత్ర. సోమకవి - విద్వజ్జన రంజనీవ్యాఖ్య
4. యాదవ రాఘవ పాండవీయము. సరిపెల్లవిశ్వనాథశాస్త్రి - ఆనంద జ్యోత్స్నవ్యాఖ్య
5. పారిజాతాపహరణము. 1. నాగపూడి కుప్పుస్వామయ్య - పరిమళోల్లాసం
   2. దూసిరామమూర్తి శాస్త్రి - సురభి వ్యాఖ్య
6. ఉత్తర హరివంశము 1. చదలవాడ జయరామశాస్త్రి - ముక్తాఫలవ్యాఖ్య
   2. పోతుకుచ్చి సుబ్రహ్మణ్యశాస్త్రి - మందరవ్యాఖ్య
7. మనుచరిత్రము. వావిళ్ళ రామస్వామి శాస్త్రులు వారిప్రతి - రుచి వ్యాఖ్య
8. సారంగధరచరిత్ర - దూసిరామమూర్తిశాస్త్రి - జితకాశి వ్యాఖ్య
9. పాండురంగ మాహాత్మ్యము - వంతరాం రామకృష్ణారావు - సంజీవనీ వ్యాఖ్య
10. కుమారోదయము - వ్యాఖ్యాత పేరులేదు - దీపికా వివరణం.
11. కుమారాభ్యుదయము - లంకపల్లి వేంకటసుబ్బయ్య - సుమనోల్లాసనీ వ్యాఖ్య.

12 ఆముక్తమాల్యద - వేదం వేంకటరాయశాస్త్రి - సంజీవని వ్యాఖ్య

13. శృంగార నైషధము - వేదం వేంకటరాయశాస్త్రి - సర్వంకష వ్యాఖ్య

14. నిరంకుశోపాఖ్యానము - స్వర్ణ సుబ్రహ్మణ్య కవి - సుధాతరంగిణీ వ్యాఖ్య

15. కళాపూర్ణోదయము - మల్లాది సూర్యనారాయణశాస్త్రి - భావప్రకాశికా వ్యాఖ్య

16. కాశీఖండము - మల్లంపల్లి శరభేశ్వరశర్మ - మణికర్ణికా వ్యాఖ్య

17. ఆంధ్ర వాల్మీకి రామాయణము - వావిలకొలను సుబ్బారావు - మందర వ్యాఖ్య.

18. విజయవిలాసము - తాపీ ధర్మారావు - హృదయోల్లాస వ్యాఖ్య

19. శివరాత్రి మాహాత్మ్యము - జొన్నలగడ్డ మృత్యుంజయరావు - చంద్రికా వ్యాఖ్య

20. ప్రసన్నకథా విపంచి - సరళ వ్యాఖ్య.

a. యయాతిచరిత్ర - ఖండవల్లి లక్ష్మీరంజనం - ప్రభా వ్యాఖ్య

b. ఉదంకోపాఖ్యానము - ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి - సారమతి వ్యాఖ్య.

21. కుమారసంభవము - జొన్నలగడ్డ మృత్యుంజయరావు - సంజీవనీ వ్యాఖ్య.

ఈ విధంగా ఆయా వ్యాఖ్యాతలు వ్యాఖ్యానాలకు ఈ పేర్లు ఎందుకు పెట్టారో చూద్దాం.

పోతుకుచ్చి సుబ్రహ్మణ్యశాస్త్రి ఉత్తరహరివంశ కావ్య వ్యాఖ్యకు మందరమని పేరుపెట్టారు. వారికలా ఈ పేరుపెట్టడానికి గల కారణాన్ని ఈ విధంగా పేర్కొన్నారు. "మందరమని దీనికి పేరు. హరివంశాంబోధినంతను నవలోడించి పలురత్నముల నందుండి యుద్ధరించుట జేసి మందరమన నైనది ..."[1] ఉత్తర హరివంశాన్ని మథించి అందుండి అమూల్య కావ్యకళా రత్నాలను వెలికి తీయడం కారణంగా మందరమని పేరు పెట్టారు. ఈ వ్యాఖ్యానాన్ని చదివిన పాఠకునికి ఈ పేరు ఈ వ్యాఖ్యానానికి సార్థకమైందిగా అవగతం కాగలదు[2].

తాపీధర్మారావు రచనలపై కృషిచేసిన వెలుతూరి ప్రసాద్ విజయవిలాస వ్యాఖ్యకు ధర్మారావుగారు హృదయోల్లాసమనే పేరు పెట్టిన కారణాలను, సార్థకతను ఈ విధంగా వివరించారు. "తాపీవారు తమ వ్యాఖ్యకు హృదయోల్లాసమంటూ పేరు పెట్టడంలో కవి

1. ఉత్తరహరివంశము. వ్యాఖ్యానము రెండవముద్రణ. పుట 12.
2. చూ. తరువాతి అధ్యాయము.

హృదయాన్ని ఆవిష్కరిస్తాడని, పాఠకుల హృదయాలను అలరిస్తాడని, అంటున్నారనవచ్చు. వీటన్నిటికీ మించి తమ హృదయానికి ఉల్లాసంతో కూడిన తృప్తినీ, ఆ పేరులో వెల్లడించి ఉంటారనవచ్చు. ఉల్లాస మంటే అభిప్రాయమన్న అర్థమూ ఉంది. పాఠకుల దృష్టిలో తెలుగు కావ్య వ్యాఖ్యాన చరిత్రలో ఇదొక నూతనాభిప్రాయం అన్న అర్థం స్ఫురింప చేయడం కూడా వారి ఆశయమే. దీనికి తోడు ఉల్లాసమంటే ఇదొక మజిలీ.

చేమకూర కవి హృదయాన్ని సమగ్రంగా అర్థం చేసుకొనడంలో ధర్మారావు ఒక మజిలీ చేరుకున్నాడనీ, తర్వాతి తరం మరింత భావస్ఫోరకంగా వ్యాఖ్యానించ డానికి అవకాశం ఉందన్న వారి ఉద్దేశం కూడా కనిపిస్తుంది."[1] ఇందులో తాపీవారి ఆశయం కవిహృదయాన్ని ఆవిష్కరించి పాఠకుని అలరింపచేయడం ; కావ్యవ్యాఖ్యా చరిత్రలో ఈ వ్యాఖ్య ఒక నూతన అభిప్రాయంగా నిలవడం అనేవి. కాగా వ్యాఖ్య వల్ల తను పొందిన తృప్తిని; భావి వ్యాఖ్యాతలకు ఆదర్శంగా

---

1. వేటూరి ప్రసాద్. తాపీధర్మారావు జీవితం - రచనలు. పుటలు 559-560.

వ్యాఖ్య ఉండాలనే అభిప్రాయాలను వివరించారు

మల్లినాథ సూరి హర్షనైషధవ్యాఖ్యకు
సర్వంకషమని పేరు పెట్టారు. ఆయన బాటలో నడచిన
వేదం వేంకటరాయశాస్త్రిగారు శ్రీనాథుని శృంగారనైష
ధ వ్యాఖ్యకు సర్వంకషమని పేరు పెట్టారు. ఈ వ్యాఖ్యాన
రచనా విధానంలో వేదంవారు మల్లినాథసూరి తెల్పిన
సర్వంకషవ్యాఖ్యా నియమాలను పాటించారు. వేదంవారి
వ్యాఖ్యలపై చర్చావ్యాసం వ్రాసిన వేలలూరి రామదాసయ్యం
గార్ ఈ వ్యాఖ్యానం గూర్చి ఈ విధంగా పేర్కొన్నారు.

" ... ఆగ్రంథమునకు పూర్వవ్యాఖ్యలు లేవు. మల్లినాథసూరి
తన మాఘవ్యాఖ్యను, అట్లే క్రొత్తదైన దానిని సర్వంకషయని
పేర్కొనెను. శాస్త్రులవారును తమ వ్యాఖ్యకు 'సర్వంకష'
యని పేరిడిరి. ఆతని మహాకావ్యవ్యాఖ్యాన నియమాలన్నియు
తామును ఇందు పాటించిరి... ఎక్కడి మాటకు
ఆ వాక్యకమేని నిఘంటువు అక్కడనే, ఎక్కడి వ్యాకరణాది
విశేష వివరణము అక్కడనే, ఇట్లు చెప్పవచ్చు.
ఏర్చిన ప్రతిపదమును వ్రాయుచు దేని భావవిశేషములను

దానికదనే తెలుపుచు, మఱియు ఎక్కడికక్కడే అలంకారాదుల నిర్ణయమును చేయుచుక్రమముగా వ్రాయుచుం బోవుట.

ఇదిగో మల్లినాథుని సర్వంకష ప్రతిజ్ఞ:

"యే శబ్దార్థ పరీక్షణ ప్రణయినో యేవా గుణాలంక్రియా
శిక్షా కౌతుకినో, విహర్తు మనసో యే-చ ధ్వనేర ధ్వని,
క్షుభ్యాధ్వావతరజ్జితే రససుధాస్యందే మిమఙ్క్షన్తియే,
తేషా మేవ కృతే కరోమి వివృతిం మాఘస్య
సర్వంకషాం" ... "1.

సర్వంకషమంటే - శబ్దార్థవివరణ, గుణాలంకారాల విశ్లేషణ, నిఘంటుశిక్షాప్రమాణాలు, ధ్వన్యాదులు, భావవివరణ, రసాది అంశాలు వివరించడమని అర్థం. వేదంవారు కూడా మల్లినాథసూరి మార్గంలోనే శృంగారనైషధ కావ్య వ్యాఖ్య వ్రాసి సర్వంకషమని పేరు పెట్టారు.

దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు సారంగధర చరిత్ర వ్యాఖ్యకు `జితకాశి' అనే పేరు పెట్టారు. పీఠికలో వేదంవేంకటరాయశాస్త్రిగారి సారంగధరచరిత్ర వ్యాఖ్యను

---

1. వేంటూరి రామదాసయ్యంగార్. సాహిత్యోపన్యాసములు. పుటలు 54, 55

తీవ్రంగా నిరసించి, వివిధ వాదోపవాదాల తర్వాత ఈ వ్యాఖ్య వ్రాయబడిందన్నారు. ఈ సందర్భంలోనే ఈ వ్యాఖ్యకు ఈ పేరు పెట్టడానికి గల కారణాన్ని ఈ క్రింది విధంగా పేర్కొన్నారు.

"... నాయీ టీక 'జితకాశి' వివాదము మూలమున నుదయించినది. కావున 'జితకాశి' యనియే నామకరణము చేసితిని. జితకాశి = జయశీలము. 'జితకాశిన్ - Victorious, Proud of Victory' (ఆప్టే) ..."[1] అని. ఈ వ్యాఖ్య వ్రాయవలసిన అవసరాన్ని; అందుకు గల కారణాలు మొదలైన విషయాల కారణంగా ఈ వ్యాఖ్యకు 'జితకాశి' పేరు పెట్టారు.

ఇదే విధంగా ఆయా వ్యాఖ్యానాలకు వ్యాఖ్యాతలు విభిన్న పేర్లు పెట్టారనవచ్చు. ఈ పేర్లు వ్యాఖ్యాన లక్షణాన్ని బట్టి; వ్యాఖ్యాన అవసరాన్ని బట్టి; వ్యాఖ్యాత ఆశయాన్ని బట్టి ఉండడం విశేషం.[2]

---

1. సారంగధరచరిత్రము. జితకాశిటీక. పీఠిక పుట. 77
2. చూ. తరువాతి అధ్యాయం

## 1:5 వివిధ వ్యాఖ్యాన రూపాలు :

తెలుగులో వ్యాఖ్యాన సంప్రదాయం సంస్కృత వ్యాఖ్యాన సంప్రదాయాన్ని అనుసరించింది. సంస్కృతంలో అతిప్రాచీన కాలంనుండి వేదశ్రుతి స్మృతులకు వ్యాఖ్యలు ఉన్నాయి. అయితే ఈ వ్యాఖ్యల వాటి వాటి విస్తృతిని బట్టి వివిధ పేర్లతో, వివిధ రూపాలతో కొనసాగాయి.

వ్యాఖ్యల్లో ఉండే అంశాలబట్టి, వాటి విధానాన్ని బట్టి వ్యాఖ్యాన ప్రక్రియా రూపాలలో ముఖ్యమైనవిగా క్రింది వాటిని చెప్పుకోవచ్చు.

1. వృత్తి 2. పద్ధతి 3. భాష్యం 4. సమీక్ష
5. టీక 6. ఉపటీక 7. పంజిక / పంచిక
8. కారిక 9. పరికరశ్లోకం 10. వార్తికం 11. వివేకం
12. వ్యాఖ్య / వ్యాఖ్యానం.

ఈ పన్నెండు ప్రక్రియా రూపాలను కొద్దిగా పరిశీలిద్దాం.

1. వృత్తి : వ్యాకరణగ్రంథాల్లో సూత్రమంత కట్టుదిట్టం కాకుండ స్థూలంగా ఉండే వ్యాఖ్య వృత్తి. 'వర్తతే అనయా ఇతి వృత్తిః', 'వృతు వర్తనే' అని.

అంటే దీని చేత వర్తిస్తుంది అని అర్థం. సూత్రాది వివరణా గ్రంథం వృత్తి. సంస్కృతంలో వచ్చిన తెలుగు వ్యాకరణ గ్రంథం వైకృత చంద్రిక. దీనికి తెలుగులో వృత్తి ఉంది.

2. పద్ధతి: సూత్రము మరియు వృత్తిని గూర్చి చెప్పేది పద్ధతి.

3. భాష్యం: యోగములు, సందర్భ అసందర్భాలు, ఔచిత్య అనౌచిత్యాలు --- వీటిని విస్తారంగా విశ్లేషించి చెప్పేది భాష్యం. పతంజలి మహాభాష్యం, శంకర భాష్యం మొదలైనవి ప్రసిద్ధమైనవి.

4. సమీక్ష: భాష్యానికి వివరణ ప్రాయమైనది సమీక్ష. ఇది నేడు విమర్శలో భాగంగా 'గ్రంథసమీక్ష' పేరుతో ప్రచారంలో ఉంది.

5. టీక: సమీక్ష తర్వాత వ్యాఖ్యాన దశ టీక. 'టీకా నిరంతర వ్యాఖ్య' శబ్దగతమైన దృష్టి నుండి అర్థగతమైన దిశగా మళ్ళించేదశ. అంటే తాత్పర్య దృష్టి నుండి ప్రతి పదార్థ స్థాయికి చేరింది. సమీక్ష వరకు భావ విస్తరణ మాత్రమే ఉండేది. ఈ టీకాదశలో భావా

విశ్లేషణతో పాటు పదవిభాగం, ప్రతిపదార్థం కూడా చోటు చేసుకున్నాయి. వ్యాఖ్యాన సంప్రదాయంలో శాస్త్ర, కావ్య, లక్షణ గ్రంథాలన్నింటికీ ఈ 'టీక' వెలువడి, ప్రసిద్ధి చెంది వ్యాఖ్యానాలకు పూర్వదశలో స్థిరత్వాన్ని పొందింది.

6. టిప్ టీక : టీకలోని ప్రతి పదార్థాన్ని సూక్ష్మతరం చేస్తే టిప్ టీక. ఇదే 'టిప్పణి' పేరుతో ప్రసిద్ధి పొందింది.

7. పంజిక : టిప్ టీకను విస్తరింప చేసి పంజిక అన్నారు. దీనినే పంచిక అని అంటారు. అంటే విపులమైన వివరణం అని అర్థం.

8. కారిక: పంచికలోని వివరణను శ్లోకరూపంగా నిబంధిస్తే కారిక. శ్లోకానికి వ్యాఖ్య ఒక దశలో వచనంతో మొదలైతే, మరో దశలో వ్యాఖ్యానమే శ్లోక రూపంలో కారిక అయింది. వ్యాఖ్యానమే సూత్రమైన దశ ఈ కారిక. 'ఆంధ్రశబ్ద చింతామణి'కి 'వికృతి వివేకమ్' కారికా రూప వ్యాఖ్య.

9. పరికరశ్లోకం : కారికను విశదీకరించేది పరికరశ్లోకం.

10. వార్తికం : అవ్యాప్తి , అతివ్యాప్తి దోషాలను పరిహరించడం వార్తికం. పాణినీయానికి గల అష్టాధ్యాయి వార్తికమే.

11. వివేకం : అవ్యాప్తి , అతివ్యాప్తి దోషాలను పరిహరించడం తో పాటు మరికొంత సమాచారాన్ని చేర్చితే అది వివేకం.

12. వ్యాఖ్య : పదవిభాగం ; ప్రతిపదార్థం ; వాక్యాన్వయం ; సమాసాది వ్యాకరణాంశాలు ; ఆక్షేపాలకు సమాధానం మొదలైన అంశాలు చెప్పేది వ్యాఖ్యానం. ఒక విధం గా పై చెప్పిన వివిధ వ్యాఖ్యాన రూపాల ; వ్యాఖ్యాన పూర్వాదశల విశేషాలన్నీ కలిగి ఉన్నది వ్యాఖ్య అని చెప్పవచ్చు.

పై పేర్కొన్న వివిధ వ్యాఖ్యాన రూపాల నన్నింటిని పరిశీలిస్తే టీక, సమీక్ష, ఉపటీక , వ్యాఖ్య అనేవి కావ్య, వ్యాకరణాలకు గల వ్యాఖ్యలుగాను ; మిగిలిన వృత్తి , పద్ధతి, పంచిక , కారిక ; పరికరశ్లోకం ; వార్తికం ; వివేకం అనేవి వ్యాకరణాది లక్షణ గ్రంథాలకు మాత్రమే సంబంధించినవిగా విశదమవుతుంది. అంతేగాక వీటిని ఉపవ్యాఖ్యలుగానూ పేర్కోవచ్చు.

## 1.6. వ్యాఖ్యా-విమర్శల తత్వ సంబంధాలు :

కవితో పూర్తిగా తాదాత్మ్యం చెంది, కావ్యంలో కవి ఆశించిన లక్ష్యాలను వెల్లడించడంలో తోడ్పడే వాడు వ్యాఖ్యాత. కవిపట్ల తనకున్న అభిమానాన్ని పాఠకుడికి సంక్రమింపచెయ్యాలన్నది వ్యాఖ్యాత ధ్యేయం. ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసాలలో కవికున్న శక్తిని వెల్లడిస్తూ కవికీ, పాఠకుడికీ మధ్య సుహృద్భావపు వంతెనగా వ్యాఖ్యాత నిలుస్తాడు. ప్రతిభా, వ్యుత్పత్తి, అభ్యాసాలలో సృజనాత్మక ప్రతిభలో తప్ప మిగిలిన గుణాలలో కవిని మించిన పండితుడై ఉంటాడు. అట్లా ఉన్నప్పుడే కవికి న్యాయం చేకూర్చగలుగుతాడు. వ్యాఖ్యాత కవితో స్పర్థించడు. వ్యాఖ్యానం చేసేటప్పుడు కావ్యస్వరూపాన్ని కాక కావ్యాత్మనే స్వీకరిస్తాడు. వ్యాఖ్యాత కవియొక్క ప్రతిభావిష్కర్త అంటే అతిశయోక్తి కాదు.

విమర్శలో కవితావస్తు వివేచనం ఉంటుంది. కవి తాను ఆశించిన దానిని ఎంతవరకు చేరుకోగలిగాడన్నది విమర్శ సమీక్షిస్తుంది. కవి ఆశించిన

ఫలితాన్ని సాధించాడా లేదా అన్నది విమర్శ నిర్ణయిస్తుంది

కావ్య సౌందర్యాన్ని ఆచి తూచి కవి సాఫల్య వైఫల్యాలకు ప్రమాణ పత్రం ఇచ్చేది విమర్శ. కావ్యానికి కొలబద్ద విమర్శ. సూర్యారాయాంధ్ర నిఘంటువిమర్శనంలో రామమూర్తిగారు లోపాలు కప్పడం కాక లోపాలు చూపడమే సరియైన విమర్శ. అని సిద్ధాంతీకరించారు. కవిపట్ల విమర్శకుడికి మమత ఉండాల్సిన పని లేదు. కవితో అతడికి తాదాత్మ్యంగానీ, తన్మయీభావంగానీ ఉంటే తన పనిని నిర్వహించడంలో విఫలుడౌతాడు. అందుకే విమర్శకుడు కావ్యానుభూతినుండి బైటకువచ్చి అప్పుడు విమర్శ చేయాలి. కవి - విమర్శకుడు - సహృదయుడు అనే త్రయంలో ముందు వెనుకల మించినవాడు విమర్శకుడు. ప్రతిభకన్నా పాండిత్యం మీద ఓపాలు ఎక్కువ మోజు విమర్శకుడికి ఉంటుంది. కావ్యంలోని రూపావిష్కృతిలో ఉన్న ఆంశిక విశ్లేషణాదృష్టి విమర్శకుడిలో ఉంటుంది.

వ్యాఖ్యాతలో విమర్శకుడు ఉంటాడు. వ్యాఖ్యాతది

సమ్యగ్దృష్టి. విమర్శకుడిది పృథక్దృష్టి. సహృదయుడి దృష్టితో సౌందర్య విశ్లేషణ చేయడం వ్యాఖ్యానం. కవి దృష్టితో వస్తువివేచనం చేయడం విమర్శ. మెచ్చు చూపడం వ్యాఖ్యానం. తప్పులు వెతకడం విమర్శ. అందాలు చూపడం వ్యాఖ్యానం. లోపాలు పట్టుకోవడం విమర్శ. వ్యుత్పత్తిని మెచ్చుకోవడం వ్యాఖ్యాన. వ్యాఖ్యానం. ప్రతిభను ప్రశ్నించడం విమర్శ.

వ్యాఖ్యాన విమర్శలకు ఇంత భేదం ఉన్నా కాలక్రమేణ రెండూ విస్తృతి చెందాయి. వ్యాఖ్యాన శబ్దార్థం, విమర్శ శబ్దార్థం అర్థవ్యాకోచం చెంది పరస్పర ఆధారాలుగా కలిసి నడుస్తున్నాయి. విమర్శలో వ్యాఖ్యానం, దానిలో విమర్శ చోటు చేసుకున్నాయి. రెంటికీ అవినాభావ సంబంధం ఏర్పడింది. వ్యాఖ్యాన మనేది ఒక విశిష్ట సాహిత్య విమర్శా ప్రక్రియగా రూపు దాల్చింది. వ్యాఖ్యానం అంటే అర్థ తాత్పర్యాలే అనే భావం నుండి వ్యాకరణ, అలంకార, రస, ధ్వని, ఔచిత్యాది విశేషాంశాలను కూడా ఆవిష్కరించడమనేంతగా వికాసాన్ని పొందింది. ఇదే విధంగా విమర్శ కూడా వ్యాఖ్యానాన్ని తనలో

ఇముడ్చుకుంది నవీన సాహిత్య విమర్శలో వ్యాఖ్యానానికి ప్రథమ స్థానం ఉంది. 'ఆక్షేపస్య సమాధానం' అన్న వ్యాఖ్యాన లక్షణం విమర్శ యొక్క పరిధిలోనిదే. విమర్శకు వ్యాఖ్యానం సాక్షి. ఉత్తమ విమర్శకుని పనుల్లో వ్యాఖ్యానం చేయడం తప్పనిసరి. అయితే ఇక్కడొక తేడా ఉంది. వ్యాఖ్యానం విమర్శ మాదిరిగా సిద్ధాంతాన్ని ప్రతిష్ఠించదు. కాని విమర్శ ప్రతిపాదించిన సిద్ధాంతాన్ని ఋజువు చేస్తుంది. ఈ కారణంచేతనే ఇవి పరస్పర పోషకాలు. ఈ సందర్భంలో వడలి మందేశ్వరరావుగారి మాటలను గమనించండి.

" వ్యాఖ్యాతపని ఒకానొక కావ్యానికి పరిమితమై ఉండగా, సాహిత్య తత్త్వవేత్త మొత్తం సాహిత్యాన్నంతటినీ అవలోడనం చేసి సాహిత్యానికి సంబంధించిన కొన్ని మూలసూత్రాలను కనుగొంటాడు. ఒక్కొక్కప్పుడు సూత్రీకరణం అసంభవమైతే సాహిత్యమిలా ఉండాలని వర్ణిస్తాడు. ఈతడే విమర్శకులలో మహోన్నతుడు![1]"

---

1. వడలి మందేశ్వరరావు. సాహిత్య విమర్శ. పుట 5.

కేవలం శబ్దార్థాలు పేర్కొవడమే గాంక కవి వస్తువుపై చేసిన తపస్సును విడమర్చి, కావ్యపరమార్థాన్ని దర్శింప చేసేది వ్యాఖ్యానం. తెలుగులో వ్యాఖ్యాన సంప్రదాయం అర్థతాత్పర్యాలతో; భారతీయ ఆలంకారిక శాస్త్రాలను సమన్వయిస్తూ, పాశ్చాత్య విమర్శా పద్ధతులను కూడా కలుపుకుంటూ పరిణతి చెంది వికాసాన్ని పొందింది.

## 1:7. తెలుగువ్యాఖ్యానాలలో కనబడే సాధారణ అంశాలు:

తెలుగు వ్యాఖ్యా సంప్రదాయంలో ప్రారంభదశ మొదలు, వికాసదశవరకు మధ్యలో అనేక వ్యాఖ్యలు వెలిసాయి. అందులో కొన్ని సంపూర్ణవ్యాఖ్యలు; మరికొన్ని లఘువ్యాఖ్యలు, ఇంకొన్ని టీకలు ఉన్నాయి. ఒక వ్యాఖ్యలో ఉన్న అంశాలు మరో వ్యాఖ్యలలో కనబడక్క. ఒకవేళ కనబడినా ఇంకొన్ని నూతనాంశాలు కూడ చేర్చబడతాయి. ఈ విధంగా సంపూర్ణవ్యాఖ్యలు మొదలు లఘుటీకలవరకు ఉన్న వ్యాఖ్యాన ప్రక్రియా గ్రంథాలలో పేర్కొబడిన వివిధాంశాలను ఒకే చోటకు తీసుకురావచ్చు. ఇందువల్ల తెలుగువ్యాఖ్యల్లో చర్చించబడిన; పేర్కొబడిన విషయాలు తెలియవస్తాయి. తెలుగు వ్యాఖ్యాన సంప్రదాయాన్ని అధ్యయనం చేయగా తెలుగు వ్యాఖ్యల్లో కనబడే సాధారణ అంశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. పదచ్ఛేదము.
2. అన్వయ ముఖంలో ప్రతిపదార్థం.
3. కొన్ని టీకలలో ముఖ్యమైన, కఠినమైన శబ్దాలకే అర్థాలు.

4. గ్రంథ పరిష్కరణ ; సంస్కరణలు ప్రత్యేకంగానూ కనబడతాయి
5. పాఠభేదాలు పేర్కొనడం,
6. సాధుపాఠాన్ని నిర్ణయించడం
7. అంతరార్థాన్ని ఇవ్వడం ; భావాన్ని పేర్కొనడం.
8. సాధుశబ్దార్థాన్ని నిర్ధారించడం
9. పద సార్థకతను వివరించడం
10. శబ్ద స్వరూపాన్ని వివరించడం
11. వ్యాకరణ ప్రమాణాలతో రూపాన్ని సాధించడం
12. అవసరమైన చోట్ల ఇతర భాషా నిఘంటువులను ఉద్ధరించడం
13. ఒక పద్యానికి కాని భావానికి గాని సామ్యమైన పద్యం గాని, భావం గాని మరో మహాకావ్యంలో ఉంటే దాన్ని పేర్కొనడం.
14. కావ్య ఇతి వృత్తం సంస్కృతసాహిత్యం నుండి గ్రహించినదైతే, ఆ మూల శ్లోకాన్ని కూడా పేర్కొంటూ కవి ప్రతిభను విశ్లేషించడం
15. శ్లేష శబ్దార్థాల నిర్ధారణకై తెలుగు, సంస్కృత భాషా నిఘంటువులను చూపడం

16 మత పరమైన విషయాలు చర్చించేటప్పుడు ఆయా మతగ్రంథాల ఆకరాలు చూపడం

17. ప్రామాణిక తెలుగు సంస్కృత కావ్య, శాస్త్రాల ప్రయోగాలు ప్రమాణంగా చూపడం

18. పద్యంలోని; లేక సందర్భంలోని వస్తుధ్వనిని విశ్లేషించడం

19. రస చర్చ; రసనిష్పత్తిని పద్యభావంతోను; కావ్య ఇతివృత్తంతోనూ సమన్వయించడం

20. శబ్దాలంకారాలు; అర్థాలంకారాలను పేర్కోవడం

21. అలంకారాల లక్షణాలను పద్యభావంతో అన్వయిస్తూ ప్రమాణాలు చూపడం

22. పూర్వ వ్యాఖ్యానాలలోని దోషాలు చూపడం వాటిని నిరూపించడం.

23. పూర్వ వ్యాఖ్యానాల్లో విశ్లేషించని; చెప్పని అంశాలు వ్యాఖ్యానించడం.

24. కావ్యంలో అనేక కథలుంటే ఆ కథల ఏకసూత్రతను, భావసమన్వయాన్ని వివరించడం.

25 ఛందోపరమైన లక్షణాలు పేర్కొనడం

26. ఛందము వలన పద్యసౌందర్యం గాని, భావ సౌందర్యంగాని కవి సాధిస్తే దాన్ని వివరించడం.

27. పద్యంలో ఉన్న నిగూఢార్థాలు, విశేషార్థాలు చూపడం

28. పద్య శిల్పసౌందర్యాన్ని విశ్లేషించడం

29. శ్లేష వలన కవి సాధించిన పరమార్థాన్ని విశ్లేషించడం

30. కావ్యమీమాంసకుల, విమర్శకుల ఆక్షేపాలకు సమాధానం ఇవ్వడం.

31. ఆక్షేపాలు లేని పక్షంలో, ఆక్షేపాలకు అవకాశమున్నచోట్ల వ్యాఖ్యాతయే ప్రశ్నించుకొని దానికి సమాధానం ఇవ్వడం

32. జాతీయాలు, నానుడులు, లోకోక్తులు, సామెతలు విశ్లేషించడం

33. ప్రకృతి - వికృతి పదాలు, వ్యుత్పత్త్యర్థాలు మొదలైనవి పేర్కొనడం.

34. సంగీత, నాట్య కళలకు సంబంధించిన సందర్భాల్లో ఆయా శాస్త్ర ప్రమాణాలతో కావ్యరమ్యతను

విశ్లేషించడం

35. జ్యోతిషం, ఆయుర్వేదం వంటి శాస్త్రాలగూర్చి చెప్పాల్సి వస్తే చెప్పడం

36. వ్యాఖ్యకు ఉపయోగించిన భాష ఎక్కువ వ్యాఖ్యల్లో సులభ గ్రాంథికం కనబడుతుంది. కొన్ని వ్యాఖ్యల్లో గ్రాంథికం కనబడుతుంది.

ఈ పేర్కొన్న అంశాలు కొన్ని వ్యాఖ్యల్లో ఎక్కువగాను, మరికొన్ని వ్యాఖ్యల్లో తక్కువగాను కనబడతాయి. ఈ అంశాలు ఏ వ్యాఖ్యలో అధికంగా కనబడతాయో ఆ వ్యాఖ్య సంపూర్ణమూ, సమగ్రమూ అయినదిగా, ఏ వ్యాఖ్యలో కావ్యా అవసరానికి కూడా చాలని అంశాలు ఉన్నాయో ఆ వ్యాఖ్య అసమగ్రమైందిగా పేర్కొవచ్చు. ఈ విషయాలను రాబోయే అధ్యాయంనుండి సోదాహరణంగా పరిశీలిద్దాం.

## 1.8. వ్యాఖ్యాత లక్షణాలు:-

వివిధ గ్రంథాలకు వ్యాఖ్యానం వ్రాసే ముందు ఆయా వ్యాఖ్యాతలు వ్యాఖ్యాతృలక్షణాలు, వ్యాఖ్యాతలు అవలంబించ వలసిన విధులు పేర్కొన్నారు. అవి ఈ విధంగా ఉన్నాయి.

1. విపరీత వ్యాఖ్యానాల వల్ల కాళిదాసాది మహాకవుల మహాకావ్యాలు పాడు చేయబడ్డాయి. ఆ కావ్యాల రక్షణంకోసం తాను వ్యాఖ్యానం వ్రాస్తున్నట్లు మల్లినాథసూరి చెప్పారు. అంటే కావ్య రక్షణమే వ్యాఖ్యాత లక్ష్యం కావాలన్న మాట.

2. వ్యాఖ్యాత పండితుడై ఉండాలి. నిఘంటు, వ్యాకరణ పరిజ్ఞానం, మహాకావ్యాలలోని మహాకవి ప్రయోగాలు తెలిసి ఉండాలి. గ్రంథపరిష్కరణకర్తకు ఉండాల్సిన లక్షణాలన్నీ ఉండాలి. శ్రుతి, స్మృతి, పురాణేతిహాసాలు తెలిసి ఉండాలి. వాస్తు, జ్యోతిష, సాంఖ్య, సంగీత, నృత్య, యోగ, వేదాంత, రాజనీతి, న్యాయ శాస్త్రాదులు, మత సంబంధిత ఆచార సంప్రదాయాలు, చారిత్రకాంశాలు తెలిసి ఉండాలి.

ఉదాహరణకు ఆముక్తమాల్యద కావ్యానికి వ్యాఖ్య వ్రాయాలంటే వ్యాఖ్యాతకు రాయలనాటి చారిత్రక

విశేషాలు, రాజనీతి, విశిష్టాద్వైతం, చారిత్రక సంఘటనలు మొదలైన విషయాలు క్షుణ్ణంగా తెలిసి ఉండాలి. అట్లాగే వసుచరిత్రకు వ్యాఖ్య వ్రాయాలంటే వ్యాఖ్యాతకు శ్లేషోక్తితో పాటు సంగీత నృత్య కళా శాస్త్రాల పరిజ్ఞానం చాల అవసరం. వ్యాఖ్యాత పండితుడు కాకపోతే వ్యాఖ్యానం తప్పుదారి పట్టి, కావ్యానికి, కవికి ద్రోహం జరుగుతుంది. అందుకే వ్యాఖ్యాత తప్పనిసరిగా పండితుడై ఉండాలి.

3. మల్లినాథసూరి వ్యాఖ్యాతలకు మార్గదర్శక సూత్రాలు మూడింటిని సూచించాడు.[1]

a. అన్వయ ముఖంగా వ్యాఖ్య వ్రాయడం.
b. మూలంలో లేని అంశాలను చెప్పకపోవడం.
c. అనపేక్షితాలైన వాటిని పరిహరించడం.

అన్వయముఖంగా వ్యాఖ్య వ్రాయడం వల్ల పఠితకు కావ్యార్థం సులభంగా బోధపడుతుంది. మూలంలో లేని అంశాలను చెప్పడం వల్ల పఠిత కావ్యమార్గంలో కాక అన్యమార్గంలోకి వెళతాడు. కనుక వ్యాఖ్యాత పఠితను కావ్యమార్గంలో నడిపే విధంగా వ్యాఖ్య వ్రాయాలి. అనవసరమైన అంశాలని

---

1. సమగ్ర ఆంధ్ర విజ్ఞాన కోశము.

వివరించకూడదు. అవసరమైన విషయవివరణం వల్ల పఠిత కావ్యమార్గంలోనే, కవి భావించిన మార్గంలోనే పయనిస్తాడు. కనుక పఠితను కవిమార్గంలో నడిపే బాధ్యత వ్యాఖ్యాతదే.

4. కువ్యాఖ్యాతలు దుర్బోధమైన సందర్భాన్ని స్పష్టార్థమని విడుస్తారు. స్పష్టార్థమైన సందర్భాన్ని వ్యర్థంగా దీర్ఘసమాసాదులతో నింపి విస్తరిస్తారు. ఆ స్థానంలో అనుపయోగమైన జల్పాలచే భ్రమను కల్గిస్తారు. అని భోజుడు వాళ్లను నిందిస్తాడు. అంటే వ్యాఖ్యాత దుర్బోధమైన అంశాన్ని స్పష్టీకరించి, విస్తృతం చేసి వివరించాలన్నమాట. అనవసరమైన అంశాలను తెల్పి పఠితకు భ్రమ కల్గించకూడదు అని భోజుని అభిప్రాయం. అస్పష్టతను తొలగించడం వ్యాఖ్యాత లక్షణం.

5. వ్యాఖ్యాతలలో ప్రతిభాపాండిత్యాలు, సమ్యక్సమన్వయం ఉన్నప్పుడే ఉత్తమ వ్యాఖ్యానం వెలువడి కవికి, సహృదయుడికి లాభం చేకూరుతుంది. కనుక వ్యాఖ్యాతకి ప్రతిభ, పాండిత్యం సమ్యక్సమన్వయం ఉండాలి. కవి మార్గంలో నడచి, పఠితకు ఆ కావ్యమార్గాన్ని చూపేవాడే వ్యాఖ్యాత. అందుచే పాండిత్యంగల విమర్శకుడయితేనే వ్యాఖ్యాత సఫలుడు కాగలడు.

6 వ్యాఖ్యాతకు ఉండవలసిన లక్షణం ఆర్జవం. వ్యాఖ్యాన సందర్భంలో ఎదురైన పాఠాలను, పాఠాంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి అనువైన పాఠం ఏరుకునే హక్కు వ్యాఖ్యాతకు ఉంది. అయితే అదే సందర్భంలో తన భావనకు అనుకూలము కాని పాఠాంతరాలను ఇవ్వడం వాటిని ఎందుకు తాను స్వీకరించలేదో చెప్పి, తాను స్వీకరించిన పాఠంలోని ఔచిత్యాన్ని వివరించాలి. అందుకే వ్యాఖ్యాతకు గ్రంథపరిష్కర్తకు ఉండవలసిన లక్షణాలు ఉండాలి.

ఈ పేర్కొన్న లక్షణాలన్నీ ఉన్నప్పుడే వ్యాఖ్యాత నిర్దుష్టమైన వ్యాఖ్యానం చేయగలుగుతాడు.

ఇంతవరకు పేర్కొన్న అంశాలన్నీ కావ్యాది గ్రంథాల్లో ఏ విధంగా పేర్కొని; విస్తరింపబడ్డాయో ముందు అధ్యాయం నుండి పరిశీలిద్దాం.

# రెండవ అధ్యాయం

# పురాణ వ్యాఖ్యలు

## 2:1. ఆంధ్రమహాభాగవత వ్యాఖ్యలు:

భారతీయ సంస్కృతి, సంస్కార సంప్రదాయాల్లో పురాణేతిహాసాలకు గల స్థానం అత్యున్నతం. అంతేగాదు ఈ గ్రంథాలు భారతీయుల ఊపిరి. ఈ గ్రంథాలను గాని, గ్రంథంలోని ఘట్టాన్నిగాని చదివినా, విన్నా, వ్రాసినా శుభప్రదం, ముక్తిదాయకం అని భావిస్తాం. సంస్కృతంలోని పురాణేతిహాసాలకు ఎందరో మంది తెలుగుకవులు తమ ప్రతిభ పాండిత్యాలతో కావ్య రూపాన్ని కల్పించారు. మరెందరో తిరిగి రచన చేసారు. అయినా వీటి ఆస్వాదనం, ప్రాధాన్యత పెరుగుతుందే గాని తరగదు. అందుకే విశ్వనాథ సత్యనారాయణగారు రామాయణ కల్పవృక్షంలో ఈ విధంగా చెప్పుకొన్నారు:

"మరలనిదేల రామాయణంబన్నచో
నీ ప్రపంచక మెల్ల నెల్ల వేళ,
దినుచున్న యన్నమే తినుచున్నది న్నాళ్లు
తనరుచి బ్రతుకులు తనవిగాన
చేసిన సంసారమే చేయుచున్నది
తనదైన యనుభూతి తనదిగాన

తలంచిన రామునే తలంచెద నేను
నా భక్తి రచనలు నావిగాన,

కవి ప్రతిభలోన నుండును గావ్యగతశ
తాంశముల యందు, దొంబదియైన పాళ్ళు
ప్రాగ్విపశ్చి న్మతంబున రసము వేయి
రెట్లు గొప్పది నవకథాధృతిని మించి [1]

ఇట్టి మహాగ్రంథాలను వ్రాయడం సామాన్యులవల్ల కాని పని. అంతేగాదు ఈ మహాగ్రంథాలను సంపూర్ణంగా ముద్రించడమే క్లిష్టమైన పని. కాగా వాటిని వ్యాఖ్యాన సహితంగా ముద్రించడం కష్టసాధ్యం.

పోతన రచించిన ఆంధ్రమహాభాగవతం పన్నెండు స్కంధాలు. కాగా వీటిలో కొన్ని భాగాలు శిథిలమైనవి. శిథిలమైన భాగాలలో పంచమ స్కంధాన్ని గంగన, షష్ఠ స్కంధాన్ని ఏర్చూరి సింగన, ఏకదశ, ద్వాదశ స్కంధాలని వెలిగందల నారయులు రచించారు.

తెలుగు వాఙ్మయంలో భక్తిని రసంగా

---

1. విశ్వనాథ సత్యనారాయణ. రామాయణ కల్పవృక్షము. అవతారిక. పు. 4.

నిరూపించగలిగిన శక్తి మహాభాగవతానికే ఉంది.
భగవద్భక్తితో పారవశ్యాన్ని చెందే పరిణతమైన చిత్త
పరిపాకమే భక్తి. జీవాత్మ పరమాత్మల అద్వైత
స్థితి కోసం అంతరమైన చైతన్యం అభిలషించే
అవ్యక్తమైన ఆధ్యాత్మిక ఇచ్ఛను నిరూపించగల
శక్తి భాగవతానికి ఉంది.

ఇందువల్లనే భాగవతాన్ని రెండు
తీరులుగా చదవాలని పెద్దలంటారు. 1. భగవత్పరంగా
2. భాగవతుల పరంగా. ఈ రెంటికి సమ
న్వయం లేనినాడు భాగవతదర్శనం కాదని వాక్కు.

భాగవతంలో కథలనేకం. "కథా
ఇమాస్తే కథితా మహాత్మనామ్" అని వ్యాసుడంటాడు.
భాగవతంలోని కథ నిజమా? కాదా? అన్న సందేహం
కలగవచ్చు. అయితే ఈ కథావిధానాన్ని అద్వైతపు
కోణం నుంచి ఆలోచించినప్పుడే ద్రష్ట కవిహృదయం
చేరగలడని భావం. ఇది నిజం కానినాడు స్తంభం
నుండి సింహం ఆవిర్భవించడం, ఏడేళ్ళ బాలుడు
గోవర్ధనం ఎత్తడం మొదలైన వన్నీ అసందర్భాలే
అవుతాయి.

శాంతరస ప్రధానమైన సంస్కృత భాగవతాన్ని
పోతన తన భక్తి, ప్రతిభలతో భక్తిరస మహార్ణవంగా
మలచాడు. భాగవతాన్ని అనేకులు ముద్రించారు.
చాలామంది ఏదో ఒక్క ఘట్టాన్నో లేక ఒకటి
రెండు స్కంధాలన్నో, వ్యాఖ్యాన, టీకాసహితంగా
ముద్రించారు. భాగవతానికి ప్రాచీనమైన, అత్యుత్తమమైన
వ్యాఖ్య పాలపర్తి నాగేశ్వరశాస్త్రులు రచించారు. ముద్రణా
సౌకర్యాలు సరిగా లేని రోజుల్లో సుమనోల్లాసినీ ముద్రాక్షర
శాలలో 1884 డిసెంబరులో దశమస్కంధం పూర్వభాగం
ముద్రితమైంది. ఇది శిథిలం కాబోతుంటే 1992లో
శ్రీ సర్వారాయ ధార్మిక విద్యాట్రస్టు 660 పుటలతో పూర్తి
స్కంధాన్ని బొమ్మలతో ముద్రించింది. 1887 జనవరిలో
రెండవ భాగంగా అష్టమనవమ స్కంధాలు రెండువందల
పుటలతో సుమనోమనోల్లాసినీ ముద్రాక్షరశాలలో ముద్రింప-
బడింది. ఈ ప్రతొకటి ఆంధ్రసారస్వత పరిషత్తులో
శిథిలావస్థలో ఉంది. ఆ తర్వాత తంజానగర
తేవప్పెరుమాళ్లయ్య పరిష్కరించగా ఆనంద సంస్థవారి

ముద్రణాలయంలో ముద్రింపబడింది. వావిళ్ళ వారు కూడా
ప్రచురించారు. రాయల్ అండ్ కో కంపెనీ వారు 1954లో
ముద్రించిన ప్రతి దొరకాలి. వీటిలో పాలపర్తి వారి వ్యాఖ్యాగ్రంథం,
వావిళ్ళ వారు ప్రచురించిన ప్రతులే లభ్యమవుతున్నాయి.
రవీంద్ర పబ్లికేషన్స్ వారు లఘుటీకతో 1962లో ముద్రిం
చారు. ఇవిగాక రుక్మిణీ కల్యాణం, గజేంద్ర మోక్షం,
వామనచరిత్ర వంటి ఘట్టాలను లఘువ్యాఖ్యలతో,
టీకలతో చాల మంది ప్రచురించారు. ఈ విధంగా
ప్రచురణమైన సంపూర్ణ వ్యాఖ్య శ్రీపాలపర్తి నాగేశ్వరశాస్త్రి
వ్రాసిన వ్యాఖ్య. ప్రథమంగా ఆ వ్యాఖ్యను పరిశీలిద్దాం.

భాగవతానికి పాలపర్తివారు వ్రాసిన వ్యాఖ్య అత్యుత్తమమైంది. ఈ వ్యాఖ్య చదివిన సహృదయులు వ్యాఖ్య అద్భుతమనీ, భాగవతానికి సరైన వ్యాఖ్య ఇదేననీ నిస్సందేహంగా మెచ్చుకుంటారు. పోతన హృదయాన్ని అవగతం చేసుకొని భగవత్, భాగవతుల పరంగానూ; లౌకిక అలౌకికార్థాలతో, భావాలతో; అద్వైతపరంగాను, ఆధ్యాత్మిక తత్త్వ పరంగా వ్యాఖ్య వ్రాశారు. సుప్రసిద్ధ ఆధ్యాత్మిక, వేదాంత యోగశాస్త్రగ్రంథమైన సీతారామాంజనేయ సంవాదం వంటి గ్రంథానికి సంపూర్ణ వ్యాఖ్య వ్రాసిన పాలపర్తి వారి పాండిత్యం భాగవతానికి వ్యాఖ్య వ్రాయడంలో ఉపకరించిందేమో! శాస్త్రిగారు భాగవతంలోని ప్రధాన స్కంధాలైన అష్టమ, నవమ, దశమ స్కంధాలకు వ్యాఖ్య వ్రాసారు.

ఈ వ్యాఖ్యలలో వ్యాకరణాది గ్రంథ ప్రమాణాలు, పాఠాంతరాలు, అలంకారాదులు చాల తక్కువగా పేర్కొబడ్డాయి. వేదవేదాంత, ఉపనిషత్, స్మృత్యాదులను ప్రమాణాలుగా ఇస్తూ ప్రతిపద్యానికి లౌకిక-అలౌకిక అర్థ తాత్పర్యాలు ఇవ్వబడ్డాయి. పద్యాలలోని

లక్షణార్థాన్ని పేర్కొనేటప్పుడు టీక అని, గూఢార్థ వివరణ సందర్భంలో విశేషార్థము అనే శీర్షికలు ఇవ్వబడ్డాయి. ఈ వ్యాఖ్య శ్లేషద్వ్యర్థి కావ్య వ్యాఖ్యాతలకు ఆదర్శంకాగలదు. ఎస్వీ రామారావుగారు "భాగవత హృదయావిష్కరణం కావించే సమగ్ర వ్యాఖ్యలింత వరకూ వెలువడక పోయినా, టీకాప్రాయములైన వ్యాఖ్యలు కొన్ని లేకపోలేదు..."[1] అంటూ భాగవత తత్త్వం వివరించే వ్యాఖ్యలు లేవని వాపోయారు. కానీ పాలపర్తివారి వ్యాఖ్య చదివితే ఈ లోటు తీరిందనవచ్చు. భాగవతం శ్లేషకావ్యమనిపించే విధంగా; భగవత్పరంగాను, భాగవతుల పరంగాను వ్యాఖ్య వ్రాసారు.

భాగవద్హృదయం ఏమిటి? శ్రీకృష్ణుని మురళీ స్వరం విన్న గోపికలకు ఇంతటి పారవశ్యమా? క్షణాల్లో లంకను దహనంచేసిన ఆంజనేయునికి ఇంతటి శక్తియా? ఆడఏనుగులతో అడవిలో స్వైరవిహారం చేసే ఏనుగుకు ఇంతటిస్వేచ్ఛయా? ఒక బాలుడి కోసం విష్ణువు స్తంభంనుండి రావడమా? ---ఈ విధంగా ధర్మసందేహాలు కలుగవచ్చు. అయితే పాలపర్తివారి వ్యాఖ్య చదివితే ఏవం విధమైన సందేహాలన్నీ విచ్ఛిన్నంకాగలవు. శ్రీకృష్ణుని

1. ఎస్వీరామారావు: అన్వీక్షణం. పు. 29, 30.

చేతిలోని మురళి మురళి కాదు. గోపికలు గోపికలూ కాదు అడవి అడవీ కాదు. లంక లంకే కాదు. ఆంజనేయుని తోకనున్న నిప్పు నిప్పూ కాదు . . . . అని పాలపర్తివారి వ్యాఖ్య చదివితే పాఠకుడికి బాధపడుతుంది.

అష్టమస్కంధంలో గజేంద్రమోక్షం తెలుపబడింది. ఇందులో గజేంద్రుడు అడవిలో స్వైర విహారం వర్ణింపబడింది. అందులో ఈ క్రింది పద్య వ్యాఖ్యను చూడండి.

" కలభంబుల్ చెరలాడు, బల్వలములాఘూర్ణించి మట్టాడుచున్
ఫలభూజంబులు రాయుచుం జివురు జొంపంబుల్ వడిన్మే
యుచుం
పులుల న్గారెను, బోతుల న్వృకముల న్బోనీక శిక్షించుచున్
గొలకుల్ రొచ్చు కలంచుచున్ గిరులపై గొబ్బిళ్లుగ గీరాడుచున్"[1]

టీ. కలభంబులు = గున్నయేనుగులు, పల్వలముల్ = నీటిపడియలను, ఆఘూర్ణించి = మోరాచాచి, మట్టాడుచున్ = అడుగుగా త్రొక్కి నడచుచు, ఫలభూజంబులు = పండ్ల వృక్షములను, రాయుచున్ = ఒరయుచును, చివురు జొంపంబులు = చిగుళ్లగుబురులను- దట్టముగా చిగిర్చియుండు చిగుళ్లను, వడిన్ = వేగముగ, మేయుచును - పులులను, కారెనుబోతులను, వృకములన్-

1. ఆం. మ. భాగ. 8స్కం. 29 ప.

తోఁడేళ్లను , పోనీక = తొలఁగి పోనియ్యక , శిక్షించుచును బాధించుచును, ఇరులపైన్ = కొండలమీద , గొబ్బిళ్లు = గొబ్బిళ్లగాఁ - వినోదపు ఆటలుగాఁ , కొరండుచున్ = కొమ్ముల తో మట్టి కెల్లగించి యెగఁజల్లుచును , చెరలాడున్ = విహరించును .

తా॥ ఆ వనము నందు ఏనుఁగు గున్నలన్నియు నీటపడియలను మూచూచి త్రొక్కి త్రొక్కి యడుసు చేయుచు, పండ్ల మ్రాఁకులను ఒరసికొని పోవుచు, దట్టముగాఁ చిక్కియున్న చిగుళ్లను మేయుచు, తమకెదురు పడిన పులుల మొదలుగాఁ గల మృగములను తప్పించుకొని పోనీక, పట్టి బాధించుచు, సరస్సులలో దిగి నీళ్లు కలియఁబెట్టుచు, కొండనెత్తములలో కొమ్ములతో మన్ను కెల్లగించి యెగఁజల్లి యాడుచును విహరించెనని తాత్పర్యము.

విశేషార్థము

టీ॥ కలభంబులు = జీవులను పిల్ల ఏనుఁగులు, పల్వలములు = జన్మకారణములైన కర్మలనుగుంటలను , ఆఘ్రాణించి = వాసన చూచి , మట్టాడుచున్ = లో పడుచుచు , ఫల భూజంబులన్ = కర్మజన్యములైన దేహములనెడి వృక్షములను , రాయుచున్ = ఒరపిడి చేయును. చివురు

జొంపంబులు = ప్రారబ్ధకర్మశేషములను తీఁగకొమ్మలను, మేయుచున్ = భక్షించుచు, పులులన్ = కామక్రోధములనెడి పులులను, కారెనుబోతులన్ = అజ్ఞానములను అడవి దున్నలను, వృకములన్ = దారాపుత్రాదులనెడి తోఁడేళ్లను, పోనీక = స్వేచ్ఛగా సంచరింపనీక, శిక్షించుచున్ = ఆజ్ఞాపించుచు, కొలఁకుల = విధ్యుక్తములైన స్వాచారములనెడి గుండులయందు చొచ్చి = ప్రవేశించి కలంచుచున్ = కలఁతను పొందుచు, గిరులపైన్ = ప్రకృతి రూపములైన దేహములను కొండలమీఁద, గ్రొబ్బిళ్లు గోరాడుచున్ = జాగ్రత్స్వప్నసుషుప్తులయందలి వ్యాపారములనెడి ఉత్పాత కేళులతోఁ ద్రవ్వుచు, చెరలాడుచున్ = తిరుగుచుండెను.

తా॥ ఇట్లు బ్రహ్మజ్ఞానము గల జీవములు జ్ఞానము చేత ఆగామిసంతతములను నశింపఁజేయుచు కామాదులను అణఁచి సమస్త కర్మలను తిరస్కరించి ప్రారబ్ధ శేష పర్యంతము దేహముల యందు గ్రీడించుచుండునని భావము.”

ఈ వ్యాఖ్యాలూ వ్యాఖ్యాత మొదట పద్యం

చదువగానే పాఠకుడికి స్ఫురించే కథార్థాలను పేర్కొన్నారు.

తర్వాత విశేషార్థాలుగా ఏనుగులను, పులులను, ఆఁడేళ్ళను అరిషడ్వర్గ ప్రతీకలుగా శబ్దార్థాలు: వాచ్యార్థం ఇచ్చారు. ఏనుగులనే జోళ్ళు; కామక్రోధాలనేవి పులులు, అజ్ఞానమనే అడవిదున్నలు; భార్యా పుత్రులనేవి ఆఁడేళ్ళగా వ్యాఖ్యానిత పద్యభావాన్ని జ్ఞాన మార్గంలో విశ్లేషించారు.

భాగవతం నవమస్కంధంలో శ్రీరామచరిత్ర చెప్పబడింది. ఈ భాగానికి కూడా పాలపర్తి వారు చక్కని వ్యాఖ్యనందించారు. శ్రీరామచరిత్రలో సుందరకాండకుగల ప్రత్యేకత అందరికీ తెలిసిందే. ఇందులో హనుమంతుడు అమ్మవారిని దర్శించి, రాక్షసులబలాన్ని పరీక్షించి, రావణకుమారుడైన అక్షయకుమారుణ్ణి చంపిన తర్వాత లంకాదహనం చేసాడు. లంకాదహన ఘట్టంలోని పోతన పద్యానికి పాలపర్తి వారి వ్యాఖ్య చూడండి.

"సముదీర్ణత ననిలసుతుం
డమరాహిత దత్తవాల హస్తాగ్నుల భ
స్మము చేసె నిరాతంకన్
సమదాసుర సుభట విగత శంకన్ లంకన్'[1]

---

1. ఆం. మహా భాగ. 9స్కం. 257ప

టీ॥ సముద్రగతన్ = మిక్కిలి విజృంభణము చేత, అనిలసుతుండు
= హనుమంతుడు, అమరా---ఘ్నలన్ = అమరాహిత - దేవ
శత్రువులైన రాక్షసులచేత, దత్త = ఇయ్యఁబడిన, వాలహుతాగ్నులన్
= తోఁకతో చేతపట్టుకోఁబడిన నిప్పులచేత, నిరాతంకన్ =
భయము లేనిదియు, సమ--శంకన్ - సమద = మదముతోఁ
గూడిన, అసుర = రాక్షసులయొక్క, సుభట = మంచి భటులచేత
విగత = పోయిన, శంకన్ = భయము గలదైన, లంకన్ = లంకా
పట్టణమును, భస్మము చేసెన్ = కాల్చి బూడిదగాఁ జేసెను.

తా॥ వాయుపుత్రుఁడైన హనుమంతుఁడు మిక్కిలి రేఁగిన
వాఁడై రాక్షసులు తన తోఁకను అంటించిన నిప్పుచేత చేతు
లతో త్రిప్పి త్రిప్పి ఎన్నఁడును భయము నెరుఁగనిది
యు, మదించిన మంచి రాక్షసభటులచేత భయమును
తొలఁగింపఁబడినదియు నైన లంకాపట్టణమును కాల్చి
బూడిదగాఁ జేసెనని తాత్పర్యము.

విశేషార్థము

టీ॥ సముద్రగతన్ = నిర్వికల్ప నిష్ఠయందు తనకుఁగల ద్రఢి
మ చేత, అనిలసుతుండు = అనంత్యనేనేత్యనిల:, అనప్రాణ
నో ఇతని చేత బ్రతుకుదురని అర్థము. గనుక జననమరణ
ములు లేకుండ ఎల్లప్పుడు తాను బ్రతికియుండునట్లు

చేయునది బ్రహ్మవిద్య, ఆ బ్రహ్మవిద్యను అభ్యసించి
బ్రహ్మనిష్ఠ చేయగా ఆ నిష్ఠ యందు తానే తానుగా పుట్టినది
అపరోక్ష జ్ఞానరూప పరబ్రహ్మము. అపరబ్రహ్మమయుండైన
బ్రహ్మవేత్త యనెడు ఆంజనేయుండు, అమరాహిత దత్త
వాల హుతాగ్నులన్ - అమర = బ్రహ్మవేత్తలయందు, అహిత =
పగగలిగి, సలయ విక్షేప కషాయ రసాస్వాద సంశయాసంభావన
విపరీత భావనలనెడు గుణములుగల అజ్ఞానులనెడు రాక్షసుల
చేత, దత్త = ఇయ్యంబడిన, వాల హుతాగ్నులన్ = బ్రహ్మ
నిష్ఠ చేతం గలిగిన అపరోక్ష జ్ఞానాగ్ని చేత - అనంగా అజ్ఞాన
జన్యమైన అనాద్యవిద్యా రూపమగు సంసారము సత్యమని
దాని యందు ఆసక్తి గలిగి కొంత కాలము మెలంగుచు ఆ సంసార
మందలి దుఃఖములనోరువం జాలక సద్గురువుల వద్దం జేరి
బ్రహ్మ విచారణ చేయుట చేతనే అహం బ్రహ్మాస్మియను
అపరోక్ష జ్ఞానము లభించుచున్నదని భయము లేనిదియును-
అనంగా నశింపం జేయ శక్యముగాని దనుట, సుభట = మంచి
బంట్లు చేత, విగత శంకన్ = నశింతుననెడు దిగులు లేనిదియు
నైన, లంకన్ = సత్వ రజస్తమో గుణములనెడు ఆవరణముగ
ల లంకా పట్టణమును, భస్మము చేసెను = మొదలంటం
గాల్చెను.

ఈ వ్యాఖ్యలో అగ్నిని అపరోక్ష జ్ఞానాగ్ని అనీ, హనుమంతుని అపరోక్ష జ్ఞానరూప పరబ్రహ్మవేత్త అనీ, రాక్షసులను విపరీత భావనాగుణము కల అజ్ఞానులనీ, కామక్రోధాది రాక్షసులనీ, లంకను సత్త్వరజస్తమోగుణాలు గల ప్రకృతి అనే ఆవరణమనీ వ్యాఖ్యానించడం విశేషం. ఇదే విధంగా మరికొన్ని అంశాలను కూడా చూద్దాం.

శ్రీకృష్ణుని చేతిలోని మురళీనాదం గోపికలనే గాక పశుపక్ష్యాదులను సైతం సమ్మోహితులను చేసిందనే విషయం అందరికీ తెలిసిందే. పాలపర్తి వారు పిల్లనగ్రోవి ధ్వనిని ఏ విధంగా వ్యాఖ్యానించారో చూడండి:

"నవ మాధుర్యము గల్గు కృష్ణుమురళీనాదామృత స్యందమున్
చెవులం జొచ్చి . . . . . . ."[1]

ఈ పద్యానికి అర్థతాత్పర్యాలు ఇచ్చిన తర్వాత విశేషార్థాల్ని ఈ విధంగా వ్యాఖ్య ఇవ్వబడింది.

"నవమాధుర్యము గల్గు కృష్ణుమురళీనాదామృత స్యందమున్: 'పశుర్వేత్తి శిశుర్వేత్తి వేత్తిగాన రసం ఫణీః'

1. ఆం. మ. భాగ. దశమస్కంధం. 1043 ప.

అను ప్రమాణము చేత గాన రసము సర్వోత్కృష్టమైనది.
గనుక కృష్ణుడనెడు బ్రహ్మవేత్త యొక్క నవ = ఎన్నుడు
వినని - అనగా లోకమునందు ఆభాసవేదాంతులు
ఉపదేశించు బ్రహ్మవిద్య పరోక్షబ్రహ్మవాదమునే తెలు
పును. అపరోక్షబ్రహ్మవాదమనగా, జిజ్ఞాసువు బ్రహ్మ
వేత్త యయిన వానిని స్వామీ! బ్రహ్మమేది యని అడిగి
నేని (తత్త్వమేవ త్వమేవతత్ తత్త్వమసి) అను వాక్య
ము చెప్పి అప్పా! నీవే బ్రహ్మమని తెలుసుకో అని
యుపదేశించునదిగాని ఏలో ఒకవస్తువు చిద్రూప
ము చిన్మాత్రము అతిరిక్తము నిర్గుణము అగునది
యున్నది. దానిని భజింపుమని అదృష్టాశ్రుతులాం
విద్యో తరుణోపాయుడైన ఆభాసవేదాంతి బోధించు
రీతిని బోధించుట కాదు. ఇట్లెవ్వరును బోధింత
నందున ఈ బ్రహ్మ బోధ నూతనమైనదనుట.
మాధుర్యము గల్గ = మాధుర్యమనగా అమృతము, మోక్షము
మోక్షము నిచ్చునది యని యర్థము. కృతకృత్యులైన
వారు ఈ యపరోక్షబ్రహ్మ విద్యను శ్లో॥ తద్విద్ధి
ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా। ఉపదేక్ష్యంతి
తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వదర్శినః। శ్రు॥ తద్విజ్ఞానార్థం

స్వగురుమేవాభిగచ్ఛేత్ సమిత్పాణిం శ్రోత్రియం బ్రహ్మనిష్ఠమ్॥ అనేది శ్రుతి స్మృతుల చాటుచున్న అంశం. కువల్గా అడుగు వానికుపదేశింతురు. మురళీనాదామృతస్వాంతమున్ : పిల్లన గ్రోవి ధ్వని వలె మనోహరమైన మహావాక్యములు చెవుల, జొచ్చె ....."

ఈ పద్య వ్యాఖ్యలో శ్రీకృష్ణుడు కృష్ణుడే కాదు. బ్రహ్మవేత్త. సాధారణబ్రహ్మవేత్తలు చెప్పే బ్రహ్మజ్ఞానం గాక క్రొత్తదైన బ్రహ్మజ్ఞానాన్ని వినిపించే అతని మాటలకు సంకేతం మురళి. అట్టి మురళీ గాన రస మాధుర్యం చెవుల జొచ్చిందనడం. మాధుర్య శబ్దార్థాన్ని మోక్షము, మోక్షమునిచ్చునది, అమృతము అని వ్యాఖ్యానించారు. ఈ మాధుర్యమే శ్రీకృష్ణుని వేణుగాన మహిమ.

ఈ విధంగా ఈ వ్యాఖ్యలో ప్రతి పద్యానికి వ్యాఖ్య ఇవ్వబడింది. ఆ విశేషాలు చెబుతూపోతే కోకొల్లలైన అంశాలు, విశేషాలు తెలియవస్తాయి. ఇంతటి చక్కటి వ్యాఖ్యనందించిన సంపత్రి వారికి భాగవత పాఠకులు, భక్తరసప్రియులు చేతులు జోడించవలసిందే.

బులుసు వెంకటరమణయ్య వ్యాఖ్య:

బులుసు వెంకట రమణయ్యగారు అనేక గ్రంథాలకు లఘుటీకలు, లఘువ్యాఖ్యలు వ్రాసిన పండితులు. వీరు భాగవతంలోని ప్రథమస్కంధం మొదలు సప్తమ స్కంధం వరకు పరిష్కరణతో కూడిన లఘుటీక వ్రాసారు. 776 పుటలతో మొదటిభాగం 1962లో ముద్రింపబడింది.

ఈ గ్రంథ ప్రకాశకులైన రవీంద్ర పబ్లిషింగ్ హౌస్ వారు ముందుమాటలో ఈ లఘుటీక గూర్చి ఈ విధంగా పేర్కొన్నారు. "... ప్రస్తుత ముద్రణమునందు పాఠాంతరములున్నయు, జూచి, బడి, యుచితములని తోచిన పాఠములే గ్రంథమున, జేర్పబడినవి. ఆవశ్యకములని తోచిన పదముల కర్థములు కొన్ని యెడల వివరణాలు వ్రాయబడినవి. గ్రంథము పెరిగిపోవునను నాశయముచే నర్థవివరణ సందర్భమున సంగ్రహపద్ధతియే అవలంబింపబడినది. పూర్వ ముద్రణములందు సరిగాలేని పాఠములందు సందర్భానుసారముగ సవరింపబడినవి."

ఇందులో కేవలం కఠిన పదాలకే అర్థాలు ఇవ్వబడ్డాయి. లఘుటీక అధఃసూచికలో ఇవ్వబడింది.

తాత్పర్యం ఇవ్వలేదు. పాఠాంతరాలు మాత్రం ఇవ్వబడ్డాయి. సాధుపాఠనిర్ణయం గాని; శబ్దార్థ నిర్ధారణలు గాని చేయబడ లేదు.

“ పాదవిభేదంబున మర్త్యాదలను --- విజులు పాదబుద్ధి రతులగుదురిలన్”[1] ఈ పద్యానికి ‘పాదబుద్ధి - పాపబుద్ధి అని పాఠాంతరము’ అన్నారు. ఈ విధమైన విషయాలు తప్ప మరే విశేషాలు ఈ టీకలూ పేర్కొనబడలేదు.

1. ఆం. మ. భాగ. తృతీయస్కంధం. 135 ప

భాగవతంలోని కొన్ని భాగాలకు లఘువ్యాఖ్యలు అనేకం వచ్చాయి. ఇందులో రుక్మిణీ కల్యాణం, గజేంద్రమోక్షం వంటి ఘట్టాలను ఐహిక ఆముష్మిక సుఖాలకై, కష్ట నివారణార్థం తెలుగువారు పారాయణం చేస్తారు. ఈ భాగాలకు అనేక లఘువ్యాఖ్యలు, టీకలు వచ్చాయి. వీటితో పాటు వామనచరిత్ర, ప్రహ్లాదచరిత్ర వంటి వాటికీ లఘువ్యాఖ్యలు వ్రాయబడ్డాయి. ఈ భాగాలను శ్రద్ధతో అనేకమంది ముద్రించి, ముద్రింపించి ప్రకటించారు. ఆ ముద్రణాలు కొన్ని ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. గజేంద్రమోక్షము: టీకాతాత్పర్యకర్త జనమంచి వేంకట సుబ్రహ్మణ్య శర్మ: రాయల్ అండ్ కో పబ్లిషర్స్, కడప: 1949లో ముద్రించారు. 96 పుటలున్నాయి.
2. గజేంద్రమోక్షము: టీకాతాత్పర్యకర్త ఆదినారాయణయ్య, ఆనంద ముద్రాక్షరశాల, మద్రాసు. 1909లో ముద్రించారు. 109 పుటలు ఉన్నాయి.

3. గజేంద్రమోక్షము: టీకాతాత్పర్యకర్త పేరు లేదు. రామా అండ్ కో, ఏలూరు, 1923లో ముద్రించారు. 109 పుటలున్నాయి.

4. గజేంద్రమోక్షము: టీకాతాత్పర్యకర్త పేరు లేదు; వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్; చెన్నపురి 1913లో ముద్రించారు. 110 పుటలున్నాయి.

5. గజేంద్రమోక్షము: టీకాతాత్పర్యకర్త పేరు లేదు; ఎ.కణ్ణాన్ సెట్టి అండ్ కంపెని; మద్రాసు, 1923లో ముద్రించారు. 107 పుటలున్నాయి.

6. రుక్మిణీకల్యాణము: టీకాతాత్పర్యకర్త బొగ్గుల ఆదినారాయణయ్య; ఎ.కణ్ణాన్ సెట్టి అండ్ కంపెని, మద్రాసు, 1924లో ముద్రించారు. 134 పుటలున్నాయి.

7. రుక్మిణీకల్యాణము: టీకాతాత్పర్యకర్త చెన్నుభట్ల వేంకట కృష్ణ శర్మ.

8. రుక్మిణీకల్యాణము: టీకాకర్త కొత్తపల్లి సుందరరామయ్య; వేంకట్రామా అండ్ కో; ఏలూరు; 1933లో ముద్రించారు. 99 పుటలున్నాయి.

9. రుక్మిణీకల్యాణము: టీకాతాత్పర్యకర్త పేరు లేదు; ఆర్.వేంకటే
శ్వర్ అండ్ కంపెనీ; 1929లో ముద్రించారు.
134 పుటలున్నాయి.

10. రుక్మిణీకల్యాణము: టీకాతాత్పర్యకర్త పేరు లేదు, మారుతీరాం
అండ్ సుందరరాం అండ్ కో; బెజవాడ,
1925లో ముద్రించారు. 87 పుటలున్నాయి.

11. ధ్రువోపాఖ్యానము: టీకాతాత్పర్యకర్త పేరు లేదు; వావిళ్ల రామ
స్వామిశాస్త్రులు అండ్ సన్స్; చెన్నపురి; 1926
లో ముద్రించారు. 148 పుటలున్నాయి.

12. వామనచరిత్రము: టీకాతాత్పర్యకర్త పేరు లేదు; ఆర్యపుస్త
కాలయం; రాజమహేంద్రవరము; 1930లో
ముద్రించారు.

13. ప్రహ్లాదచరిత్రము: టిప్పణి కర్త పేరు లేదు; రామకృష్ణా ప్రింటిం
గ్ వర్క్సు; తెనాలి; 1929లో ముద్రించారు.
పద్యాలు 138 పుటలలోను, టిప్పణి 18 పుటల
లో ఉన్నవి.

14. కుచేలోపాఖ్యానము: టీకాతాత్పర్యకర్త పేరు లేదు; వావిళ్ల
రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్; చెన్నపురి,

1966లో ముద్రింపబడింది.

15. శ్రీరామచరిత్రము : లఘువ్యాఖ్యాకర్త గాడిచర్లహరిసర్వోత్తమ రావు ; సర్వోదయ ప్రెస్; విజయవాడ ;1972 జులైలో ముద్రింప బడింది. 88 పుటలు ఉన్నాయి.

16. గట్టు ప్రభు కృతవ్రాసిన కుచేలోపాఖ్యానము : టీకాకర్తపేరు లేదు; వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్; మద్రాసు. 1920లో ముద్రించారు ; పద్యాలు 84 పుటల్లో, టిప్పణి 20 పుటల్లో ఉన్నవి.

పై పేర్కొన్న లఘువ్యాఖ్యలు ; టిప్పణులలో గజేంద్ర మోక్షం, రుక్మిణీకల్యాణాలకున్న ప్రతులన్నింటిలోనూ ఒకే మాదిరి అర్థతాత్పర్యాలున్నాయి. అర్థాలు అంటే ఒకే పదానికి ఇంచుమించు సమానార్థ పదం ఇవ్వడమే. ఈవిధంగా ఇచ్చే పదం మార్పుగా కొన్ని ప్రతులలో కనిపిస్తుంది. గజేంద్రమోక్షానికి ఉన్న ఏడుప్రతుల్లో వావిళ్లవారి ప్రతి, రామా అండ్ కో వారి ప్రతి ఒక విధంగాను ; వి.కణ్ణన్ సెట్టి అండ్ కంపెనీ, వెంకటకృష్ణమసెట్టి అండ్ సన్స్ వారిప్రతి ఒక తీరులో ఉన్నాయి. వి. కణ్ణన్ సెట్టి అండ్ కంపెనీ వారు ముద్రించిన ప్రతి మరియు ఆదినారాయణయ్యగారి వ్యాఖ్య ఈ క్రింది

విధంగా ఉంది. గజేంద్రుని రక్షించడానికై వెళ్ళే విష్ణువు వెంట నడచే లక్ష్మీదేవి స్థితిని వర్ణించే పద్యం ఇది.

"అడిగెదనని కడువడిఁ జను
నడిగినఁ దను మగుడ నుడువఁడని నడయుడుగున్
వెడవెడఁ జిడిముడిఁ దడఁబడ
నడుగిడు నడుగిడదు జడిమ నడుగిడు నెడలన్"[1]

టీ॥ అడిగెదనని = పోయెడి చోటు నడిగి తెలిసికొనెదనని, కడువడిన్ చనున్ = మిక్కిలి త్వరలోఁ బోవును. అడిగినన్ = అట్లు అడిగిన పక్షమున, తనున్ = తన్ను (తనకు), మగుడన్ నుడువఁడని = బదులు చెప్పఁడని, నడయుడుగున్ = పోవుటను మానుకొనును, వెడవెడన్ = మెల్లమెల్లఁగా, చిడిముడిన్ తడఁబడన్ = తొట్రుపాటు గలుగుచుండఁగా, అడుగిడున్ = అడుగుపెట్టును; అడుగు ఇడు నెడలన్ = నడచుచుండునప్పుడు, జడిమన్ = [నడచుశ్రమచేత] విశ్లేష్టయై; అడుగు ఇడదు = అడుగఁ బెట్టదు.

ఆ॥ ఇట్లు పోవుచున్న లక్ష్మీదేవి, తనభర్త యగు విష్ణుమూర్తి పోయెడు చోటు నడుగఁదలఁచి వడిగాఁ బోవుచు నట్లడిగిన యెడల బదులు చెప్పునో చెప్పఁడో యను సందేహము చేతఁ

---

1· గజేంద్రమోక్షము. 85 ప

దాను బోయెడు వడిని మాఱుమాఱుచు, గాజ్లు ఱాల్లు పడుచుండ మెల్లమెల్లగా నడచుచు వలపటచేత నడుగుపెట్టి, జాలక కొంత నిలుచుచు శిశితని బోవుచుండెను.”

ఇప్పుడు రామాలింగ్ కో మరియు వావిళ్ల వారి ప్రతులలో ఇదే పద్యవ్యాఖ్య చూడండి.

“ అడిగెదన్ అని : తననాథుఁడు వచ్చుటకేఁగుచున్నాఁడో అడిగి తెలుసుకొనెదనని ; కడువడిన్ : మిక్కిలి తొందరతో, చనున్ : పోవును, అడిగినన్ : అడిగినపిమ్మట, తనున్ మగడున్ నుడువఁడు అని : పనితొందరలో బదులు చెప్పునో, చెప్పఁడో అని నడ ఁడుగున్ : ముందుకు నడచును, అడుగు ఇడు నెడన్ : అడుగు పెట్టునపుడు, జడిమన్ : వెఱపుచేత, అడుగు ఇడదు : కాలెత్తి పెట్టదు.

తా॥ ఆ లక్ష్మీదేవి ముందుకు, బోయి తనప్రాణనాథుఁడంత : వేగిరముగా నెచ్చటికేఁగుచున్నాఁడో తెలియఁగోరి ముందుకడుగు పెట్టును. తనకతఁడు బదులు చెప్పునో చెప్పఁడో యని యడుగుఁ బెట్టకుండును. మరల మెల్లమెల్లగా తొట్రుపాటుతోఁ గూడునొక యడుగు ముందుకు, పెట్టి,

చోయి యేమునో యని వెఱచి యడుగ పెట్టకనిలచి.
పోవును''

రామా అండ్ కో, వావిళ్ళవారు లక్ష్మీదేవి వెఱపు కారణంగా విష్ణువుని వెళుతున్నది ఎక్కడికో అడగ లేదన్నారు. ఆదినారాయణగారు, కణ్ణాకొసెట్టిగా ప్రతి రెంటిలో లక్ష్మీదేవి త్వరగా నడవలేక అలసట కారణంగా విష్ణువుని వెళుతున్నది ఎక్కడికో అడగలేదని ఉంది. లక్ష్మీదేవి విష్ణువునకు భయపడటమేమిటి? కనుక ఆదినారాయణగారి వ్యాఖ్యయే సరైందని చెప్పవచ్చు.

రుక్మిణీకల్యాణ లఘువ్యాఖ్యలు కూడా ఇదే విధంగా ఉన్నాయి. కొన్ని చోట్ల అర్థతాత్పర్యాలతోపాటు అలంకారాల పేర్లు ఇవ్వడం జరిగింది.

భాగవతంలో సంక్షిప్తంగా వర్ణింపబడిన శ్రీరామచరిత్రకు గాడిచర్లహరిసర్వోత్తమరావుగారు విపులమైన వ్యాఖ్య వ్రాశారు. ఈ వ్యాఖ్యలో టీక, తాత్పర్యం, వివరణం, వ్యాకరణాంశాలు, వివిధ పాత్రలకు సంబంధించిన ఇతర వివరాలు, వ్యుత్పత్తులు మొదలైన అంశాలు పేర్కొనబడ్డాయి.

"సవరక్షార్థము దండ్రి సంపఁ జని విశ్వామిత్రుఁడుం- --- దోడురా"[1] ఈ పద్యంలోని 'తోడురా' అన్న పదానికి 'తోడరా' అన్నది పాఠాంతరము. సర్వోత్తమరావుగారు 'తోడురా' పాఠాన్ని స్వీకరించి అది ఏ విధంగా స్వీకారయోగ్యమో ఈ విధంగా వివరించారు.

"స్వసాధారణముగ నిచ్చుపాఠము 'తోడరా' సరసంబయినది కాదు. ఏలయన విశ్వామిత్రుఁడు వెంటపోగానని అర్థము. ఇచ్చట విశ్వామిత్రుఁడు వెంటనుండుట విశేషము గాదు. అతఁడు దశరథుని యొద్దకుఁ బోయి రామలక్ష్మణులను దోడి తెచ్చుచున్నాఁడు. రామునకు విశ్వామిత్రుఁడు అనుచరుడుగ

.

---

1. శ్రీరామచరిత్రము. ౩౫

మాంత్రవము వచ్చుచుండెననుట. ఇట్లు పొసగదు. అతనికి తాటకాసంహారవిషయమున నాసక్తి గలదు. కావున రామునకు దనచే సాధ్యమగు సహాయ్యము చేయవలెనను కుతూహలము అతనికి, దప్పక యుండును. 'తోడురా' అను పాఠాంతరము 'తోడరా' యను దానికంటె రసవత్తరముగ నున్నది. 'తోడురా' యనునెడ 'తోడ' యందలి యర్థమును ఉన్నది. అంతకంటె నెక్కుడును గలదు. తాటకాసంహారమే ఈ పద్యమున విషయము. అప్పటికి విశ్వామిత్రుడు దీక్ష వహించి యుండలేదు. ... కావున 'తోడరా' యనుట కంటె 'తోడురా' యను పాఠము లెస్స" అని వ్యాఖ్య.

ఇందులో 'తోడురా' పాఠాన్ని, పదార్థ విషయమై చేసిన చర్చ పాఠకునికి శబ్దార్థ శక్తిని బోధిస్తున్నట్లున్నది.

ధ్రువోపాఖ్యానానికి, రామచరిత్రకు, కుచేలోపాఖ్యానానికి గల వ్యాఖ్యలు లఘువ్యాఖ్యలు. టీకా తాత్పర్యాలు; అక్కడక్కడ అలంకారాల పేర్లు ఇచ్చారు.

అలంకారాలను వివరించలేదు. ప్రహ్లాదచరిత్రకు గల టీక కావ్యం చివర అకారాదిక్రమంలో శబ్దార్థాలు ఇవ్వబడింది. పేర్కొన్న శబ్దార్థాలు కేవలం కొన్ని కఠినపదాలకే పరిమితమైనాయి.

గట్టుప్రభువు వ్రాసిన కుచేలోపాఖ్యానం మూడు ఆశ్వాసాలతో ఉన్నది. కావ్యం చివర ఆశ్వాసం సంఖ్య; పద్యసంఖ్య ఇచ్చి కఠినపదాలకే అర్థాలు ఇచ్చారు. తాత్పర్యం లేదు.

పోతన రచించిన భాగవత పురాణ కావ్యానికి చెప్పుకోదగినవి; అందుబాటులో ఉన్న వ్యాఖ్యలలో ప్రసిద్ధమైన వ్యాఖ్యానాలు ఇవి. వీటిలో పొలపర్తి నాగేశ్వరశాస్త్రి గారి వ్యాఖ్య శ్రేష్ఠమైనది.

## 2. విష్ణుపురాణవ్యాఖ్య :

భాగవతం తర్వాత వ్యాఖ్యలు వ్రాయబడిన మరో పురాణం విష్ణుపురాణం. ఈ పురాణాన్ని రచించినకవి వెన్నెలకంటి సూరన. విష్ణుపురాణం సంస్కృతంలో పరాశరకవి రచించాడు. సంస్కృత విష్ణుపురాణంలో దశావతారాలు, వ్రతధర్మ, వేదాంత, జ్యోతిశ్శాస్త్రాలకు సంబంధించిన విషయాలున్నాయి. కాని సూరన కేవలం దశావతారాల కథనే గ్రహించి ఎనిమిది ఆశ్వాసాల ప్రబంధంగా రచించాడు. ఇందులోని ప్రహ్లాదచరిత్రలో ప్రహ్లాదుడు తండ్రిని విష్ణుభక్తునిగా మార్చినట్లు వర్ణించారు. వావిళ్లరామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ చెన్నపురివారు 1955లో 390 పుటలతో వ్యాఖ్యాన సహితంగా ముద్రించారు. వ్యాఖ్యాత పేరు పేర్కొలేదు.

ఈ వ్యాఖ్యానం ఈ విధంగా ఉంది. అర్థసూచికలో పద్యసంఖ్య ఇచ్చి అర్థాలు పేర్కొన్నారు. కోశప్రమాణాలు చూపబడ్డాయి. కావ్యశైలి మొదలైన అంశాలు చర్చించ లేదు. ఈ వ్యాఖ్యానవిధానం తెలియడానికి ఒక పద్యవ్యాఖ్యానము చూడండి.

"నవసహస్ర యోజనముల సూర్యు నిరథం

ఆ| ఈషయొప్పు దాని నినుమడించి

యెనయ నూటయేబదేను లక్షల యోజ

నములు మొదలి యక్షముముల చరిత[1].

ఈష = నొగ, ఇనుమడించి: ఇబ్బడించి, ఎనయన్: కలయ, అక్షయ = ఇరుసు (దీనికి బండి చక్రమని అను రమునందు అర్థము వ్రాయబడి యున్నది. సందర్భమును బట్టి యిక్కడ యీ యర్థమగు చున్నది.)"

ఈ విధంగా ఈ వ్యాఖ్యలో అర్థం అవసరమైన పదాలకే అర్థాలు, కోశప్రమాణాలు, మరేదైనా విశేషాలు పేర్కోబడ్డాయి. వ్యాఖ్య అంతగా సమగ్రమైనది కాకపోయినా, పఠితకు కొంత సహకారిగా ఉండి కావ్యాన్ని అర్థంచేసుకోవడానికి ఉపకరిస్తుంది.

తెలుగులోని వ్యాఖ్యాన సంప్రదాయంలో పురాణకావ్యాలకు గల వ్యాఖ్యలు ఇవి. ఇవి పాఠకులకు అందుబాటులో ఉన్నవి. ఇక ఇతిహాస వ్యాఖ్యలను పరిశీలిద్దాం.

1. విష్ణుపురాణము. 3ఆశ్వా. 157ప

# మూడవ అధ్యాయం

# ఇతిహాస వ్యాఖ్యలు

3.1. ఆంధ్రమహాభారత వ్యాఖ్యలు :

తెలుగు వాఙ్మయానికి ఆద్యుడు నన్నయ. అందుకే విశ్వనాథవారు 'ఋషివంటి నన్నయ రెండవ వాల్మీకి' అన్నారు. తెలుగు సాహిత్య సంప్రదాయం నన్నయకు గురుస్థానాన్నిచ్చి గౌరవిస్తుంది. నన్నయ తర్వాతి కవులందరూ నన్నయమార్గాన్ని అనుసరిస్తూ ముందుకు పోయినవారే. ఈ మహాకవి రచించిన మహాభారతం ఆదికావ్యమై జనాదరణ పొందింది. ఆంధ్రమహాభారతంలో నన్నయ ఆది, సభాపర్వాలు, అరణ్యపర్వంలో మూడవ ఆశ్వాసంలో 142 పద్యాలవరకు తెనిగించాడు.

నన్నయ కవిత్వ లక్షణాలైన ప్రసన్నకథాకలితార్థయుక్తి, అక్షరరమ్యత, నానారుచిరార్థసూక్తి సంపదలను అనేకమంది విమర్శకులు విశ్లేషించి వ్యాఖ్యానించారు.

రెండున్నర పర్వాలతో ఆగిపోయిన ఆంధ్రభారత రచనను తిరిగి 200 సంవత్సరాల తర్వాత తిక్కన

పూరింపబూనుకున్నాడు. తిక్కన, నన్నయ ఆంధ్రీకరణా విధానాన్నే ____?____ అవలంబిస్తూ పదిహేను పర్వాలను పూర్తిచేసాడు. శృంగార, వీర, కరుణ, శాంత రసాలను పుష్టిగా పోషించాడు. విరాట పర్వం మొదలు స్వర్గారోహణ పర్వం వరకుగల రచనలాగ రాజనీతి, యుద్ధకుశలత, ధర్మవిరాలను నిర్దుష్టగా స్పష్టీకరించిన ____?____ నిపుణుడు. తిక్కన, యుద్ధపంచకంలో ప్రదర్శించిన ____?____ యుద్ధవర్ణనల నైపుణ్యం తిక్కన యుద్ధనీతి చతురతను నిరూపిస్తుంది.

దీర్ఘసమాసాలు తగ్గించి, అల్పాక్షరాలలాగ అనంతార్థాన్ని గుప్పించే తిక్కన శిల్పపు తెలుగుతోట. ధర్మాద్వైత భావంతో హరిహర నాథతత్త్వాన్ని చాటిన ప్రజాకవి.

ఆంధ్ర మహాభారతంలో మిగిలిఉన్న అరణ్య పర్వశేషాన్ని పూరించిన ఘనుడు ఎర్రాన. ఎర్రాన నన్నయ పేరుతో, నన్నయశైలితో భారతాంధ్రీకరణం పూనుకొని; తిక్కన శైలితో ముగించాడు. ఈ అరణ్య పర్వశేషంలో సావిత్ర్యుపాఖ్యానం, రామోపాఖ్యానం, యక్ష ప్రశ్నలు అనేవి చెప్పుకోదగినవి.

ఈ విధంగా ప్రతిభావంతులైన ముగ్గురు మహాకవులు తెలుగువారికి అందించిన ఈ భారతం తెలుగు వారికి ఆదర్శప్రాయమై, పంచమవేదమై, పూజనీయమై అలరారుతుంది.

ఇట్టి మహాగ్రంథాన్ని ముద్రించడం, వ్యాఖ్యాన సహితంగా ముద్రించడం ఏ ఒక్క వ్యక్తికి సాధ్యమైంది కాదు. సంస్థలకు మాత్రమే సాధ్యమైన పని.

ఇట్టి ఇతిహాసమయ కావ్యానికి సంపూర్ణ వ్యాఖ్య వ్రాయాలంటే పండితుడై యుండి, తనకున్న పాండిత్యాన్ని నలుగురకు అర్థమయ్యే రీతిలో తెలియజేయ గలిగి ఉండాలి. కేవలం పాండిత్యప్రకర్షను ప్రదర్శించడం కోసం వ్యాఖ్య వ్రాయడం గాక, కావ్య పరమార్థాన్ని, కవి హృదయాన్ని పాఠకులకు అర్థమయ్యే విధంగా ఉండాలి.

ఈ మహాగ్రంథానికి అనేక ముద్రణలు ఉన్నాయి. లఘువ్యాఖ్యలు, వ్యాఖ్యలు, టీకలు కొన్ని భాగాలకే వ్రాయబడ్డాయి. వ్యాఖ్యాన విలువలను బట్టి సంపూర్ణ వ్యాఖ్య అనదగిన వ్యాఖ్యలు ఇవి :

1. ఆది సభా పర్వాలు : చదలువాడ సుందరరామ శాస్త్రి

దండిగుంట సూర్యనారాయణశాస్త్రి వ్యాఖ్య

2. విరాట; ఉద్యోగ; అనుశాసనిక పర్వాలు : నేలటూరి పార్థ సారథి వ్యాఖ్య.

ఇవిగాక లఘువ్యాఖ్యలు; లఘువివరణాలు; టీకలు ఉన్న కొన్నిభాగాల ముద్రణాలు ఇవి:

1. ఆదిపర్వం : టీకాకర్త పళ్లెపూర్ణప్రజ్ఞాచార్యులు; ప్రకాశకులు చతుర్వేదుల పార్థసారథి; భారతగ్రంథ మాల, గుంటూరు-1.

ఒకటో ఆశ్వాసం నుండి నాల్గవ ఆశ్వాసం వరకు పద్యాలు 210 పుటలు కాగా కావ్యాంతంలోని లఘుటీక 29 పుటలున్నాయి. 1972లో ముద్రింపబడింది.

2. ఆదిపర్వం : టీకాకర్త పళ్లెపూర్ణప్రజ్ఞాచార్యులు; ప్రకాశకులు చతుర్వేదులపార్థసారథి; భారతగ్రంథమాల, గుంటూరు-1.

ఐదవ ఆశ్వాసం నుండి ఎనిమిదవ ఆశ్వాసం వరకు కావ్యం 268 పుటలు, లఘుటీక 28

పుటలలో ఉన్నాయి. 1972లో ముద్రింపబడింది.

3. సభాపర్వం : టీకాకర్త పళ్లెపూర్ణప్రజ్ఞాచార్యులు; ప్రకాశకులు చతుర్వేదులపార్థసారథి; భారతీగ్రంథమాల; గుంటూరు-1.

ఒకటి; రెండు ఆశ్వాసాలవరకు కావ్యం 133 పుటలు లఘుటీక 27 పుటలలో ఉన్నవి. 1972లో ముద్రింపబడింది.

4. అరణ్యపర్వం : టీకాకర్త పళ్లెపూర్ణప్రజ్ఞాచార్యులు; ప్రకాశకులు చతుర్వేదుల పార్థసారథి; ఒకటి రెండు ఆశ్వాసాల వరకు కావ్యం 172 పుటలు లఘుటీక 16 పుటలలో ఉన్నాయి. 1972లో ముద్రింపబడింది.

5. అరణ్యపర్వం : టీకాకర్త పళ్లెపూర్ణప్రజ్ఞాచార్యులు : ప్రకాశకులు చతుర్వేదుల పార్థసారథి, భారతీగ్రంథమాల; గుంటూరు-1.

మూడునాలుగు ఆశ్వాసాలువరకు కావ్యం 171 పుటల్లో టీక 18 పుటల్లో ఉన్నాయి. 1972లో ముద్రించారు.

6. అరణ్యపర్వం : టీకాకర్త పళ్లె పూర్ణ ప్రజ్ఞాచార్యులు; ప్రకాశకులు

చతుర్వేదుల పార్థసారథి : భారతీగ్రంథమాల
గుంటూరు-1.
ఐదో ఆశ్వాసం నుండి ఎనిమిదవ ఆశ్వాసం వరకు
కావ్యం 287 పుటల్లో టీక 20 పుటల్లో ఉన్నవి.
1973లో ముద్రింపబడింది.

7. విరాటపర్వం: టీకాకర్త పళ్ళెపూర్ణప్రజ్ఞాచార్యులు : ప్రకాశకులు
చతుర్వేదుల పార్థసారథి : భారతీగ్రంథమాల
గుంటూరు-1.
ఒకటి, రెండు ఆశ్వాసాలు కావ్యం 150 పుటలు :
లఘుటీక 33 పుటల్లో ఉన్నాయి. 1972లో ముద్రిం
పబడింది.

8. విరాటపర్వం : టీకాకర్త పళ్ళెపూర్ణప్రజ్ఞాచార్యులు : ప్రకాశకు
లు చతుర్వేదుల పార్థసారథి : భారతీగ్రంథ
మాల, గుంటూరు-1.
మూడు నుండి ఐదవ ఆశ్వాసం వరకు కావ్యం
188 పుటలు టీక 28 పుటల్లో ఉన్నది. 1972లో
ముద్రింపబడింది.

9. ఉద్యోగపర్వం: టీకాకర్త కోగంటి సీతారామమూర్తి : ప్రకాశకులు

చతుర్వేదుల పార్థసారథి ; భారతీగ్రంథమాల
గుంటూరు -1.
ఒకటి, రెండు ఆశ్వాసాల కావ్యం 164పుటల్లో
టీక 30పుటల్లో ఉన్నాయి. 1973లో ముద్రిం
పబడింది.

10. ఉద్యోగ పర్వం : టీకాకర్త కొగంటిసీతారామ మూర్తి ; ప్రకాశకు
లు చతుర్వేదుల పార్థసారథి, భారతీగ్రంథమాల,
గుంటూరు-1.
మూడు నాలుగు ఆశ్వాసాలకావ్యం 163 పుటల్లోను,
టీక 20 పుటల్లో ఉన్నాయి. 1974లో ముద్రింపబడింది.

11. భీష్మపర్వం : టీకాకర్త కొగంటిసీతారామ మూర్తి ; ప్రకాశకులు
చతుర్వేదుల పార్థసారథి ; భారతీగ్రంథమాల.
గుంటూరు -1.
ఒకటినుండి మూడులాశ్వాసాలవరకు పద్యాలు
224 పుటల్లో టీక 14 పుటల్లో ఉన్నాయి. 1974లో
ముద్రింపబడింది.

12. ద్రోణపర్వం : టీకాకర్త కొగంటి సీతారామమూర్తి ; ప్రకాశకులు
చతుర్వేదుల పార్థసారథి ; భారతీగ్రంథమాల

గుంటూరు-1.

రెండో ఆశ్వాసం 162 పుటల్లో; టీక 187 పుటల్లో
ఉంది. 1975లో ముద్రింపబడింది.

13. భీష్మ; ద్రోణ పర్వాలు : వ్యాఖ్యాత ఉత్పల వెంకటరంగాచార్యులు
రవీంద్రపబ్లిషర్స్ హైదరాబాదు. 1968లో
ముద్రించారు.

14. ఆది ; సభా పర్వాలు : వ్యాఖ్యాత ఉత్పల వెంకటరంగాచార్యులు

15. సావిత్ర్యుపాఖ్యానం : లఘుటీకాకర్త పేరు లేదు, శారదాముద్రాక్షర
శాల, మచిలీపట్నం. పద్యాలు 28 పుటల్లో
టీక 34 పుటల్లో ఉన్నాయి. 1924లో ముద్రించారు.

16. నలోపాఖ్యానం : టీకాతాత్పర్యకర్త పేరు లేదు, రామా అండ్ కో.
ఏలూరు. కావ్యం 52 పుటల్లో టిప్పణి 72 పుటల్లో
ఉన్నవి. 1927లో ముద్రింపబడింది.

17. నలోపాఖ్యానం : టీకాకర్త పేరు లేదు. వావిళ్ల రామస్వామి శాస్త్రులు
అండ్ సన్స్, మద్రాసు. కావ్యం 57 పుటల్లో
టిప్పణి 71 పుటల్లో ఉన్నాయి. 1967లో ముద్రించారు.

18. విరాటపర్వం : లఘువివరణకర్త తూములూరి శివరామకృష్ణమూర్తి
ఆంధ్రగ్రంథమండలి, తెనాలి.

మూడవ ఆశ్వాసం నుండి ఆరో ఆశ్వాసం వరకు

కావ్యం 186 పుటల్లో టిప్పణి 23 పుటల్లో ఉంది.

19. అనుశాసనికపర్వం : లఘువివరణకర్త తూమాటూరి శివరామకృష్ణ ఆంధ్రగ్రంథమండలి, తెనాలి. కావ్యం 182 పుటలు, వివరణం 17 పుటల్లో ఉన్నాయి.

20. శాంతిపర్వం (1 భా) : లఘువివరణకర్త చిప్పకుల సుబ్బరామ శాస్త్రి : ఆంధ్రగ్రంథమండలి, తెనాలి, కావ్యం 211 పుటలు టీక 14 పుటలుగా ఉన్నాయి.

21. శాంతిపర్వం (2 భా) : లఘువివరణకర్త చిప్పకుల సుబ్బరామ శాస్త్రి, ఆంధ్రగ్రంథమండలి, తెనాలి. కావ్యం 236 పుటలు, లఘువివరణ 33 పుటలగా ఉంది.

22. శాంతిపర్వం (3 భా) : లఘువివరణకర్త తూమాటూరి శివరామ కృష్ణ, ఆంధ్రగ్రంథమండలి, తెనాలి. కావ్యం 255 పుటల్లో, వివరణం 23 పుటల్లో ఉంది.

23. ప్రసన్నకథావిపంచి : ఆరుగురు ప్రఖ్యాత విమర్శకులు ఎనిమిది ఉపాన్యాసాలకు వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి : 1983లో ముద్రించింది.

24. విదురనీతి : వ్యాఖ్యాత పేరు లేదు, వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 1961 లో ముద్రించారు.

25. తిక్కయజ్వ హరిహరనాథతత్త్వము : ఓరుగంటి నీలకంఠశాస్త్రి వ్యాఖ్య వ్రాశారు. 1977 లో కొండపల్లి శ్రమములో ముద్రించారు.

పై పేర్కొన్న చిన్న పెద్ద వ్యాఖ్యలు తెలుగు వ్యాఖ్యాన సంప్రదాయవికాసానికి తోడ్పడిన విధానాన్ని పరిశీలిద్దాం.

---

సూచన: ఆంధ్ర మహాభారతాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వారు సంక్షిప్త వ్యాఖ్యలతో జులై 18. నాటికి మూడు భాగాలు ప్రచురించడం వచ్చారు.

చదలువాడ సుందరరామశాస్త్రి

దండిగుంట సూర్యనారాయణశాస్త్రులు వ్రాసినవ్యాఖ్య:

చక్కని గ్రాంథిక భాషలో వ్యాకరణయుక్తమైన పదబంధాలతో, ప్రతిపద్యానికీ అన్వయక్రమంలో అర్థాలు, తాత్పర్యం ఈ వ్యాఖ్యలో ఇవ్వబడ్డాయి. అధస్సూచికలో ఆయాపద్యాలలోని విశేషాంశాలు, పాఠనిర్ణయచర్చలు; పాఠపరిష్కారానికై శాసన ప్రమాణాలు ఇవ్వబడ్డాయి. చారిత్రకాంశాలు; పదసౌష్ఠవత, భావ విశ్లేషణం మొదలైన అంశాలు ఈ వ్యాఖ్యలో చోటు చేసుకున్నాయి.

ఇన్ని అంశాలు ఉన్న ఈ వ్యాఖ్య ఆంధ్ర మహాభారత వ్యాఖ్యల్లో సంపూర్ణవ్యాఖ్యగా సామాన్య పాఠకునికి కూడా సుబోధకంగా ఉండి నేడు ఎందరికో భారతావగాహనాబుద్ధిని కలిగిస్తుందని చెప్పవచ్చు.

శాసనాలఆధారంగా చారిత్రాంశాల; అర్థ నిర్ణయం చేసిన ఈ క్రింది పద్యం; ఆ పద్య వ్యాఖ్యలోని ముఖ్యాంశాలు చూడండి.

"ఆశ్రిత పోషణాంబున ననంత విలాసమునన్ మనీషివి
ద్యాశ్రమ తత్త్వ విత్త్వమున దానగుణాభిరతిన్ సమస్తవ
ర్ణాశ్రమ ధర్మరక్షణ మహా మహిమన్ మహినొప్పు సర్వలో
కాశ్రయుఁడాది రాజనిభుఁడత్యకలంక చరిత్ర సంపదన్.[1]"

ఈ పద్యార్థాలలో 'ఆదిరాజనిభుఁడు : ఆదిరాజయిన వైవస్వత మనువుతో సమానుఁడై' అని ఇచ్చారు. ఈ సందర్భంలోని వ్యాఖ్య ఇది:

"ఆదిరాజనిభుఁడు = ఆదిరాజయిన వైవస్వత మనువుతో సమానుఁడై, మహిన్ = భూమియందు, ఒప్పున్ = ప్రకాశించును, ఈ ప్రమాదీచ నామ సంవత్సరాషాఢమాసమున వెలువడిన యాంధ్రసాహిత్య పరిషత్పత్రికయందు సర్వలోకాశ్రయుని శాసనము ప్రకటింపఁబడినది. ఈ రాజరాజనరేంద్రుఁడే యా సర్వలోకాశ్రయుఁడై యుండవచ్చును. అట్లు కాకున్నను కులక్రమాగతమైన యా సర్వలోకాశ్రయ బిరుదము వీనికిని నుండవచ్చు ననుట నిర్వివాదము. ఆ శాసనము నందు "భగవత్స్వామి మహాసేన పాదభక్తానామ్" అని

1. ఆం. మ. భార. ఆదిపర్వము. 1 ఆశ్వా. 6 ప.

చెప్పబడినది. ఆదును రూపముగాం నాల్గవపద్యమునందు
కుమార విద్యాధరుడు అని వర్ణింపబడినది.

ఉదా|| సర్వలోకాశ్రయుండను బిరుదనామముగల
రాజరాజ నరేంద్రుడు ఆశ్రితపోషణము మొదలగు వాని యందు
ఆది రాజైన వైవస్వత మనువుతో సమానుడు."

ఈ పద్యవ్యాఖ్యలో రాజరాజనరేంద్రుని ఆశ్రిత
పోషణుడుగా, వైవస్వతమనువుతో సమానుడిగా నిరూపించారు.

పౌర సంస్కరణం, పదసార్థకతలకు
ఉదాహరణగా ఈ క్రింది పద్య వ్యాఖ్య చూడండి. నన్నయకుగల
పాండిత్యాన్ని శ్లాఘిస్తున్నదిగా బహుళ ప్రచారంలో ఉన్నది
పద్యం.

"తనకుల బ్రాహ్మణునను రక్తు నవిరళ,
జపహోమ తత్పరు విపులశబ్ద
శాసను సంహితాభ్యాసు బ్రహ్మాండాది
నానాపురాణ విజ్ఞాన నిరతు,
పాత్రు నాపస్తంబ సూత్రు ముద్గల గోత్ర
జాతు సద్వినుతావదాత చరితు

లోకజ్ఞను భయభాషాకావ్య రచనాభి
శోభితు సత్ప్రతిభాభియోగ్యు
నిత్య సత్య వచను మత్యమరాధిపా
చార్యు సుజను నన్నపార్యుఁ జూచి
పరమధర్మవిదుఁడు వరచళుక్యాన్వయా
భరణుఁడిట్టు లనియెఁ గరుణ తోడ" [1]

ఈ పద్యంలోని 'కరుణతోడ' అన్న పాఠాన్ని 'గరిమ తోడ' అనే పాఠంగా సవరించుకోవాలని ఈ వ్యాఖ్య. శబ్దార్థంలో భావౌచిత్యాన్ని ఈ విధంగా సాధించడమైంది.

"గరిమతోడన్ = గొప్పతనముతోనని పాఠాంతరము. కరుణయనఁగా నిరుపాధికముగాఁ, బరుల దుఃఖమును బోగొట్ట వలయునను నిచ్ఛ. నన్నయభట్టు దుఃఖితుఁడైనట్లు ప్రతిపాదింపలేదు. కావున నీ యర్థమిట నన్వితము కాదు. తనకుల బ్రాహ్మణుఁ డని యుపాధి చెప్పఁబడుట వలనఁ గూడ నన్నయ భట్టు దుఃఖ నివారణేచ్ఛ రాజరాజనరేంద్రు

---

1. ఆం. మ. భార. ఆదిపర్వము. 1ఆశ్వా. ౧౬

నకుఁ గరణా కాఁజాలదు. మఱియును గరుణా శబ్దార్థముత్తర వాక్యమునందును నన్వయింపదు. కావున గరిమ తోడన్ అను పాఠమే యుక్తము. రాజులకు (బందిజులయెడల మహా కవులయెడను వారాపన్నులుగా మెంచేసి కరుణగలిగినట్లు వర్ణించుట యుచితము కాదు.”

ఆశ్రితపోషకుడైన వైవస్వత మనువుతో సమానుడైన రాజరాజ నరేంద్రుని కులబ్రాహ్మణుడైన ఋషి వంటివన్నయ దుఃఖితుడనుట అనుచితం. కనుక ఇట 'కరుణ' శబ్దం కాక 'గరిమ' శబ్దమే సరైన పాఠం అని శాస్త్రిగార్ల సవరణం. ఇక్కడ భావప్రధానంగా సాధుశబ్దాన్ని గుర్తించి, ఆ శబ్దం వల్ల భావానికి గల్గిన సార్థకతను విశ్లేషించడం జరిగింది.

## నేలటూరి పార్థసారథి అయ్యంగార్ వ్యాఖ్య:

ఆంధ్రమహా భారతానికి దండిగుడు సూర్యనారాయణ శాస్త్రి, చదలువాడ సుందరరామశాస్త్రి గార్ల వ్యాఖ్య తర్వాత చెప్పుకోదగిన సంపూర్ణవ్యాఖ్య నేలటూరివారి ఆమ్నాయకౌనిధి వ్యాఖ్య. వీరు విరాట, ఉద్యోగ, ఆనుశాసనిక పర్వాలకు వ్యాఖ్య రాసారు.

అన్వయక్రమంలో టీక, తాత్పర్యం, విశేషార్థాలు ఈ వ్యాఖ్యలో ఉన్నాయి. విశేషార్థాలలో శబ్దగూఢార్థాలు, వేదాంత భావాలు వివరించారు. వ్యాకరణాంశాలు, అలంకారాలు వివరించలేదు. పాఠాంతరాలు, వాటి వివరాలు అధస్సూచికలో ఇచ్చారు. వీరి వ్యాఖ్యాగ్రంథం ఉద్యోగపర్వం 535 పుటలలో, ఆనుశాసనికపర్వం 732 పుటల్లో ఉన్నవి.

ఈ వ్యాఖ్యాన విధానం తెలుసుకోవడానికి ఉదాహరణగా ఒక పద్య వ్యాఖ్యను పరిశీలిద్దాం.

ఉద్యోగపర్వంలో ద్రౌపది శ్రీకృష్ణుని కౌరవులవల్ల తాను పడ్డ భంగపాట్లు చెప్పుకుంటుంది. శ్రీకృష్ణుడు ఆమెను ఊరడించి, పాండవులకౌరవులకు యుద్ధం తప్పదని, కౌరవులు సంధికి ఒప్పుకోరని చెప్తాడు. ఈ ఘట్టంలో తిక్కన నేర్పు

అనన్యసామాన్యం. ఈ సందర్భంలో వేలటూరివారి వ్యాఖ్య చూడండి:

"మొదల విధిని యతియును న[1]
ట్టిద యందురు పెద్దలది ఘటింపక పోదే
మదిఁ జూచి చెప్పినను ద
ప్పదు మేరువు దిరిగెనేని పాంచాలసుతా!

టీ॥ పాంచాలసుతా = పాంచాలరాజపుత్రీ! మొదలన్ = మొదటనె, విధి = దైవముయొక్క, నియతి = నిర్ణయము, అట్టిద = అట్టిదియుండు నని, పెద్దలు, అందురు = చెప్పుదురు. అది, ఘటింపకపోదు = కలుగకపోదు, ఏన్ = నేను, మదిన్ = మనస్సున, చూచి, చెప్పినన్ = చెప్పినయెడల, మేరువు తిరిగెనేని = మేరుపర్వతము తలక్రిందైనను, తప్పదు = తొలఁగదు.

విశేషార్థము: ఈ పద్యమున శ్రీకృష్ణమూర్తి తన యీశ్వరత్వము లోకమునకుం దెలియునట్లుగా విధినియతి యట్టిదని పెద్దలు చెప్పి రనుట తన మనస్సున యోచించి చెప్పినమాట తప్పదనుట స్పష్టపరచుచున్నవి. శ్రీరామమూర్తియు "శ్రీరాముఁడు రెండు

1. ఆం. మ. భార. ఉద్యోగ పర్వము. 3 ఆశ్వా. 149 ఛ.

మాటలాడు-వాఁడు గాఁడని" చెప్పెను."

ఇక్కడ చెప్పిన విశేషార్థం వల్ల రాముఁడు, కృష్ణుడు ఇద్దరూ చెప్పిన ధర్మం ఒక్కటేనని, రావణావధ లాగే, ద్రౌపదిని భంగపరచిన కౌరవులనాశనమూ తథ్యమన్న భావం వ్యాఖ్యానం ద్వారా పాఠకునికి అర్థమవుతుంది. ద్రౌపది కోరికా అదే.

ఆది; అనుశాసనిక పర్వాల్లో గరుత్మంతుని కథ ఉంది. నన్నయ తిక్కనలు ఈ కథను అపూర్వంగా సృష్టించారు. విమర్శకులు ఈ ఇద్దరు కవులు చూపిన కథన కౌశలాన్ని విశ్లేషించారు. వ్యాఖ్యాతలు ఎవ్వరూ ఈ అంశాలను వివరించలేదు.

వేలటూరి పార్థసారథి గారి అనుశాసనికపర్వ వ్యాఖ్యానం కూడా ఉద్యోగపర్వ వ్యాఖ్యానం లాగే సాగింది. భీష్ముడు ధర్మరాజుకు గరుత్మంతుని కథ చెప్తాడు. కద్రువ తన పుత్రులను నాశనంకమ్మని శాపమిస్తుంది. ఈ సందర్భంలోనిది పద్యవ్యాఖ్యానం గమనించండి.

"అతడు సర్పయాగమున నధ్వరముం గుపితాత్ముఁడై పిత్ర

ప్రీతిఁగఁ జేయుఁ దద్దహన భీకర భూరిశిఖాప్రవేశ సం

జాత దురంత తాపమునఁ జావఁ గలారని శాపమిచ్చెఁ ద

త్పాతన వృత్తికి న్వెఱచి, తక్కటి నాగము లా భుజంగితోన్[1]

టీ॥ ఆతఁడు = ఆ జనమేజయుండు, సర్పయాగమను నధ్వరమున్ = సర్పయాగమను యజ్ఞమును, కుపితాత్ముఁడై = కోపించిన వాఁడై, పితృప్రీతిగఁ జేయున్ = తన తండ్రికిఁ దృప్తి కలుగుటకయి చేయుఁగా, తద్దహన = ఆ యగ్నియొక్క, భీకర భూరిశిఖా ప్రవేశ సంజాత దురంత తాపమునన్ = భయంకరమగు గొప్ప జ్వాలల యందుఁ బ్రవేశించుట చేతఁ గలిగిన మితిలేని వేండ్రముచే, చావఁ గలారని = చత్తురు గాకయని శాపమిచ్చెన్ = శపించెను. తక్కటి నాగములు = మిగిలియున్న పాములు, తత్పాతన వృత్తికిన్ = ఆ యగ్నియందుఁ బడుటకు, వెఱచి = భయపడి, ఆ భుజంగితోన్ = ఆ సర్పరూపిణి యగు కద్రువతోడ.

తా॥ ఆ జనమేజయుఁడు తన తండ్రికిఁ బ్రీతి సేయంబూని సర్పయాగమను యజ్ఞమును జేయును. ఆ యజ్ఞకుండము-

---

1. ఆం. మ. భార. ఆనుశాసనిక పర్వము. 70 ప

నందలి భయంకరమగు గొప్ప జ్వాలలలోఁ బడి మేనెల్లఁ దెగఁ గాలుటచే మీరు వండి మసియై పోఁగలవారు. అని శాపమిచ్చెను. దాని విని ముందు నిలచియున్న సర్పములు గడగడ వడఁకి, దమ తల్లికిట్లనియెను ధర్మజా,"

ఈ విధంగా అన్వయక్రమంలో టీక; తాత్పర్యం ఇచ్చారు. పద్యాలలోని బాహ్యార్థం; విశేషార్థం అన్నవి ఇవ్వడం వలన పఠితకు కావ్యపరమార్థం అవగతమవుతుంది. పార్థసారథి అయ్యంగార్ వ్యాఖ్యకు ఆమ్నాయ కళానిధి అన్న పేరును సార్థకం కాఁగలదు.

ఇప్పుడు భారతంలోని కొన్ని పర్వాలకు, అందులోను కొన్ని ఆశ్వాసాలకు గల లఘువ్యాఖ్యలు పరిశీలిద్దాం.

భారతగ్రంథమాల, గుంటూరువారు ఆంధ్ర మహాభారత ఇతిహాస కావ్యానికి పళ్లెపూర్ణప్రజ్ఞాచార్యులు, కోగంటి సీతారామమూర్తి వంటి పండితులచేత లఘుటీకలు వ్రాయించి ప్రచురించారు. సాహిత్యప్రాభవాన్ని శారదాముద్రాక్షరశాల మచిలీపట్నం వారు, నలోపాఖ్యానాన్ని రామా అండ్ కో; వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ వారు లఘువివరణలతో ప్రచురించారు. విరాటపర్వానికి తూములూరి శివరామకృష్ణమూర్తి, ఆది, సభా, భీష్మద్రోణ పర్వాలకు ఉప్పులవేంకటరంగాచార్యుల వారి లఘు వివరణలు వెలసాయి. ఆంధ్రగ్రంథమండలి తెనాలివారు అనుశాసనిక పర్వానికి తూములూరి శివరామకృష్ణమూర్తి, శాంతిపర్వానికి తూములూరిశివరామకృష్ణమూర్తి; చిప్పకుర్తి సుబ్బరామశాస్త్రి గార్లచేత లఘువివరణ వ్రాయించి ముద్రించారు. ఇదేవిధంగా విదురనీతి; యక్షప్రశ్నలు వంటి చిన్నచిన్న ఘట్టాలకు కూడా లఘువ్యాఖ్యలున్నాయి.

ఈ టీకలన్నీ ఇంచుమించుగా ఒకే విధంగా ఉన్నాయి. మొదట కావ్యం; చివరలో వరుసగా పద్యసంఖ్యతో శబ్దార్థాలు, ఒకటిరెండు విశేషాంశాలు ఇవ్వ

బడ్డాయి. కొన్ని ప్రతులలో టీకతో పాటు అలంకారాలు, వ్యాకరణాంశాలు కూడా చోటుచేసుకున్నాయి. ఈ లఘు వ్యాఖ్యలు వ్యాఖ్యాన లక్షణాలను చాలావరకు కలిగి ఉండి పాఠకుడికి భారతావగాహన శక్తిని కలిగిస్తాయనవచ్చు. కాని, ఇవి విపులమైన వ్యాఖ్యలు కాకపోవడం చేత, ఉన్న టీక కూడా అన్ని పదాలకు అన్ని పద్యాలకు లేక పోవడం చేత, తాత్పర్యం లేక పోవడం చేత, గ్రంథాంతంలో టీక ఇవ్వడం వల్లను లఘుటీకలుగానే పరిగణించ వలసి ఉంది.

పళ్లెపూర్ణప్రజ్ఞాచార్యులు రచించిన సభాపర్వ లఘువివరణ ఈ విధంగా ఉంది. కఠినపదాలకు, అవసరమనుకున్న పదాలకే అర్థాలు ఇచ్చారు. కొన్నిచోట్ల వ్యాకరణవిశేషాలు సంస్కృతకావ్య ప్రమాణాలు చూపారు. తాత్పర్యం లేదు.

"ఆదిజుఁడైన బ్రహ్మయుదయంబున కాస్పదమైన వాఁడు, . . . . . . ."[1] ఈ పద్యాలఘువివరణం ఇది: "ఆదిజుఁడు, ఐన బ్రహ్మ ఉదయంబునకున్ ఆస్పదము ఐనవాఁడు = తాను

---

1. ఆం. మ. భార. సభాపర్వము. ౨ ఆశ్వా. 18 ప

దొల్తఁ బుట్టిన బ్రహ్మయొక్క ఉత్పత్తికి పైల మూలాధారమైనవాఁడు, ని భావము. వేద, ఆది సమస్త వాఙ్మయము లందున్, ప్రకాశితుఁడు - "వేదైశ్చ సర్వైరహమేవ వేద్యః" (వేదంబులన్నింటి చేతను నేనే తెలియఁదగిన వాఁడను) అన్నట్లు వేదము. మున్నైన సమస్త సారస్వతమునందును ప్రకాశించువాఁడని తాత్పర్యము. పితామహుండు : తాత (తండ్రి తండ్రి), దామోదరున్ : త్రాడు పొట్టయందుఁ గల వానిని (శ్రీకృష్ణుని) అల్లరి చేయుచుండగా యశోద కృష్ణుని పొట్టకుఁ ద్రాడుగట్టి రోటికిఁ గట్టుట యందు సంబంధించు కొనునది."

ఈ పద్యవాక్యాల్లో వేదంలో పేర్కొన్న అంశాలు వివరిస్తూ, శబ్దార్థాలు, తాత్పర్యాన్ని వివరించేవిగా ఉన్నాయి. ఈ కారణం చేత ప్రత్యేకంగా తాత్పర్యాన్ని చెప్పనవసరం లేకుంది.

ఈ లఘువాక్యాల్లో వ్యాకరణాంశాలు కూడా పేర్కొబడ్డాయి. ధర్మరాజు శ్రీకృష్ణునికి అర్ఘ్యమిచ్చే సందర్భంలో శిశుపాలుడు శ్రీకృష్ణుని తూలనాడుతాడు. భీష్ముడు శిశుపాలుని మందలిస్తాడు. ఈ సందర్భంలో పద్యం ఇది:

''అవినయ బుద్ధిపై హరికి నర్ఘ్యమయోగ్యమ

యంటివి నీవు మూ

ర్ఖవు శిశుపాలయింక బలుకక వలసెన్ సభలోన..

. . . . . . . . . . ''1

ఈ పద్యంలోని 'మూర్ఖవు' పదాన్ని సాధుశబ్దంగా వ్యాకరణ యుక్తంగా రూపసాధన చేశారు. ఈ వివరణ చూడండి. ''మూర్ఖవు. సూ - అర్థాదుల కడ యచ్చునకుత్వంబును, మీఁద వు వర్ణకంబును వికల్పంబు గాను నగు. (ఆలింగ లక్షణశేషము) . . . . .''

ఈ విధంగా వ్యాకరణ సూత్రం పేర్కొని 'వు' వర్ణం మూర్ఖ- శబ్దంపై రావడాన్ని వివరించారు.

వల్లెపూర్ణ ప్రజ్ఞాచార్యులు రచించిన లఘువ్యాఖ్యలు కూడా ఈ విధంగానే ఉన్నాయి. ఈ వ్యాఖ్య ఏ పద్యం క్రింద ఆ పద్య వ్యాఖ్య ఉంటే బాగుండేది.

సంవిత్ప్రాపాశిక్షానికి లఘువివరణం ఉంది. ఇందులో అవసరమైన కొన్ని పదాలకే అర్థాలు ఇవ్వబడ్డాయి.

---

1. ఆం. మ. భార. సభాపర్వ. 2ఆశ్వా. 24ప

వ్యాకరణాంశాలు, అలంకారాలు, మరి ఇతర విశేషాంశాలు పేర్కొబడ్డాయి. ఈ లఘువ్యాఖ్యా విధానం తెలియడానికై ఓ పద్యవ్యాఖ్య ఉదాహరణగా చూడండి.

సత్యవంతుని ప్రాణాలను తీసుకొని పోతున్న యముడిని; ఆతనివెంట పోతున్న సావిత్రిని గూర్చి ఈ పద్యం చెప్తుంది.

"కొని వేగంబున దక్షిణాభిముఖుఁడై ఘోరంపు మార్గంబునం
జనఁగా జూచ్చె ననంతరంబ మదిలో సావిత్రి శోకంబు పై
కొనఁ బ్రాణేశ్వరు దేహమొక్కయెడ సంగుప్తంబు గావించి యా
తని పజ్జం దగఁ దానునేఁగెఁ బద పద్మంబుల్ వడిం దొట్రిలన్.[1]

పై కొనన్: మీఁదగా, సంగుప్తంబున్, కావించి: దాచి (Lit దాచు, బడిన దానినిగా చేసి) పజ్జన్ = వెనుక, పొరిన్ తొట్రి లన్: చాలతడబడగా, ఘోరంపు మార్గము - ఘోరము + మార్గ ము. వ్యా. కర్మధారయంబులందు 'ము' వర్ణంబునకుం బుంపులగు. సింగపు గొదమ. వ్యా. బహువచన స్వారస్యముచే షష్ఠీ సమాసమందును పుంపులగు. ఈ

1. సావిత్ర్యుపాఖ్యానము. 52వ

పద్యమునందు కథ యౌన్నత్యస్థితికి గొని రాబడినది. ఇయ్యది కథా మధ్యమును నాటక మధ్యమును (mech anical center) కూడనగుచున్నది."

ఈ విధంగా ఈ వ్యాఖ్యలో పద్యంలోని 'ఘోరంపు మార్గము' రూపసాధన పేర్కొని; పద్యప్రాధాన్యాన్ని వివరించారు.

---

నలోపాఖ్యానానికి గల రెండు టీకలూ ఒకే మాదిరిగా ఉన్నాయి. టీకల్లోనే బ్రాకెట్లలో వ్యాకరణాంశాలు పేర్కొబడ్డాయి.

విరాట, ఆనుశాసనిక, శాంతి పర్వాలకు యామటూరి ? శివరామకృష్ణమూర్తి శాస్త్రి గారు లఘుటీకలు వ్రాశారు. ఇవన్నీ పై పేర్కొన్న లఘువ్యాఖ్యలనే పోలిఉన్నాయి. తాత్పర్యం ఇవ్వలేదు. కఠినశబ్దాలకే అర్థాలు ఇవ్వబడ్డాయి. కొన్ని చోట్ల పద్యభావం పేర్కొబడింది. కావ్యాంతంలో లఘువివరణ ఇచ్చారు. ఈ వ్యాఖ్యాన విధానం తెలియడానికి దానికి ఓ పద్య వ్యాఖ్య చూడండి:

"పాండవుల పక్షమున బల్లిదు నొకఁడు వచ్చినట్లు ని
న్నెందు జూడమి, జేసి యిది యొప్పునె కౌరవసేనకెల్లనా
కలండె వమేటి నీ బలము గర్వము, గుండెగ నిట్లు శత్రుదో
ర్దండిమ కోహటించితి నిజాయునకున్ నరుడింత యెక్కుడే[1].

కర్ణుడు దుర్యోధన సంభాషణ వలన వారివారి స్వభావములు స్పష్టమగుచున్నవి. కర్ణునకు అర్జును జయించుటయే ఆశాస్వము యుద్ధముపై నాసక్తి మెండు. అందువలన నాతడు పార్థుని శౌర్యము నగ్గించుట కోర్వక తోకత్రొక్కిన త్రాచువలె విజృంభించెను. ఇక దుర్యోధనుని కన్నచో పార్థుడు వీరుడైనను కాకున్నను సరే. వారు జీవించియున్నను మరణించినను సరే. తాను రాజైయుండవలెను. పాండవులకు రాజ్యముండకూడదనియే తలంపు. కనుక నాతనికి నర్జును గుర్తించినచో తిరిగి అరణ్యాజ్ఞాత వాసములకు పంపవచ్చుననే ఉపాయము తోచినది."

ఈ వ్యాఖ్యలో పద్యభావాన్ని పేర్కొనడమైంది. దుర్యోధనుని మనోవికారాన్ని స్పష్టం చేసారు. విరాటపర్వంలోని ఆద్యంత రహస్యాన్ని -

---

1. ఆం. మ. భార. విరాటపర్వ. 4ఆశ్వా. 98ప.

1 పద్య వ్యాఖ్యలో స్పష్టీకరించబడింది. వ్యాఖ్యాతలు ఉపయోగించినది శిష్టవ్యావహారిక భాష. ముద్రణలో 'త్రి' వర్ణాన్ని 'త్రీ' అని ప్రాచీన లిపి సంస్కృతిని అవలంబించారు.

ఇంకా ఈ లఘు వ్యాఖ్యలో వ్యాకరణాంశాలు, సంస్కృత భారతంలో పోలుస్తూ మూలాన్ని తిక్కన అనువదించిన విధానం పేర్కొనడం వంటి విశేషాలు ఉన్నాయి.

“పొదుపు విరియం దట్టి కమ్ముంగాని నిరూపించి సారథి యని సవ్యసాచిం బిలిచి యిట్లనియె.”[1]

ఈ వచనానికి వ్యాఖ్య ఇది: “'సారథే! కిమిదం దివ్యం నా గోపి యది వా ధేనుః' అని మూలము. పాపము ఉత్తర కుమారుడర్జునుని సారథీ యని సంబోధించుచున్నాడు....”

ఈ విధంగా మూలాన్ని పేర్కొని, ఉత్తర కుమారుడు అర్జునుని తెలుసుకోలేకపోవడం పేర్కొన్నారు. ఈ విధంగా ఈ లఘువ్యాఖ్యలు ఉన్నాయి.

1. ఆం. మ. భార. విరాటపర్వ. 4 ఆశ్వా. 117వ

యీమములూరి శివరామకృష్ణమూర్తి గారి అనుశాసనిక, శాంతిపర్వాల వ్యాఖ్యలు కూడా పై పేర్కొన్న లఘువ్యాఖ్యల లాగే ఉన్నాయి.

ఆది, సభా, భీష్మ, ద్రోణ పర్వాలకు ఉత్పల వేంకటరంగాచార్యులు లఘుటీక వ్రాశారు. శబ్దార్థాలు ఇచ్చి, ఫుట్ నోట్సులో పాఠభేదాలు ఇచ్చారు. వ్యాకరణాంశాలు, అలంకారాలు మొదలైన విశేషాలేమీ లేవు. ఈ టీకా విధానానికి ఉదాహరణగా ఒక్క పద్యాన్ని గమనించండి. దుర్యోధనుడు భీముడు తమ గదాకౌశలాన్ని చూపే సందర్భంలోనిదీ పద్యం.

"హరి విచిత్ర హేమ కవచావృతుఁడున్నత చాపచారు వీ
ఘోరి భుజుండు భాస్వదసి తోత్పల వర్ణుఁడు సింధు బాళం
పారుచ మేఘమో యనఁగ, పాండవ మధ్యముఁడొప్పె బర్హిణా
జీరుఁడు రంగమధ్యమున నిల్చి జనంబులు దన్నె చూడఁగన్.[1]

హరి ... ఆవృతుఁడు = ఇంపైన వింతయైన బంగారు కవచము చేఁ గప్పఁబడిన వాఁడు; ఉన్నత ... భుజుండు = పెద్ద పొడవైన గొప్ప భుజములు గలవాఁడు ; భాస్వత్ ... వర్ణుఁడు =

1. ఆం. మ. భార. భీష్మపర్వ.

ప్రకాశించు నల్ల కలువలవంటి చాయగలవాఁడు;
సేంద్రచాప ... మేఘమో = ఇంద్రధనుస్సు మెఱుపు కాంతితోఁ
గూడిన మేఘమో."

ఈ విధంగా తాత్పర్యానికి అనువైన శబ్దార్థాలు ఇచ్చారు. ఈ లఘువ్యాఖ్య కూడా అన్ని పద్యాలకు లేదు. తాత్పర్యం ఇవ్వలేదు.

విదురనీతి ఉద్యోగపర్వం రెండవ ఆశ్వాసంలో ఉంది. కేవలం ఈ విదురనీతిని వావిళ్లవారు వ్యాఖ్యాసహితంగా ముద్రించారు. వ్యాఖ్యాత పేరు చెప్పలేదు.

ఈ వ్యాఖ్యలో శబ్దార్థాలు, తాత్పర్యం, పాఠభేదాలు, వివరణం, సాధుపాఠ నిర్ణయం వంటి విశేషాలు పేర్కొబడ్డాయి. ఈ వ్యాఖ్య విధానాన్ని తెలుసుకోవడానికి ఓ పద్య వ్యాఖ్య చూడండి.

"నెవ్వ, గొడుకు వారి నెఱలేక పఱచితి
కదియు చాలు సుచరిత మైన పాలు
పంచియుండు పిల్లి పట్టున యీవు
చేసి యున్న నేల చెల్లనేర్చు![1]

---

1. విదురనీతి. 25.ప.

టీ॥ నీవున్ : నీవును (ధృతరాష్ట్రుండును), కొడుకున్ : కుమారుఁడును (దుర్యోధనుఁడును), వారిన్ : వారిని (పాండవులను), నెఱిలేక : ఒప్పదములేక (మంచి చెడ్డ లాలోచింపక)* పఱచితిరి : బాధ పెట్టితిరి. అదియు చాలును (ఇంతయైనను) ఉచితమైన : వారికి వెళ్ళఁదగిన, పాలు : భాగమును, పంచి : పంచిపెట్టి, ఇండు : ఇచ్చివేయుఁడు ; పిల్లి + పట్టిన‡ యూటవుచేసి (ఇచ్చట మాత్రము విశేషార్థము సామాన్యార్థవిషయమున 'మునుల చర్యావంటి వ్రతము' పదముగా వాడఁబడెను. ఆ వ్రతముకూడా వ్యతిరేక లక్షణా చే మాయాపరముగఁ బర్యవసించును.) ఉన్నన్ : పిల్లిపట్టిన వ్రతమును చేసి యున్నంత మాత్రమున ఏల చెల్లనేర్చును = అదెట్లు చెల్లఁబడియగును?

తా॥ ఓ ధృతరాష్ట్రుఁడా! నీవును నీ కొడుకగు దుర్యోధనుఁడును, మంచి చెడ్డలులేక వారి నింత వఱకుఁ బీడించి నదియే చాలు. ఇంకను మాయలు చేసి పీడింప నేల? వారికి వెళ్ళఁదగిన భాగమును వారికిచ్చి వేయుఁడు. క్రిందటికి * రుద్రాక్ష పిల్లి పట్టిన వ్రతమువంటి మాయ చేయఁబూనిన నెట్లు చెల్లఁబడి యగును?"

ఫుట్ నోట్సులో పై ఇచ్చిన * ; # గుర్తులకు సంబంధించిన 'పటిచరితిరి', ఈలువు, రుద్రాక్ష పిల్లి పట్టిన వ్రతము అనేవి వివరించారు. ఆ వివరణ ఈ విధంగా ఉన్నాయి.

"*పడు ధాతువునకు 'బాధపెట్టు' అను నర్థము ఇప్పటి వాడుకకు దూరముగా నున్నది. + పట్టు ధాతువునకు 'వ్రతముపట్టు' అని నర్థము. ఇప్పటి వాడుక యందును గలదు. 'ఆయన వ్రతంపట్టుడు' అందురు గదా!

# ఇచ్చట 'ఈలువు' అనియే అన్ని ప్రతులలో నున్నది. కాని యిది యర్థము గాక కాంబోలు పూర్వ ముద్రణముల యందంతట 'ఈరువు' అను పాఠమును దెచ్చి పెట్టిరి. ఈరువు = ఎఱ (మాంసము) అని శబ్దరత్నాకరములో నున్నది. పిల్లి పొంచికాచి యున్నప్పుడు మాంసము చేసికొన్న యెడల (మాంసము చేసికొనుట = మాంసము వండుకొనుట) నది యెట్లు సురక్షితమగును? పొంచియున్న పిల్లి యెట్లయిన నెత్తుకొని పోవును. అట్లే ''ధర్మరాజు పిల్లి వలెనే కాచియుండగా నీ కెట్లు రాజ్యము దక్కును'' అని యర్థము చేయవలసి

యుండును. కాఁబట్టి విదురుఁడట్లు ధర్మరాజును నీచో
పమానమున నిరాదరింపఁడని చెప్ప వలసి యున్నది. కావున
ఈ లబ్ధ అను పాఠమే యుక్తము. ఈ లబ్ధ అనుదానికి
'పాత్రప్రత్యయము' అనునర్థమే శబ్దరత్నాకరమునఁ గలదు.

* ఒక ముసలిపిల్లి యొకధాన్యపుఁ గొట్టులోని
యెలుకలన్నింటిని బట్టి ఆనఁ గోరి రుద్రాక్షలు వేసికొని సన్యాసివేషమును
బూని యీ క్రింది మాయను బన్నెను. 'నేను ఋషి చర్యతోఁ
గాలముఁ గడపెదను. ఈ పయి నెలుకలను దినను.' అని యిట్లు
మహా తపస్వి వలె నుండఁగా నెలుకలు క్రమ క్రమముగా దరికి
వచ్చుచుఁ బోవుచుఁ దుదకు దాని మీద నెక్కి గంతులాడుచు
దానికి ఫలాదులను దెచ్చి సపర్యలు చేయుచుండెడివి. అట్లు
బాగుగాఁ జనవు కుదుర నిచ్చి యాపిల్లి యా యెలుకలను జూచి
'మిత్రులారా! మీ కొక ప్రత్యుపకారమును జేసెదను. ఒకచో
నెప్పుడును దరుగని ధాన్యము గల యొక కొట్టు గలదు. దానిలో
మిమ్మెల్ల నందఱను బ్రవేశపెట్టెదను. కాని యందఱు నొక్క
మాఱు వచ్చినచో గడిబిడి యగును. కాబట్టి యొక్కొకరినె
తీసికొని పోయెదను రండు'. అని చెప్పి యొక్కొక

దానినె కొనిపోయి యథేష్టముగాం భక్షించెను' అని
యొక కథగలదు. అద్దానిని మనసులో, బెట్టుకొని
విదురుడు పై రీతిగ నర్ఘటించెనని చెప్పుదురు. ధృతరాష్ట్రు
డు రుద్రాక్ష పిల్లి వలెనె మంచి మాటలాడి పాండవులను
'కళ్ళు దుడిచి' శాంతులను జేసి రమ్మని సంజయుని బంపెను.
కాబట్టి యిట్లు ద్ఘాటించుట యుక్తమే. నీవు వారిని మంచి
మాటలాడి మోసపుచ్చి వారివంతు ఎగవేయ జూచితివి
గాని యది జరుగనేరదు. అని విదురుడు చివాట్లు పెట్టెను."

ఈ వ్యాఖ్యలో వ్యాకరణాంశాలు; శబ్ద
సాధు అర్థ నిర్ధారణాలు, పద్య భావానికి తగిన వివరణా
లు పేర్కొబడ్డాయి.

## ప్రసన్నకథావిపంచి - వ్యాఖ్యలు:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1983ను నన్నయ సంవత్సరంగా ప్రకటించింది. ఈ సందర్భంగా నన్నయ భారతంలోని కొన్ని ఉపాఖ్యానాలకు టీకాతాత్పర్యాలు వ్రాయించి ప్రకటించే బాధ్యతను ఆంధ్రప్రదేశ్ అకాడమీకి ఒప్పజెప్పింది. అకాడమీ వారు తెలుగు సాహిత్యరంగంలో ఉద్దండ పండితులు, భాషాసేవకులు అయిన ఆరుగురు మహానుభావులచేత ఎనిమిది ఉపాఖ్యానాలకు వ్యాఖ్య వ్రాయించి ముద్రించింది. ఈ వ్యాఖ్యలన్నింటికీ కలిపి సరళవ్యాఖ్య అని పేరు పెట్టడమైంది. ఉపాఖ్యానాలు వాటి వ్యాఖ్య రచించిన వ్యాఖ్యాతలు ఈ క్రింది విధంగా ఉన్నవి.

1. ఉదంకోపాఖ్యానము – వ్యాఖ్యాత. ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి.
2. గరుడోపాఖ్యానము – వ్యాఖ్యాత. దివాకర్ల వేంకటావధాని.
3. యయాతి చరిత్ర – ఖండవల్లి లక్ష్మీరంజనం.
4. శకుంతలోపాఖ్యానము – వ్యాఖ్యాత. మధునాపంతుల సత్యనారాయణ.
5. నలోపాఖ్యానము – వ్యాఖ్యాత. ధూళిపాళ శ్రీరామమూర్తి.

6. రురూపాఖ్యానము - వ్యాఖ్యాత. జంధ్యాల పాపయ్య శాస్త్రి.

7. ఆస్తీకోపాఖ్యానము - వ్యాఖ్యాత. జంధ్యాల పాపయ్య శాస్త్రి.

8. అజగరోపాఖ్యానము - వ్యాఖ్యాత. జంధ్యాల పాపయ్య శాస్త్రి.

ఈ వ్యాఖ్యానాలు భిన్నరీతులలో ఉన్నాయి. వాటిని విడివిడిగా పరిశీలిద్దాం.

ఇంద్రగంటి వారు ఉదంకోపాఖ్యాన వ్యాఖ్యకు 'సారమతివ్యాఖ్య' అని పేరు పెట్టారు. 36 గద్యపద్యాలలో ఉన్న ఈ ఉపాఖ్యానానికి 21 పుటల్లో వ్యాఖ్య ఉంది. వ్యాఖ్యాన హృదయంలో ఈ వ్యాఖ్యను గూర్చి ఈ విధంగా పేర్కొన్నారు.

"ఈ వ్యాఖ్య సామాన్య సాహిత్యాభిమానుల కోసం ఉద్దేశించినది. ... భాషా చమత్కారాలు, ఛందో వ్యాకరణాది లక్షణాంశాలు సాధారణ పాఠకులకు అందుబాటులోనివి కావని వాటి ప్రసక్తి అట్టే తేలేదు. ఉపాఖ్యాన సారాంశం తెలియడం, అందులోని భట్టారకుని కథన చాతురి, పద్య రచనలోని నేర్పు, రసాభిముఖమైన పలుకు పొందిక సాధ్యమైనంతలో వివరించడమే దీని పరమార్థం....."

వ్యాఖ్యానం చివరలో నన్నయ భారతాంధ్ర

కరణ విధానం, అనువాద ఔచిత్యం, కవిత, రసం మొదలైన అంశాలు వివరించారు.

పద్యాగమనాన్ని విశ్లేషించిన ఒక వ్యాఖ్య చూడండి. "త్రుల్లదుడైన యొక్క కులపాంసను చేసిన . . ."[1] ఈ పద్యం లోని ప్రాసాక్షర సంధర్భాన్ని విశ్లేషించి ఇంకా ఈ విధంగా వ్యాఖ్యానించారు:

"తక్షకుని దుష్టత్వము, వాని జాతి, అంతా నాశించడం లోని ధ్వనిక, పాములన్నీ వచ్చి హోమగుండంలా పడుతున్న స్ఫూర్తి కలుగుతుంది. భావాన్ని బట్టి పద్యాగమనాన్ని నిర్దేశించడం ప్రతిభావంతుడైన కవి లక్షణం." ఈ అంశాలన్నీ గమనించుకోవాలి, నన్నయ, ఆన కవిత్వం ప్రసన్నకథా కలితార్థయుక్తి అన్నాడు. ఇంద్రగంటి వారి ఈ ఉపాఖ్యాన వ్యాఖ్యలో ఇట్టి విశేషాలు వివరింపబడ్డాయి.

దివాకర్ల వేంకటావధాని గారు గరుడోపాఖ్యాన వ్యాఖ్యలో ప్రతిపదార్థం, తాత్పర్యం, ఛందము, వ్యాకరణాంశాలు వివరించారు. తొలిపలుకులో నన్నయ భారతాంధ్రీకరణకు పూనుకున్న వివరాలు, కవితా లక్షణాలు, నన్నయభారతం లోని ముఖ్య ఉపాఖ్యానాల గూర్చి వివరించారు.

1. ఉదంకోపాఖ్యానము. 35 ప.

ఖండవల్లి లక్ష్మీరంజనంగారు యయాతి చరిత్రకు ప్రజావ్యాఖ్య వ్రాశారు. 225 గద్యపద్యాలున్న ఈ ఉపాఖ్యానం లో కావ్యాన్ని ఇవ్వక కేవలం పద్యారంభాన్ని, పద్య సంఖ్యను ఇచ్చి వ్యాఖ్య వ్రాశారు. పద్యాలు ఇవ్వక పోవడం వల్ల పఠిత భారతగ్రంథాన్ని ; ఈ వ్యాఖ్యను దగ్గర పెట్టుకొని చదువుకోవాల్సి వస్తుంది.

వ్యాఖ్యలో అర్థాలు, తాత్పర్యం, విశేషాంశాలు ఇవ్వబడ్డాయి. విశేషాంశాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. సంస్కృతాంధ్ర కావ్య, వ్యాకరణాది లక్షణ గ్రంథాలను, సామెతల ను వ్యాఖ్యలో ఉపయోగించారు.

శకుంతలోపాఖ్యానాన్ని వ్యాఖ్యానించిన మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారు అర్థం, భావం, విశేషాంశాలు వ్యాఖ్యలో పేర్కొన్నారు. విశేషాంశాలలో పద, ఛందస్, సమాస, సంధి పదాల సార్థకతను వివరించారు. కాళిదాసుని అభిజ్ఞాన శాకుంతలంతో పోలుస్తూ, సామెతలను వివరిస్తూ, నన్నయ ఆంధ్రీకరణ విధానాన్ని విశ్లేషిస్తూ వ్యాఖ్య వ్రాయబడింది. వ్యాఖ్యలోని విశేషాంశాలు ఈ విధంగా ఉన్నాయి.

"చను బొంకగ ... సమయము లందున్"[1] ఈ పద్యానికి అర్థం, తాత్పర్యం ఇచ్చి, విశేషాంశాలలో ఈ విధంగా అన్నారు. "వారిజాక్షులందు వైవాహికములందు ప్రాణవిత్తమాన ... (ఆ కరము జ్ఞాపకము లేదు) " అని. ఈ పద్యం భాగవతంలో వామనచరిత్రలో 153వ పద్యం. ఈ సందర్భంలోనే వ్యాఖ్యాత 'నూరు అబద్ధాలాడి అయినా ఒక ఇల్లు నిలుపవలెను' అన్న సామెతను ఉట్టంకించారు.

నలోపాఖ్యానానికి ధూళిపాళ శ్రీరామమూర్తి గారు వ్రాసిన వ్యాఖ్యలో అర్థం, తాత్పర్యం, విశేషం అన్న శీర్షికలు ఉన్నాయి. నలోపాఖ్యాన వ్యాఖ్యల్లో ఈ వ్యాఖ్య ఉత్తమమైంది. అనవచ్చు. పీఠికలో కథ, కథాసందర్భం, భారత ఇతివృత్తానికి ఈ కథ ఆవశ్యకత, రస చర్చ, నన్నయ ఆంధ్రీకరణ విధానం, కవితాగుణాలు వివరించారు.

"నలదమయంతులిద్దఱు మనః ప్రభవానల బాధ్యమానులై ..."[2] ఈ పద్యానికి అర్థతాత్పర్యాలు ఇచ్చి విశేషాలు

---
1. శకుంతలోపాఖ్యానము. 178 ప.
2. నలోపాఖ్యానము. 24 ప

ఈ విధంగా పేర్కొన్నారు.

"నన్నయగారి ప్రసిద్ధ పద్యములలో నిది యొకటి. ప్రసాద మాధుర్య గుణములకుదాహరణము. అయోగ విప్రలంభము, పద్యమునందు సుకుమారముగా ధ్వనించుచున్నది. దీనికి సంస్కృత మూలము లేదు. నన్నయగారి స్వకల్పనమే."

నన్నయ స్వకల్పనమైన ప్రసిద్ధ పద్యాన్ని, ఆలంకారిక విలువలను వివరించారు. సామాన్య పాఠకుడికి సంస్కృత భారతం చదవకుండానే నన్నయ భారత విశేషాలు తెలిపేది ఈ విధమైన ఉత్తమ వ్యాఖ్యల వలనే. ఈ అపూర్వ పద్యాన్ని భావాన్ని ధూళిపాళ శ్రీరామమూర్తి చక్కగా వ్యాఖ్యానించారు. ఇలాంటి విశేషాలు ఈ వ్యాఖ్యలో చాలా ఉన్నాయి.

జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు రురూపాఖ్యానం, ఆస్తీకోపాఖ్యానం, అజగరోపాఖ్యానాలకు వ్యాఖ్య వ్రాశారు. వ్యాఖ్యలో ముఖ్యపదాలకు అర్థాలు, తాత్పర్యం విశేషాంశాలు వివరించారు. వ్యాఖ్యకు వ్యావహారిక భాష నుపయోగించడం విశేషం.

ఈ ప్రచురణలోని మిగిలిన అన్ని వ్యాఖ్యలకు వ్యాఖ్యాతలు కొద్దిమార్పులతో గ్రాంథికభాషను వాడారు. కరుణశ్రీ గారు ఈ ఉపాఖ్యాన వ్యాఖ్యలన్నింటికీ వ్యావహారిక భాషనే ఉపయోగించారు. ఈ వ్యాఖ్యానంలో పేర్కొన్న అంశాలలో ఒకటి విశేషాలను చూద్దాం.

"ప్రల్లదుఁడైన యొక్క కులపాంసను చేసిన దాని దరుఁగలం బెల్లను ..."[1] ఈ పద్యానికి అర్థాలు, తాత్పర్యం ఇచ్చి, విశేషం ఈ విధంగా పేర్కొన్నారు. "ఈ చిన్న పద్యంలో నన్నయగారు జరుగబోయే భారతకథనంతా సూచించారు. దుర్మార్గుడైన ఒక్క దుర్యోధనుని కారణంగా కౌరవవంశమంతా కళంకితమై నశించి పోతుందని పరమార్థం."

ఈ విధంగా పద్యంలోని వస్తుధ్వనిని వివరించారు.

---

1. ఆస్తీకోపాఖ్యానము. 6ప

# ఓరుగంటి నీలకంఠశాస్త్రి వ్యాఖ్య.

పాండిత్యమున్న వాళ్ళందరూ కవులు కాలేరు. అందునా ప్రజాకవులు కాలేరు. తెలుగుసాహిత్యంలో తిక్కన అపారపాండిత్యంగల ప్రజాకవి. నిర్వచనోత్తర రామాయణం వ్రాసినప్పటి తిక్కనకు, భారతాన్ని వ్రాసిన తిక్కన సోమయాజికి! అనంతమైన వ్యత్యాసం ఉంది. ఈ వ్యత్యాసమే పరిణతి.

భారతరచనానాటికి తిక్కన సిద్ధాంతం హరిహర అభేదభావన. ఇదే హరిహరనాథ తత్త్వం. నీలకంఠ శాస్త్రిగారు తిక్కన రచించిన పదిహేను పర్వాల్లోను చూపిన హరిహరనాథ తత్త్వాన్ని వెలికితీసి, 'తిక్కయజ్వ హరిహరనాథ తత్త్వము' అనే పేరు పెట్టారు. ఆయన గద్యపద్యాలకు సంపూర్ణమైన, స్పష్టమైన నిర్దుష్టమైన భాష్యం వ్రాసారు. వ్యాఖ్యలో సుమారు 97 గ్రంథాలను ఉద్ధరిస్తూ మొదట టీక, తర్వాత విశేషాలు, ఆ తర్వాత తాత్పర్యం పేర్కొన్నారు. టీకతర్వాత యథాతథంగా తాత్పర్యం ఇస్తే సామాన్యపాఠకుడికి హరిహరనాథ తత్త్వం బోధపడదనే

ఉద్దేశమేమో, కవి హృదయం తెలిసిన తర్వాత తాత్పర్యం చదివిన పాఠకుడికి హరిహరనాథ తత్త్వం అర్థమవుతుందని భావించి కావచ్చు శాస్త్రిగారు విశేషాంశాలు తెల్పి తాత్పర్యం పేర్కొన్నారు.

ఈ వ్యాఖ్య గురించి వెంపరాలవారు ఆమోదము పుట 6 లో ఈ విధంగా పేర్కొన్నారు.

"ఉద్యోగ పర్వమున ఆశ్వాసాది పద్య వివరణము. నిరుపమాన మనక తప్పదు. 'పల్లవ - సంపుట - యోగ' శబ్దములు సామాన్యముగా, బైకి గోచరించునే కాని అవి మంత్రశాస్త్ర సంబంధమైనవని శ్రీశాస్త్రిగారు వ్యాఖ్యానించిన విధము గాని యందలి విశేషము నాకు, తెలియలేదు" అని.

ఇన్ని విశేషాలున్న ఈ వ్యాఖ్య గురించి ఎన్ని విశేషాలు పేర్కొన్నా తక్కువే అవుతుంది. ఈ వ్యాఖ్యలోని ఒక్క విషయాన్ని ; ఈ వ్యాఖ్యా పద్ధతి తెలియడం కోసం చూద్దాం.

"ప్రకృతి పురుషయోగి భక్త తాత్పర్యరంగే...."[1]

ఈ పద్యంలోని 'ప్రకృతి పురుష యోగి' పదబంధానికి ప్రకృతి

---

1. ఓరుగంటి నీలకంఠశాస్త్రి. [illegible] హరిహరనాథ తత్త్వము. ఉద్యోగపర్వ 1ఆ. 400 ప.

అంటే మాయ అని, పురుషుడు అంటే జీవుడు అని, యోగ మంటే సంబంధము అని వివరించారు. పరమేశ్వరుని వాస్తవ రూపము సత్యజ్ఞాన సదానందరూపము అని చెప్తూ శ్రుతులు ప్రమాణంగా చూపారు.

ఈ వ్యాఖ్య అంతర్విధానం పాలపర్తి వారి భాగవత వ్యాఖ్య లాగు వేదాంతభావాలను విశ్లేషిస్తూ ఉంది.

### 5:2. ఆంధ్రవాళ్ళకి రామాయణ వ్యాప్తి :

పురాణేతిహాసాలకు పుట్టినిల్లై : నిరంతరం జపించే శ్రీరాముడు, శ్రీకృష్ణుడు అన్న పేర్లు విన్నంతనే పులకరించే ఈ భారత జాతికి మహర్షులందించిన మహా ప్రసాదం రామాయణం, భారతం, భాగవత గ్రంథాలు. సంస్కృతంలో వ్రాయబడ్డ ఈ పురాణేతిహాసాలను అనేక ప్రాంతీయ భాషలు రమ్యమైన కావ్యాలుగా మలచుకున్నారు. ఆంధ్రవాఙ్మయంలోని చాలా ప్రక్రియలు సంస్కృత వాఙ్మయ సంప్రదాయం ఆధారంగా వచ్చినవే. కనుక ఈ పురాణేతిహాసాలు కూడా తెలుగులో మనోహర కావ్యాలుగా అనువదింప బడ్డాయి. అట్లా అనువదింపబడ్డ వాటిలో మొదటిది మహా భారతం. తరువాత చెప్పుకోదగ్గది రామాయణం.

మొదటి తెలుగు రామాయణమైన గోన బుద్ధారెడ్డి రచించిన రంగనాథ రామాయణం నుండి, విశ్వనాథ సత్యనారాయణ గారు రచించిన రామాయణ కల్పవృక్షం వరకు వెలసిన రామాయణాలు తక్కువే. అయినా, ప్రసిద్ధి పొందింది ఈ రెండే.

రామాయణకల్పవృక్షం తర్వాత వెలసిన మరో సంపూర్ణ రామాయణం వావిలకొలను సుబ్బారావు గారు వ్రాసిన ఆంధ్రవాల్మీకి రామాయణం. ఏడు భాగాలుగా ముద్రింపబడిన ఈ కావ్యానికి వ్యాఖ్యకూడా కవియే రచించారు. తెలుగువాఙ్మయంలో ఈ విధంగా సంస్కృత కావ్యానికి తెలుగు అనువాదంగా గల పద్య కావ్యాల్లో పెద్ద కావ్యం ఇదే. భగవద్గీత ; సుభాషితాలవంటి గ్రంథాలకూ ఈ విధమైన తెలుగు అనువాదాలున్నాయి.

ఈ ఆంధ్రవాల్మీకి రామాయణానికి గల వ్యాఖ్య పేరు మందరము. ఈ వ్యాఖ్యలో శబ్దార్థాలు, భావం, తాత్పర్యం, ఛందస్సు, వ్యాకరణం అనే శీర్షికలున్నాయి. ఇతర కవుల ప్రయోగాలు, తులనాత్మక కథ ; కావ్య పరిశీలన వంటి విశేషాలు కూడా విశ్లేషింపబడ్డాయి. మొదట వాల్మీకి శ్లోకం ; తర్వాత సుబ్బారావుగారి పద్యం ; ఆ తర్వాత వ్యాఖ్య ఇవ్వబడ్డాయి.

భారత రామాయణాలలో ధర్మాధర్మ వివాదాలు, హేతువాద పద్ధతిలో విశ్లేషణలు చేసి, ఇది ధర్మం అని చెప్పడం క్లిష్టమైనదిగా ఉంటుంది. ఉదాహరణకు రామాయణంలో వాలి వధ; తాటకవధ ; భారతంలో కర్ణవధ వంటి ఘట్టాలు.

కర్ణుడు మహావీరుడనీ, కర్ణుని చంపిన అర్జునుడు అధర్మపరుడని వాదించే వారున్నారు లోకులు. అట్లాగే రాక్షసస్త్రీ అయిన తాటకని చంపిన రాముడు యుద్ధవీరుడా! అని తర్కించేవారు అనేకం. ఇలాంటి కారణాలచేతనే జి.వి. సుబ్రహ్మణ్యంగారు ధర్మవీరమనే ప్రకృతి రసాన్ని సిద్ధాంతీకరించారు.

వాసుదాసుగారు ఆ తాటకీవధ ఘట్టానికి వ్యాఖ్య వ్రాసేటప్పుడు తాటకిని చంపడం ధర్మమెలా అవుతుందో విశ్లేషించారు. ఈ ఘట్టాన్ని చదివే పాఠకుడు ధర్మాధర్మ విచక్షణాజ్ఞానదృష్టితో చూడాలేగాని, మూర్ఖపద్ధతిలో కాదని సుతిమెత్తగా విశ్లేషించారు. అందుకై ఇతర కావ్యప్రయోగాలు ప్రమాణాలుగా ఇచ్చారు. ఈ వ్యాఖ్యాన విధానం తెలియడానికై ఒక పద్యవ్యాఖ్య చూడండి:

"కావ్యమని గజము మెలఁగెడ,
గావఁగ దక్షుండు దాఁ గాకండే జగతిం
గావ్యుడు, బరు విడు వేల్పు
ద్రోణవర సుతుఁ, డగుచుఁ, గావ్య కాముని వేఁడెన్[1]

గజము = ఏనుఁగు, కావ్యము = రక్షింపఁబడు, మెలఁగెడిన్ = మెలఁగు

1. వావిలికొలను సుబ్బారావు. ఆంధ్ర వాల్మీకి రామాయణము. బాలకాం. 5/4 ప

పెట్టఁగాం , దక్షుండు : సమర్థుఁడు , జగతిన్ : సమస్త ప్రపంచ మందు , కాఁపటన్ : అగుటచే, వేల్పు : నారాయణుఁడు , క్ష్మావర సుతుండు : రాజగు దశరథుని కుమారుఁడు , కావ్ కావ్ : ఇది రొదనా నుకరణము కావున ము వర్ణకము రాదు. కావున కావు కావు. వసుచరిత్ర - పాండురంగమాహాత్మ్యము లందలి ప్రయోగములఁగల దోషమిందు లేదు. కావుమని రామునేడువవలసిన పని లేదుగదా.

తాత్పర్యము.

మకరికిఁ జిక్కి రక్షింపుము రక్షింపుము అని గజరాజు పెంబొబ్బ పెట్టఁగా నతని రక్షింపఁగల సమర్థుఁడు తాను దప్ప మఱి యొకఁడు లేకుండుటచే నతనిఁ గావఁ బరువెత్తిన వేల్పు నేఁడు రాజ కుమారుఁడై పుట్టి కావ్ - కావ్ అని యేడ్చెను."

వ్యాఖ్యలు శబ్దసార్థకతలను, ఇతర కావ్యప్రయోగాలనుపం చూపుతూ విశ్లేషించారు. కావు శబ్దమును వసుచరిత్ర ; పాండు రంగ మాహాత్మ్య కావ్యాలలో లాగా కాక, రామపరమైన భావంలో అన్వయించి దోషంలేదని పేర్కొన్నారు.

ఇక కావ్యప్రబంధ వ్యాఖ్యలని పరిశీలిద్దాం.

# నాల్గవ అధ్యాయం

# కావ్యప్రబంధ వ్యాఖ్యలు

## 4:1. కుమారసంభవ వ్యాఖ్యలు :

భారతీయుల సాహిత్య జగత్తులో కాళిదాస 'కుమారసంభం' అపూర్వ కావ్య రాజం. ఆ కావ్య గుణాలతో పాటు మరి కొన్ని నూతన వస్తు అలంకారాది చమత్కృతులతో తెలుగులో వెలసిన కుమారసంభవం నన్నెచోడుని సృష్టి. ఈ తెలుగు కుమారసంభవము కాళిదాసు కుమారసంభవమునకు ఏ మాత్రం అనుకరణము, అనుసరణము కాదు.

తెలుగు కుమారసంభవము పన్నెండు ఆశ్వాసాల వస్తు కావ్యము. ఇందులో సతీ వృత్తాంతం మొదలు తారకాసుని సంహారము వరకు వర్ణింపబడినది. తమిళ, కన్నడ, సంస్కృత రచనల్లో సంబంధమున్న శివపురాణాదులలో నుండి వస్తువును కొంత కొంత తీసుకొని తన వస్తు కవిత్వ విద్యలో దాని కాక అభినవ రూపాన్ని కల్పించి అంతకు పూర్వమున్న కుమారసంభవ కథలన్నింటి కంటె ఒక ప్రత్యేక వైవిధ్యంగల కావ్యంగా రూపొందించాడు. ఈ కారణంగా ఈ కావ్యంలో అనేక కొత్త శబ్దాలు, వక్రతా మూలకమైన అలంకారోక్తి,

అలంకార చమత్కృతులు చోటు చేసుకొన్నాయి. ఈ కావ్యాన్ని విమర్శకలోకం ప్రప్రథమ తెలుగు ప్రబంధంగా గుర్తించారు. ఈ కావ్యానికి నాలుగు విలువైన వ్యాఖ్యలు వెలిసాయి.

1. మానవల్లి రామకృష్ణ కవి వ్యాఖ్య.
2. బులుసు వెంకటరమణయ్య వ్యాఖ్య
3. నేలటూరి వెంకటరమణయ్య వ్యాఖ్య
4. జొన్నలగడ్డ మృత్యుంజయరావు వ్యాఖ్య

మానవల్లి రామకృష్ణ కవి వ్యాఖ్య :-

నానావిధ అలంకారాలు, అపూర్వ వ్యాకరణాలు, కొన్ని శబ్ద చిత్రాలు, భావ వ్యంగ్య ధ్వనులు .... వంటి అనేక గుణాలున్న ఈ కావ్యాన్ని వెలికి తీసి టీకా సమేతంగా ముద్రించిన ఘనత మానవల్లికే దక్కుతుంది. చూడ దానికి లఘుటీకమేయైనా ఇది సంపూర్ణ, సంక్షిప్త ప్రామాణిక టీక.

కుమారసంభవ కావ్యానికి దొరికిన ప్రతి ఒక్కటే కావడం వల్లను, దానిని మానవల్లి వారు వెలికి తీయడ వల్లను, వారే ఈ కావ్య కర్తగా కొంత మంది విమర్శకులు భావించారు. ఈ కావ్య పరిష్కరణ చాలా జటిలమైనది.

వ్యాఖ్యలకు, ముద్రణలకు మానవల్లివారి ప్రతియే ఆధారమైంది.

చివర్ని గ్రాంథిక భాషలో ఏ పేజీలోని పద్యాలకు ఆ పేజీలోని ఫుట్‌నోట్సులో ముఖ్య పదాలకు అర్థాలు, సాధుపాఠనిర్ణయం, ప్రామాణిక కవి ప్రయోగాలు విశేషాంశాలు మొదలైనవి వివరించారు. మరలా అనుబంధములో పద్య సంఖ్య తెల్పుచూ శబ్దార్థాలు శబ్ద ప్రాముఖ్యం, స్వరూపం మొదలైన అంశాలు తెల్పారు. కావ్యంలోని ఆశ్వాసాలు 130పుటలలో 16 పుటల టీకలో 1908 డిసెంబరు 28న ముద్రించారు.

శబ్ద సంస్కరణ, శబ్ద స్వరూప విషయమై మానవల్లివారి వ్యాఖ్యా విధానాన్ని చూడండి:-

"ఉరుతమ పటంబునున్న పట్టది......

వెలుగొందు రేయెంప వీడు పట్టిది....." (3ఆ.260ప).

ఈ పద్యములోని 'రేయెంప' అనే పద్య స్వరూపం ఈ విధముగా వివరించారు." రేయెంప = ఈ రెండపలు, బాలాతపము. రేయెంపయను పదమునకు వెన్నెలయను

అర్థమున నాకుబ్రావవాణిక కవిప్రయోగములు చక్రవర్త్యై కాశీఖండమున...." ఒక దివి + నాలుసంజ..... నుదయించు మరుసంజ యొందు దివి, ఒక దివినిండు చంద్రికలు దిస్సులు ఊకునాక దివి రేయెండ యబ్బికాయు." ఆ.లోనున్నది. ఇందు రేయెండ నిండు చంద్రికకు విరోధముగా నాటి పార్థమున నుపయోగింప బడినది. రేయి అను పదము వర్ణ వ్యత్యయమును విధించే రేయని యగును. ఎల/దీగె/తే దీగె ఇత్యాదులు. ఈ రెండు - రేయెండ రూపాంతరము:" ఈ విధంగా వ్యాఖ్యానించారు.

సాధు పాత్ర స్వరూపం వివరించే విషయంలో లక్షణ గ్రంథాలను కూడా గ్రహించి నిర్దోషమాటంగా వాటిని వివర్ణించారు. నేటి చాలా మందికి చీకటి శబ్ద స్వరూప విషయమై సందేహాలు కలుగుతూనే ఉంటాయి. ఈ శబ్ద స్వరూపమై మానవల్లి వారి వ్యాఖ్య చూస్తే సందేహాలు తీరగలవు

"లోకాలోకములోగల చీకటి వెల్లు....."

(౨.౮.198 ప) ఈ పద్యములోని 'చీకటి' అనే శబ్దం సూక్ష్మ

వ్యాఖ్యానిస్తూ చీకటి శబ్దమున నలుసున్న లేకున్ననూ లక్షణ వేత్తలు పొరబడిరి. దశకుమారచరిత్రమున "మీ కృప గోరి భూరుహా సమీపము చేరితి.... చీకటి రాత్రి నాన హరి సింధుర సూకర పుండరీక భల్లూక పరీత కాననములో మము నూలుడిని త్రోసెదన్" దశ ౨ ౮ [మరియు] "ఏకసీలాల పత్రమున కేలువు వీర నృపాలు డుత్తమ శ్లోకుడు ...... చీకటి యుంగళింగమును జలధి సముద్రము "శ్రీనాథుడు" చీకటి గనిన విబుధానీకంబోడి" నిర్వ ౪ ౬ అరసున్న యున్నట్లు ధూర్జటి, రామభద్రుడును ప్రాసములందు ప్రయోగించిరి. అది ప్రాచీన కవి మతము కాదు." ఈ విధముగా లక్షణ గ్రంథములలో పేరున్న అరసున్నలతో గూడిన చీకటి శబ్దాన్ని అసాధుశబ్దంగా వివరించారు.

మానవల్లి వారు ఈవ్యాఖ్యలోని అనుబంధంలో ఇచ్చిన అనేక శబ్దాల అర్థాలు శబ్దరత్నాకరంలో కనిపించవు. ఈ కావ్యంపై తమిళ, కన్నడసాహిత్య ప్రభావం ఉండటంవల్ల కొన్ని నూతన పదాలు చోటు చేసుకున్నాయి. ఈకారణంగా శబ్దార్థ నిర్ణయంలో కొంత క్లిష్టత గోచరిస్తుంది.

అయితే మానవల్లి వారు కొన్ని పద్యాలకి చేసిన పద విభాగం దోష భూయిష్ఠంగా గుర్తించవచ్చు.

"హిమవంతము| జింటానాకే| దెచ్చుదెటే....
(6ఆ 819ప) ఇందులోని 'నాకెదెచ్చు'డు శబ్దబంధంలోని దెచ్చుడు = 'తెచ్చుట' అని శబ్దార్థం ఇచ్చారు. ఇది సరళాదేశ సంధిగా మానవల్లి వారు గుర్తించలేదు. ఇదే విధముగా "బుద్ధిసెప్పదిది...." (7ఆ. 864 ప) సెప్పుడు = చెప్పుట అన్నారు. ఇక్కడ గసడదవాదేశాన్ని గమనించలేదు.

ఈ విధముగా ఈ లఘు టీక చూపడానికి చిన్నదిగానున్న శబ్దార్థాలతో పాటు ఇతర కవుల ప్రయోగాలు, వ్యాకరణాంశాలు వివరిస్తూ పటిష్ఠమైన టీకగా రూపొందించారు.

## బులుసు వెంకటరమణయ్య వ్యాఖ్య :-

వావిళ్లవారు 1972లో ఈ కుమారసంభవ కావ్యాన్ని 12 ఆశ్వాసాలలో, 640 పుటలలో, లఘు టీకతో సహా ప్రచురించారు. లఘుటీక బులుసు వెంకట రమణయ్యగారు

వ్రాశారు. వీరు ఉపోద్ఘాతంలో ఈ విధంగా పేర్కొన్నారు. కావ్యం మూడు వంతులు ముద్రితమైన పిదప, లఘుటీకను చేర్చి ప్రకటించాలనే సంకల్పం కలిగిందనీ, కావ్యానికి వీలగునంత సంగ్రహముగా వ్రాయనున్నారనీ వివరించారు. 12 ఆశ్వాసాలు 406 పుటలు కాగా టీక 206 పుటలపై చాలుకున్నాయి. చివరలో గద్యపద్య సూచి 28 పుటలలో ఉన్నది.

ఈ టీకకర్త బులుసు వెంకటరమణయ్యగారు మానవల్లి వారి ప్రతినే ప్రమాణంగా గ్రహించారు. అయితే సాధు శబ్దనిర్ణయానికి చాలా ప్రయాస పడవలసి వచ్చింది. శబ్దార్థ నిర్ణయం కూడా క్లిష్టమైనదే అయింది. పద్యాలకు తాత్పర్యం ఇవ్వలేదు. అర్థాలు అవసరం అనుకొన్న వాటికే ఇచ్చారు. కొన్ని చోట్ల క్లుప్తంగా విశేషాంశాలు వ్యాఖ్యానించారు. అలంకారాల పేర్లు ఇచ్చారుగానీ, వాటిని వివరించలేదు.

“అన్నినయట్లయిమ్మని సురాధిపులం బెడనాడుచున్న నీ
యున్నతి కట్టె (కంటె) నాకు మొగవాడి సంహరించగా కవేరిలో
నెన్నిన నన్ను రుద్రుని సమాంయమరె దేవతలున్న నలుగులో,

గన్నుల నిప్పులొలుక మారు కాడిలదక్షుని జూచి యుల్లునునే" (2ఆ.28ప)
"అన్నినయుల్లు = మడించిన దానివలె,

చెడ నాడచున్న = నిందించుచున్న, ఉన్నలి = గొప్ప వనము,
వెరాన మోడి = మొగమోటపడి, సహించరి గాక = ఓర్చినారోగాని,
ఎన్నిన నిన్ను = ఊరాలనాడిన నిన్ను, అల్కలో = కోపముల్లో,
మారు కాడిలి = పరమేశ్వరుని ప్రేయసి యగు సతీదేవి
(అరవమున కాదల్) అనగా ప్రేయము - కావున ప్రేయసి
యనుటకు 'కాడిలి' అని చూపబడింది." (టీ-32 పు)

ఈ విధంగా ఇతర భాషా పదాలను సాక్ష్యం
చూపుతూ శబ్దార్థాన్ని నిర్ణయించారు. ఇట్టి టీకా అనేక
పద్యములకు ఉన్నది.

**నేలటూరి వెంకట రమణయ్య వ్యాఖ్య:-**

నేలటూరి వారు కుమార సంభవానికి
చక్కని వ్యాఖ్య వ్రాయాలని సంకల్పించినారు. జీవిత చరమ
దశలో ఈ వ్యాఖ్య వ్రాయడానికి పూనుకొనడం వలన
నాలుగు ఆశ్వాసాలకే లఘుచారిత్రక వ్యాఖ్య వ్రాయగల్గినారు.
దీన్ని వేద. వేంకటరాయ శాస్త్రిగారు ముద్రణాంచితంగా చేస్తే

ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ వారు 1978లో ముద్రించారు. 327 పుటలలోయున్న ఈ కావ్య వ్యాఖ్యకు కూడా మానవల్లి వారి ప్రతియే ఆధారమైంది. ఈ వ్యాఖ్య సాధుపాఠ సహితంగా, లఘు చరిత్రపీఠికతో ప్రకటించినట్లు దేవులపల్లి రామానుజంగారు తొలిపలుకులలో అన్నారు. (పుట1)

సంధి పదాలు విడదీసి, టీక ఇచ్చారు. నిఘంటు ప్రమాణాలు, అవసరమైన చోట్లలో పద్యభావం వివరించారు. ఇతర ప్రామాణిక ప్రయోగాలు, నిఘంటు ప్రమాణాలు ఇస్తూ వాటిలో అర్థం తప్పుగా ఇచ్చినట్లు భావించినపుడు వాటిని ఖండించారు. ఉదాహరణకు ఈ పద్య వ్యాఖ్య చూడండి.

"ఉరుల రాష్ట్రీయుఁడయ్యును నోడిపాఱె
వరుణుఁ బలుగుచు నోడిక వాఁగువాఱె
కలుము వెడవైన నేమియు నిలువ దనుట
దగు భయాతురులైనార। దడియు లేక (2ఆ 74ప)

టీక:- ఉరుల రాష్ట్రీయుండయ్యును నోడిపాఱె,
వరుణుంబలుగు నోడికె వాంగువాఱె' అని వ్రాతప్రతి.

ఇందులోని ద్వితీయ చరణమును రామకృష్ణ కవిగారు 'వరుణుఁడులుగుచు నుడికె దేవాంగు వాఁకె' అని సవరించి 'దేవాంగ' అనగా 'దేవుడు' అనియర్థము వ్రాసినారు. కాని ఈ సవరణమనావశ్యకము. నోడికె వాంగు (నోడికవాంగు) అనునదియు సరియైన పాఠము. (వరుణుఁడు + అలుగుచున్) (అలుగుచున్ అని యుండవలయును) + ఓడికవాఁగు అనగా పాఱునట్టి సెలయేఱు, లేదా కాలువ - ఓడిక - cf Tam (ఓడు) ఓడు= (పరుగెత్తు - ప్రవహించు) ఓడునట్టి లేక ప్రవహించునట్టి స్వభావము కలది. ఓడిక, ఓడిఁకవాగు= పాఱునట్టి సెలయేఱు లేక కాలువ.

వరుణుఁడు ఉరుతరాబ్ధీశుఁ, డయ్యును పాఱునట్టి స్వభావము లేని నిలకడగా నుండు గొప్ప సముద్రములకు అధిపతియై యుండియు) (అలుగుచున్) వందురుచు (ఘోషించుచు) నోటియందు తేమగూడలేక ప్రవహించు నట్టి కాలువ వలె పొడి పోయెను. అని భావము. కలిమలు (pl. of కలిమి) = సంపద, ఎడారైన = భగ్నమైన, ఏమియు= ఏ వస్తువును, నిలువవనుట దగు.

(నిలువవు + అనుట + అగు) నిలువవన్నై యనుట అగుచున్నది.
"కలుము వెడలైన నేమియు నిలువవు" - ఇది యొక లోకోక్తి.

ఈ విధంగా ఈ పద్య వ్యాఖ్య సాగింది. అన్వయముఖంగా టీక ఇచ్చి తాత్పర్యం కూర్చుకొనుటకు అనువుగా ఎక్కడికక్కడ భావార్థాలు మాత్రమే ఇచ్చారు. శబ్దార్థ నిర్ధారణలో వేలటూరి వారి వ్యాఖ్యా విధానాన్ని చూడండి.

"ఇట్లఖిల గణపరివృతుండై గణాధీశ్వరుండలు రయంబున ప్రజాపతిపై బరిగొని ....."(2ఆ. 65ప) ఈ పద్యంలో 'పరిగొని' అన్న శబ్దానికి శబ్దరత్నాకరం 'చుట్టుకొని' అనే అర్థాన్ని ఇచ్చింది. వేలటూరి వెంకట రమణయ్యగారు ఈ అర్థం సరియైనది కాదంటూ మద్రాసు విశ్వవిద్యాలయం పరిష్కర్తలు పరిగొని = దండెత్తి అన్న అర్థాన్ని చూపారనీ 'దండెత్తి' అర్థమే సరియైనదనీ పేర్కొన్నారు. పరి = సేన అనే అర్థంలో అక్కన విరాట పర్వంలో ప్రయోగించారని ఆ ప్రయోగాన్నే ప్రమాణంగా చూపారు.

"పరమేశు మనమున పరిమట్టు సాధింప.... ..."(3ఆ 32ప) ఈ పద్యములోని ఉద్ద పరిమట్టు - ఈ పదం కన్నడ

పదానికి ఆంధ్రీకరణమని, (ఉద + పరిముట్టి) 'ఉద్ధ' ఊర్ధ్వ శబ్ద భావం అన్నారు. In Kannada it denotes height tallness; Length, depth.
పరిముట్టి = Kannada పరిముట్టు - పరిముత్తె. A rush and falling upon, plandering, robbing.
కావున ఉద్ధ పరిముట్టి అనగా లేచి లేక విజృంభించి పైకురికి. అని కన్నడ భాషా పదానికి ఆంధ్రీకరణమని వ్యాఖ్యానించారు.

పొన్నలు పూచె। పొన్నలకి।.....(4ఆ300పు91ప)

ఈ పద్యములో మ్రోంతుకులు = మోదుగచెట్లు అని అర్థం ఇచ్చి మ్రోంతుకులు అని వ్రాత ప్రతి. 'మోదుగులు' అని రామకృష్ణ కవిగారు మద్రాసు విశ్వవిద్యాలయం పరిష్కర్తలు దిద్దినారు. దిద్దుబాటు అనావశ్యకము. మ్రోంతుకలన్న మోదుగులే ఈ Pithapuram Inscription dated 1024 ETV" అను పేర్కొన్నారు.

ఈవిధంగా పాఠ సంస్కరణాలు, పాఠ నిర్ణయాలు, శబ్దార్థ నిర్ధారణ, అలంకారాలు, విశేషాంశాలు,

ఈ వ్యాఖ్యలు అనేకం చోటు చేసుకున్నాయి. కుమారసంభవ వ్యాఖ్యలలో నేలటూరి వారి వ్యాఖ్య విస్తృతమైనది. (వీరి వ్యాఖ్య వ్రాసిన ఆశ్వాసాలు నాలుగే) (వేటూరి ప్రభాకర శాస్త్రి గారు 'కుమారసంభవము' వ్యాఖ్య విమర్శ-పాఠ పరామర్శ అనే గ్రంథం ఈ మూడు వ్యాఖ్యాల గూర్చి చర్చిస్తుంది.) అవసరాన్ని బట్టి ఇతర భాషా నిఘంటువులను; తెలుగు తత్సంబంధిత భాషా పదాల నిర్ధారణకై చేసిన కృషి ప్రశంసనీయం.

**జొన్నలగడ్డ మృత్యుంజయరావు వ్యాఖ్య:-**

తెలుగు విశ్వవిద్యాలయం వ్యాఖ్యస్రవంతి పథకంలో ఈకావ్యవ్యాఖ్య 1994లో ప్రకటించింది. ప్రథమ భాగంగా 1 ఆశ్వాసంనుండి ఆరవ ఆశ్వాసం వరకు 716 పుటలలో సంపూర్ణ వ్యాఖ్యను ముద్రించారు. ఈ వ్యాఖ్యకై మృత్యుంజయరావుగారు అమ్మావజ్ఝల కోదండరామయ్య వ్రాసిన వ్యాఖ్య అముద్రిత ప్రతిని, బులుసువారి లఘు వ్యాఖ్యను, నేలటూరి వారి వ్యాఖ్యను వేటూరి వారి నన్నెచోడుని కుమారసంభవము

వ్యాఖ్య - విమర్శ - పాఠ పరామర్శ గ్రంథాలను గ్రహించింది. అంటే కుమార సంభవానికున్న పూర్వ వ్యాఖ్యాలలో మానవల్లి వారి లఘుటీకను వదలి మిగిలిన అన్నింటిని గ్రహించి వ్రాయబడ్డ వ్యాఖ్య ఇది. ఈవ్యాఖ్యలో అర్థము, తాత్పర్యము, విశేషములు అను శీర్షికలున్నాయి. వీటిలో శబ్దార్థాలు ఇస్తూ పదవిభాగం చేశారు. విశేషాలలో వ్యాకరణ అలంకారాది అంశాలు ప్రకృతి వికృతి శబ్దాలు చర్చించారు. ఉదాహరణకు పద్య వ్యాఖ్య.

" పొలయునశోకవల్లి విరిపువ్వుల గుత్తులమీఁదఁ గ్రాలు కెం
దలిరులనాఁగ మైనదరి దండడి వహ్ని శిఖాకలాపముల్
గలగాన ప్రేలి దూలికాని కాతె రయంబున లక్క బొమ్మన
గ్లలములు వహ్ని చుట్టుకొని కాలు రయంబున నస్సుహంబుగాన్
(2ఆ.164ప.4ప)

అర్థము:- పొలయు = ఒప్పునట్టి అశోకవల్లి-విరి-పువ్వుల గుత్తుల మీఁదన్ = అశోక లత యొక్క వికసించిన పూల గుత్తులపై, క్రాలు = ప్రకాశించునట్టి, కెందలిరులు + ఒ = (కెంపు + తలిరులు) = ఎఱ్ఱని చిగురులో, నాఁగన్ = అనునట్లు, మైన్ = శరీరమందు వహ్ని-శిఖా-కలాపముల్ - అగ్ని జ్వాలల సమూహములు,

దండదిన్ - అధికముగా, ఉపరి = విజృంభించి,
కలగొనక = వ్యాపింపగా, ప్రేలి = వేగిర ఉద్ధతలయి,
మాలి - కాని = ప్రాలి, లక్క బొమ్మన్ = లక్కతో జేయబడిన
బొమ్మను, అగ్గలము+అగు = అధికమైన, వహ్ని = అగ్ని,
చుట్టు కాని, నిస్తుషంబుగాన్ = ఊకగూడ లేకుండట్లుగా
కాలు రయంబునన్ = కాలునట్టి వేగముతో,
రయంబునన్ = వడితో కాలెన్.

తాత్పర్యము:- అశోకలత పూచిన పూల గుత్తులపై ప్రకాశించు నెఱ్ఱని చిగురులో యున్న సతీదేవి శరీరమున అగ్ని జ్వాలల సమూహములు మిక్కిలి ఎక్కువగా వ్యాపింపగా ప్రేలిపాలి, లక్క బొమ్మను అధికమగు నిప్పు చుట్టుకొని ఊకకూడ లేకుండట్లుగా కాలెడి వేగముతో వడిగా కాలెను.

విశేషములు:- అశోకవల్లి- కెందలిరునాఁగ- అలంకారముత్ప్రేక్ష, లక్క బొమ్మనగ్గలమగు - నిస్తుషంబుగన్ - అలంకారముపమ, కాలురయంబున- కాలెరయంబున అనునది పునరుక్తమయినది. రయంబునన్ అను దానికి

పూర్వ వ్యాఖ్యానమున్న 'అట్లే' అను నర్థము కానరాదు. అందుచే లక్ష్మణాన్న కాలు వేగముగా- నతి మేను వేగముగా గాలెనని యర్థము చెప్పబడినది. మాలికాను = వ్రాయి పడు 'కాను' స్వార్థమున ప్రయుక్తము కెందలిరులు - కెంపు+ తలిరులు - 'సమాసంబునం బ్రాం ఆూదుల తొలి యచ్చుమీఁది వర్ణంబుల కెల్ల లోపంబు బహుళంబుగానగు' కె+తలిరులు, బాల - సంధి 36 'లుప్త శేషంబునకుం బరుషములు పరములగు నప్పుడు నుగాగమంబగు' బాల సంధినే కె+ను+ తలిరులు పిమ్మట ద్రుత కార్యము. బాల సంధి 16-17 కెందలిరులు."

ఈ విధముగా పూర్వ వ్యాఖ్యానాలలోని అంశాలను క్రోడీకరిస్తూ సంపూర్ణ వ్యాఖ్య వ్రాశారు. ఇంకా అవసరం అయినచోట్ల కాళిదాసు కుమార సంభవ శ్లోకాలను కూడా ఉద్ధరించారు. "అట్లనిష్ఠాపరులై సురేంద్రు విభవమ్ము నర్థినుగ్రాధిక వ్రతముల్ చేకొని ధీరులై......" (4ఆ 360ప) ఈ పద్యము మన్మథ ప్రతిజ్ఞను వర్ణించేది. దీని వ్యాఖ్యలో వ్యాఖ్యాం జయరావుగారు కాళిదాసు "కేనాభ్యాసాయ పరా

ష్టే రాంతే, నితాంత దీర్ఘైర్జనితాంతపోభిః ...., 3-4 ”
అన్న శ్లోకాన్ని చూపారు.

పూర్వ వ్యాఖ్యాలను గ్రహించి వ్రాసిన ఈ వ్యాఖ్య సంపూర్ణమైనది. మరికొన్ని అంశాలు చూడండి.

కొన్ని పద్యాల వ్యాఖ్యలో నన్నెచోడుడు కాళిదాసు (కవితా సౌందర్యాన్ని) భావాలను అధిగమించి వర్ణించిన వర్ణనలను వ్యాఖ్యాత విమర్శకుల ధృక్పథంలో శ్లాఘించారు. ఉదాహరణకు:-

“వనరుహ మాతెల్ల మంచు గాని వాడినచో నాకపువ్వు నిల్చునన్...

ఈ పద్యము పార్వతీ దేవిని వర్ణించేది. వ్యాఖ్యాత ఈ పద్యములోని విశేషాలు పేర్కొంటూను. నన్నెచోడుడు కాళిదాసుని భావనను కొంత పెంపు చేశాడనీ ఈ విధంగా వ్యాఖ్యానించగా “...... మంచు వానచే పద్మ సంపదను గోలుపోయిన వీటికి పార్వతి ముఖము పద్మ సంధానమును చేయుచున్నదని (కుమార 5. 27) శ్లోకమున కాళిదాసు భావన కాగా, నన్నెచోడుడు పద్మములపై తుమ్మెద వ్రాలి దానికెక్కుప ముప్పు తెచ్చునోయని

యామె జపులు వాని కష్టము నిలచెనాయను నట్లుండెనని యించుక విస్తరించుట రమ్యముగా నున్నది." (6ఆ.128ప)

ఈ విధంగా ఈవ్యాఖ్య మూడు ప్రసిద్ధ వ్యాఖ్యల సమ్మేళనంగాను, అంతేగాక విమర్శాంశాల సమ్మిళితంగానుకాని తెలుగువ్యాఖ్యాన సంప్రదాయంలో ప్రత్యేక స్థానాన్ని పొందగలదు.

## 4.2. ఉత్తరహరివంశ వ్యాఖ్యలు :



నాచన సోమనాథుడు హరివంశములోని ఉత్తర భాగాన్ని ఉత్తర హరివంశం అనే పేరుతో రచించి బుక్కన పతి హరిహర నాథునికి అంకితం చేసాడు. ఉత్తర హరివంశం ఆరు ఆశ్వాసాల కావ్యం. మూలంలోని రసవత్తర భాగాలను గ్రహించి మార్పులు చేర్పులు చేసి, స్వతంత్ర కావ్యంగా, స్వతంత్ర ప్రక్రియగా రచించాడు. అలంకారికులైతే దీన్ని వంశ కథా కావ్యంగా విశ్వసించారు. ఈ కావ్యంలోని కథల వైనం ఇది: ప్రథమాశ్వాసంలో నరకాసుర వృత్తాంతం, ద్వితీయాశ్వాసంలో విప్రకుమార ప్రాణరక్షణ, ఘంటాకర్ణునికి ఇంద్ర పద ప్రదానం, శ్రీకృష్ణుని పుత్రలబ్ధి, తృతీయాశ్వాసంలో పౌండ్రక వాసుదేవ వృత్తాంతం, చతుర్థాశ్వాసంలో హంసడిభకోపాఖ్యానం, పంచమ, షష్ఠాశ్వాసాలలో బాణాసుర వృత్తాంతం పేర్కొబడ్డాయి.

నాచన సోముని ఉత్తర హరివంశంలోని ఆశ్వాసాంత గద్యకు సాహిత్యలోకంలో విమర్శ సంప్రదాయంలో స్థానం ఉంది. ఈ గద్యలో పేర్కొన్న

సోముని బిరుదాలు సోముని కవిత్వ తత్త్వాలుగా విశ్లేషించబడ్డాయి. అందులో ప్రధానరసాలైన శృంగారవీర రసాలను సమ్మిళితంగా యుద్ధ వర్ణనలు చేసాడని సాహిత్య రసపోషణ బిరుదును, కథా సంధి భాగంలో వంశ కథా కావ్యాన్ని సృష్టించాడని, సంవిధాన చక్రవర్తి బిరుదును, చెప్పదలచిన దాన్ని చమత్కారంగా చెప్పి నవీన గుణాన్ని పోషించాడని నవీన గుణ సనాథ బిరుదును సార్థకమని పేర్కోబడ్డాయి.

నరకాసుర సంహార ఘట్టములో శృంగార వీర రసాలను మేళవించి అద్భుతంగా శ్లేషనుకూర్చి సాహిత్యరసపోషణ అన్నబిరుదును సార్థకం చేసుకొన్నాడు. ఇంకా రౌద్ర, కరుణ, హాస్యరసాలు ఈ కావ్యంలో పోషింపబడ్డాయి. శబ్దాలంకార భూయిష్ఠమైన శైలిలో, దీర్ఘ సమాసాలలో, ఓజోగుణంలో, లోకోక్తులలో, సామెతలలో ఈ కావ్యం తెలుగు సాహిత్య ప్రక్రియల్లో శ్రేష్ఠమై వెలుగొందుతుంది.

ఇన్ని విశిష్ట గుణాలున్న ఈ కావ్యానికి వ్యాఖ్యాన ఆవశ్యకత ఉంది. ఈ కావ్యానికి గల వ్యాఖ్యలు ఇవి:-

1. చదలవాడ జయరామ శాస్త్రులు - ముక్తాఫల వ్యాఖ్య
2. పోతుకుచ్చి సుబ్రహ్మణ్యశాస్త్రి - మందర వ్యాఖ్య
3. నిడుదవోలు వెంకటరావు వ్యాఖ్య

**చదలవాడ జయరామశాస్త్రి;- వజ్ఝల వెంకట సుబ్రహ్మణ్యశర్మ వ్యాఖ్య:-**

జయరామశాస్త్రి గారి ముక్తాఫల వ్యాఖ్యను రెండు సంపుటాలుగా తెలుగు గోష్ఠి రామనగర్ హైదరాబాదు వారు ముద్రించారు. 1991లో ప్రథమాశ్వాసం 248 పు.లో మొదటి భాగంగానూ, ద్వితీయ, చతుర్థ ఆశ్వాసాలు 217 పు. రెండో భాగంగానూ 1996లో ముద్రించారు. చదలవాడ జయరామశాస్త్రిగారు ప్రథమ, ద్వితీయ ఆశ్వాసాలకు వ్యాఖ్య వ్రాయగా, వజ్ఝల వెంకట సుబ్రహ్మణ్యశర్మ చతుర్థాశ్వాసానికి వ్యాఖ్య వ్రాశారు. ఈ వ్యాఖ్యాన రచనను గూర్చి ముందుమాటలో వేదము వెంకటరామన్ గారు ఈ విధంగా పేర్కొన్నారు.

"--- శ్రీ చదలవాడ వారి ముక్తాఫలవ్యాఖ్యకు

సంబంధించిన 8 నోటు పుస్తకములలో 6 మాత్రమే లభించినవి. తృతీయాశ్వాసము, చతుర్థాశ్వాసములలో 1 నుండి 138 పద్యముల వరకు, పంచమములో 281 నుండి చివర 8 వరకు, షష్ఠములో 1 నుండి 162 వరకు శ్రీ జయరామ శాస్త్రిగారి వ్యాఖ్యానము లభింపకపోవుటచే అవి పూరింపబడవలసి యున్నవి.... శ్రీ వి.వి. సుబ్రహ్మణ్య శర్మగారు, నామిత్రులును నేనును కలసి లుప్త భాగ పూరణము చేసి పూర్తి వ్యాఖ్యానము వెలువరించుటకు సంకల్పించుకొన్నాము...... "(ముందుమాట)

ఈ వ్యాఖ్యాన స్వరూపం ఈవిధంగా ఉంది. పద్యానికి అర్థాలు, తాత్పర్యం, విశేషాలు, వ్యాకరణ విశేషాలు, నానార్థాలు, అలంకారాలు, వ్యుత్పత్త్యర్థాలు మొదలైనవి ఉన్నాయి. వీటిలో అర్థాలు అవసరం అయిన కఠినపదాలకే ఉన్నాయి. సంధి పదాల విభజన అర్థాలలోనే చేశారు. వ్యాకరణాంశాలను సూత్రపూర్వకంగా సాధించి వ్యాఖ్యానించారు. ఇతర కవి ప్రయోగాలు ప్రామాణికంగా చూపారు. అలంకారాలను వివరించారు. ఈక్రింది పద్యము ఊర్వశీ నరకాసుల సంభాషణా రూపము. ఈ పద్య వ్యాఖ్య ఇది.

"

శతమఖుఁడోడి నీవతని సంపద కంతకు రాజవైతివి
చ్చామర విలాసినీ గణము సంతత సేవ మొనర్చు నీ మనో
హితముగ నింక నేనన, దనెంతటి దాన మహిన్ మహామునుల్
క్రతువులు సేయ చూటికధికారివి గాని కొలంత మీఱకిన్ (1877

శతమఖుడు - ఇంద్రుఁడు నూఱు అశ్వమేధ యాగములు
చేసినవాఁడు, ఓడెన్ = ఓటమి పొందెను, నీవు (నరకుఁడు)
అతని సంపదకున్ + అంతకు = ఆ ఇంద్రుని సామ్రాజ్య లక్ష్మికెల్లను
రాజవు, ఏలిక - ప్రభుడవు అయినావు. చామ్ + చామరవిలాసినీ
గణము, ఆ వేల్పుదొర యొక్క ప్రోపతైన చెలువల సమూహము.
నీ మనస్ + హితముగన్ - నీ మనస్సునకు ఇష్టముగ సేవ + ఒనర్చున్
నీకు సేవ చేయును, ఇంకన్ నేను అనఁగన్ ఎంతటి దానన్ =
ఎంత మాత్రము దానను. వారి కంటె నెక్కువ అయిన దానను
కాదు. నీకు లొంగిన దాననే యనుట మహిన్ - భూతలమందు
మహామునుల్ గొప్ప ఋషులు, జపదారులు. క్రతువుల్ = యాగములు,
చేయు చూటకున్ = కావించు యజ్ఞముల స్థానమునకు అనగా
యజ్ఞములందు సమర్పించు హవిర్భాగములకు, అధికారివి =
హవిస్సును పొందఁదగు ప్రభువుకాని కొలంత = కాకపోవుటయు

తక్కువ, ఏటికిన్ = ఎందులకు —

తాత్పర్యము:- ఓ చెలియా నూఱశ్వమేధ యాగములు గావించి శతమఖుఁడని పేరొందిన ఇంద్రుడే నీచేత నోటు యింగించినాడు. నీవు అసురరాజు రాజ్యసంపద కంతకు ప్రభువైనావు. అసురేంద్రుని కొలువునందున్న యచ్చర చెలువలు ప్రోపవెల్ల నీ మదికిచ్చి వచ్చి నల్లు నిన్ను గొలుచు చుందురు. ఇఁక నేననగా నెంత మాత్రము. నీకాక వేఱొయా, నీకు లొంగిన దాననే యగుదును. అయినను నీకాక కొఱంత గలదు. అది యేమనగా... భూమండల మందు మహర్షులు గావించు 'జ్యోతిష్టోమాది' యాగములందలి హవిర్భావములకు ఇంద్రుడు వలెనీవు భాగస్వామివి అనునదొకటి మాత్రమే కొఱతయై యున్నది. దీనిని నీవు సంపాదించుటతో నీకు ఘనత పూర్తి యగునని భావము. శతమఖు నోడించినావు గావున నీవాంఛని యించిన వాఁడవైతివనుట ఇది నరకుని ఉబ్బించుటకు ఎత్తిన యొక్క ఎత్తు:

అచ్చరలెల్ల నీ కొలువున నుందురు. ఇఁక నేనుగా నెంత నేనెప్పుడో నీకు వశమైనదాననే. ఇంద్రుఁడు యాగములందు హవిర్భాగార్హుఁడు గావున ఇంద్రుని జయించి

నీవును క్రియ హవిస్సునకు భాగస్వామి వగుటకు తగుదువని భావము. అప్పుడు పూర్తిగా ఇంద్రుని సాటివత్తువు. ఇంద్రునికి పురుహూతుడను పేరు. పురుహూతః పురందరః.

పురుప్రభూతం హూతం యజ్ఞేష్వాహ్వానం

యస్యసః = పురుహూతః, యజ్ఞముల యందు, ప్రచారమైన = పిలుపు గలవాఁడు క్రతువు లందు ఋషులు హవిర్భాగమునకు ఇంద్రు నెట్లు ఆహ్వానింతురో అట్లే నిన్నును భాగస్వామిగ నగునట్లు కమ్ము.

జిష్ణుర్లేఖర్షభశ్శక్రశ్శతమన్యుర్దివస్పతిః

దక్షేతు చతుర పేశల పటవస్సూత్థాన ఉష్ణశ్చ

ఐతి - అయితి - అయితిని - రాజవు + ఐతి = రాజవైతి

'ఆద్వాట్టుల వకారంబునకు లోపంబు విభాషనగు' క్రియా 24.

అయితి, ఐతి ఇచ్ఛికంబులందుదయి యవులకు వర్ణమంబులు బహుళంబుగా నగు. కొలంది - కొల - కొలంది ఆంధ్ర భా.

" భారమైలోఁచు కుటుంబరక్షణాకుగా, బాల్యాలి చింతన్ నరం వరతాళోదళ సంపుట ప్రకరణాంతారంబునందర్థవుం దెరువాటుల్ దెగిపోట్టి తజ్ఞపరిషద్వ్యాఖ్యాత చేర్పత్రియా

నిరసుండై కాలుఁదంబడుంగ కలిపృథ్వీభృత్ప్రమపక్షతిన్ (మను 1.9.)

ఊర్వశి నరకాసుర్ణ్ణి పైకి ఇంద్రుని జయించినా వాడవని పొగుడుతుంది. ఉన్న లోపాన్ని చెప్పుతూ మహర్షులు చేసే యాగములను, హవిర్భాగానికి అర్హుడవు కావని అంటోంది. ఈ పద్యంలో మొదటిపాదం నరకాసుర్ణ్ణి పొగిడేదిగా ఉండడం విశేషం. నరకాసుర్ణ్ణి మాటలలో గెలవడం ఇదే.

వ్యాఖ్యాత ఊర్వశి నరకాసుర్ణ్ణి మహర్షుల యాగ, హవిర్భాగానికి అర్హుడవగునట్లు కమ్మని ప్రేరేపించినట్లు పేర్కొన్నారు. అందులో ప్రమాణాలు చూపారు. రాజశైలి శబ్దాల సాధుత్వాన్ని వ్యాకరణ సహితంగాను నిరూపించారు.

ఈ విధంగా ఈ వ్యాఖ్యలో అర్థాలు, తాత్పర్యం పద్యంలో గూఢార్థం, వ్యాకరణాంశాలు మొదలైనవి వివరించబడ్డాయి. వఝల వెంకట సుబ్రహ్మణ్యశర్మగారు జయరామశాస్త్రిగారు యొక్క వ్యాఖ్యాన విధానాన్నే అనుసరించారు.

**హోమకూర్చి సుబ్రహ్మణ్యశాస్త్రి వ్యాఖ్య :-**

ఉత్తర హరి వంశానికి హోమకుర్చి సుబ్రహ్మణ్య శాస్త్రి వ్రాసిన వ్యాఖ్య పేరు మందరము.

రెండు ఆశ్వాసాల వ్యాఖ్య 670 పుటలలో 1987లో ముద్రింపబడింది. ఈ వ్యాఖ్య అవసరాన్ని మించి విపులమైంది. సంపూర్ణమైనది. ప్రారంభంలో వ్యాఖ్యాన లక్షణాలు, వ్యాఖ్యాత లక్షణాలు, కవికాలం, వ్యాఖ్యాత తాను అవలంబించిన వ్యాఖ్యాన రీతులు మొదలైనవి పేర్కొన్నారు. 'నా వ్యాఖ్యానము రెండు మాటలు' అనే శీర్షికలో ఉత్తర హరి వంశ వ్యాఖ్యకు మందరమనే పేరు పెట్టడానికి కారణం ఈ విధంగా పేర్కొన్నారు. "హరివంశాంబోధి నంతను నవలోడించి పలురత్నముల నందుండి యుద్ధరించుట, చేసి మందరమైనదైనదిది" (12 పుట)

ఈ వ్యాఖ్యానంలో వ్యాఖ్యాత చేయవలసిన పనులు వ్యాఖ్యాన పద్ధతులు వివరించారు. 'నావ్యాఖ్యాన ప్రణాళిక' అనే శీర్షికలో ఈ మందర వ్యాఖ్య బాహ్యాంతర స్వరూపాలు వివరించారు. ఇవి చూస్తే ఈ వ్యాఖ్యాన విధానం అవగతం కాగలదు. సుబ్రహ్మణ్య శాస్త్రిగారి మాటలు సంక్షిప్తంగా:..

....."ఇది మూడు విధములుగా విభజింపబడినది. 1. అర్థము 2. తాత్పర్యము 3. విశేషము మొదటి దాని యందు (అర్థము నందు) అర్థమిచ్చునప్పుడు సమస్తపద మది యగుచో

ప్రతి పదము ఇట్టి గురుతులో గుర్తింపబడి చిట్టచివర పదము కడ = ఈ గుఱుతుంచి దండాన్వయ పద్ధతిలో [పదములు మరల మరల ప్రదర్శింపబడక యథాక్రమముగా పదముల వరుస చూపున] ఆయాపదముల కర్థమిచ్చుట జరిగినది. పదములు విడదీయు నప్పుడు '+' ఇట్టి గుఱుతు వాడబడింది. అర్థమిచ్చినపుడు, ఆయాపదములకు నిఘంటువులు, వ్యాకరణ సూత్రాదులు (బ్రాకెట్లో) భావ వివరణాదులు నడుమ నడుమ ఆయా పదముల చెంతనే వీలైనంత వరకు ఇచ్చుట జరిగింది. పాఠక జన సౌలభ్యమునకై ఇచ్చు నిఘంట్వాదులు '[ ]' ఇట్టి స్క్వేర్ బ్రాకెట్లలోనో '( )' ఇట్టి బ్రాకెట్లలోనో ఉంచుట జరిగినది. ఆబ్రాకెట్ల తరువాత సమస్తపద మదియై ముగియునచో తద్వాచకముగా అర్థమునకు, ఇట్టి గురుతుంచుట జరిగినది. పదములోని చిట్టచివర పదమది యగుచో బ్రాకెట్ల తరువాత తద్వాచకముగా - ఈ చిహ్నముంచుట జరిగినది.

చాలా వరకు వ్యుత్పత్త్యర్థములు, విగ్రహములు పరిచ్ఛేదములు మున్నగునవి ఆయా పదముల కడనే ఉంటిపెట్టుకొని

యుండునట్లు జాగరూకత వహింపబడినది. ఒకొక్కప్పుడు బహువ్రీహ్యాదు లందు ఈ పదమున కిది అర్థమని సరిగా తెలియవచ్చుటకును, నిఘంట్వాదుల సమన్వయమునకును 'కలయాడు' అనెడిది (అన్యపదార్థము) వేఱు పరచబడినది.

ఇక రెండవది (తాత్పర్యము). ఇది ప్రతి పద్యమునకు, ప్రతి వచనమునకు అన్నిటికిని (ఏ యైదాఱిటికో తప్ప) ఈయబడియున్నది. ఒకొక్కచో అర్థకథనమందు పదబోధనమున కావశ్యక మగునపుడు భావమును దెలిపి యచ్చటచ్చట వివరణమున్నను, అది సమగ్రముగా నాయా గద్య పద్యముల తాత్పర్యము నంతను వర్ణించునదిగా లేకుండుటను బట్టి వానిలో గల కొన్ని చోటులలో తాత్పర్య వర్ణన తప్పనిదైనది......

ఇక మూడవది (విశేషములు) ఇందు చాలా వఱకితర కవుల సంవాదములు, తులనాత్మక పరిశీలనములు అనువాదమునకు మూల గ్రంథమునకును సామ్య వైషమ్యములు, పదసార్థక్యములు అర్థ గౌరవ పరిశీలనాదులు ప్రదర్శింపబడినవి. ఇట్టి విశేషగము లవి వేల సంఖ్యలోనే యుండి చేరియున్నవి. ఈ తాత్పర్యముగాని యర్థముగాని, మఱి విశేషములుగాని అంతటను సర్వజన సాధారణముగా

సుబోధములు కావలయననెడి దృక్పథముతో వీనియందు చాలా శ్రద్ధ వహింపబడినది. ఏతద్విజ్ఞాన శీలములు సర్వజన క్షేత్రములందు నిక్షిప్తము లగుట ఈ వ్యాఖ్య కైన ప్రధాన లక్ష్యమగుటను జేసి చెప్పిన దానినే వివరించి చెప్పుట జరిగినది. కొందఱికిది చాలా ఛాందసముగా గానవచ్చును. నాదృష్టికిది పరిహరణీయముగా నగపడుటలేదు. కొందఱు మిత్రుల ప్రోత్సాహము గూడ నిందులకు కారణము (14,15,16 పు నా. వ్యా. ప్ర)

అన వ్యాఖ్యాన ప్రకాశికను ఇంత స్పష్టంగా పేర్కొన్న సుబ్రహ్మణ్యశాస్త్రిగారి వ్యాఖ్యానం గూర్చి ప్రత్యేకంగా క్రొత్తమాటలు చెప్పే అవసరం లేదు. వారి వ్యాఖ్యానశైలికి ఒక్క ఉదాహరణం :-

" అరచందురుడెందములో,
జారఁబాఱి వణుకు లోకచుక్కయె పోవెన్
నరకుండేసిన బాణము
హరినిటలతటంబు నాటి యల్లలనాడెన్ (10.153ప)

అర్థము:- నరకుండు; ఏసినబాణము, హరి-నిటల తటంబున్ = శ్రీకృష్ణుని నొసటి ప్రదేశమును

[వటము = ప్రదేశము - 'స్తనవటము' మొ] నాటి = భేదించి చొచ్చి (చొచ్చుకొనిపోయి లోపలికి చొచ్చి - అనుట) [నాటు = చొచ్చు నలువుర నేపుర నాటు ననియు (భార. విరా. 161) మొ] అరచందురు - డెందములోన్ = అర్ధచంద్రుని హృదయమునందు (నడిమి ప్రదేశమునందు అనుట) నాభికి కంఠమునకు నడుమ ఉండునది హృదయము. దాని వంటిది - అని (సాదృశ్యలక్షణ) 'లలాటు ఖాష్పమే హృదుః' అని సాదృశ్య ప్రకరణమున రేవేశుడు] చొరబాఱి = చొచ్చి ప్రవేశించి [పాఱు - స్వార్థమునందు ప్రయుక్తము] తోఁక - తోక చుక్కయు [చుక్క + అ] పోలెన్ = కదలెడి (అటునిటు ఊగెడి) మంటలతో నిండిన తోఁక గలిగి నిడుపుగా ప్రకాశించెడియు ఉత్పాత (వినాశసూచకమగు), నక్షత్ర విశేషము; ఉన్నట్లు (ధూమకేతువని సం. వ్య) ఉత్పాతేఽస్త్రీ ధూమకేతుః అని (నానా) శ్రీనాథుడు తోకచుక్క నిలువుగా ఉండుటను తెలుపుచూ చూపులను పోల్చినాడు. దీనిని తోక-చుక్కలు బోలు వృశ్చికము ముల వెలితి లేకుండవే - బాణటి చెలుల జూచుగాఁక విక్షింపదరగంటగాని మమ్ము. (శృం.నై. 8-6) కనుకనే బాణమునకు తోక-చుక్కతో సామ్యము సిద్ధము.

ఉత్పాతముగా దీనిని కాళిదాసిట్లు పేర్కొనినాడు.
'భవల్లబ్ధవరోద్దీర్ణః తారకాఖ్యో మహాసురః ఉపప్లవాయ లోకానాం
ధూమకేతు రివోత్థితః' (కుమా 2 స 32 శ్లో) పోలెన్ = ఇది ఇవా
ర్థక మగుటను ఉత్ప్రేక్షావాచకము - యథాఽయముపమానాం
శాలోకతస్సిద్ధి వృచ్ఛతి, తదోపమైవ యేనేవ। శబ్దస్తు ధర్మ్య
సూచనం యదా పునరయం లోకాదసిద్ధ కవి కల్పితః।
తదోత్ప్రేక్షైవ యేనేవ। శబ్దస్సంభావనాపరః। అని నానాలంకారికులు.
ఇవార్థములు - పోలెన్, వలెన్ ఓలె(ము) అల్లలనాడెన్ = చలించెను
(కదలాడెను) [అల్లాడు అల్లల్లాడు (రూపాం)(చూ. సూని)
[అల్లన + అల్లన + ఆడు. అని శ.ర] (నరకుని బాణము శ్రీకృష్ణుని
నొసట నాటుకొని వేగము వశమున అది అటు నిటు కదల
జొచ్చినది. అది అట్లు కదలుచు అర్ధచంద్రుని యందు తోకచుక్క
ప్రవేశించి కదలుచున్న దనునట్లు కన్పించినదని భావము.)

తాత్పర్యము: నరకుఁడు కోపావేశముతో బాగుగా
ప్రయత్నపడి దివ్యమగు నొకమహా బాణమును కృష్ణుని
నొసట గుచ్చుకొని బాధపెట్టునట్లేసినాడు. అదియు
వినాశసూచనమగు) తోఁకచుక్కయట్లు అర్ధచంద్రుని బోలెడి

యాతని లలాటమునందు బాగుగా గ్రుచ్చుకొని ఆవైపునకు ఈవైపునకు కదులుచు చాల బాధ కలిగించినది.

విశేషము:- (విటులము) నిటాలము (రూపాం) ఫాలోనిటాలోనిటః అని (కోశము) (తోక చుక్క యను పోతెన్) ఇచ్చుట 'అ' అవధారణార్థకము. ఇది అచ్చువుగా అది ఉత్పాతక సూచకమగు 'తోక చుక్క' గానే కనబడినదనుటను తెలిపి, అందువలన నరకునికి చావు మూడనున్నది త్వరలోనే అనుటను బోధించినదన వచ్చును.

అలం:- అర్ధ చంద్రుని యందలి తోకచుక్క కవి ప్రౌఢోక్తి సిద్ధము (కవిచే కల్పితమగు సాదృశ్యముగలది) అనుటను ఉత్ప్రేక్ష. 'అభూతోపమ' అని దండ్యాదులు. 'యత్రాన్య ధర్మ సంబద్ధాదన్యత్రోప పరికల్పిత మప్రకృతం శోభవేత్ప్రాజ్ఞాస్తాముత్ప్రేక్షాం ప్రచక్షతే' అని లక్షణము.

ఒక్క కంద పద్యానికి ఇంత సుదీర్ఘ వ్యాఖ్య ఇచ్చారు. ఈ వ్యాఖ్య ఈ పద్య సంపూర్ణ లక్షణాది భావాలను తెలియజేస్తుంది. ఇంకా ఈ కావ్యాలలో శ్లేష పద్యాలు కూడా ఉన్నాయి. వాటి వ్యాఖ్య సుదీర్ఘము, స్పష్టము, నిర్దుష్టమై యున్నది. "అరిఁ జూచున్ వారి (జూచు....") ( )

ఈ పద్యం సత్యభామా నరకాసుర సంగ్రామాన్ని వర్ణిస్తుంది. ఈ పద్య వ్యాఖ్య శ్లేషకావ్యమూదిరిగా నరకుని పరంగా ఒక అర్థం, శ్రీకృష్ణుని పరంగా మరో అర్థం ఇచ్చారు. శృంగార వీర రసాల మేళవింపుతో ఈ పద్యం ఎంత రసవత్తరమై, అద్భుతం అనిపిస్తుందో పాఠకలోకం ఎఱిగినదే. ఈ పద్య వ్యాఖ్య సుదీర్ఘం. కృష్ణునకు సంబంధించిన అర్థానికి (శ్రీకృష్ణునియెడ) (శ్రీకృష్ణుని యందు) (శ్రీ.కృ.ప) అని బ్రాకెట్లలో ఇచ్చి; నరకుని పరంగా వీరనారిగా సత్యభామ చేసిన యుద్ధానికి అర్థాలు ఇస్తూ, వ్యాఖ్యానించారు. ఈ పద్యానికి వేలు(గన్న విశేషాలలో కొన్ని మాటలు ఇవి. "...... వీరశృంగార రసాల విరుద్ధమైన ఆశ్రయ భేదముండుట వలన ఈ వర్ణన దోషం కాదని పోతన భాగవతంలో..... రక్తాస్య నేత్రు త్రాచ భేదినీ యుద్ధ వీరతః...... దృష్ట్వ స్మరోత్సుకా జగత్త్రయ సత్వసారః....."

సుబ్రహ్మణ్య శాస్త్రిగారి వ్యాఖ్యానంపై దివాకర్ల వెంకటావధాని గారు ఈవిధంగా తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. "సర్వజ్ఞుడైన నాచన సోముని ఉత్తర హరివంశ కావ్యానికి సర్వజ్ఞుడైన వ్యాఖ్యాతయే సమగ్ర వ్యాఖ్య

వ్రాయుగలవు....... శాస్త్రిగారు బాహువిషయ వివరణములో సోమనాథుని సర్వజ్ఞత్వమంతయు స్పష్టం అగునట్లుగా కూలంకషమైన వ్యాఖ్యానమును వ్రాసియుండిరి".[1] (ఆంధ్రవాఙ్మయ చరిత్రపుట) ఈమాటలు అక్షరసత్యాన్ని పాఠకులు గ్రహింపగలరు.

వ్యాఖ్య దీర్ఘమయినా ఏ ఒక్క విషయాన్ని వదలక సమగ్రంగా, సంపూర్ణమైనదిగా ఉన్నది. ఈ వ్యాఖ్య తెలుగు వ్యాఖ్యాన సంప్రదాయ వికాసంలో వేదం వెంకటరాయ శాస్త్రిగారి ఆముక్తమాల్యద వ్యాఖ్య, తాపీ ధర్మారావుగారి విజయవిలాస వ్యాఖ్య...... ఈ వ్యాఖ్యానాల కోవకు చెందినవి. వే... రి ప్రభాకర శాస్త్రిగారు కూడా ఉత్తర హరివంశానికి వ్యాఖ్య రచించినట్లుగా తెలుస్తుంది. కానీ అది ముద్రితం కాలేదు. ఈ వ్యాఖ్యలో గ, గల నందాక్షరంలో వస్తాయని చర్చించారు. అయితే ఈ సందర్భములో నిడదవోలువారు బాలవ్యాకరణ సూత్రాన్ని ప్రమాణంగా చూపవచ్చు. చిన్నయసూరి ప్రకీర్ణ పరిచ్ఛేదంలో "నందయమందామ్రేడితంబు నాద్యక్షరములకు హ్రస్వదీర్ఘంబులకు గగలగు. కుంభకర్ణుడు, గింభకర్ణుడు, రావణుడు

1. ఆంధ్రవాఙ్మయ చరిత్ర. పుట 78

గీవఱుపు (ప్రకీ.ప.22.సూ)[1] అని సూత్రం.

**నిడదవోలు వెంకటరావు వ్యాఖ్య:-**

వెంకటరావు గారు ఉత్తర హరివంశంలోని చతుర్థాశ్వాసంలోని హంస డిభకోపాఖ్యానానికి మాత్రమే వ్యాఖ్య వ్రాశారు. ఈ వ్యాఖ్య విద్యార్థుల కోసమనీ సామాన్యాభ్యాసుల కోసమనీ ఉపోద్ఘాతంలో పేర్కొన్నారు. ఉపోద్ఘాతంలో నాచనసోముని కాలం, బిరుదులు, కవితా విశేషాలు, ఎఱ్ఱనసోమన హరివంశ కథల సామ్య భేదాలు పేర్కొన్నారు.

1972లో 172 పుటలలో మొదట కావ్యం తర్వాత వ్యాఖ్యలో ముద్రించారు. శబ్దార్థాలకున్న కావ్య విశేషాలకే ఎక్కువ ప్రాధాన్యత నిచ్చారు. రసము, అలంకారము ధ్వని మొదలైనవి వ్యాఖ్యానింపబడ్డాయి. సోమన ప్రయోగించిన నూతన పదాలు, జాతీయాలు, సామెతలు నూతన పదాలకు వ్యాకరణ సమన్వయం, మొదలైనవి వివరించారు. నిడుదవోలు వారు చిన్నయసూరి గిగీలు వస్తాయని చెప్పలేదు. అనలేదు. అవే ఎందుకు వస్తాయో హేతువు చెప్పలేదన్నారు.

1. బాలవ్యాకరణము. ప్రకీ. పరి. సూ. 22.

"మారుడు వరమిచ్చె ..... వరముల గిరములను బ్రతుకువారే కుమతుల్" (4 ఆ 107 ప) ఈ పద్య వ్యాఖ్య సుదీర్ఘంగా ఉన్నది. వ్యాఖ్యానంలోని వ్యాకరణాంశాలు ముఖ్యమైనవిగా గమనించవచ్చు. "వరములు గిరములను" ఈ పదబంధానికి ఇచ్చిన వ్యాఖ్య ఇది. "వరములు గిరములు నందార్థమున గిగీలగు నందార్థమున గి, గీలు మాత్రమే వచ్చుటకు హేతువేమో ఇంతవరకెవ్వరు పరిశీలించినట్లు లేదు. నిఘంటువులలో ఏమీ వ్యుత్పత్తి లేదు..... సంస్కృతమున గీః, గిరాం రెండును గలవు – గీ అనగా వాక్కు అను అర్థమున్నది. కావున నందార్థమున ఇఈలకు నాయాశబ్దముల మొదటి వర్ణములకు హ్రస్వములుగాని, దీర్ఘములుగాని వాల్లులగు గి, గీలు వచ్చునని తోచుచున్నది."

ఈ విధంగా గి, గీలు నందార్థంలో వస్తాయని పేర్కొన్నారు. కాని చిన్నయసూరి "నందయందామ్రేడితంబు నాద్యక్షరములకు హ్రస్వదీర్ఘంబులకు గిగీలగు కుంభకర్ణుడు, గింభకర్ణుడు, రావణుడు, గీవణుడు" (ప్ర.ప 22 సూ) ఈ సూత్రాన్ని వెంకటరావుగారు గమనించినట్లు లేదు.

## 4.3. హరవిలాస వ్యాఖ్య:-

శ్రీనాథుని రచనయైన ఈ హరవిలాసము శివుని విలాసాన్ని వర్ణించే కావ్యం. ఈ కావ్యంలో చిఱుతొండ నంబి కథ; పార్వతీ కల్యాణం, దారుకావన విహారం, హాలాహల భక్షణం, కిరాతార్జునీయం, అనే ఘట్టాలున్నాయి. వీటిలోని చిఱుతొండనంబి కథ బసవపురాణం నుండి పార్వతీ కల్యాణం కాళిదాసుని కుమారసంభవం నుండి గ్రహింపబడ్డాయి. ఈ కావ్య శైలి కారణంగా ఇది స్వతంత్ర రచనగా నిలుస్తుంది.

ఈ కావ్యానికి బులుసు వెంకట రమణయ్య గారు లఘుటీక వ్రాశారు. ఈ కావ్యం 130 పుటలలో లఘుటీక 30 పుటలలో వావిళ్ల రామస్వామి అండ్ సన్స్ చెన్నపురి వారు 1958లో ముద్రించారు. లఘుటీక కావ్యాంతంలో పద్యసంఖ్య ఇచ్చి పేర్కొన్నారు. కఠిన పదాలకు అర్థాలు, పాఠాంతరాలు, సాధుపాఠ నిర్ణయం, కొన్నిచోట్ల పద్యభావం పేర్కొనబడ్డాయి. టీకలో పాఠాంతరాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. టీక ఆయా పద్యాల క్రిందనే ఉంటే బాగుండేది.

ఈటీక అంతర్విధానం తెలుసుకోవడానికి చిఱుతొండనంబి కథ లోని ఈ పద్యాన్ని పరిశీలిద్దాం.

"క. శివభక్తుఁడయిదికానియ
యవ్విదకును విభూతియా ప్రయోజనమున్నే
యవుఁగాక తిరిగి కేఁగుమ
నవలంతయె కంచి నీకునడుగా మడయే!"[1] (పూర్వ. 2-65)

టీక:- "మాయజోగి చిఱుతొండనంబిలో ఈ విభూతి తీసుకొని పోయి నీ భార్యకిమ్ము. ఆమె సమ్మతించినచో మేము వత్తుము. పోయిరమ్ము కంచి ఇంతయంత దూరము కాదుగదా! అడుగు దూరమౌనది యెట్లగును?" అని అనుచున్నాడని యిందలి భావము.

ఈ పద్య వ్యాఖ్యలో శబ్దార్థాలు ఇవ్వక టీక అనే శీర్షికలో పద్యభావాన్ని వివరించారు.

## 4.4. కాశీఖండ వ్యాఖ్య:-

శ్రీనాథుని 'ఈ కాశీఖండము' కథ స్కాంద పురాణమునుండి గ్రహింపబడినది. ఈ కావ్యంలో వింధ్య గర్వాపహరణం, గుణనిధి చరిత్ర, వ్యాసుడు కాశిని బాసిన

1. హరవిలాసము. 2ఆ. 64ప.

కథ, సుశీల కథ రసవంతరమైనవి. ఈ కావ్యానికి మల్లంపల్లి శరభేశ్వర శర్మగారు మణికర్ణికా వ్యాఖ్య వ్రాశారు. తెలుగు విశ్వ విద్యాలయం 'వ్యాఖ్యాప్రవంతి' అనే పథకంలో ఈ వ్యాఖ్యను రెండు సంపుటాలుగా ప్రచురించింది. మొదటి సంపుటం ప్రథమ, ద్వితీయ, తృతీయాశ్వాసాలు 1992లో 541 పుటలలోను, రెండవ భాగం నాలుగు నుండి ఏడవ ఆశ్వాసం వరకు 1993లో 1077 పుటలలోను ప్రచురించింది.

నేటి తెలుగు పాఠకులకు కావ్యావగాహనకై జరిపిన కృషిలో ఈ వ్యాఖ్యాన ప్రవంతి చేపట్టి, ఒక ప్రణాళికా పథంలో వ్యాఖ్యలు వ్రాయించి ముద్రించిన తెలుగు విశ్వవిద్యాలయ కార్యక్రమం సర్వదా ప్రశంసనీయం. ఈ పథకం క్రింద ముద్రించిన వ్యాఖ్యలన్నీ సంపూర్ణమైనవే. వ్యాఖ్యాన సంప్రదాయ వికాసానికి ఇదొక మలుపు.

శరభేశ్వర శర్మగారు ఈ కావ్య పాఠభేదాలు కొర్లపాటి శ్రీరామమూర్తిగారు పరిశీలించి తయారుచేసిన వాటినే గ్రహించారు. ఈ కావ్యానికి పూర్వవ్యాఖ్యలు లేవు. వ్యాఖ్యలో స్కాంద పురాణ గాథను శ్రీనాథుడు తెనిగించిన

వైనం చక్కగా వివరించారు.

ఈ వ్యాఖ్యలో అర్థాలు, తాత్పర్యం, విశేషాలు ఉన్నాయి. విశేషాలలో ఇతర కావ్య పద్యాలలో పోలికలు, అలంకారాలు, వాటి లక్షణములు, ధర్మశాస్త్రాది విషయములు, సామెతలు, మొదలైనవి పేర్కొన్నారు. వ్యాకరణాంశాలకు ఎక్కువగా ప్రాధాన్యం ఇవ్వలేదు. క్రింది పద్యం దేవర్షులు అగస్త్యుని దర్శనానికై కాశికి బయలు దేరితే, వారికి అగస్త్యుని దర్శనంతో పాటు కాశీక్షేత్ర దర్శన ఫలంకూడా లభిస్తుందని వర్ణించేది. దాని వ్యాఖ్య ఇది.

"ఏకక్రియ ఫలయుగ్మము
నాకర్షింపంగ జాలునది. లోపాము
ద్రా కాంతు గుఱిచి పోవఁగ
శ్రీకాశీ దర్శనంబు చేసి క్షించున్ (1౪·35 ప)

అర్థము:- ఏకక్రియ = ఒకేక్రియ – ఒకేపని, ఫలయుగ్మమున్ = ఫలముల జంటను, ఆకర్షింపంగ, జాలునది = చేకూర్చు, జాలునది లోపాముద్రా కాంతు గుఱిచి = లోపాముద్రా దేవికి వల్లభుడైన

అగస్త్యమహామునిని ఉద్దేశించి పోవఁగన్- వెళ్ళగా శ్రీకాశీ దర్శనంబు శ్రీ = అపూర్వ లక్ష్మీ స్వరూపమైన, కాశీ = కాశీ నగరము యొక్క, దర్శనంబు = సందర్శనము, చేన్ = చేత యందు, సిద్ధించున్ = సంప్రాప్తమగును - కరతలామలకమగును.

తాత్పర్యము :- 'ఏకక్రియా ద్వ్యర్థకరీ' రెండు ప్రయోజనములను ఒనగూర్చి పెట్టునట్టి ఒకే క్రియ. మనము పాముద్రావల్లభుడైన అగస్త్యముని గూర్చి వెళ్ళుచుండగా కైవల్య లక్ష్మీ ప్రదమైన కాశీసందర్శనము స్వయముగా మనకు సంప్రాప్తమగుచున్నది.

విశేషము: ఇది 'గ్రామం గచ్ఛం స్తృణం స్పృశతి' వంటిదికాదు. 'ఊరు' 'బోయిన తీర్థ మెదురగుట' వంటిదియునుగాదు. మొదటి దానిలో గ్రామ గమనము ప్రధానము- తృణస్పర్శము-ఆనుషంగికము- అప్రధానము. ఇచ్చట దేవ మునులకు కాశీ సందర్శనము ఆనుషంగికము కావచ్చునుగాని, అప్రధానమను వీలులేదు. రెండవది కాశీ తీర్థమును ఆడవలయునని వీరు కాశీకి పోవుట లేదు. స్వకార్యార్థమై అగస్త్యమహామునిని అభ్యర్థించుటకు పోవుచున్నారు. కావున అదియునుగాదు. ఇది ప్రహర్షణాలంకార భేదము. "యత్నాదుపాయసిద్ధ్యర్థాత్ సాక్షాల్లాభం ఫలస్య చ,

నిధ్వంజనే షష్ఠీ వకాలంబినతాంసాధీయోనిధి: “ఏంభజా దధి
కార్థపవ్య సంసిద్ధిస్తు ప్రవర్షణం, దీపమంత్యోవమేయా
పశ్చాద్వదభ్యుదితో రవి:” ఈ విధంగా ఆలంకారిక ప్రమాణాలతో
వ్యాఖ్యానించారు. ఈ పద్యంలోని లోభావం తెలియడం కోసం
ప్రధాన, అప్రధాన చర్చ చేసి ప్రకరణాలంకార భేదంగా
పేర్కొన్నారు. అందుకుగాను ఆలంకారిక ప్రమాణాలు చూపారు.
ఇట్టి వ్యాఖ్య వల్ల పాఠకుడు కవి ప్రతిభను గుర్తించగల్గుతున్నది.

శ్రీనాథుని సీస పద్యముని కవిత్వ రుచి
తెలిసిన తెలుగువారందరూ ప్రశంసించారు. అయితే
శరభేశ్వర శర్మగారు సీసపద్యాల రుచితోబాటు శ్రీనాథుని
వచనాలు కూడా అంత మాధుర్యం ఉంటాయంటూ
విశ్లేషించారు. అగస్త్య శ్రమంలోని పుణ్యవాసనలను
వర్ణించే వచనం, “వెండియు నవ్వనంబున నీరాతోదన
మందంబు ష్ట మధురంబుగ, గండూషించి క్రొత్త పురిటూలకెం
సురంగికి మెత్త మెత్తన కురంగంబు గ్రోల్చు, పునర్పుష్పిర
భఘూర ధారాగంధ సౌగంధమంటై” (2.8·44వ)
ఈ వచనానికి అర్థాలు, తాత్పర్యం ఇచ్చి, విశేషాంశాలతో

ఈవిధంగా వచనసౌందర్యాన్ని వివరించారు. "అగస్త్యాశ్రమంలో పుణ్యవాసనల వలనే యీ వచనములనందు అంటుకొన్న కస్తూరి నెత్తావి వలె కవిసార్వభౌముని ప్రౌఢ సాహిత్య సౌరభములు తెరలు తెరలుగా వ్యాపించుచున్నవి. అవి భవభూతితో మురారితో కాళిదాసుతో కలసి పోవుచున్నవి.

'నీవారౌదనమండముష్ణ మధురం సద్యః - ఉత్తరరామచరిత్రమ్'
'ప్రాయశ్చైవం నవమాల భయాన్నన్నథః - మేఘసందేశమ్'
'స్నిగ్ధా దిశః కుముదముద్భిదురంపి బంతు - మురారి'

- ఈ విధంగా వచనా సౌందర్య పారవశంలో ఇతర కవుల ప్రయోగాలు ప్రమాణాలుగా చూపారు. ఇన్ని విధాలుగా వ్యాఖ్యాన లక్షణాలను కలిగి వున్న ఈ వ్యాఖ్య సంపూర్ణమైన వ్యాఖ్యయై తెలుగు వ్యాఖ్యాన సంప్రదాయాన్ని మరో అడుగు ముందుకు వేయిస్తూ వికాసాన్ని నిరూపిస్తుంది.

## 4.5. శివరాత్రి మాహాత్మ్య వ్యాఖ్య :-

శ్రీనాథుని కావ్యాలలో శృంగారనైషధం తర్వాత ప్రసిద్ధి చెందిన కావ్యాలు మూడు......

1. శివరాత్రి మాహాత్మ్యము, 2. హరవిలాసము 3. కాశీఖండము.
ఈ మూడు కావ్యాలు శ్రీనాథుని ఈశ్వరార్చన కళాశీలత్వాన్ని
తెలియజేసే మూడు పురాణాలు. వీటిలో మత ప్రసక్తి
కంటే కవితా శక్తికే ప్రాధాన్యం ఉండడం వల్ల ఈ కావ్యాలు
ప్రజాదరణ పొందాయి. వీటిలోని పాత్ర చిత్రణా వైచిత్రి
సర్వజన రంజనం. ఈ మూడు కావ్యాలూ క్షేత్ర మహాత్మ్యాన్ని
తెలియజేసే కావ్యాలవడం విశేషం. ఈ కావ్యాలకు మూలం
స్కాంద పురాణం. పురాణాలను కావ్యాలుగా మలచిన
శ్రీనాథుని మార్గంలో ధూర్జటి శ్రీకాళహస్తి మహాత్మ్యము,
తెనాలి రామకృష్ణుడు పాండురంగ మహాత్మ్యం రచించి
కీర్తిగాంచారు. శ్రీనాథుని ఈ మూడు కావ్యాల గూర్చి
9 జి.వి. యస్ గారు ఈ విధంగా వివరించారు.

"శ్రీనాథుని మూడు ప్రయోగంలో మూడు
విశిష్ట లక్షణాలు కలిగి ఉన్నాయి. భీమేశ్వర పురాణం శైవ
ప్రాధాన్య వ్యంజకమైన క్షేత్ర మహాత్మ్యం. కాశీఖండం క్షేత్ర
ప్రాధాన్య వ్యంజకమైన పురాణం. శివరాత్రి మహాత్మ్యం
పరమ మహిమా ప్రతిపాదకమైన ప్రబంధ పురాణం.

ప్రక్రియ పరంగా పిలవాలంటే మూడింటినీ నృసింహ పురాణం లాగ ప్రబంధ పురాణాలనే పిలవటం సముచితం. బహుళకృతి బహుకృతి ప్రయోగం."[1] [సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు పుట126]

ఇట్టి శివరాత్రి మాహాత్మ్యానికి జొన్నలగడ్డ మృత్యుంజయరావు గారు చంద్రికా వ్యాఖ్య వ్రాశారు. తెలుగు విశ్వవిద్యాలయం వారు వ్యాఖ్యా స్రవంతి పథకంలో ఈ వ్యాఖ్యానంతో కావ్యాన్ని 1995 లో పీఠికలతో ముద్రించారు. పీఠికలో శ్రీనాథుని గూర్చి, శివరాత్రి మహాత్మ్య కావ్యం గూర్చి కావ్య కాలాన్ని, కావ్యపరిమాణాన్ని కావ్య పరామర్శను విశ్లేషించారు.

వ్యాఖ్యానంలో అర్థం, తాత్పర్యం, విశేషం అనే శీర్షికలున్నాయి. అర్థాలకూ, విశేషాంశాలకు, ఎక్కువ ప్రాధాన్యత నిచ్చారు. విశేషాంశాలలో వ్యాకరణాంశాలు, నిఘంటు ప్రమాణాలు, లక్షణ శాస్త్ర గ్రంథ ప్రమాణాలు ఇతర ప్రామాణిక కవి ప్రయోగాలు ఉన్నాయి.

ఈ కావ్యం సుకుమార చరిత్రగా ప్రసిద్ధి కెక్కింది. సుకుమారుడు, జూదరియై ఇల్లు వదలి వెళ్ళిన తర్వాత

---

1. జి.వి. సుబ్రహ్మణ్యం. సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు-పుట 126

పశ్చాత్తాపాన్ని పొందిన సందర్భాన్ని శ్రీనాథుడు హృద్యంగా వర్ణించాడు. ఈ పద్య వ్యాఖ్యలో మృత్యుంజయరావు గారు తెలిపిన విశేషాలు గమనింపదగినవి.

" అరుణగభస్తి బింబముదయాద్రి పయింప బొడ తేర గన్నెలో
వెరుగును వంటకంబు వడపిందియలుంగుడు వంగ తెట్టు ని
ర్భర కరుణాధురీణ బాగ ప్రాణము ప్రాణము త్రావ యున్నదే
వారి వార యెవ్వరింక గదు పొరసి పెట్టెదరీ ప్రియాన్నముల్
(3.88.195)

ఈ పద్యంలోని 'వడపిందియలు' అన్న శబ్ద అర్థాన్ని ఈ విధంగా వివరించారు. వడపిందియలు - తాపము తీయుటకై వారెడు ఊరబెట్టిన మామిడి పిందెలు - దీనిని విశాఖ మండలమున నీరుకాయలందురు. 'సుగంధ శీత జలముల్ వడపిందెలు నీరు జిల్లయున్' ఆముక్త 1-81 వేసవి భోజనము వర్ణన" ఈ పదానికి వేదం వారు వడపిందెలున్ = వడను (తాపమున్) పోగొట్టు నట్టి యూరవేసిన మామిడి పిందెలను, అని వ్యాఖ్యానించారు.

ఈ విధంగా ఈ వ్యాఖ్య అనేకాంశాలు తెలియజేస్తూ శివరాత్రి మహాత్మ్య కావ్యానికి గల సంపూర్ణ వ్యాఖ్యగా

తెలుగు వ్యాఖ్యాన వికాసాన్ని తెలియబరుస్తుంది.

## 4.6. శృంగార నైషధ వ్యాఖ్య:-

తెలుగు సాహిత్య చరిత్రలోని కావ్యయుగానికి నాయకుడు శ్రీనాథుడు. పురాణాలను కూడా కావ్యంగా మలచిన ప్రతిభావంతుడు. వైదర్భీరీతిలో ప్రౌఢకావ్యాలను సృష్టించాడు. శబ్దార్థాలు రెంటికీ సమమైన స్థానాన్ని కల్పించాడు. రసము శ్రీనాథుని కావ్య పరమార్థం. 'వాగ్వైదగ్ధ్య ప్రధానేపి రస ఏవాత్ర జీవితం' అనేది శ్రీనాథుని కవిత్వానికి పరాకాష్ఠ.

శ్రీనాథుడు అనేక గ్రంథాలను రచించాడు. అసామాన్య పాండిత్య ప్రతిభలతో ప్రౌఢసాహిత్యాన్ని సృష్టించినా మాధుర్యానికి కొరత లేకుండా భావితరానికి మార్గదర్శకుడైనాడు. శ్రీనాథుని రచనలో ముఖ్యమైనవి శృంగార నైషధం, హరవిలాసం, భీమఖండం, కాశీఖండం, శివరాత్రి మహాత్మ్యం. ఇవే శ్రీనాథుని కావ్యయుగ నాయకుడుగా నిలబెట్టి గలవి. వీటిలోని శృంగార నైషధము హర్ష నైషధానికి కావ్యరూపం. తెలుగు సాహిత్యంలో ఔచిత్య, అనౌచిత్య వివేచనలో అనుసరించిన

ఈ కావ్యం స్వతంత్ర కావ్యంగా విశిష్టస్థానాన్ని సంపాదించింది. 'నైషధం విద్వదౌషధమ్' అని హర్షనైషధానికి పేరు. హర్షనైషధాన్ని శ్రీనాథుని నైషధకావ్యాన్ని పోల్చిచూస్తే శ్రీనాథుని నైషధకావ్యం చాలా సరళమయిందిగా గ్రహించవచ్చు.

ఈ కావ్యంలో నలదమయంతుల పరిణయం చెప్పబడింది. ఈ ప్రౌఢ కావ్యానికి ఆంధ్రవ్యాఖ్యాన చక్రవర్తి వేదం వెంకటరాయశాస్త్రి గారు సర్వంకష అనే వ్యాఖ్య వ్రాశారు. వ్యాఖ్యాన రచనలో శాస్త్రిగారు మల్లినాథసూరి నైషధ వ్యాఖ్యాన విధానాన్ని అనుసరించారు. మల్లినాథసూరి వ్యాఖ్యానాన్ని పూర్తిగా ఉపయోగించుకుంటూ సమస్త విషయ భరితంగా నిర్దుష్టమైన వ్యాఖ్యను రచించారు. అవసరమైనచోట్ల అర్థ నిర్ణయానికై నిఘంటు వచనాలను ప్రమాణంగా ఇచ్చారు. శబ్ద సాధుత్వ నిర్ణయానికై వ్యాకరణ ప్రమాణాలు వివరంగా ఇచ్చారు. అలంకార నిర్ణయాన్ని ప్రమాణంగా చిత్రించి నిర్ధారించారు. ప్రామాణిక కవి ప్రయోగాల తాత్పర్యం, అర్థాలు ఎక్కడికక్కడ ఇచ్చారు. ఛందో విశేషాలు, పాఠభేదాలు వివరించారు. శృంగార నైషధ కావ్యానికి వేదంవారి వ్యాఖ్యకు పూర్వంగానీ, తర్వాత గానీ

వ్యాఖ్యలు లేకపోవడం గమనించవచ్చు.

తన వ్యాఖ్యాన స్వరూపాన్ని పరిష్కరణగా శాస్త్రి ఈవిధంగా పేర్కొన్నారు. "ఈగ్రంథములో పదములను విడబఱిచి ముద్రించితిని. వాక్యావసానాంతర వాక్యాది చిహ్నములను సమకూర్చితిని. స్థూలాంకములతో సంస్కృత నైషధ సర్గల శ్లోకములను సూచించితిని.

ఈవ్యాఖ్యను రచియించుటకై పూర్వ ముద్రణములో ఇంచుమించుగా 2000 తప్పులను దిద్దవలసి వచ్చినది. అందు రమారమి 1100 అనుబంధమున సూచించి యున్నాడను..... వ్యాఖ్య రచించుటకన్న పాఠనిర్ణయము చేసికొనుట కడునెక్కుడు పనియైనది. పెద్దలకు పరిశోధనార్థమును పరీక్షార్థమును విద్యార్థులకు బోధనార్థమును సవరణల కెల్ల ఉపపత్తిని చూపితిని. అంతియగాక ఎల్లవారును తమతమ యిచ్చమెయి పాఠస్వీకరణము చేసి కొందరుగాక యని పూర్వపాఠములను అచ్చుతప్పులను నాతలచిన వానిని సయితము వ్యాఖ్యలోను అనుబంధములలోను చూపినాడను." అని పేర్కొన్నారు.

ఈ వ్యాఖ్యలో అనేక సంస్కృతాంధ్ర గ్రంథాలు ఉద్ధరింపబడ్డాయి. ఈ వ్యాఖ్యాన విధానం తెలియజేస్తూ ఓ ఉదాహరణము. హంస దూత్య కార్యంలోని క్రింది పద్య వ్యాఖ్య:

" అబ్జినీ మానసానురాగాభివృద్ధి
యర్కసంపర్కమున దక్కనగు నె యొంటు?
నలినిఁ దక్కఁగ నారుని నై దలఁచు నెట్లు?
విడువు సందేహ మోహంబు విహగరాజ (౩ఆ. 70ప)

విహగరాజ = ఓ పక్షిపుంగవా? అబ్జినీమానస అనురాగ అభివృద్ధి: తామర తీగ యొక్క (లేక) తామర కొలని యొక్క) మనః ప్రీతి పెంపు + అర్కసంపర్కమునన్ = సూర్యుని సంబంధము చేత దక్కు = తప్పు, ఒంటున్ = మఱియొక కారణంబున, అగునె, సందేహ మోహంబునన్, సంశయమనెడి యజ్ఞానమును, విడువుము. ఇట మూడు పాదంబులం ప్రతివస్తూపమాలంకారము. ప్రతివస్తూపమ ప్రకృత తదితర గోచరంబులయిన యిరు వాక్యముల్, తెలుపఁబడ సామాన్య మొకటె, దీని యుదాహరించు నృపతి ధృష్టుల ద్రుంచున్' అటం సందేహము విడుచుటకు పద్యపూర్వభాగార్థము కారణముగాన హా॥ మే. కావ్య లింగము.

ఈ విధంగా వ్యాఖ్యలో పదార్థాలతోపాటు అలంకార ప్రమాణాలు కూడా పేర్కొన్నారు. అయితే ఈ వ్యాఖ్య విమర్శ పద్ధతిలో విశ్లేషను కలుపుకోలేదు. ఈ వ్యాఖ్య మీదట రాజేశ్వర శర్మగారు నేలటూరి రామదాసయ్యంగార్‌లు వ్యాసాలు వ్రాశారు. రాజేశ్వర శర్మగారు ఈ శృంగార నైషధ సర్వంకష వ్యాఖ్యపై విస్తృతమైన అభిప్రాయాలు, వ్యాఖ్యాన విధానాన్ని వ్యక్త పరచారు. వారి మాటల్లోని కొన్ని అంశాలు ఇవి:-

"మహిశాసిశంబట ముక్తామణి
ఇతని యశోమండలీ పూర్ణరాకా.....
గ్రహవీథిన్ దుర్గవీథిన్ ప్రభ చెడి
మొదుగున్ రాహు రాహుత్తు దోటన్....." (5-160)

రాహు రాహుత్తుడని యీ పద్యంలో రాహువు రాహుత్తుడుగా చెప్పబడినాడు. మూలంలో "రాహు రాహూయమానః" అని మాత్రమే వున్నది......శ్రీ శాస్త్రిగారు రాహుత్త శబ్దం యేర్పడిన విధానాన్ని చాలా విపులంగా చర్చించారు. రౌతు, రాహుతు, రావుత్తు, రవుతు అనే శబ్దాలకు గల సంబంధాన్ని చక్కగా విమర్శించారు. రాఊత అను మరాఠీ పదమును రాఉత్త అనే తెలుగు వ్యవహారాన్ని

రావుతు, రావత్తు అను దేశ్యా పదాలను ఆయా నిఘంట్వర్థములతో కూడా వివరించి అర్థ నిర్ణయము చేసినారు. సంస్కృతములోని రాజపుత్ర అనునది ఈ పదాలకు ప్రకృతియని శ్రీ శాస్త్రి గారి అభిప్రాయము. శ్రీరంగ క్షేత్రంలోని శిలాశాసనంలో అమ్మరాసును "అమ్మరాయుత్తన్" అని పేర్కొనట్లు శాస్త్రిగారు చెప్పినారు. "ఓ రావుత్త శిరోమణీ" అని పెద్దన వ్రాసిన ప్రయోగమును చూపినారు. ఈ చర్చ భాషాతత్త్వ జిజ్ఞాసులకు చాలా ప్రయోజనకరమయిన దనుటలో సందేహము లేదు."[1]

ఈ విధంగా పేర్కొన్నారు. [వేదం వెంకట రాయశాస్త్రి వ్యాఖ్యాన, నాటక సమాలోచనము పుట 23] అట్టొత్తి, సైవార, పతిసాపత్న్య, వంటిపదాలకు శాస్త్రిగారి వ్యాఖ్యా విధానం; మూలంలేని శ్రీనాథుని ప్రయోగాలను విశ్లేషించారు.

దీపాల పిచ్చయ్య శాస్త్రిగారు వేదం వెంకట రాయ శాస్త్రిగారి నైషధవ్యాఖ్యలో కొన్ని దోషాలు తెల్పారు. అయితే వేదంవారి సారంగధర చరిత్ర, విజయవిలాస వ్యాఖ్యల మాదిరిగా ఈ వ్యాఖ్య ఉన్నతస్థాయిది కాదు. శర్మగారే విధంగా అన్నారు. "గ్రంథం మీద విమర్శ వ్రాయడం కంటె ఆ గ్రంథానికి వ్యాఖ్య

---

1. అమరేశం రాజేశ్వర శర్మ. వేదం వెంకటరాయశాస్త్రి వ్యాఖ్యాన, నాటక సమాలోచనము. పు. 2

వ్రాయడం చాలా కష్టం. అందులోనూ నైషధావలక్షణాల్యాదులకు వ్యాఖ్య వ్రాయడం మరీ కష్టం. ఒకటి రెండు లోపముల విషయమా? దానికేమి? లోపములుండవచ్చును. ఉండరాదు సహజం. లేకపోవడమే అసహజం ...... " అన్నారు (వేదం. పు 44)

## 1.7. హరిశ్చంద్రోపాఖ్యాన వ్యాఖ్య :-

ద్విపద కావ్యాలలో గౌరన హరిశ్చంద్రోపాఖ్యానికి విశిష్ట స్థానం ఉంది. స్కాంద, మార్కండేయ పురాణాలు మూలంగా గ్రహించి వ్రాయబడ్డది కావ్యం. తెలుగులో ఈ కథను స్వతంత్ర ప్రబంధంగా రచించిన మొదటి కవి గౌరనయే. ఇందులో పాత్ర పోషణ, రసపోషణ చక్కగా జరిగింది. కలకంఠి కాల కౌశికుల వృత్తాంతములో హాస్యరసపోషణ, వర్ణనలు, ధీరోదాత్త నాయకునిగా హరిశ్చంద్రుని గుణౌన్నత్యాలను వర్ణించిన విధానం ఈ ద్విపద కావ్యానికి విశిష్ట స్థానాన్ని సంపాదించగలవు.

ఈ కావ్యానికి జి.వి. సుబ్రహ్మణ్యంగారు 1 నుండి 328 పాదాలకు వ్యాఖ్య వ్రాశారు. కావ్యం తర్వాత ఈ వ్యాఖ్య ఇవ్వబడినది. కావ్యంలో - పాదాలు సంఖ్య ఇస్తూ,

వాటిలో ముఖ్యపదాలకు అర్థాలు ఇస్తూ, అవసరమైన చోట ఆయా పదాల వివరాలు అర్థ విశేషాన్ని ఇచ్చారు. పదవిభాగాన్ని అర్థాలలోనే ఇచ్చారు. తాత్పర్యం, విశేషాంశాలు; వ్యాకరణ విశేషాలు, అలంకారాలు, ఆలంకారిక గ్రంథ ఆకరాలు మొదలైనవి ఇవ్వబడ్డాయి.

135-152 పాదాలలో వశిష్ఠుడు హరిశ్చంద్రుని ప్రశంసించడం ఉంది. ఇందులో శబ్దార్థాలు ఇస్తూ "షోడశ మహాదాన వినోది" అన్న శబ్దానికి పదియారు విధములైన గొప్ప దానములందు క్రీడించువాడు; గో, భూ, తిల, హిరణ్య, రత్న, విద్యా, కన్యా, దాసీ, శయ్యా, గృహ, అగ్రహార, రథ, గజ, అశ్వ, భాగ, మహిషీ దానములను పదునారు మహాదానములు చేయుటయను యతనికి వినోదమని భావము. అని శబ్దార్థాలలో ఇచ్చారు. 'తలవము + ఇది = ఎక్కువ తక్కువలను బట్టి....' అని ఇచ్చారు. తాత్పర్యాన్ని ఇచ్చి విశేషాంశాలలో "వశిష్ఠుని వాక్యములలో హరిశ్చంద్రుని కావ్యనాయక గుణములు రమణీయముగా వ్యాఖ్యింపబడినవి. దశరూపక కర్త నాయక లక్షణముల నిట్లు పేర్కొనెను.

" నేతా వినీతో మధుర స్త్యాగీ దక్షః ప్రియం వదః
రక్తలోక శ్శుచి ర్వాగ్మీ రూఢ వంశః స్థిరోయువా.
బుద్ధ్యుత్సాహ స్మృతి ప్రజ్ఞా కళామాన సమన్వితః
శూరో దృఢశ్చ తేజస్వీ శాస్త్ర చక్షుశ్చ ధార్మికః".

షట్ప్రశ్న పద్యాలలో, చరమంద యున్న దగినవాడనుటచే నాతని యుత్తమత్వము స్థాపితమగుచున్నది. 'నిరుపమ విజ్ఞాననిధి' యను విశేషణమును గేకన తాను స్వయముగా వశిష్ఠుని కుపయోగించి వశిష్ఠునిచే హరిశ్చంద్రునిపై కోపగింప చేసెను. జ్ఞానియైన వానిచే మహాజ్ఞానియని పొగడదగినవాడు హరిశ్చంద్రుడని దాని వలన వ్యక్తమగుచున్నది. వశిష్ఠుడు ప్రతిపాద్యాంశమును ప్రత్యంశతివశములలో సమర్థనీయముగా ప్రతిపాదించు విధి ముందు గానవచ్చుచున్నది." (పు. 58 - 60)

ఈ విధంగా ఈ వ్యాఖ్యలో పదహారు దాన గుణాలు చెప్పారు. ఇంకా కావ్యనాయకులుగా హరిశ్చంద్రుని సుగుణాలు వివరిస్తూ దండి చెప్పిన నాయక లక్షణాలను చెప్పారు. వశిష్ఠుడు హరిశ్చంద్రుని

పొగడపంలోగల మత్తలను విశ్లేషించారు. ఈవిధంగా అనేక అంశాలు ఈ వ్యాఖ్య అంతటా ఉన్నాయి. తెలుగు వ్యాఖ్యాన సంప్రదాయం ద్విపద కావ్యాలను నిర్లక్ష్యం చేసిందని చెప్పలేని విధంగా ఈ వ్యాఖ్యలోని (సూచన - బసవపురాణానికి కూడా వీరు వ్యాఖ్య వ్రాస్తున్నారని వినికిడి)

## 4.8. శకుంతలా పరిణయ వ్యాఖ్య:

ప్రబంధ యుగంలో చెప్పుకోదగిన కవులలో పిల్లలమర్రి పినవీరభద్రుడు ఒకడు. ఈకవి రచించిన శృంగార శాకుంతలము 'శకుంతల పరిణయము' అనే కావ్యంగా పరిగణింపబడుతుంది. ఈ ప్రబంధంలో శకుంతల దుష్యంతుల వివాహం వర్ణింపబడింది. హర్ష నైషధ నాటకాన్ని శ్రీనాథుడు శృంగార నైషధంగా వ్రాస్తే, కాళిదాసు అభిజ్ఞాన శాకుంతల నాటకాన్ని పినవీరభద్రుడు నాలుగు ఆశ్వాసాలలో శకుంతలా పరిణయముగా మలచాడు. శకుంతల పరిణయ ప్రబంధంలో పినవీరభద్రుడు అభిజ్ఞాన శాకుంతలంలోని అనేక శ్లోకాలను సందర్భానుసారంగా తెలుగులోకి అనువదించాడు. ఇతివృత్తంలో మార్పు ఈ

శకుంతలా పరిణయ కావ్యంలో కన్పిస్తుంది. వ్యాసభారతం లోని శకుంతలా పరిణయం శృంగార రస ప్రధానమైనది. వ్యాస భారతంలో పోషింపబడిన శృంగార రసాన్ని, అభిజ్ఞాన శాకుంతలంలో అభివర్ణించిన కథాబలాన్ని సమ్మిళితం చేసి ఈ ప్రబంధం వ్రాయబడింది. ఈ ప్రబంధంలో కథ నారద సాక్ష్యంలో ముగిస్తుంది. ఈ కారణాల చేతనే విమర్శకులు ఈ ప్రబంధంలో ప్రకరణ వక్రత గలదని విశ్లేషిస్తారు.

ఈ ప్రబంధంలోని శైలి మృదుమధురం ఇందులోని నానుడులు, జాతీయాలు, సామెతలు రమణీయమైనవి. ఇట్టి ఈ ప్రబంధానికి సంపూర్ణ వ్యాఖ్య అవసరం ఎంతో ఉంది. వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ వారు 1955లో లఘుటీకతో ముద్రించారు. మొదట కావ్యాన్ని ఆతర్వాత టీకను ముద్రించారు. టీకను ఇచ్చేటప్పుడు పద్యసంఖ్య; పుట సంఖ్య పేర్కొనబడింది.

ఈ లఘుటీకారీతికి ఒక ఉదాహరణం.

" పురి కోట రత్న దీప్తుల
నరుణములై చుక్కలుండ నంగారకునిం

బరి కేంచుచుండు । వెలియక
కరము విచారించు మరెంత కార్తాంతికులున్ (1-74 ప)

అంగారకుడు = కుజుడు, 'భాస్వదంగారకేరక్తో' అను సూక్తిచే నంగారకుడెఱుపు రంగు కలవాడు. కార్తాంతికుడు = జ్యోతిష శాస్త్రజ్ఞులు" (పుట 115) ఈ విధంగా ఈ లఘుటీక ఉంది. కేవలం కొన్ని శబ్దాలకే అర్థాలు ఇవ్వడం, అర్థ నిర్ణయాన్ని ఇవ్వడం జరిగింది. తాత్పర్యంగానీ, ఆలంకారిక విశేషాలు గానీ లేవు.

ఈ శకుంతలా పరిణయ కావ్యానికి విపులమైన సంపూర్ణమైన వ్యాఖ్యాన ఆవశ్యకత ఉంది. అయితే వావిళ్ల వారు ఆనాడు చాలా కావ్యాలకు ఈ విధమైన లఘుటీకలే ఎక్కువగా ప్రచురించారు. అందుకు కారణాలనేకం కావచ్చు. కానీ అనేక గ్రంథాలను వెలుగులోకి తెచ్చిన కీర్తివారికి నిలిచిఉంది.

## 4.9. ఆముక్తమాల్యద వ్యాఖ్యలు:

అష్టదిగ్గజ కవులలో గూడిన ఆస్థానాన్ని భువనవిజయంగా రంజింపచేసిన కీర్తి శ్రీకృష్ణదేవరాయలకే చెందింది. తెలుగు వాఙ్మయంలో ప్రబంధాలకు గల చోటు

సుస్థిరమైనది. అట్టి రసవత్తర ప్రబంధాలను రచింపచేసి ఆంధ్ర వాఙ్మయములో ఒక కాలాన్ని సువర్ణయుగంగా, ప్రబంధ యుగంగా పేరు గడించిన సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీకృష్ణ దేవరాయలు. ఆంధ్ర భోజుడన్న సార్థకనామ ధేయుడు. కవులను కళాకారులను పోషించడమే గాక స్వయంగా కవి, కళాకారుడును. కవులలోనూ సాధారణ కవి కాదు. విద్వత్కవి. సంస్కృతాంధ్ర భాషల్లో గ్రంథ రచన చేసినాడు.

రాయలు రచించిన ఆముక్త మాల్యద మహా ప్రబంధం, ప్రబంధాలలో ప్రౌఢ ప్రబంధంగా ఎన్నదగినది. ఈ ప్రబంధంలో గోదాదేవి, శ్రీరంగేశ్వరుల వివాహం ఇతివృత్తం గోదాదేవి తాను ధరించిన పూలమాలలు శ్రీరంగేశ్వరునకు సమర్పించిన కారణంగా ఆమెకు ఆముక్త మాల్యద అనే పేరు కలిగింది. ఈ ప్రబంధ నామమైనది. కృష్ణదేవరాయలు వైష్ణవమతాభిమానంతో తన్మత ప్రచారం కావించాలని ఉబలాటపడ్డారు. విష్ణుపారమ్యమును ప్రదర్శించే ఖాండిక్య కేశి ధ్వజ ఉపాఖ్యానము, యామునాచార్యుల చరిత్ర, మాలదాసరికథ అన్నవి ఇందులోని ముఖ్య కథలు. ఈ ప్రబంధంలో రాజనీతి

రాజనీతి వర్ణనము, ఋతు వర్ణనము, దివ్య శృంగార వర్ణనలు తెలుగులోని ఏ కావ్యో ప్రక్రియలలోను లేనంత విశిష్టంగా మనోహరంగా వర్ణించాడు. ఈ వర్ణనలలో ప్రబంధ వైశిష్ట్య లక్షణమైన వక్రత స్థాపించబడింది.

## ఈ ప్రబంధంలో వేదవాఙ్మయం

ఉపనిషత్తులు, జ్యోతిరాది శాస్త్రాలు, పురాణ ఇతిహాస పరిజ్ఞానం, వివిధ మత తత్వాలు రంగరింపబడి ఉన్నాయి. ఇందులోని శైలి యుక్తుల ప్రౌఢమైనదిగా దీర్ఘసమాసాలలో సంస్కృత భాషా సంప్రదాయ పద్ధతిలో ఉన్నది. వీటితోపాటు ద్రావిడ పదాలు, పచ్చి పదాలు కూడా అక్కడక్కడ గోచరిస్తాయి. చిన్న చిన్న సమాసాలలో కూడా గంభీరార్థం నియమించి పండితైక వేద్య మనిపించేటట్లు నారికేళపాక మనే విధంగా రాయల రచన సాగింది. ఇటువంటి ప్రౌఢ ప్రబంధానికి వ్యాఖ్యాన ఆవశ్యకత ఎంతో ఉంది. ఈ ప్రబంధానికి వెలసిన వ్యాఖ్యలు రెండు:

1. వావిళ్ల రామస్వామి శాస్త్రులు వ్యాఖ్య
2. వేదం వేంకటరాయ శాస్త్రి వ్యాఖ్య

## వావిళ్లరామస్వామి శాస్త్రుల వ్యాఖ్య:

తెలుగు వాఙ్మయ దీపాలు వెలిగించిన వారిలో ముఖ్యులు ఇద్దరు 1. బ్రౌన్ 2. వావిళ్లరామస్వామి శాస్త్రులు బ్రౌన్ విదేశీయుడై కూడా పండితులను పోషించి వారిచే తాళపత్ర గ్రంథాలు పరిష్కరింప చేసి టీక, వ్యాఖ్యానాలతో ప్రచురించారు. వావిళ్లవారు వారి మార్గంలోనే స్వయంగా వ్యాఖ్యలు వ్రాసి గ్రంథాలు పరిష్కరించి, ఇతర పండితుల చేత టీక వ్యాఖ్యలు వ్రాయించి ప్రాచీన సాహిత్యాన్ని పునర్జీవితం గావించారు. వీరి కృషి వలననే అనేక ప్రసిద్ధ కావ్యాలు వెలుగు చూసాయి. లేకుంటే కాలగర్భంలో కలసి పోయేవే.

ఆముక్త మాల్యదకు వావిళ్లవారు రుచి వ్యాఖ్య వ్రాసారు. ఆ వావిళ్లవారి తర్వాత వేదం వేంకట రాయ శాస్త్రిగారు సంజీవని వ్యాఖ్య వ్రాసారు. ఈ రెండు వ్యాఖ్యల మధ్య వ్యాఖ్య గుణాలలో వ్యత్యాసం చాలా ఉంది. అయినా రెండూ ప్రసిద్ధి కెక్కిన వ్యాఖ్యలే. వావిళ్ల వారి ప్రతిలో ముందు వున్న పీఠికలో పి. వాయువర్ధనరావుగారు ఈ విధంగా ఆముక్త మాల్యద వ్యాఖ్యల గూర్చి వ్రాసారు.

“శ్రీ వావిళ్ళ రామస్వామి శాస్త్రులు గారి రుచి వ్యాఖ్యకు పూర్వము ఆముక్తమాల్యదపై మఱుప్రకటించి సమగ్రములు, అసమగ్రములైన మరియు నిండే రాశ్వాసములు చాలవనియు వ్రాసెను.

“ఇది రామన….. అను పద్యమొకటి ప్రతులలోనే ఆఱవ ఆశ్వాసాంత పద్యముగా గలదు. శ్రీనివాస కవి ఆముక్త సప్తాశ్వాసముల కావ్యమనుట తానే యూహించి సృష్టించెను. లేక యాభావము లేమైన గలదో తెలియదు. కాని అన్ని ఆశ్వాసాంత పద్యములకు టీక వ్రాసిన యాకవి యాఱవ ఆశ్వాసాంత పద్యములకు టీక వ్రాయకుండుట మాత్రము గమనించదగిన విషయము. దీనిని బట్టి యీ కవియే యీ పద్యమును సృష్టించినందున టీక వ్రాయుట మానెనని కొందఱు పండితుల అభిప్రాయము.” అవియున్నను క్రీ.శ 1800-కు ఇటీవలవే. మనకు లభించు వ్యాఖ్యలలో మొలుదొల్తటిది సుమారు 1800 వ సం॥ ప్రాంతమున గట్టుపల్లి శ్రీనివాస కవి రచించిన ‘మహాటీక’ ఈ శ్రీనివాస కవి ఆముక్త పెద్దనార్యుకృత . . .

[వావిళ్ళ వారి వ్యాఖ్య 87 పుట]

శ్రీ హయవదనరావు గారి మాటలవల్ల, వావిళ్లవారు ఆముక్తమాల్యద గల పూర్వటీకలన్నీ చూసిన తరువాతే ఈ రుచి వ్యాఖ్య రచించారని భావించవచ్చు. వావిళ్లవారి వ్యాఖ్యకు 1864లో మొదటి ముద్రణ జరిగింది. తర్వాత 1969 సంవత్సరంలో 640 పుటలలో వావిళ్లరామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ వారు ముద్రించారు. ఈ వ్యాఖ్యలో టీక, తాత్పర్యం అనే శీర్షికలున్నాయి. తాత్పర్యం వెంటనే అలంకారాలు వ్యాకరణాంశాలు వంటి విశేషాంశాలు పేర్కొన్నారు.

ఈ క్రింది పద్యం విష్ణుచిత్తుని అతిథి సత్కారాదుల గూర్చి తెలియజెప్పేది. ఈ పద్య వ్యాఖ్యను గమనిద్దాం.

"అనుష్ఠానిధిగేహసీమ నడురేయాలించినన్ స్త్రీయునేం
తేనాగేంద్రశయాన (ను) పుణ్యకథలుండి వ్యప్రబంధానుసం
ధాన ధ్యానము నాస్తి శాక బహుళా నాస్త్యుష్ణతా నస్త్యపూ
పోనాస్త్యోదన సౌష్ఠవం చ కృపయా భోక్తవ్యమన్మాటలున్
(1ఆ. 84ప)

టీ:- అని... మన్... అనుష్ఠానిధి = సదాచారమునకు నిక్షేపమయిన యావిష్ణుచిత్తుని యొక్క, గేహసీమన్ = గృహసీమయందు, నడురేయి = అర్ధరాత్రి యందు, ఆలించినన్ = విన్నను,

ఎంతేన్ = యిక్కలి, నాగేం...లన్ - నాగేంద్రశయాన = శేషశాయి యగు స్వామి యొక్క పుణ్యకథలన్ = పవిత్రకథలను, దివ్య...ము = దివ్యప్రబంధ = ద్రావిడ ప్రబంధము యొక్క, అనుసంధాన = పారాయణము యొక్క, ధ్యానము = ధ్వనియును, శాకబహుళా = కూరల బాహుళ్యము, నాస్తి = లేదు, ఉష్ణతా = పదార్థములందు వేడిమి, నాస్తి = లేదు, అపూపః = పక్వారము, నాస్తి = లేదు, ఓదన సౌష్ఠవంచా - ఓదన = ఓగిరము యొక్క, సౌష్ఠవంచ = చక్కదనము, నాస్తి = లేదు, కృపయా = దయచేతను, భోక్తవ్యం = ఆరగింపదగినది, అన్నాటలున్ = అనియెడు వాక్యములను, మ్రోయున్ = ధ్వనిసేయును, ఈ పద్యమందు (కేవల సంస్కృత వాక్యములుండినను ననియెడు నను కరణము గలిగినది గావున "అనుకృతేఽస్తి వాక్యంతు" అను సూత్ర బలము వలన జెల్లును. భోక్తవ్యమును చూటు "అహం మాదీనాం ద్విత్వం" అను సూత్రము బట్టి ద్విత్వంబు రావలయును, ఐనను, శ్లో॥ శబ్దానామన్యభోగేషు యోగను స్వారః ప్రదృశ్యతే॥ తస్యాచ పరతో మనస్వి తస్య పృత్ర కవి సత్కృతేః' దదేవ తద్యదాద్యంతే వాద్విత్వం వారి సత్కృతేః' అను నథర్వణోక్తుల వలన ద్విత్వాభావమై యనుస్వారమునకు మకారము

వచ్చెను. మూడవ పాదమందు నిత్యసమాస పదములు. చేరిన నాస్తి పదమునకు నాసికయతి.

భా॥ ఆవిష్ణు చిత్తుని గృహమందు పగటి పూట యందే కాక అర్థరాత్రి యందు విన బోయినను శేషశాయి పుణ్యకథలు, చెప్పుకొను వారి కంఠనాదములను, దివ్య ప్రబంధముల రసములను భోక్తలతో నారం విష్ణుచిత్తుడు కూరలు లేవు, ఓదము వేడిగా లేదు. భక్ష్యములతో దన్నము కూడ నొప్పిదముగా లేదు. కృపచేసినే యారగింప వలయునని చెప్పెడి యుపచార వాక్యములును వినంబడునని భావము." ఈ పద్య వ్యాఖ్యలో అర్థాలు, అనేకరాం పదానికి ఆంధ్ర శబ్ద చింతామణి, అథర్వణ కారికావళి నుండి సూత్రాలు ప్రమాణంగా ఇచ్చారు. అదే విధంగా యతి అక్షరాన్ని నిర్ధారించారు.

ఈ విధంగా ఈ పద్య వ్యాఖ్య అన్వయక్రియలో టీక; సాధు శబ్ద నిరూపణం చేస్తున్నారు. ఈ పద్యానికి వేదం వారి వ్యాఖ్య ఇంకా విస్తృతంగా విపులంగా ఉండ దాన్ని ముందు పుటలలో గమనించవచ్చు. "శుక కరంబము గాలుసులచే నిబద్ధమై...." (2ఆ.63ప) ఈ సీస పద్యములోని టీక ఇచ్చిన

తర్వాత తాత్పర్యం ఈవిధంగా పేర్కొన్నారు.

తా. శ్లో. అతివృష్టిరనావృష్టిర్వ్యాధి కానల భూమ్నుకాః
అత్యాసన్నా స్వరాజానష్షడేతా। ఈతయః స్మృతాః" అనునట్టి
షడ్బాధలను స్వరాష్ట్రమున సోకకుండునట్లు నివర స్థలముల
నల్ప యమా పాండవ భూపతి రాజ్య పరిపాలనము జేసెను."

ఇక్కడ కావ్య పద్య తాత్పర్యం మనోజ్ఞంగా విరాజిల్లుతుంది.
వావిళ్ళవారి పొందిక్యాలు వ్యాఖ్యాన విధానానికి ఈ
తాత్పర్యం ఒక తార్కాణం.

వావిళ్ళవారు శబ్దార్థాలు ఇచ్చిన తీరుగడ
గమనింపదగినది. ఉదాహరణకు "..... శ్రుతి సూత్రవంశంబుల
నిగమాంత శాస్త్ర షట్కర్కంబుల వక్కాణించబడు ....." ఈ
వచనంబు 'చాలా వక్కాణింపంబడు' అనపదబంధానికి
వావిళ్ళవారి వ్యాఖ్య వేదంవారి వ్యాఖ్యలు క్రింది విధంగా
ఉన్నాయి.

వావిళ్ళవారు:- మిగులన్ = విశేషముగ, వక్కాణింపబడున్ =
వ్యాఖ్యానము చేయంబడుచున్నవి.
వేదంవారు:- చాలన్ = పెల్లుగా, వక్కాణింపబడున్ = చెప్పబడియున్నది.

శబ్దరత్నాకరంలో సీతారామయ్యగారు కూడా వకాణించు శబ్దానికి అర్థం 'వ్యాఖ్యానము చేయు' అని ఇస్తూ వ్రాయాలని చూపారు. వేదం వెంకటరాయ శాస్త్రిగారు చెప్పబడి యున్నది అన్నారు. ఈ కారణం చేత వ్యాఖ్యాన శబ్దార్థం విస్తృతమైనదని చెప్పవచ్చు.

**వేదం వేంకటరాయ శాస్త్రి వ్యాఖ్య :-**

వేదం వెంకటరాయ శాస్త్రిగారు సంస్కృత ఆంధ్ర కావ్య ప్రబంధాలెన్నింటికో చిన్న పెద్ద టీకాలు వ్యాఖ్యలు వ్రాశారు. శాకుంతలాది నాటకాలను అనువాదం చేశారు. అనేక కావ్య నాటక గ్రంథాలను పాఠ్యపరిష్కరణలతోబాటుగ సమగ్ర విమర్శలు పీఠికలు వ్రాశారు. శాస్త్రిగారు తెలుగులోని సారంగధర చరిత్ర, విజయవిలాసము, శృంగార నైషధము ఆముక్త మాల్యద, కావ్యాలకు వ్యాఖ్య వ్రాశారు. ఈ నాలుగు కావ్య వ్యాఖ్యలు ఒకదాన్ని మించి మరొకటి శ్రేష్ఠము ఉత్తమమైనవి. ఈ నాలుగు వ్యాఖ్యలలో చివరిదైన ఆముక్త మాల్యద ప్రబంధానికి వ్రాసిన సంజీవని వ్యాఖ్య సంపూర్ణము. ప్రామాణికము.

వెంకటరాయ శాస్త్రిగారు ఆంధ్రప్రబంధాలకు వ్యాఖ్యలు వ్రాయడంలో మొదటి వారేం కాదు. కానీ ఆంధ్ర ప్రబంధ వ్యాఖ్యాతలల్లో వ్యాఖ్యాన గుణం చేత ప్రథమ స్థానాన్ని సంపాదించుకొన్నారు. అందుచేతనే వేదం వారిని ఆంధ్ర మల్లినాథునిగా, వ్యాఖ్యానచక్రవర్తిగా ఆంధ్ర వాఙ్మయం పేరిట పొగడుతుంది. వేదం వారు సంస్కృతాంధ్ర కావ్యాలకు రచించిన వ్యాఖ్యాలన్నీ మల్లినాథ సూరి వ్యాఖ్యాన విధానాన్ని అనుసరించి వ్రాసినవే. 1927లో ఆముక్త మాల్యద ప్రబంధంలోని ఉపోద్ఘాతంలో ఆముక్తమాల్యద పైగల వ్యాఖ్యల గూర్చి ఈ విధంగా పేర్కొన్నారు.

మదరాసు ప్రాచ్యలిఖిత భాండాగారములో ఆముక్త మాల్యద గూర్చి వ్యాఖ్యలును సూచికలును కొన్ని కలవు. అవి అన్నియు కొన్ని భాగములకే వివరణోద్యమములు ..... వింజమూరి నరసింహాచార్యులుగారు పయిప్రాచీన వ్యాఖ్య సమాకలన ప్రాయముగా నొక వ్యాఖ్యను సిద్ధపఱచుకొని యుండిరి. ఈ వ్యాఖ్యను రామస్వామి శాస్త్రుల వారికి ముద్రణ ప్రకాశనాధికారమునకై ఇచ్చినంగీకారమును తెలిపిరి. .....

శ్రీ శాస్త్రులు వారు దానిని గైకొని ఆ చదలవాడ సీతారామ శాస్త్రుల వారి అభిప్రాయమున ముద్రణ కృత్యమును నెఱవేర్చిరి.... ఈ వ్యాఖ్యానమే లేనిచో ఈ ప్రబంధము ఎప్పుడో అంతరించి యుండును.''
ఉపోద్ఘాతము 1 పుట.

ఈ విజయం తెలుగు వాఙ్మయానికి వరం వంటిది. వావిళ్లవారు ఆముక్తమాల్యదకు వేదంవారి వారి వ్యాఖ్యను ఉద్ధరించి ఈ ప్రబంధాన్ని తెలుగువారికి అందించారు. ఈ విధంగా వావిళ్లవారు తెలుగువారికి అందించిన సాహిత్యం ఎంతో ఉంది. వీరు ముద్రించకపోతే తెలుగులో అనేక కావ్యాలు వెలుగు చూసేవే కావు.

వావిళ్లవారి వ్యాఖ్య చాలా వరకు సంపూర్ణమైనదే అయినా వేదంవారు తాను వ్యాఖ్య వ్రాయవలసిన అవసరాన్ని ఈ విధంగా పేర్కొన్నారు.''..... ఏమత తత్త్వమును నెలకొల్పుటకై మహాభినివేశముతో ఈ కావ్యము నిర్మితము ఆ విశిష్టాద్వైత తత్త్వమును ఈ పూర్వ వ్యాఖ్యానములలో నేదియు వశముం జేసి ఆ మతమును సరిగా వివరించుటకై ఈ మదీయ వ్యాఖ్య ఆవశ్యకమయినది. కడమ కేవల కావ్యమార్గమందు

సముచితము విస్తరము కలసి వచ్చినది....." (ఉపో.పు) ఇంకా ఈ వ్యాఖ్య విధానాన్ని, ఉద్దేశాన్ని ఈవిధంగా పేర్కొన్నారు:"....సమగ్ర సంస్కరణ సాధుపాఠ నిర్ధారణకు వ్యాఖ్యేయ విషయారణ - సమంజసార్థావిష్కరణ - పూర్వక విపుల వ్యాఖ్యానమును వ్రాయ సాహసించితిని. ఈ వ్యాఖ్యానము పూర్తిం చెంది ఇప్పటికి అరువదియేండ్లు అయినవి" అంటే ఈ వ్యాఖ్యను వేదం వారు సుమారు 1920 నాటికే వ్రాసి యుంటారు.

ఉపోద్ఘాతంలో రాయల కాలం, వంశం, దిగ్విజయ యాత్రలు, ఆముక్తమాల్యద రచనా కాలం మొదలైన అంశాలు చర్చించి వ్రాశారు. గ్రంథ గుణదోషాలు, కావ్యశైలి, ఛందస్సు, నామసుడులు, సంప్రదాయాలు మొదలైనవి పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యానానికి సుమారు 355 సంస్కృతాంధ్ర గ్రంథాలను ప్రమాణాలుగా ఉదహరించారు. వాటి సూచన కూడా పేర్కొన్నారు. కావ్యాంతంలో అకారాది క్రమంలో పదగద్య పట్టిక ఇచ్చారు. ప్రస్తుత ప్రచారంలో ఉన్న ఈవ్యాఖ్యతో కూడిన ఆముక్త మాల్యద 703 పెద్ద పుటలలో ఉన్నది.

ఈ వ్యాఖ్యలో టీక అన్వయము క్రమంలో

ఇవ్వబడింది. అర్థాలు, విశేషాలు పేర్కొబడ్డాయి. వ్యాఖ్యానలక్షణాలు అన్నీ ఈ వ్యాఖ్యలో పుష్కలంగా ఉన్నాయి. కొన్ని కొన్ని పదాల, ఘట్టాల వ్యాఖ్య చదవడానికి, వేద, వేదాంగ, ఉపనిషద్, కావ్య వ్యాకరణ పరిజ్ఞానాన్ని కలిగిస్తుంది.

నావిళ్ళయార్ వ్యాఖ్యాన విధానానికి చూపిన పద్య వ్యాఖ్యయే, వేదం వారి వ్యాఖ్య తెలియడానికి చూస్తే ఈ రెండు వ్యాఖ్యల సామ్య భేదాలు బోధపడతాయి. క్రింది పద్యం విష్ణుచిత్తుడు అతిథులకు చేసే సేవల గూర్చి తెల్పేది:-

" అనుష్ఠాననిధి గేహసీమ నమరేయాలంబున గ్రామ్యయు నెం
తే నాగేంద్రశయాన (ను) పుణ్యకథలుం దివ్యప్రబంధానుసం
ధాన ధ్యానము నాస్తి శాకబహుతా నాస్త్యుష్ణతా నాస్త్యపూ
పో నాస్త్యోదన సౌష్ఠవం చ కృపయా భోక్తవ్యమద్యాటయున్
(ఆ. ౮౪౬)

అ..... యున్ — అనుష్ఠాననిధి = సదాచారమునకు నిక్షేపమయిన విష్ణుచిత్తుని యొక్క (ఇంత వరకు మిశ్రమ సమాసము కర్మధారయము. దీనికి మరల 'గేహసీమ' యను సిద్ధ సమాసముతో మిశ్ర సమాసము- అంటే కాని ' అనుష్ఠాననిధి గేహసీమ ' యు ఒకటే సిద్ధ సమముగాదు.

గేహసీమన్ = ఇంటి సమీపమందు (సీమ సీమ ఇవే ప్రకారాలు మర్యాద

యొరపి నా.నా) నదురే = అర్ధ రాత్రి సమయమున (రేయి శబ్దమునకు 'రే' అని రూపాంతరము - ఈ విభాగము చేత ఇత్వ సంధి నివారితము) అలుచునన్ - విన్నను (ఇంచు సముచ్ఛయమను శబ్దము ప్రశ్లిష్టమై యున్నది. దాని ఫలము రే శబ్దమునకు, గలుగును - అర్ధ రాత్రి యందు సయితము విన్న యెడల అని భావము. అంత వఱకుంగూడ వరుస వరుస పంక్తులు సాగించి భోజనము పెట్టుదురనుట) నా....లున్ - నాగేంద్ర = అనంతునిపై శయాను = నిద్రించువాడైన, శ్రీహరి యొక్క పుణ్య = పావనమైన కథలును (శయాన అని పా. ఆపత్కృత సర్ద సమాసము) ది....ము.... దివ్య ప్రబంధ = ద్రావిడ వేదము యొక్క అనుసంధాన = పారాయణము యొక్క - ధ్యానము = నాదంబును, శాకలవణా = కూరపెల్లిదము - నాస్తి = లేదు. (కూరలు పెట్టగా లేవు) ఉష్ణంనాస్తి = వేడి లేదు (వంట యెప్పుడో చల్లారి పోయినది) అపూపం నాస్తి = పిండి వంట (పూపోఽపూపః పిష్టకః స్యాత్) (అమరకోశము) ఏమియు లేదు, ఓ....స్తి — ఓదన = అన్నము యొక్క (భిస్సాస్త్రీ భక్తమంధో న్న మోదనోఽస్త్రీ సదీదివిః (అమ)) సౌష్ఠవమే = ఒప్పిదము - నాస్తి, కృపయా = దయచేత భోక్తవ్యం = భుజింపవలయును.

అనువాకులన్ = అనుసప చార వచనంబులను, ఎంతేని = మెండుగా, మ్రోయున్ = బిగ్గరగా వినబడు చుండును.

నిష్ఠాగరిష్ఠుడయిన విష్ణుచిత్తుని యింటియొద్ద అర్ధరాత్రియప్పుడు కూడ మెండుగా హరికథలను ద్రావిడ వేద పారాయణ వేదంబును, భోక్తలను గూర్చి గీర్వాణ భాషలో 'అయ్యా' కూరలు పెరుగు గావలెను, భోజన పదార్థాలు చల్లారి పోయినవి. పక్వాహారము తేవంసు లేవు. అన్నము కూడ ఒప్పుదముగా నుండదు. మన్నించి కృపతో భుజింపుడు' అని భాగవతుడు పలికెడు మంచి మాటలను వినబడును. 'నమురే' యను క్రియం చుట అప్రశస్తము - 'తిలించనన్' చేదర్థము నమురేయుతో నన్వయించును. కలంచు - రూ - ఆటకించు.

'నిష్ఠానిధి' కావుననే అతిథిపూజను అంతశ్రద్ధతో చేయుచున్నాడు. ఆయన వారికిం జెప్పుకొనెడు ఆలాపము చేత అతని యాపూజ కేవల సాత్త్వికమని స్పష్టపడుచున్నది. 'నాస్తి' 'నాస్తి' యనుట అవ్వారిగా పెట్టియు ఇంకను ఉత్కృష్టముగా పెట్టినయితనే అని యా మహానుభావుని కొదువను తెలుపు చున్నది. ఇట్టిది మనుచరిత్రలో ప్రవరుని కథలో...

పండనలంయుడు వేపురు వచ్చిరేని
యన్నపూర్ణకు నర్థియై యూఠసి ప్రమిణీ
అట ఘటేతర నదికెరేయ్యైన, బెట్టు
వలయు భోజ్యంబులంట సమ్మారిగాఁగ (౧-౫౬)

'ఎంతే నాగేంద్ర ..... దివ్య ....' ఇట ఏని శబ్దయుల వాల్లనకు వచ్చినది- ఏని యందు సాంధ్ర శబ్దములలో నదికన పూర్వ పరము తుది ప్రాయికి సంచ్చైనను వ్యంజనవర్ణంబైన రచింపుదురు నిత్యయములనుచుంగవుల్" అప్ప.
సంధాన — నాస్తృత్వ్ష్ణతా .... ఇట నాస్తి శబ్దమునకు నిత్య సమాసయుల వికల్పముగా వాల్లనకు బందుయలుగా వచ్చినది".

ఇది వేదం వారి వ్యాఖ్య. పద్యంలోని ప్రతి విషయాన్ని ప్రామాణికంగా నిరూపిస్తూ వ్యాఖ్య వెలయించారు. శబ్దార్థ నిరూపణంలో కొన్ని ప్రమాణ బగములోను శబ్ద సార్థకత పేర్కొనడం వల్లనూ, రూపాంతరాలు విశ్లేషించడం వల్లను, ఛందో వ్యాకరణాంశాలు ప్రమాణాలలో పేర్కొనడం వల్లను ఇతరావ్య ప్రయోగాలు చూపడం వల్లను, ఇంతకుముంచి విష్ణుచిత్తుని

చిత్రాన్ని విశ్లేషించడం వల్లనూ ఈవ్యాఖ్యాన ఆవశ్యకత పాఠకులకు విదితం కాగలదు. ఈ కారణంగానేమో అంకురేశం రాజేశ్వర శర్మగారు "శ్రీశాస్త్రిగారి వ్యాఖ్యకు సంజీవని అని పేరు పెట్టినారు కానీ, దీనినే సర్వంకష అనిపిలిచి ఉండవలసినది." అన్నారు. (వేదం వేంకటరాయశాస్త్రి వ్యాఖ్యాన నాటక సమాలోచనము 32 పుట)

---

వైష్ణవమత సిద్ధాంతాన్ని విశిష్టాద్వైత వైశిష్ట్యాన్ని, విష్ణుపారమ్యాన్ని తెలిపే ఎన్నో పద్యాలకు చక్కని వ్యాఖ్య శాస్త్రిగారు రచించారు. విష్ణుచిత్తుడు పాండ్యమహారాజులు ఆస్థానంలో చేసిన ఉపన్యాసాన్ని వర్ణించే సీసపద్య వ్యాఖ్య అత్యద్భుతం. ఈపద్యాన్ని చూడండి.

"జగద్ధేతుకిని బీజము ప్రధానమన
'విక్షిత్యాది' వీను నశబ్దవాది,
బిందె 'నీశుదైన' నా భోగ మాత్రే ళ్యాదు
దాష్పృతి స్ఫూర్తి మాయా వివాది
ఘటయించు, క్రియయు 'సాఫలమత' యిత్యాది
సర్వేశు! గానిన యపూర్వవాది

'శాస్త్రయోనిత్వా'ది సరణి నీశ్వరుని దె
ల్పెడు ననుమానపుణ్ణీలు వాది,

నిత్యుఁడెల్ల నిత్యుఁడు స్వప్నతుల్యవ్యక్తి
క్షణికక సర్వశూన్యత తపి సౌగత వాది
'నను పపత్తే'రను సూత్రమాదియైన
వాదినృపతిని బ్రహ్మసూత్రవాది గెలిచె (౩౪-౩౭)

ఈ పద్య వ్యాఖ్యానం గూర్చి రాజేశ్వర శర్మగారు శ్రీ వేదం వెంకటరాయ శాస్త్రి వ్యాఖ్యాన నాటక సమాలోచనములో ఈ విధంగా వివరించారు. "ఈ పద్యంలో సూక్ష్మంగా విష్ణుచిత్తుడు సాంఖ్యులను, అద్వైతవాదులను, మీమాంసకులను వైశేషికులను, బౌద్ధులను, చార్వాకులను జయించెనని చెప్పబడెను. శ్రీ శాస్త్రిగారియా మతములవారి వాదములను ఆధార సహితముగా జూపి వారి వాద నిరసనము శ్రీభాష్యమునందు ఎట్లున్నదీ ఉదాహరించి చూపిరి." (పుట 43-44)

ఈ పద్య వ్యాఖ్యలో శాస్త్రిగారు ప్రతిపాదానికీ పదం టీక ఇస్తూ, భావాన్ని ఇస్తూ, ప్రమాణాలు ఇస్తూ వ్యాఖ్యానించారు. ఈ సీస పద్య వ్యాఖ్యలోని మొదటి పాదాన్ని వ్యాఖ్య గమనించండి.

1. జ ... కిన్ - జగత్ = లోకము యొక్క (అథో జగతీ లోకో విష్టపం భువనం జగత్') అమరం) ఉద్గతిన్ = పుట్టుకను,
ప్రధానము = ప్రకృతి (ప్రధానం ప్రకృతిః స్త్రియామ్ ' అమరం)
బీజము = కారణము ('హేతుర్నా కారణం బీజమ్' అమ.)
అనన్ = అని సాంఖ్యుఁడు వాదింపఁగా వీశున్ = విగతేశుని
అనగా ఈశ్వరుఁడు జగత్కారణము కాడను వాదును,
అశబ్దవాదిన్ - అశబ్ద = (దీనికి వేద శబ్దమే ప్రమాణము కాదో అది) ప్రధానము - వాదిన్ = జనకారణమని వాదించు వాదును అగు నాసాంఖ్యుని, ఈక్షత్యాదిన్ = 'ఈక్షతేర్నాశబ్దమ్' అనెడు సూత్రముల చేతను గెలిచెదన్; సాంఖ్య మతము సంక్షేపముగా నిట్లు:-

'సంఖ్యాం ప్రకుర్వతే చైవ ప్రకృతిం చ ప్రచక్షతే
తత్త్వాని చ చతుర్వింశత్ తేన సాంఖ్యాః ప్రకీర్తితాః'. భార.

సంఖ్యా సమ్యగ్వివేకే నాత్మ కథనమ్ విజ్ఞాన భిక్షువు.

మూలప్రకృతిరవికృతిర్మహదాద్యాః ప్రకృతి వికృతయః సప్త
షోడశకస్తు వికారో న ప్రకృతిర్న వికృతిః పురుషః (ఈశ్వరకృష్ణుఁడు)

అర్థములు నాలుగు తెఱఁగులు, ఒకటి కేవల ప్రకృతి - అదియె

ప్రధానాపరనామకము. ఏడు ప్రకృతి వికృతులు(= ఉభయములు) అని మహత్తు, అహంకారము, పంచతన్మాత్రలును, పదునారు కేవల వికృతులు ... పంచమహాభూతములు(= పృథివ్యప్తేజోవాయ్వాకాశములు) పంచజ్ఞానేంద్రియములు (= త్వక్చక్షుఃశ్రోత్ర జిహ్వాఘ్రాణములు) పంచకర్మేంద్రియములు(= వాక్పాణి పాదపాయూపస్థములు) అంతఃకరణము. అనునవి - ఈ ఇరువది నాల్గును చతుర్వింశతి తత్త్వములనబడును.

ప్రకృతియు, వికృతియు గాని అ (= అనుభయము) పురుషుడు పురుషులు పెక్కుండ్రు, ఈశ్వరుడు లేడు, ప్రకృతి సృష్టికర్త్రి దుఃఖత్రయాత్యంతిక నాశనము ముక్తి.

'అజామేకాం లోహితశుక్లకృష్ణాం! బహ్వీః ప్రజాః జనయన్తీం సరూపాః అజో హ్యేకో జుషమాణోఽనుశేతే. జహాత్యేనాం భుక్తభోగామజోఽన్యః' శ్వేతా.

'రఙ్గస్య దర్శయిత్వా నివర్తతే నర్తకీ యథా నృత్యాత్
పురుషస్య తథాత్మానం ప్రకాశ్య వినివర్తతే ప్రకృతిః'. ఈశ్వరకృ.

ఈ మతమును నిరసించిన ప్రకారము :-

బ్రహ్మసూత్రము 'ఈక్షతేర్నాశబ్దమ్' 1.1.5 యస్మిన్ శబ్ద ఏవ ప్రమాణం న భవతి తదశబ్దమ్ అనుమానికం ప్రధానమిత్యర్థః

సర్వజ్ఞ జగత్కారణవాద వాక్యప్రయోజనమే - సూత్రః - ఈక్షతేః
సచ్ఛబ్దవాచ్య సంబంధి వ్యాపార విశేషాభిధాయిన
ఈక్షతేర్ధాతోః శ్రవణాత్ - (శ్రు - 'తదైక్షత బహుస్యాం ప్రజాయే
యేతి' ఈక్షణక్రియా యోగశ్చ చేతనే ప్రధానే న సంభవతి -
అతః ఈక్షత్యశక్యతా క్షమశ్చేతన విశేష సర్వజ్ఞః సర్వశక్తిః.
పురుషోత్తమస్సచ్ఛబ్దాభిధేయః - తథా చ సర్వేష్వేవ సృష్టి
ప్రకరణేషు ఈక్షాపూర్వికైవ సృష్టిః ప్రతీయతే - శ్రు. 'స
ఈక్షత లోకాన్ను సృజా ఇతి స ఇమాల్లోకాన సృజత' (శ్రు
స ఈక్షాం చక్రే స ప్రాణమసృజత' ఇత్యాదిషు' శ్రీ భాష్యము.

సృష్టి ప్రకరణములందెల్ల జగత్కారణమునకు
ఈక్షణక్రియా యోగము చెప్పబడియున్నది. ఈక్షణము
అచేతనమయిన ప్రధానమునకు సంభవింపదు. కావున అది
జగత్కారణము గాదు. మఱి ఈక్షణశక్తియుక్తుడు
చేతన విశేషము. సర్వజ్ఞుడు సర్వశక్తి పురుషోత్తముడు,
'సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయమ్ ....
తదైక్షత బహుస్యాం ప్రజాయేయేతి' ఇత్యాదులగు శ్రుతుల
యందలి సచ్ఛబ్దమునకు వాచ్యుడు జగత్కారణము."

ఈ వ్యాఖ్య అంతా కేవలం ఒక్క పాదానికి గల వ్యాఖ్యయే. సీసపద్యంలోని నాలుగు పాదాలూ నాలుగు మెట్ట పాదాలను తెలిపేయ జేస్తున్నాయి. వేదంవారి వ్యాఖ్య వేదం వారి వ్యాఖ్య ఏడు పుటలలో ఉండే మెట్ట లక్ష్యణాలు, దాని ఖండనము సప్రమాణంగా చేయబడింది.

ఈ విధమైన వ్యాఖ్యానంలో వ్రాసిన వ్యాఖ్యాతృ చక్రవర్తి అయిన వేదంవారి పాండిత్య ప్రకర్ష అది పాఠకులకోసం అందించిన విధానం వ్యక్తమవుతుంది. ఉపోద్ఘాతంలో వేదంవారు తమ వ్యాఖ్యలో సమగ్రసంగ్రహణ; సాధుపాఠ నిర్ధారణకు వ్యాఖ్య విషయరణ సమాసార్థావిష్కరణ అన్నీ లక్ష్యణాలున్నా యన్నారు. వాటిలో కొన్ని పరిశీలిద్దాం. విలుబువత్తారు వర్ణనలో గల ఈపద్య వ్యాఖ్యలో సాధుశబ్దార్థ నిర్ధారణను గమనించండి.

"కలమపుటెండుగు (ల్ల విడుకన్యలు ముంగిటుగాచుచుండి, ఆ
జ్జలరుహ నాభగేహ రురుశాంబము పాలెకు బాక్కులాడగాం
డెలపయి కమ్ముగామ్యుత రుణోతల డించున మేఘగండపలం
దల మగుచున్న చెంగలువ దండలు డోలుడు రప్పురంబునన్ (1.2.75)

'కలమపు టెంపుగుల్' శబ్ద వివర్తము. "కలమపు టెంపుగుల్" అనగా ఎంపు బోసిన సన్న వరి అని సీతారామాచార్యుల వారి వ్యాఖ్య. పూర్వముద్రణ వ్యాఖ్యానమున 'కలమపు టెంపుగలు' అని పాఠమును 'రాజనపు వడ్లు పోసిన యెంపుగలము' అని అర్థములు కలవు. ఇయ్యర్థంబున ఎండుగనున్నగా 'ఎంపవు' దట్టులు కలవు. అను అభిప్రాయముగా గ్రహించుచున్నది. కాని ఎంపుగ అను శబ్దమే లేదు. కావున శుష్యద్ధాన్య వాచకమయిన 'యెంపుగ' శబ్దము కాదది. బ్రౌను, సీతారామాచార్యుల పఠిత పాఠమే స్వీకరింపబడినది."

ఎంపుగ అన్నశబ్దం భాషలో లేనే లేదని ముద్రణలో తప్పు ఇవ్వబడిందని, బ్రౌను, సీతారామాచార్యులు చెప్పిన్న అర్థాలే సాధువులనీ పేర్కొన్నారు - సాధుపాఠ సంస్కరణ, దాని అర్థ నిర్ధారణ, ఆపాఠ స్వీకరణ విధానానికి చూపబడింది. వేదం వారు వావిళ్ల వారి పాఠాన్ని స్వీకరించక పోయినా రెండు వ్యాఖ్యల పాఠ భేదాలను ఈ సందర్భంలో గమనించవచ్చు. వర్షాకాల వర్ణనలో నిదే పద్యం.

" గగనరంగస్థలంబున పొగులు ద్రావిడి
వేషమున గాళిక నీలి కోలము నటింప
బారి మొగంబున రాలు నిప్పుకలనంగ
గుంపులై రాలె మహి నింద్రగోపకములు' కేదం (4 ఆ. 98 ప)

ఈ పద్యం వావిళ్ల వారి ప్రతిలో ఈ విధంగా ఉంది.

"గగనరంగస్థలంబున మొగులు ద్రావిడి
వేషమున, గాళిక నిల్చి కోలము నటింపc
బారి మొగంబున రాలు నిప్పుకలవంగ
గుంపులై రాలె మహి నింద్రగోపతతులు (వా. ప్ర. 4 ఆ 98 ప)

వావిళ్లవారు ఈ పద్యంలోని కాళిక నిల్చి కోలము నటింపc అన్న పదార్థం ఈ విధంగా తెల్పారు. "...కాళిక = మబ్బులు గుంపె నైది కాళికా శక్తి; (ని. మేఘజాలేఽపి కాళికా' యని అమరము నిల్చి = నిలువంబడి కోలము నటింపన్ = నాట్య మొకరింపగా (నీల కోలము ధరింపన్ అని శ. ర. పా. అప్పుడు నీలి కోలముల = నల్లని వేషము ధరించి నాట్యము చేయcగానని యర్థము....) అని పేర్కొన్నారు. 'ఇంద్రగోపతతులు = ఆర్ద్ర పురుగులు అన్నారు ఇంద్రగోపకములని ఉంటే పాఠాంతరాలలో వావిళ్లవారు

నీలి అనివార్యమే ఇచ్చారు. తాముగ్రహించిన ఈ రెండు పాఠాలు ఏవిధంగా సాధువులో పేర్కొనలేదు. వేదం వారు తాము సేకరించిన ఈ రెండు పాఠాలు గూర్చి ఈ విధంగా విశ్లేషించారు.

“... కాళిక మేఘజాలేచ కాళికా ‘ఉమ’ శివా భవానీ రుద్రాణీ కాళీ హైమవతీశ్వరీ ‘ఉమ’ కాత్యాయనీ కాళికా. ‘నీలికోల’ యుండెపుడు మేఘజాలము నీలము గావునను, కాళికయు నీల వస్త్రము ధరింపనిచో సంపూర్ణ సామ్యము కలుగదు. గావునను ‘కోలము’ = వేషము శ.ర; నీలకోల మనియె శ.ర. పాఠము ‘నిప్పుకలు’ రాలుట ఉగ్ర దేవతగాన నాట్యమందలి రౌద్రావేశము చేత ఆమెకు సుసంభవము. చూ. “అప్పుడు క్రోధము కన్నుల నిప్పులు రాల్చంగ” భా.శ.ర ‘నిప్పుకలు - కపట్యాయము ప్రార్థమున విహీయమయినను ఈ శబ్దమున ప్రాక్షికముగా అల్పార్థమున వచ్చును. అట్లే ఇట్లు అగ్ని కణములు అర్థము. కణములు కావేని వాకే కంఠ్ర గోడ సామ్యోక్తి సరిపడదు. ‘గుంపులు’ ‘తమలు’ అను పాఠమున పౌనరుక్త్యము లుంచు చున్నది. అట్టెంల ప్రాచ్యా:

చెప్పుట యందు వర్ణనా సౌభాగ్యంబునుగాని పండదు. కావున 'ఇంద్రగోపకములు' అని పఠించుట మేలని ఇట్లు మార్పు చేయబడినది. ఇంద్రగోపము ఇంద్రగోపకము స్వార్థమున కప్రత్యయము - ఈరూపము యాహకుప్రేంయమే:

'(అ)భ్రాంతా వ్రదులాం శిరీష కుసుమ శ్రీహారి భిం శాద్వలైః'

నీలికోలము; నిప్పుకోలము అన్న పాఠాలలో

---

వేదం వారు పేర్కొనవి నీలికోలము. వావిళ్లవారు తాము వేరే గ్రహించిన నిప్పుకోలము గూర్చిగాని, ఫుట్‌నోట్సులో పేర్కొన్న నీలికోలము అన్న పాఠాన్ని గూర్చిగాని విశ్లేషించలేదు. వేదంవారు నీలికోలము శబ్దార్థంపై చక్కని చర్చ చేశారు. ఇంకా; "ఇంద్రగోపవధూములు; ఇంద్రగోపకములు" అన్న పాఠాలలో వేదంవారు రెండు పాఠభేదాలు పేర్కొని 'వధులు' గ్రహిస్తే పద్యంలో భావ పునరుక్తమవుతుందని ప్రాచార్యము, వర్ణనా సౌభాగ్యము కనబడవని ఇంద్రగోపకములు గ్రహించిన కారణాలు పేర్కొన్నారు.

ఈవిధంగా ఉన్న వేదం వారి వ్యాఖ్య తెలుగువ్యాఖ్యాన సంప్రదాయ వికాసంలో ఓ మైలురాయి.

## 10. మను చరిత్ర వ్యాఖ్యలు:

ప్రబంధయుగ నాయకుడు, ఆంధ్ర కవితా పితామహుడు అల్లసాని పెద్దన. రాయల ఆస్థానంలోని అష్టదిగ్గజాలలో వయసు చేత, పాండిత్యం చేత మొదటి వాడు పెద్దన. మనుచరిత్ర ప్రబంధంలో పెద్దన రచనా కౌశలం, పాత్ర పోషణ, భావనాశక్తి అనన్యసాధ్యం. మార్కండేయ పురాణం నుండి 150 శ్లోకాలు గల కథను గ్రహించి, పెంచి, పెద్దచేసి ఆరు ఆశ్వాసాల ప్రబంధంగా మలచాడు. ఈ ప్రబంధంలో పద్నాలుగు మనువుల్లో రెండవ మనువు, స్వారోచి తనయుడైన మనువు యొక్క జన్మవృత్తాంతం వర్ణింపబడినది. ఇందులోని వరూధినీ ప్రవరుల వృత్తాంతం ప్రసిద్ధికెక్కిన ఘట్టము.

మాయాప్రవర కథలో వక్రోక్తికి రసోక్తి అంగంగాను, సత్యప్రవరగథలో రసోక్తికి వక్రోక్తి అంగంగానూ రక్తి కట్టించాడు పెద్దన. స్వారోచి కథలో మృగ, పక్షి వ్యాఖ్యలు కల్పించి ప్రకరణ వక్రత నింపాడు. ఆ ఘట్టంలో ఈ అందరి తేజాన్ని నింపుకొన్న పరిపక్వ పరిపూర్ణ జ్ఞాన

రూపుడు స్వారోచిషమనువు. ఇదే అల్లసాని వాని అల్లిక జిగిబిగి.

ఇట్టి కవితాశక్తిగల కావ్యానికి వ్యాఖ్య వ్రాయడం అంత సులభమైన విషయం కాదు. అలంకారశాస్త్రం పరిపూర్ణంగా తెలిసి; రసచర్చ, ధ్వని, వక్రోక్తి వంటి అంగాలపై నిర్దిష్టమైన పరిజ్ఞానం కలిగి ఉండాలి. ఇట్టి వ్యాఖ్యలలో 6 వరకు ఈక్రింది పేర్లున్నాయి. ఈ ప్రబంధానికి ఆరుగురు పండితులు వ్రాసిన వ్యాఖ్యలు లభ్యమౌతున్నాయి.

1. జూలూరి అప్పయ్యశాస్త్రి వ్యాఖ్య
2. వావిళ్ళ రామస్వామి శాస్త్రుల వ్యాఖ్య
3. కోమండూరి అనంతాచార్యుల వ్యాఖ్య
4. ఆనంద ముద్రణాలయంవారి వ్యాఖ్యలు
5. సంస్కృతాంధ్ర విచక్షణగల వ్యాఖ్య
6. కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి వ్యాఖ్య

ఈ వ్యాఖ్యలలో కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి వ్యాఖ్య కాక మిగతా వ్యాఖ్యలన్నీ, ఒకదానికొకటి పరస్పర పూరకాలుగా కనబడతాయి. వావిళ్ళవారు,

కోమండూరు వారు వ్రాసిన వ్యాఖ్యలు మిగతావ్యాఖ్యలకన్నా సమగ్రంగా ఉంటాయి. ఈ వ్యాఖ్యలన్నీ సంపూర్ణమైనవిగా వడం విశేషము.

**జూలూరి అప్పయ్యశాస్త్రి వ్యాఖ్య :-**

తెలుగు వారికి నిస్వార్థ సేవనందించిన భాషా సేవకుడు బ్రౌన్. వసుచరిత్ర మనుచరిత్రలకు జూలూరి అప్పయ్యశాస్త్రిగారిచే వ్యాఖ్య వ్రాయించి ముద్రింపించారు. వసుచరిత్రవంటి కావ్యప్రబంధాలకు వ్యాఖ్యాన ఆవశ్యకతను గుర్తించి, తెలుగు వ్యాఖ్యా సంప్రదాయ వికాసానికి తోడ్పడి కృషి చేసిన మహనీయుడు బ్రౌన్, జూలూరి అప్పయ్యశాస్త్రి గారు వ్రాసిన వ్యాఖ్యలో ఈ మనుచరిత్ర ప్రబంధం 1851లో భువనగిరి చిన్నరంగయ్యశెట్టి ముద్రించి ప్రకటించారు. 210 పెద్ద పుటలలో వున్న ఈ కావ్యప్రతులు నేడు శిథిలావస్థలో ఉన్నాయి. ఈ వ్యాఖ్యానంలో ప్రతిపదార్థం, తాత్పర్యం, కోశప్రమాణాలు, ఇచ్చారు. వ్యాకరణాంశాలకు ప్రాధాన్యత తక్కువ ఇచ్చారు. ఈ వ్యాఖ్యకు వ్యవహారిక భాషలో అచ్చులలో ఇచ్చిన విరామాది చిహ్నములు

ప్రచారంలో ఉన్నవి కావు. కొంత విచిత్రముగా అనిపిస్తాయి. నేడు మనం సమానమనే భావానికి వాడే గుర్తు = ను + అనీ ; గుర్తును ÷ అనీ — ను । ఈ విధంగా ఇవ్వబడ్డాయి. పదితో + ను పదచ్ఛేద గుర్తుగా పొరబడే అవకాశం కొంత లేకపోలేదు. జూటూరి వారి వ్యాఖ్యాన విధానాన్ని తెలుసుకోవడానికి మనుచరిత్రలోని గణేసుని స్తుతి పద్య వ్యాఖ్యను గమనించండి.

"అంకము । జేరి శైల తనయాస్తన దుగ్ధములానువేళ బా
ల్యాంక విచేష్ట తుండమున నవ్వల చన్గబళింపబోయి యా
వంక కుచంబు గాన కహివల్లభ హారము గాంచి వే మృణా
ళాంకుర శంక నంటెడు గజాస్యుని గొల్తు నభీష్ట సిద్ధికిన్ (4.5)

÷ అంకము జేరి + ఒడిమీద చేరుకొని ÷ శైలతనయాస్తన దుగ్ధములు + శైలతనయా । పార్వతీ దేవి యొక్క । స్తనదుగ్ధములు । చనుబాలు । ఆనువేళ + త్రాగే సమయం ముందు ÷ బాల్యాంక విచేష్ట + చిన్నతనమునకు గురుతైన చేష్టల చేతను ÷ తుండమునన్ + తొండము తోటి ÷ అవ్వల + అవతల వైపున నుండే ÷ చన్గబళింపబోయి + చన్ను గ్రహించబోయి

ధ ఆవంక+ ఆవైపున ధ కుచంబు+ స్తనమును ధ కాంచక+
కను పడుచు కోరెక ధ అహి వల్లభ హారము గాంచి+ అహివల్లభ।
సర్పరాజమువై నటువంటి । హారము గాంచి। దండను చూచి
ధ వే+ త్వరగాను ధ వృగాళింయుర+ ఆవురమూడ నటువంటి
ధ శంకన్+ సందేహము చేతను ధ అంటెదు+ తాకడు ధ
గజస్ఫూర్తి+ ఏనుగు ముఖము గల గణాధి పతిని ధ అభీష్ట
సిద్ధికిన్ + కోరిక సఫలమయ్యే నిమిత్తముగాను ధ
కొల్తున్+ సేవించు చున్నాను. అనగా విఘ్నేశ్వరుడు పార్వతి
వద్ద చన్నుకుడుస్తూ వుండి బాల్యము చేతను తొందము
లోటి అవచల చన్ను పుణకబోయి పార్వతికి సగము
దేహము శివరూపముగనక ఆవైపున చన్నునగపడక
సర్పహారముగను పడగను అది తామర తూడు అనుకొని
గజముఖుడు గనక ఏనుగు తామరతూండ్లు తెంచడము
స్వభావమైనందున ఆసర్పమును లాగి పట్టునని తాత్పర్యము".

ఈ విధంగా ఈవ్యాఖ్యలో పదచ్ఛేద
అవసరమైనచోట్ల ఇవ్వబడుతూ అర్థాలు ఇవ్వబడ్డాయి.
తాత్పర్యం శబ్దార్థాల తర్వాత ఇవ్వబడింది. ఇదే పద్యానికియిగల

వ్యాఖ్యానాలలో విస్తృతంగా వ్యాఖ్య ఇవ్వబడింది. వాటిని గూడా పరిశీలిద్దాం.

**వావిళ్లరామస్వామి శాస్త్రుల వ్యాఖ్య:-**

వావిళ్ల రామస్వామి శాస్త్రులు వ్రాసిన వ్యాఖ్యలలో మనుచరిత్ర రుచి వ్యాఖ్యానం. దీనిని వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ వారు ముద్రించారు. శాస్త్రిగారు వ్యాఖ్యను ఎప్పుడువ్రాశారో వ్యాఖ్యానాన్ని వ్రాయడంలో పాటించిన నియమాది విశేషాలు ఏవీ పేర్కొనలేదు. 1949 ఫిబ్రవరి భారతి మాసపత్రికలో నిడదవోలు వెంకటరావు పెద్దనపై వ్రాసిన వ్యాసంలోని కొన్ని అంశాలు ముద్రించారు. కథా సంగ్రహం 14 పుటలు వ్యాఖ్యతో కావ్యం 688 పుటలు.

ఈ వ్యాఖ్యలో అన్వయ క్రమంలో టీక, తాత్పర్యం, విశేషాంశాలున్నాయి. తాత్పర్యాన్ని అలంకారాలకు అన్వయిస్తూ వివరించారు. అయితే అలంకారాల లక్షణాలు పేర్కొనలేదు. సంధి పదాలను విచ్ఛేదం చేస్తూ, సులభమైన పదాలను అదే విధంగా పేర్కొన్నారు. అవసరమైన చోట సంస్కృత, తెలుగు కావ్యాలు, వ్యాకరణాలు కోశ ప్రమాణాలిచ్చారు.

శబ్దరత్నాకరంలోనూ బ్రౌన్ నిఘంటువును కూడా ఉదహరించారు. ఛందో విశేషాలలో విశేషప్రయుక్తమైన పృథ్వీవృత్తం వంటివి వివరించారు. పెద్ద పెద్ద వచనాలకు టీకలోనే సందర్భాన్ని బట్టి వాక్యార్థాలు పేర్కొన్నారు. ఈ వ్యాఖ్య ఆశ్వాసాంత వ్యాఖ్యాన గద్య ఇది. "..... అనేక పూర్వ వ్యాఖ్యానాభిప్రాయంబులు పర్యాలోచించి రచింపబడిన రుచి సమాఖ్యానంబగు ప్రతి పదార్థ రూపంబగు వ్యాఖ్యానంబు నందు. ..." అని.

ఈ వ్యాఖ్యాన విధానం తిప్పయ్య గారి వ్యాఖ్యా విధానం కంటే కొంచెం భిన్నమైనదిగా తోస్తుంది.

" అంకము జేరి శైల తనయాస్తన దుగ్ధములానువేళ బా
ల్యాంక విచేష్ట తుండమున నవ్వలి చన్గబళింపబోయి యా
వంక కుచంబు గానక యహీ వల్లభహారము గాంచి వేవ్రతో
శంకర శాయనంబెడు గజాస్యుని గొల్తునభీష్ట సిద్ధికిన్

టీ॥ అంకమున్ = ఒడయందు, చేరి, శైలతనయాస్తన దుగ్ధములు = పార్వతి చనుబాలను ఆనువేళన్ = త్రాగునప్పుడు బాల్యాంకవిచేష్టన్ = పిల్లతనపు చేష్టయు తుండమున్ = తొండము అవ్వలి చన్ = ఆవలి కుచమును, కబళింపబోయి =

కుడుచుబోయి (పట్టుకోబోయి) అవలకన్ = అప్రక్కను, కుచంబున్, కానక, ప్రమద వల్లభ హారమున్ = సర్ప హారమును, కాంచి వే = శీఘ్రముగా, ప్ర: శాఖాంకుర శంకన్ = లేత తామర కాడ యను సంశయమున, అంటెడు గజాస్యునిన్ = తాకెడు గజాస్యుని అభీష్ట సిద్ధికిన్ = కోరిక నెరవేరుట కొఱకు కొల్తున్.

తా॥ అర్ధనారీశ్వర మూర్తి భేదమున నున్నప్పుడు తల్లియొడి జేరి చను, ద్రావుచు చప్పల యాలయాడు చూప్పున రెండవ కుచమును, తాండవమున శైలాన బాగా నాప్రక్క శివదేహ మగుటచే। సుచము గానక సర్పహారము। గాంచి దాను గజవదనుడు గావున దానిని తామర తూడను కాని పట్టుకొన బోవు విఘ్నేశ్వరుని నభీష్ట సిద్ధికై సేవింతును. భ్రాంతి మదలంకారము.

ఊడప్పైచేరి గారి స్తన్యము గ్రోలుచుండె అనుట వలన పార్వతికి మిగుల ప్రేమపాత్రుడని భావము. అవల చన్ను కానరాక పోవునపుడు వెదకి కనుగొన యత్నింపక హారముగ నున్న పాములందు కాని తామర తూడని గ్రహింప బోవుట గజాస్యము వలన గలిగిన సహజ

బాహ్యాలంకవిశేషః. తామరతూండ్లకు బాహులకు పోలిక గలదు. నీ 'శేషపుచ్ఛచ్ఛాయ, తెలుపొందు బిసములు శృం.నై.'

ఇది వ్యా.కృ. అప్పయ్యగారు పార్వతీ ప్రియ పుత్రుడు గణేశుడని వ్యాఖ్యానంలో పేర్కొన్నాడు. అలంకార భ్రాంతిమదలంకారమని పేర్కొన్నాడు. వావిళ్ళవారి వ్యాఖ్యలో అలంకారాన్ని పేర్కొన 'పిల్లకొడుకు' వినాయకుడు అన్నట్లు వివరించారు. తామర తూండ్లను పాములకు గల పోలికను వివరిస్తూ శృంగార నైషధ పద్యాన్ని ప్రామాణికంగా ఇచ్చారు. స్వరోచి వివాహ సందర్భంలోని ఈ కంద పద్య వ్యాఖ్యను చూద్దాం.

" విధి,యుతముగ ఖచరుడవ
నృపధినాథున కొసఁగె పసిఁడి హరివాణమునన్
మధుర మఖి భుగవీదధి
మధురస సంపర్కమైన మధుపర్కంబునన్. (స్వా. 77వ)

టీ॥ ఖచరుడు = గంధర్వరాజు, అవనీపతి నాథునకున్ = భూభర్త యగు స్వరోచికి, విధియుతముంగన్ = యథావిధిగా పసిఁడి హరివాణమునన్ = సువర్ణ పాత్రములో, మధుర = రుచిగల, మఖిభుగ్గవీ = కామ ధేనువు యొక్క దధి = పెరుగుతో

మధురస = తేనెయొక్క, సంపర్కవు = చేరికగలది, అయిన మధుపర్కంబునన్ = దధిక్షీరము తేనె మున్నగునవి కలసిన పదార్థములను, ఒసగెన్ = ఇచ్చెను.

మధుపర్కమును గూర్చి కాళికాపురాణమునందిట్లు చెప్పబడెను.

"దధి సర్పిర్జలం క్షౌద్రం సితా ఏభిస్తు పంచభిః
ప్రోచ్యతే మధుపర్కస్తు సర్వదేవేషు తుష్టికః
జలం తు సర్వతస్స్వల్పం సితా దధి ఘృతం సమామ్
సర్వేషామధికం క్షౌద్రం మధుపర్కే ప్రయోజయేత్."

పెరుగు, నేయి, తేనె, పంచదార, జలము అను నైదింటిని మధుపర్కంబు అనుదురు. అన్నింటిలో తేనె ఎక్కువ భాగము గలదగుటచే మధుపర్కమని దీనినందురు. దీనినే శ్రీనాథ మహాకవి "పారణ జేసె రాజు మధుపర్కపు దేనియ" అని శృంగార.నై. ఆ.౬.లో చెప్పెను.

పంచదారకు బదులు అరటిపండును కొన్ని చోట్ల వారివారి వ్యాఖ్యలలో వ్రాయబడెను. దానినే యిప్పటి వారును కలిపెదరు. కాని యది శాస్త్రసిద్ధము గాదు.

ఉదా: పెండ్లికుమారుడగు స్వారోచికి మనోరమయను గంధర్వబాల

సౌత్ర(బ)కారవు బంగారము గిన్నెలో దధి, నెయి, జలము, తేనె, పంచదార కలిపి చేయు మధుపర్కమను పదార్థము నొసగెను.” నేటికీ మన వివాహ సంస్కారాలలో మధుపర్కాన్ని చూస్తునే ఉన్నాం. వావిళ్ల వారు మధుపర్కమంటే పెరుగు, నెయి, తేనె, పంచదార, జలముల యొక్క మిశ్రమమని కాశీకాపురాణ ప్రమాణాలు చూపారు. ఈ శబ్ద వివరణపై శ్రీనాథుని ప్రయోగాన్ని చూపారు. అంతటితో ఊరుకోక బ్రౌన్ దొర వ్రాయించిన వ్యాఖ్యలో పంచదారకు బదులు అరటి పండు చేర్చబడిందని పేర్కొన్నారు. వావిళ్ల వారు పేర్కొన్న ప్రమాణాలను బట్టి ఇట పంచదారయే మధుపర్కంలోని ప్రధాన పదార్థమని పాఠకులకు తెలియగలదు. వ్యాకరణాంశాలు గల మరొక పద్య వ్యాఖ్యను గమనించండి.

“పచ్చని మూరు వటుంజివనివాగె పక్కెర
పారసి పల్లంబు పట్టమయము
రావి నొప్పారు పైలాగంబు సింగిణి
తూపుకులకోరుల తరసంబు. (4-228)

ఈ పద్యంలోని ‘తూపుకులకోరులు’ అను పదానికి గల

పాఠాంతరాలను పరిగ్రహింటూ — వ్యాకరణ, ప్రాచీన ప్రయోగాలను ప్రమాణాలను చూపుతూ క్రింది విధంగా శబ్దసాధుత్వాన్ని నిరూపించారు.

"వళుకులకోరుల అను చోట వళుకులకోరల యను పాఠాంతరము గలదు. సన్నిధానం భట్టారకుడు ఆంధ్రశబ్ద చింతామణి యందును దర్పణకారుడ్ అహోబల పండితుడును ఈ కోర దీర్ఘాంతముగా నిశ్చయించిరి. అధర్వణాచార్యుడు లఘుత్వంను ఆమోదించాడు. కవులు బహుళముగా హ్రస్వాంతరముగా ప్రయోగించిరి గాన లకోరులను పాఠము దుష్టము కాదు. లకోరులు సాధువనుటకు ప్రమాణములు:

ఉ. "కొట్టికి బచ్చువిల్తుని లకోరుల కౌరుగు చను దోగదా" (తారాశశాంకము ఆ.4)

సీ. ఈ సంపగిలకోరి మేలావలోకను వ్రాదు భావించుటని యొకరివచ్చె",
(బహుళాశ్వ చరిత్రము ఆ.3)

చ. కలువలకోరులంగులుకు గబ్బిచనుంగవగాంచ నియోగన్
(దశావతారదశరథాయల ఆ.3)

తే. "క్రొవ్వు .. లబాడి దప్పు క్రొవ్విరిల కోరి" (సత్యభామా సాంత్వనము ఆ.4)

లకోరేలు అను పాఠము గ్రహింపనేని ఇదియు సాధువు ప్రయోగము.

క. "ఈరేడంగెందలిరుల కోరి సురభూతి కాంచ గూర్చు చకోరీ
శారికేరి మత్తమయూరీ రవములకు నలికి యుగ్మములమదిలోనన్"

చంద్రభాను చరిత్రము (ఆ.౨)" ఈవిధంగా ఇచ్చారు. ఈ పద్యంలోని 'లకోరుల-లకోరల' అన్న పాఠాలలో రెండూ సాధువులే అంటూ ప్రమాణాలు చూపారు.

ఇన్ని **విశేషాలున్న వావిళ్ల**వారి వ్యాఖ్య తెలుగు వ్యాఖ్యాన సంప్రదాయంలో సంపూర్ణ వ్యాఖ్య కాగలదు.

**కామండూరి అనంతాచార్యుల వ్యాఖ్య:**

ఈ వ్యాఖ్యను ఆర్. వేంకటేశ్వర అండ్ కంపెనీ మద్రాసు వారు 1936లో 367 పుటలలో ముద్రించారు. ఇందులో టీక, తాత్పర్యం అలంకారాలు, జాతీయాలు, లోకోక్తులు వాటి వివరణ, నిఘంటువు ప్రమాణాలు రసనిష్పత్తి వివరణ మొదలైన అంశాలు వ్యాఖ్యానింపబడ్డాయి. మన చరిత్రకు గల సంపూర్ణ వ్యాఖ్యగా దాని గ్రహింపవచ్చు.

టీ॥ అంకమునన్ = ఒడిని - ఒడిలోననుట, చేరి = చేరుకొని - కూర్చుండి, శైల తనయా స్తనదుగ్ధములు = పార్వతి యొక్క చను బాలను ఆను వేళన్ = త్రాగునప్పుడు, బాల్యాంక విచేష్టన్ = పసితనపు గురుతైన విశేషచేష్ట చేత, ఆననమునన్ = ఆననములో అవ్వలచన్ = మరొక

ప్రక్కదైన చంటిని. కబళింపఁబోయి = పట్టుకోఁబోయి
(బిడ్డలు స్తనపానము చేయునపుడు త్రాగుచున్న చన్ను నోట
నుండగ రెండవ చంటిని చేతులతో బుడకుట స్వాభావిక
మిక చేష్ట కనుక, కబళింపన్ అనగా మింగఁ గానని యర్థమైనను
ఇచట, పట్టుకొనగాఁ గానని చెప్పుట యుక్తము) ఆవంకన్ =
ఆ ప్రక్కను, కుచంబున్ = స్తనమును, కాంచి = చూచి,
వే = శీఘ్రముగా, మృణాళాంకుర శంకన్ = తామర
తూడనెడి భ్రాంతి చేత అంటెడు గజాస్యునిన్ = ఏనుగునట్టిమొ
నుగ మొగముగల విఘ్నేశ్వరుని అభీష్ట సిద్ధికిన్ = కోరిక నెఱ
వేఱుట కొఱకు కొల్తున్ = సేవించెదను.

తా॥ విఘ్నేశ్వరుడు పార్వతి యొడిలో గూర్చుండి
యొక చన్ను త్రాగుచు బిడ్డల యలవాటు చొప్పున రెండవ
స్తనము బుడుకనావలి ప్రక్కకు తొండము సాపగా అర్ధనారీశ్వర
త్వముచే నాప్రక్క సగము దేహము శివ రూపము గనుక
స్తనము చిక్కక సర్పహారము దొరకెను. తాను గజ
ముఖుడు గనుక గజమునకు తూడు త్రేయుటని స్వాభావిక
మగుటచే నాసర్పహారమును తామరతూడను కొని

పట్టుబూనిన విఘ్నేశ్వరుని కృష్ణదేవరాయలు కోరికలు తీర్చుటకై సేవించెదరు.

బాల్యమందు వ్రాసిన చెప్పులను అందును తల్లిదండ్రులయెడ, గావించిన దానిని చెప్పుట మిక్కిలియు నానందకరముగా వున్న గణాధిపతి తనకు ప్రసన్నుడగుటకై కాన తదీయ శైశవక్రీడనము వర్ణించినాడు. అలంకారము భ్రాంతిమంతము".

276 పుట 5 ఆ. 68 పద్యం – "జిలుగుల చెప్పుచుండగా దల చంద్రిక పావడయుంబమై యుండె...."
ఈ పద్యానికి టీక, తాత్పర్యం ఇచ్చి తాత్పర్యంలో నే పద్యంలోని రసనిష్ఠభావాలను ఈ విధంగా పేర్కొన్నారు.
".... వల వెంట్రుకల నాక చేత మలచి పట్టుకొని వెలుపలికి వచ్చి రాజును చూచెను. అట్లు చూచుట తన్ను బరిగ్రహింప గోరి ఓరా! రాజా! నేను నీకు స్వాధీనరాల నైతినని ప్రమాణము చేసెనో యన్నట్లుండెను. (లోకము నందు ఘోర ప్రమాణములు చేయువారు తడి తలలోను తడి వస్త్రములలోను ప్రమాణము సేయుట సుప్రసిద్ధము. ఇందు జొంపము కప్పిన నడి సంచార

భావము (సంబంధము) అలంకారము ఉత్ప్రేక్ష."

ఈ వ్యాఖ్యలో లోక సమాజ ప్రవర్తనం; ఆలంకారికంగా సంబంధ భావ **వివ**రణం విశ్లేషించబడ్డాయి. ఇదే విధంగా ఈ వ్యాఖ్యలో అవసరమైనచోట్ల ఆలంకారిక విలువలు శాస్త్ర, కావ్య, లోకోక్తి మొదలైన అంగాలు వివరించబడ్డాయి.

**విచక్షణుల సలక్షణుల వ్యాఖ్య:-**

ఈ వ్యాఖ్య 1863 సం॥ సెప్టెంబరు 15 తేదీ నెల్లూరు వెంకట సుబ్బశాస్త్రుల వారి సరస్వతీ విలాసము ముద్రాక్షర శాలలో శంకర వెంకట్రావు వారి వలన ముద్రింపబడిందని పేర్కొన్నారు. "విచక్షణులు, సలక్షణముగా నచ్చట నచ్చట నవ్యాఖ్యానకంబగు. నిఘంటువులం జెప్పు వ్రాయబడిన ప్రతిపద టీకలంగూడ" - అని ముఖ్య పత్రంలో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలో టీక, అత్యావసరమైనచోట్ల భావం, నిఘంటు ప్రమాణాలు శాస్త్ర కావ్యాది ప్రమాణాలు ఇచ్చారు. పద్యం ఏ పాదానికా పాదంగా కాక, పదాన్ని పేరాలుగా ఇచ్చారు. వ్యాఖ్యలో ఉపయోగించిన =, ; వంటి చిహ్నాలు ప్రచారంలో ఉన్నవి కావు. ; = లను - గాను ప్రమాణాలు ఇచ్చేటప్పుడు

॥ గుర్తులు ఇచ్చారు. ఈ వ్యాఖ్య కూడా పావిక్ష వారి వ్యాఖ్య మాదిరిగా ఉన్నది. ఈ వ్యాఖ్యాన విధానం తెలుసుకోవడానికి ఓ పద్య వ్యాఖ్య చూద్దాం. ఇందీవరాక్షుని వృత్తాంతంలోని పద్యం.

"కలఁడుల్లోక యశః పురంధ్రి జగతిన్ గంధర్వ వంశంబునన్
నలనాభాఖ్యుఁడే దదీయతనయుండన్ బ్రహ్మమిత్రుండు శి
ష్యుల కుంగంటను వత్తి చెట్టుకొని యాయుర్వేద మోరంత(ప్రొ
ద్దుల జెప్పన్ విని చుండి మానసమునందుండ జెప్పుక్శురత్తన్
(ఉ. ౭౯)

టీ॥ జగతిన్ - భూమియందు - గంధర్వ వంశంబునన్ - గంధర్వ కులమందు - ఉల్లోక యశః పురంధ్రి - ఉల్లోక/లోకాతీతమైన/ యశః/ కీర్తియను/ పురంధ్రి/ స్త్రీ గలిగిన - నలనాభాఖ్యుడు - నలనాభుఁడను పేరుగల వాఁడు - కలఁడు - కలిగియుండును. ఏ దదీయతనయుండన్ - నేనతని కుమారుడను - బ్రహ్మమిత్రుండు - బ్రహ్మమిత్రుడను మునీశ్వరుఁడు - శిష్యులన్ విద్యార్థి జనములకు - కంటను వత్తి చెట్టుకొని - కంటియందు వత్తి వేసుకొని (అనగా రాత్రి గూడ దీపము పెట్టుకొని - ఆయుర్వేదము - అనగా వైద్యశాస్త్రము - ఓరంత - ప్రొద్దుల జెప్పన్ - ప్రొద్దుపోయినదనుక చెప్పుచు నుండఁగా

వినుచుండి - ఆకర్ణించుచుండి - మానసమందున్ - మనస్సునందు - వర్షిష్ణు స్ఫారరతిన్ - విద్యార్థులా మందలి యాసక్తి చేత ఈపద్యమున గోరంత ప్రద్యను వారికి భాగవత దశమ స్కంధ పూర్వభాగమున ని (౨౨)వ యధ్యాయమునకు సరియైన తెనుఁగు 'గజ'వ పద్యమందు గోపికలు శ్రీకృష్ణుని వస్త్రము లిమ్మని యడుగు స్థలమందు గూడ ప్రయోగించి యున్నాడు.”

ఈ వ్యాఖ్యలో భాగవత ప్రమాణం ఇవ్వబడింది కానీ విశ్లేషణ అంత వివరంగా లేదు.

**1919 లో ఆనంద ముద్రాలయంలో ముద్రిత వ్యాఖ్య:-**

1919లో ఆనంద ముద్రణాలయంలో 332 పుటలలో; తంజనగరం తేవప్పెరుమాళ్లయ్య పీఠికతో ముద్రితమైన వ్యాఖ్య ఇది. పీఠికలో నామౌచిత్యం, ఇతర కవుల పద్యాలతో పోలిక, కథాంశాల విశ్లేషణ పేర్కొన్నారు. వ్యాఖ్యా విధానాన్ని గూర్చి ఏమీ పేర్కొనలేదు.

ఈ వ్యాఖ్యలో అర్థాలు, తాత్పర్యం, అన్నీ శీర్షికలు ఉన్నాయి. విశేషాంశాలు వివిధ పేరాలుగా ఉన్నాయి. ఈ వ్యాఖ్య

అనంతాచార్యుల వ్యాఖ్యకు దగ్గరగా ఉన్నది.

**కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి వ్యాఖ్య:**

మనుచరిత్రకు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి వ్రాసిన వ్యాఖ్య సంగ్రహమైనది. పీఠికలో వ్యాఖ్యాత సవిమర్శముగా వ్యాఖ్యానించానని మాత్రం పేర్కొన్నారు. ఈ కావ్యంలో వ్యాఖ్య 354 పుటలలో ఉంది. టీక, తాత్పర్యం అన్న శీర్షికలున్నాయి. టీక ఇస్తూనే పదవిభాగం అవసరమైనచోట్ల ఇచ్చారు. తాత్పర్యంలో అలంకారాలు, సన్నివేశ విశేషాంశాలు పేర్కొన్నారు. ఒక పద్య వ్యాఖ్యను గమనించండి.

'అంకము జేరి శైలతనయాస్తన దుగ్ధము లానువేళ బా
ల్యాంక విశేష్ట తొండమున నావలిచన్ గబళింపబోయి....

టీ॥ అంకమున్ = ఒడిని, చేరి, శైలతనయాస్తనదుగ్ధములు = పార్వతి చను బాలను ఆనువేళన్ = త్రాగునపుడు, బాల్యాంకవిశేష్టన్ = పసితనము గురుతైన చేష్టలో, తొండమునన్ = తొండములో, అవ్వలిచన్ = అవతలి చంటిని కబళింపబోయి = పట్టుకొనబోయి ఆవంకన్ = ఆరెండవవైపు

కుచంబున్ = చంటిని, కానక = చూడక, అహివల్లభహారన్ =
పాము నెడి హారమును, కాంచి = చూచి వేగన్ = వెంటనే,
మృణాళాంకురశంకన్ = లేత తామరతూడు నెడి భ్రాంతిని
అంటెడి = పొందునట్టి, గజాస్యునిన్ = వినాయకుని
అభీష్టసిద్ధికిన్ = కోరిక సిద్ధించు కొఱకై కొల్తున్ = సేవింతును.

తా॥ అర్ధనారీశ్వరుని ఒడిలో వినాయకుడు పరుండి
పాలు త్రాగుచున్నాడు. సామాన్యముగా చంటి పిల్లలు పాలు
త్రాగినప్పుడొక చన్ను త్రాగుచు, రెండవ చంటిని చేతులతో
నలుపుచుందురు. అట్లే అతడు నావలి చంటినందుకొనబోగా
ఆవైపు పురుష దేహము కాన చన్ను దొరకగ పోగా
పాము తగిలినది. అది మెత్తగా నున్నందున తామర
కాడయను భ్రాంతితో తోయబోవు విఘ్నేశ్వరుడు
కృష్ణదేవరాయనకు కోరికలనిచ్చుగాక! ఇందు భ్రాంతి
యున్నందున భ్రాంతిమదలంకారము."

"ఇంతలు కన్నులుండ...." పద్యంలో
అపహ్నవాలంకారముయని ఈవిధం అలంకారాన్ని
ఇస్తేనేగాని వాటి లక్షణాలు ఆలంకారిక గ్రంథకర్తలతో

వివరించలేదు.

ఈ వ్యాఖ్యానం మనుచరిత్రకు గల ప్రాచీన వ్యాఖ్యల కన్నా గొప్పది కాదు. మనుచరిత్ర వ్యాఖ్యలకుగల ప్రాచీన వ్యాఖ్యలన్నీ సంపూర్ణమైనవిగా ఉండటాన్ని గమనిస్తాం. ఆధునికమైన కంభంపాటి గోపాలకృష్ణమూర్తి వ్యాఖ్యయే కొన్ని సందర్భాల్లో లఘు వ్యాఖ్య మాదిరిగా ఉంది. తక్కిన వ్యాఖ్యలన్నీ ఇంచుమించు ఒకే మాదిరిగా ఉండడాన్ని, కొన్ని సందర్భాల్లో కొద్ది మార్పులు మాత్రమే కలిగి ఉండడాన్ని గమనిస్తాం. ఏది ఏమైనా మనుచరిత్రకు గల వ్యాఖ్యలు తెలుగు సాహిత్య జగత్తులో ప్రచారాన్ని ప్రాశస్త్యాన్ని పొందాయని చెప్పవచ్చు.

## 11. పారిజాతాపహరణ వ్యాఖ్యలు:

నంది తిమ్మన రచించిన 'పారిజాతాపహరణం' ఆంధ్ర సాహిత్య జగత్తులో పంచమహాకావ్యాలలో ఒకటిగా విరాజిల్లుతుంది. ఈ కావ్యంలోని అనేక సందర్భాలు, భావాలు సాహిత్యలోకంలో చిరస్థాయిగా నిలచాయి. సవతి రుక్మిణిపై మాత్సర్యం వహించిన సత్యభామ తన గడుసుదనంలో

శ్రీకృష్ణుని చేత దేవలోకంలోని పారిజాత వృక్షాన్ని తన పెరటిలో నాటించుకొన్న వైనమే ఈ కావ్య వృత్తాంతం. ఈ కథ సంస్కృత హరివంశం నుండి గ్రహింపబడింది. తిమ్మన కథలో చేసిన మార్పులు చాలా తక్కువ. ఈ కావ్యంలో స్త్రీ స్వభావాన్ని కవి చాలా మనోహరంగా తీర్చిదిద్దారు. కవి చెప్పిన అనేక మాటలు సామెతలుగా ప్రజల నోళ్లలో నిలిచాయంటే ఈ ప్రబంధ ప్రాశస్త్యాన్ని అవగతం చేసుకోవచ్చు. ఇది ఐదు ఆశ్వాసాల ప్రబంధం.

ఈ కావ్యానికి ప్రసిద్ధి చెందిన వ్యాఖ్యలు రెండు. ఈ రెండూ చాలా వరకు సంపూర్ణమైనవే మరియు నిర్దిష్టమైనవే.

1. నాగపూడి కుప్పుస్వామయ్య వ్యాఖ్య
2. దూసి రామమూర్తి శాస్త్రి వ్యాఖ్య

**నాగపూడి కుప్పుస్వామయ్య వ్యాఖ్య:**

కుప్పుస్వామయ్య గారు ఈ వ్యాఖ్యకు పరిమళోల్లాసమని పేరు పెట్టారు. ఈ పేరు పెట్టడంలోనే వ్యాఖ్యాత లక్ష్యం గమనించుకోవచ్చు. ఈ ప్రబంధ

ప్రారంభాన్ని వెదజల్లడమే ఈ పరిమళోల్లాసం. టాపీవారి విజయవిలాసవ్యాఖ్య పేరు హృదయోల్లాసం. కాగా ఇది పరిమళోల్లాసం. ఇది 1929లో చెన్నపురి ఆంధ్ర పత్రికా ముద్రాక్షర శాలలో ముద్రింపబడింది. మొత్తం 353 పుటలున్నాయి

కుప్పుస్వామయ్యగారు మల్లినాథ సూరి అవలంబించిన వ్యాఖ్యాన పద్ధతులనే అవలంబించినట్లు పేర్కొన్నారు. వీరే స్వయంగా పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే, ఈ వ్యాఖ్యాన బాహ్యాంతర స్వరూపం అవగతమవుతుంది. వారు పీఠికలో తెలుపబడిన అంశాలు సంక్షిప్తంగా ఈ విధంగా ఉన్నాయి.

1. సామాన్యముగా సులభమగు పదములకు వ్యాఖ్యానము వ్రాయకయే సుగమమని వదలితిని (చూ 1-46-1-51)
2. పద్యములలోను, గద్యములలోను సులభములని నాకు దోచిన పదముల కర్థములు వ్రాయనైతి. సమాసముల కర్థము వ్రాయునపుడు వాని యందలి సులభ పదములకు నర్థము వ్రాయవలసి వచ్చుట... వ్రాసితి....
3. ప్రాయికముగా నన్వయక్రమముననే యర్థ వివరణము

కాలించుచు మూలమునందలి కఠినపదములకు సులభ పదములతోనే యర్థములు వ్రాసితిని.

4. వర్ణనలు మొదలగు కఠినపదములగు పద్యములలో ప్రతిపదార్థము తాత్పర్యములను విపులంగా వివరించితి.

5. ఎందేని పద్యములలో విశేషాంశములు వ్యక్తావ్యక్తములని నాకు, దోచిన వాని నాయా పద్యముల వ్యాఖ్యానముల కట్టుపట్ల వ్రాసితిని. అట్టి పద్యములలో (వి) యను పలుకు పెట్టబడి యున్నది.

6. పెక్కు చోటుల నా చేసిన యర్థములకు నిఘంటు ప్రమాణములను నితర గ్రంథప్రమాణములను నుదాహరించితిని.

7. ఆయా చోటుల నలంకారములను ధ్వనులు మున్నగు వానిని సూచించితినిగాని వాని లక్షణములను విద్యార్థుల లంకార శాస్త్రము వలన నెఱుగగలరని తలంపున లిఖింపక విడిచితి.

8. ఆయా వృత్తములకు ఛందోలక్షణములు సంగ్రహముగా వివరించితి.

9. అనేక స్థలాలలో సంస్కృత గ్రంథములలోనుండి ప్రమాణ వచనాలను ఉదహరించాననీ, వాటికి తెలుగులో తాత్పర్యం ఇవ్వలేననీ....

10. సంస్కృత షష్ఠీ తత్పురుష సమాసముల కర్థములు వ్రాయునపుడు కర్త్రర్థమున వచ్చిన షష్ఠీ విభక్తులకు తెలుఁగున నావిభక్తులతో నర్థము వ్రాసినచో। చదువుటకు సొంపుగా నుండదను తలంపున నట్టి తావులలో దఱచుగా ద్వితీయా విభక్తులనే యర్థము వ్రాసితి ....." (పీఠిక 8,9,10 పుటలు)

కుప్పుస్వామయ్యగారు పేర్కొన్న అంశాలు చూస్తే వీరి వ్యాఖ్యాన విధానం స్పష్టమవుతూ ఉంది. ఇవేగాక ఈ కావ్య అనుబంధంలో మరికొన్ని అంశాలు పేర్కొన్నారు. అందులో ముఖ్యమైనవి: ఈ వ్యాఖ్యానంలో కావించిన సవరణలు, అంగీకరించిన పాఠాలు, సంస్కృత వ్యాకరణ సాధ్య శబ్దాలు, రూపనిష్పత్తి, సంస్కృత హరివంశాన్ని అనుసరించిన విధానం, సంస్కృత హరివంశంలోని కథ - పారిజాతాపహరణం ప్రబంధంలోని కథలలోని సామ్య భేదాలు, వ్యాఖ్యకు ఉపయోగించిన గ్రంథాల పేర్లు ..... ఈ విధమైన విశేషాలు తెలియజేశారు. సత్యభామ కోపాన్ని వర్ణించే ఈ పద్యం వ్యాఖ్య ఇది:

"అనివగల మిగుల, బాగులుచు
జనితామర్షమున, గోపసదనంబునకున్
జనియెను లతాంగి హరిచం
దన కోటరమునకు నాగవరాలియు బోలెన్ (1.98ప)

(వ్యా) పొగులుచున్= శ్రమ పడుచు, 'వాగులుచున్' అని పాఠాంతరము. దానికి నిదే యర్థము. జనితామర్షమునన్= పుట్టిన కోపముతో, హరిచందన కోటరమునకున్- కల్పవృక్షము తొఱ్ఱలోనికి, నాగవరురాలియె, బోలెన్- ఉరగాంగనవలె, కోపసదనంబునకుంజనియెన్, రాజగృహంబులలో కోపము వచ్చినప్పుడుండుటకై ప్రత్యేకముగా నొకగృహము నిర్మింపబడియుండుట ప్రసిద్ధము.

• అథ సామర్షితా దేవీ సమ్యక్ కృత్వాని నిశ్చయం
సంవివేశాబలా భూమౌ నివేశ్యభ్రుకుటీం ముఖే
తతశ్చిత్రాణి మాల్యాని దివ్యాన్యాభరణాని చ
అపవిద్ధాని కైకేయ్యా తాని భూమిల ప్రపేదిరే
క్రోధాగారే నిపతితా సా బభౌ మలినాంబరా
ఏకవేణీం దృఢం బధ్వా గతసత్త్వేవ (కిన్నరీ రామా. అయో. 10స.)

ఈ పద్యము నందలి 'హరిచందన కోటరమునకు' నాగవైరులో యబోయెన్ అనుటవలన పారిజాత వృక్షమున్ దోకొని వచ్చుటకై నిజభక్తితోడ సత్యభామ యమరావతి కరిగి కడు నుత్సాహముగన్ నందనోద్యానమును ప్రవేశించి పారిజాత వృక్షమును దగ్గఱుట ధ్వనితమయ్యెడి. అలంకారము ఉపమ."

ఈ విధంగా పద్యంలోని కోప సందర్భంలో సత్యభామ చెప్పిన వేళని ఈ పద్యంలోని ధ్వనిని కూడా వివరించారు. సాధుపాఠ నిర్ణయాన్ని కూడా నిర్దుష్టంగా వ్యాఖ్యానించారు. "విన్నననుండి భరంబునన్...." (2-173 ప) ఈ పద్యంలోని 'ధారణి' అను శబ్ద నిర్ణయాన్ని ఈ విధంగా చూపారు. "(వి) 'ధారుణి' యని గ్రంథములలో గానబడు చున్నది. ఆరూపము వ్యాకరణ సాధ్యముకాదు. నిఘంటువులలోను గానంబడదు. ఆంధ్ర కవులీ శబ్దమును సామాన్యముగా ప్రయోగించుట కారణమేమియో తెలియకున్నది. 'ధారుణి' యనియొక నిఘంటువులో గానబడుచున్నది. అదియును వ్యాకరణ సమ్మతము కాదు." అని ఈ శబ్ద అసాధువుగానే పేర్కొన్నారు.

"మాంత్స్వఘన మేఘు……" (౭౪ 15ప)
ఈపద్యంలోని కఠిన పదాలకు అర్థాలు పద్య సందర్భం పేర్కొన్న తర్వాత 'విభమ, నిర్గమ' అను పదాలను 'విభ్రమ, నిర్గమ' అన్నట్లు సవరించి అపగమ, విరమ; విభ్రమ, నిర్గమ పదాలు సమానార్థకాలని నిరూపిస్తూ వ్యాఖ్యానించారు.

---

ఛందోవిషయాలలో క్లిష్టమైన ఛందస్సుని మాత్రమే వివరించారు. పదవ ఆశ్వాసంలో గోమూత్రికా బంధం, నాగబంధం, ఛురికాబంధం, చక్రబంధము వంటి పద్యాలు వృత్త పద్ధతిలో ఇచ్చి, వాటిలక్షణాలను, వాటిని ఆయా ఆకారాలలో ఇచ్చారు. (పుటలు 338, 339)"

ఈ విధంగా ఈవ్యాఖ్య పారిజాతాపహరణ కావ్యానికి సంపూర్ణమైనదిగా గ్రహించవచ్చు.

**దూసిరామమూర్తి వ్యాఖ్య:**

పారిజాతాపహరణానికి దూసిరామమూర్తి గారు వ్రాసిన వ్యాఖ్య పేరు సురభి వ్యాఖ్య. ఈవ్యాఖ్యతో ప్రబంధం 1968లో 384 పుటలలో వావిళ్ల రామస్వామి శాస్త్రులు

అండ్ సన్స్ వారిచే ముద్రింపబడింది. ఈ వ్యాఖ్యానాన్ని గూర్చి. వ్యాఖ్యాతగాని ప్రకాశకులుగాని ఏమీ పేర్కొలేదు.

ఈ వ్యాఖ్యానంలో టీక, భావము వ్యాఖ్యా విశేషాలు అనే శీర్షికలు ఉన్నాయి. పరిమళోల్లాస వ్యాఖ్య మాదిరిగానే ఈ వ్యాఖ్య సంపూర్ణ వ్యాఖ్యాన లక్షణాలను కలిగి ఉంది.

" పతి ప్రాణ సదృశ బంధువు
పతి దైవం బేడుగడ యుంబతి సతులున్
పతియందు కడుమేర దప్పిన
~~స~~తి కులకాంతలకు వేఱుగలదే చెప్పుమా (14.96 ప.)

టీక: పతి = భర్త, సతులున్ = పతివ్రతలైన స్త్రీలున్, ప్రాణ సదృశ బంధువు = ప్రాణములతో సమానమైన చుట్టము, పతి దైవంబు = దేవుడు, ఏడుగడయున్ = రక్షకుడును, అప్పతియు = అట్టి భర్తయు, కడున్ = మిక్కిలి, మేర = హద్దు, తప్పనన్, కులకాంతలకున్ = కులపాలికలకు, వేఱు = మరియొక గతి = త్రోవ, కలదే = ఉన్నదా?

భా: వనితలకు, ప్రాణము వంటి చుట్టమును, దేవుడును సప్తవిధ రక్షకుడును నగు భర్తయే మార్గము. పట్టి బాయను గారించిన నింకనా సఖికి వేరొకగతి లేదని భావం.

విశే: ఏడు+కడ= సప్తవిధమగు దిక్కు, గురువు, తల్లి, తండ్రి పురుషుడు, విద్య, దైవము, రాజు అని సప్తప్రకారములు గల రక్షకులు. ఇందు సత్యభామ తనకులకాంతాత్వమును ప్రశంసించుకొనినది."

ఈ విధంగా సురభి వ్యాఖ్య కూడా సంపూర్ణంగానే ఉంది. అయితే పరిమళోల్లాస వ్యాఖ్యలో లేని అంశాలు కొన్ని సురభి వ్యాఖ్యలోనూ సురభి వ్యాఖ్యలో లేని అంశాలు కొన్ని పరిమళోల్లాస వ్యాఖ్యలోనూ ఉండటం విశేషం. రెండు వ్యాఖ్యలు కలిపి చూసినచో పారిజాతాపహరణ ప్రబంధానికి శ్రేష్ఠమైన వ్యాఖ్య కాగలదు. ఉదాహరణకు ఈ క్రింది పద్య వ్యాఖ్యలు చూడండి.

"పూను కాని మేలునోర్వక
లోనయి విహరించు మరేలోక మెలుగు గదా ?
యానరకాసుర దమనుడు

దానెయ్యగదో భోజకన్య దానెయ్యగద్దో (1-91వ)
పరిమళోల్లాస వ్యాఖ్యలో 'సుగమము'
అని ఊరుకున్నారు. సురభి వ్యాఖ్యలో టీక, భావం, విశేషాంశాలు పేర్కొన్నారు. నరకాసురదమనుడు, భోజకన్య అన్న పదాల సార్థకతను సుధార్థాన్ని ఈవిధంగా విశ్లేషించారు. "...... నరకాసుర సంహార సమయమున, తాను కృష్ణునకు, గడుంగడు తోడ్పడి మేలు కూర్పుటయు నట్టిందుదమ నక్షత్రీయ కన్య యుక్తిగ నియుంట కూర్చుటకై తోడ్పడ కుంటయును సూచించుచు సత్య యుక్తి గని ఎత్తి పొడుచు చున్నది....." (సురభి వ్యాఖ్య 70పు)

(పోడతనంబున మీఱఁగ,
జేరి యమలదుగులను వెడగవు రోమలు తెఱంను
నేవాడు కనీద, గనపుడా
(మేడెల జలజాత మయ్యె మన్నె లెల్లన్" (4-32వ)

ఈపద్యానికి సురభి వ్యాఖ్య 'ఉపగమ్యము' అని మాత్రమే ఇచ్చింది. పరిమళోల్లాస వ్యాఖ్యలో టీక, భావం, అలంకారాలు, వ్యాఖ్యానింపబడ్డాయి. " అలంకారాలు - ఇచ్చట నర్థశక్తి

మూలకమగు నుపమాలంకార ధ్వనియు, సామాన్యాలంకార ధ్వనియు నెఱుంగునది" అన్నారు.

ఈవిధంగా ఈరెండు వ్యాఖ్యలు పరస్పర పూరకాలుగా పారిజాతాపహరణ ప్రబంధ సౌరభాలను వెల్లడించగలవు.

## 4.12. శ్రీకాళహస్తి మాహాత్మ్య వ్యాఖ్యలు:

తెలుగు సాహిత్య జగత్తులో శృంగార రసప్రధాన కవులు, భక్తిరస ప్రధాన కవులు అనే రెండు తెగలు వారిని తీసుకుంటే శృంగార రస ప్రధాన కవులలో శ్రీనాథుడు, భక్తిరసప్రధాన కవులలో పోతన జ్ఞాపకానికి వస్తారు. అయితే శృంగార రస ప్రధాన కవులలో శ్రీనాథుని తర్వాతి స్థానం ఎవరిదంటే కొంచెం ఆలోచించవలసి వస్తుంది. కానీ భక్తిరస ప్రధాన కవులలో పోతన తర్వాత ఎవరంటే "ధూర్జటి" అని నిస్సంకోచంగా చెప్పవచ్చు. భక్తి తత్త్వాన్ని ముగ్ధత్వంగా చూపడం పోతనకవి కవిత్వతత్త్వమైతే, ముగ్ధభక్తిని మార్గ కవిత్వ పద్ధతిలో చూపడం ధూర్జటి కవిత్వ విధానమైంది.

ఈ కావ్య కథకు మూలం స్కాంధ పురాణం. ఇది నాలుగు ఆశ్వాసాలు గల క్షేత్ర మాహాత్మ్య కావ్యం. ఈ కావ్యంలోని శైలి ప్రౌఢమై, సమాస భూయిష్ఠమై, రసానుగుణ పదప్రయోగం గలదై, సహజ వర్ణనలతో కవిత్వం ఒక కళగా తెలియజెప్పే కావ్యం. ఈ కావ్యంలో దక్షిణ కైలాస మని పేరు పొందిన శ్రీకాళహస్తి క్షేత్ర మహాత్మ్యాన్ని తెలియజేసే తిన్నని కథ, నత్కీరుని కథ ప్రధానమైనవి, ప్రసిద్ధి కెక్కినవి.

భక్తి రస ప్రధానమైన ఈ కాళహస్తి మహాత్మ్య కావ్యానికి ప్రస్తుతం లభ్య అందరికీ అందుబాటులో ఉన్న వ్యాఖ్యలు రెండు.

1. బులుసు వెంకటరమణయ్య వ్యాఖ్య
2. చెలకూరి పాపయ్య శాస్త్రి వ్యాఖ్య:

**బులుసు వేంకటరమణయ్య వ్యాఖ్య: -**

బులుసు వెంకటరమణయ్య గారు అనేక తెలుగు గ్రంథాలకు టీకలు వ్రాశారు. వీరు వ్రాసిన సంపూర్ణ వ్యాఖ్యలు తక్కువే. అయినా తెలుగు వ్యాఖ్యాన సంప్రదాయంలో

బులుసు వారు వ్రాసినన్ని లఘుటీకలు మరెవరూ వ్రాయలేదేమో అనిపిస్తుంది. శ్రీకాళహస్తి మహత్మ్యానికి వెంకటరమణయ్యగారి లఘుటీక సుప్రసిద్ధమైనదీ, ప్రామాణికమైనదిగా పేర్కొనవచ్చు. తొలిపలుకులలో రమణయ్య గారు ఈ కావ్య వ్యాఖ్యల గూర్చి ఈ విధంగా పేర్కొన్నారు.

"..... 1914 సం॥లో వెలువడిన ద్వితీయ ముద్రణమున ముద్రణాస్ఖాలిత్యములు చాలా వరకు సరి చేయబడినది. ఈ ముద్రణమున శ్రీవావిళాల సుబ్బారావు గారు వ్రాసిన 12 పుటల 'లఘుటీక'యును చేర్చబడినది" (8 పు) అని పేర్కొన్నారు. ఇంకా ఈ లఘుటీక వ్రాయ వలసిన అవసరాన్ని, టీక విధానాన్ని ఈ విధంగా పేర్కొన్నారు.

"శ్రీ వావిలకొలను సుబ్బారావు గారీ ప్రబంధమునకు 12 పుటల లఘుటీకను వ్రాసియున్నారు. కానీ యది యిట్టి ప్రబంధమునకు సరిపోదు. కావున శ్రీ వెంకటేశ్వర శాస్త్రుల వారి యానతి మేరకిందు కొంత విపులమగు 'లఘుటీకను' వ్రాసి చేర్చబడినది. అందు అవసరములని తోచిన వానికి మాత్రము కొన్నింటికి అర్థము, కొన్ని యెడల భావార్థము ఈయబడినది.

దీనివలన నేమైన ప్రయోజనము కలిగిన యెడల టీకాకరణము ప్రయోజనకారి కాగలదు." (11పు)

ఈ మాటలబట్టి వెంకటరమణయ్య గారు ఈ కావ్య పాఠ భేదాలను సవరించి, పరిష్కరించి, లఘుటీకను వెలయించారని విదితమవుతుంది. ఈ గ్రంథాన్ని 1966లో వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ '~~[illegible]~~ తె వారు కావ్యం 194 పుటలలోనూ ఆ తర్వాత లఘుటీక 287 పుటలలోనూ ముద్రించారు.

ఈ లఘుటీక ఆశ్వాసాల సంఖ్యలో, పద్య సంఖ్యను ఇచ్చి ఆయా పద్యాలలోని కఠిన పదాలకు అర్థాలు; అలంకారాల పేర్లు పాఠభేదాలు ఇవ్వబడ్డాయి. సాధు పాఠ నిర్ణయ చర్చ చేయలేదు. తాత్పర్యం ఇవ్వలేదు. ఈ లఘుటీకా విధానం తెలియడానికి ఓ ఉదాహరణము:-

"ఓ స్వామి! యిటువంటి అందవరిలో నొంటిం బులులు సింగముల్
గాసించెబ్బెడు [2]కుట్రునట్టడవిలో, గల్గి వ్యాత్రీనోపనే
యా సంగట్టులు వేటగప్పనిలు? నీవా, కొన్నాలో గూడు నీ
క్ష సుఖంబులు దెచ్చి పెట్టెదరు? నీకొందేటికీ లింగమా!
(తెల. రా. ప)

— పుట్ నోట్సులో —

1. చెట్టుక   2. కుట్ర. ము. పా((శా. పా) ఇది టీక ఈవిధంగా ఇవ్వబడింది.

"గాసించెట్టెడు = బాధించెదు ; కుట్రనట్టుపవిలోన = చెట్టుపవినపుమ ఏటిగడ్డన = ఏటి నేలపయి ; ఇలు = ఇల్లు ; ఆకకొన్నబోన = ఆకలి అయినచో, ఏ సుట్టంబులు = ఏ చుట్టములు - ఏ బంధువులు".

ఈ పద్య టీకలో 'గాసిం బెట్టెడు' 'కుట్రనట్టుపవి' శబ్దాల సాధుత్వం నిరూపించలేదు. (చౌన్ యాత్ర పేర్కొన్నారు. పాపయ్య శాస్త్రిగారు 'గాసిం బెట్టు' శబ్ద స్వరూపాన్ని వ్యాకరణ ప్రయోగాలతో వివరించారు. (చూడు. అరవనాటి పుటలు)

"నిర్నిద్ర పూర్వాద్రి నీప ప్రసూనాభ
రామాంబురాశి తరంగ మనగ .... (2ఆ. 138)

ఈవిధంగా ఈ సూర్యోదయ వర్ణన పద్య టీక తాత్పర్యం అలంకారం ఈవిధంగా పేర్లు పేర్కొన్నారు.
"అలం. ఉత్ప్రేక్ష రూపకము" అయితే అలంకారాన్ని వివరించారు.
బులుసు వారి ఈ టీక కూడా ఈ కావ్యానికి … అసంపూర్ణమై పాఠకులకు విదితం కాగలదు.

చిలుకూరి పాపయ్య శాస్త్రి వ్యాఖ్య :- 

వెంపరాల సూర్యనారాయణ శాస్త్రిగారు పరిష్కరింపగా, చిలుకూరి పాపయ్య శాస్త్రిగారు ఈకావ్యానికి వ్యాఖ్య వ్రాశారు. ఈ కావ్యం లఘుటీకతో 1961లో 212 పుటలల్లో వ్యాఖ్యతో 1967లో 315 పుటలలో ముద్రింపబడింది.

ఈ రెండవ ముద్రణలో వెంకటరామా అండ్ కో వారు పరీక్షార్థుల సౌలభ్యార్థం, టీకా తాత్పర్యాలతో పాటు వ్యాకరణ విశేషాలు, అలంకారాలు ముద్రించారు. నత్కీరుని తీర్థయాత్రను తెలియజేసే ఈపద్యం వ్యాఖ్య గమనింపదగినది.

" అరుణగిరీంద్ర కూటము, కృతాఘ కపోలచపేటమున్ నిరం
తరభవ దావ పావక నిదాఘ కృపీటము, పుణ్యకోశవం
దిర విలసత్కపాటము, త్రిదివౌక ముక్త వధూ కిరీటమున్
బరివృఢ సంతత భ్రమణ భావ పదత్రుమ భాను ఘోటమున్
(3ఆ.104ప)

అరుణగిరీంద్ర కూటమున్ = అరుణాచల శిఖరమును కృతాఘ = చేయబడిన పాపములకు, కపోలచపేటమున్ = చెంపపెట్టయినది, నిరంతర.... నిదాఘ = ఎడతెగని సంసారమును దావాగ్ని తాప.మునకు, కృపీటము = జలమయినది. పుణ్య = కవాటము =

పుణ్యమను ధనాగారమున నొప్పెడి తాళపయినది. పుణ్యధన మార్జించుటకు నెలవయినది, ప్రదీపిత= కిరీటమున్= వెలుగొందుచున్న మోక్షలక్ష్మికి కిరీటమయినది. పరివృత... ఘోటమున్= దూరము చేయ, బడిన ఎల్లప్పుడు తిరుగుటచే భారములై, గూడిన పాదముల యలసటగల సూర్యాశ్వములు గలది. అనగా సూర్యమండలమును తాకుచున్నదని భావము. అలం. రూపకము.

---

అతిశయోక్తి మరియును ఉల్లేఖాలంకార ధ్వని."

ఈ విధంగా ఈ పద్యంలో శబ్దార్థాలు అన్వయక్రమంలో భావానికి అనుగుణంగా ఇవ్వబడి, తాత్పర్యం పాఠకుడికి సులువుగా అర్థమయ్యే విధంగా ఇచ్చారు. అలంకారాల పేర్లు చెప్పారు. కాని వాటిని వివరించలేదు. బులుసు వారు అలంకారం పేరు ఇవ్వలేదు.

నత్కీరుని కథలో శంఖఫలకానికి ప్రత్యేకత ఉంది. మహాకవులైన వారెంత మందికైనా అది కూర్చునే స్థానాన్ని ఇస్తుంది. ధూర్జటి ఈ శంఖఫలక వర్ణన మనోహరంగా చేశాడు. ఈ సందర్భంలోని పద్యాన్ని చూడండి.

(3 ఆ. 141 ప ....)

సీ. మలయాచలంబున। గలన తనుబుండు
ద్రావిడశబ్ద శాస్త్రము నిఘంటు
వయ్యలంకారంబు నందు। గవిత్వంబు।
జెప్పెడు లక్షణస్థితియు మొదల
స్పష్టంప। దలపోసి యష్టాదశక్షర
మాతృక వ్రాసి నర్మిలిన శంఖ
ఫలకంబు। గాని వచ్చి పాండ్య భూపతి కిచ్చి
వినుమిది ద్రవిడ కవిత్వ సరణి

తే. భారతీదేవి కెనయైన వారలెంద
రైన। జూపిచ్చు నాక్కరుదైననవాని
కిచ్చు। దగినట్లు కూర్చుండ నెడము దాని
వరస నర్చించె మనుఁడు మాతృరలవరంబు. (౩౪.౧౪౧ ప)

ఈ పద్యానికి తాత్పర్యం ఇచ్చిన ఆర్యాటి 'శంకఫలక' శబ్దాన్ని గూర్చి ఈ విధంగా చర్చించారు.

దీనిని ద్రావిడ భాషలో సంగప్పలగై(క్కై) అని యందురు. ద్రావిడ భాషా కవి సంఘము కూర్చుండుటకు ఉపయోగించు పీఠమునకిది యుపయుక్తమై పడి మంది

కూర్చుండెడి యాసనము అను నర్థము నందు ప్రయుక్త మగుచున్నది. సంఘ ఫలక శబ్దము, శంఖ ఫలకముగా మారినదేమో! శంఖ ఫలకము, శంఖ పీఠి అను ప్రయోగములున్న చోట సంఘ ఫలకము, సంఘ పీఠి - అను మార్పు చేసుకొన్నను బాధ లేదు."

శంఖ ఫలక శబ్దాన్ని సంఘ పీఠిగా, సంఘ ఫలకంగా మార్చుకోవచ్చునని వీరి యభిప్రాయం. అన్నను, వేట సందర్భంలోనూ చక్కని వ్యాఖ్య వ్రాశారు. అన్నడు ఆటవికుడు కనుక అతని భాష గ్రామ్యమై కొంత భిన్నంగా ఉండటం సహజం. ధూర్జటి అన్నను పలుకులను పాత్రోచితంగా చక్కగా పేర్కొన్నాడు. అన్నడు శివునితో భక్తి పారవశ్యంతో అన్న ఈ పలుకులను చూడండి.

"ఓ స్వామీ! యిటువంటి కొండదరిలో నాఁటింబులుల్ సింగముల్
గాసింబెట్టెడు కుత్రు నట్టడవిలో గల్గు వ్యాక్రీడనే
యాసం గట్టితి వేటి గస్సనిలు? నీవా కొన్నచో గూడునే
ళ్లే సుట్టంబులు దెచ్చి పెట్టెదరు? నీకెందేటికే లింగమా?"
(౩ఆ.౮౫)

పాపయ్య శాస్త్రిగారు ఈ పద్యంలోని 'గాసింబెట్టు' శబ్దాన్ని

ఈ విధంగా వివరించారు. "ఇది శబ్దఫలవత్క్రియ. 'ప్రథమాయుద్వితీయాయాః సంబంధస్తత్ర సమ్మతః' అను కారికచే ద్వితీయా విభక్తి సంబంధముచే, గాని 'కేచిచ్ఛబ్ద విశేషాస్స్యుః క్రియా యోగే ద్రుతాన్వితాః' అను కారికచే, గాని యుచట యనుస్వారము సాధించుకొనవలసి యున్నట్లున్నది."

---

బులుసు వెంకట రమణయ్య గారి వ్యాఖ్యలో కేవలం కొన్ని పదాలకు అర్థాలు; పాఠభేదాలు అలంకారాల పేర్లు ఇవ్వబడ్డాయి. పాపయ్యశాస్త్రిగారి వ్యాఖ్యలో పాఠభేదాలతో పాటు సాధుపాఠ నిర్ణయం; తాత్పర్యం, వ్యాకరణాది విశేషాలు ఇవ్వబడ్డాయి.

ఈ విధంగా ఈ వ్యాఖ్య శ్రీకాళహస్తి మహాత్మ్య కావ్యానికి సంపూర్ణవ్యాఖ్యగా, పాఠకుడికి అవసరమైన మార్గదర్శిగా ఉపయోగించగలదు.

## 4:13. కళాపూర్ణోదయ వ్యాఖ్యలు :-

పింగళి సూరన రచనలు రాఘవపాండవీయం, కళాపూర్ణోదయం, ప్రభావతీ ప్రద్యుమ్నం, ఈ మూడు కావ్యాలు మూడు (కవిలు) వైవిధ్యంగల రచనలు. ఇందులో కళాపూర్ణోదయ ఆకర్షణీయమైన కథా వైచిత్రిగల ప్రబంధం. ఈ ప్రబంధం, ప్రబంధయుగ సాహిత్యాన్నేగాక, ఆధునిక ఆంధ్ర విమర్శా రంగంలో కూడా చైతన్యాన్ని కలిగించింది. అనేక అంశాలపై ఈ కావ్యం చర్చనీయాంశంగా కొనసాగింది. కట్టమంచి రామలింగా రెడ్డిగారు ఈ కావ్యంపై పాశ్చాత్య విమర్శ పద్ధతిలో విశ్లేషించి కవిత్వ తత్వ విచారమనే విమర్శ గ్రంథాన్ని రచించారు. ఈ గ్రంథం తెలుగు విమర్శకుల దృష్టిని దారి మళ్ళించిందని చెప్పవచ్చు. కట్టమంచి రామలింగయ్య రెడ్డి గారు కాల్పనికయుగ సాహిత్య ప్రమాణాలలో వివేచించి వినూత్న విమర్శా చైతన్యాన్ని తెలుగులో తెచ్చారు. ఆ తర్వాతి విమర్శకులు ఈ ప్రబంధంలోని నామ వక్రత మొదలుగా ప్రబంధ వక్రత వరకు వ్యాపించియున్న వక్రోక్తి జీవితాన్ని సమన్వయిస్తే విశ్లేషించారు. ఇందులోని శైలి సరళమైనది.

ఈ ప్రబంధం ఎనిమిది ఆశ్వాసాలు గల పెద్ద ప్రబంధం. ఇందులో కథల క్రమం ఇది:- కలభాషిణి కథ, నారద గాన మాత్సర్యం, మణికంధరుని కథ, మాయారంభ, మాయానలకూబరుల ప్రహసనం, సుగాత్రీశాలీనుల కథ, సరస్వతీ చతుర్ముఖుల ప్రణయకేళి, మధురలాలసా కళాపూర్ణుల వృత్తాంతం, అలఘువ్రతాని కథ, సత్త్వదాత్ముని కథ, లక్ష్మీనారాయణ సంవాదం, సూరన ఈ కథలలో ఒక్కొక్క కథలో ఒక్కో ప్రత్యేకత చూపి అప్రతిమాన కథాకల్పనాచాతుర్యాన్ని ప్రదర్శించాడు. ఈ ప్రబంధానికి వ్యాఖ్యాన అవసరం ఎంతో ఉన్నది. దీనికి వెలసిన వ్యాఖ్యలు రెండు.

1. చదలవాడ జయరామశాస్త్రుల వ్యాఖ్య
2. మల్లాది సూర్యనారాయణ శాస్త్రి వ్యాఖ్య

చదలవాడ జయరామశాస్త్రుల వ్యాఖ్య :-

కళాపూర్ణోదయానికి చదలవాడ జయరామ శాస్త్రి లఘుటీకాను క్రమణిక, కథాసంగ్రహ సహితంగా వ్రాశారు. లఘుటీక కావ్యాంతంలో ఇవ్వబడింది. 480 పుటలలో కావ్యం, కఠినపదాలకు అర్థాలు 144 పుటలలో

ఇచ్చారు. దీనిని వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ వారు 1965 లో ముద్రించారు. కఠిన పదాలకు అర్థాలు అన్న శీర్షికలో టీక నిచ్చెను, టీకతో పాటే పద విభజన, పద్య ప్రధానాంశం, భావం పేర్కొన్నారు.

"అలయక వేద శాస్త్ర సమభ్యసన వ్యసన ప్రసంగతిం
దెలివిం యొకింత గాంచినగతిన్ నుతికెక్కుయు "వెఱ్ఱి దీరెలో
కలిదల జుట్టు" యన్న క్రియ గాక కొందఱు దుష్ట రప్పుటం
గలుష పథప్రవర్తనమె కర్మవాసన[1] న్సు। గాల్పగన్
(2 ఆ. 108 ప)

20 పు. ల. టీ. 108 ప. వెఱ్ఱి దీరెలో। కలిదల జుట్టు వన్న క్రియన్ = నాకు వెఱ్ఱి పోయినది. ఇంకో। కలి। దెబ్బ వలకు। జుట్టు మన్నట్లు వెఱ్ఱి తీరిన యెడల రోకలి తలకు। జుట్టు మనునా? అనుడు. వెఱ్ఱి ముదిరిన దన వలయును. ఇట్లే కొంత వేద శాస్త్రముల పరిచితి గల్గిన వారు పండితం మన్యులగుదురు. కర్మపు వాసన = ఇంగువ, మల్లె పూవు ఇట్టివి వస్త్రము లోనగు వానిలో జేరి యెడబాసినను వాని పరిమళము సామాన్యముగ విడిపోదు. అట్లే మనుజుడు తాను తొంటి జన్మమున జేసిన పుణ్య పాప కర్మముల అనుభవము, ఈ జన్మమున సత్ఫల రూపము,

అతని మనస్సులో నిల్చియుండును. అందుకు అనుకూలముగనే జీవి ప్రవర్తించునని భావము. చెప్పగా ప్రవర్తించుటకును పూర్వ జన్మ వాసనయే హేతువు."

ఈ వ్యాఖ్యలో శబ్దార్థాలకన్నా భావానికే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడింది. ఇంకా పుట్ నోట్సులో తల కొల్పు।గనే। అనే పాఠాంతరాన్ని ఇచ్చారు. 'అన్య' అనేది సాధు పాఠ మెట్లాగో వివరించలేదు.

క. "అంజనాచల గర్వ భంజనాచలలీల
నీలవర్ణపు మేని డాలు దనర్త
పుండరీకముల నుద్దండ లీలల గెల్చి
చెన్నొందు నిడువాలు।గన్నుల వావ,
మకర కుండలరుచి ప్రకర కుంఠితమ్మై
దినకర ప్రభలు వెన్నెనుక కాదుగ,
పరమ రత్నము నందు।గరము రంజిలు నీడ
ఱొదు నీడగ లక్ష్మి క్రీడలాడ,
తే. శంఖ చక్రాది పరికర సహితుడగుచు.
మఘవముఖ దేవతా సేవ్యమానుడగుచు

పతగరాజాధిరోహణోద్భాసి యగుచు
కృపదలిర్పంగ గాన్పించె గేశవుండు (24.98ప. 76.పు)

అంచనాచల = కాటుక కొండ, గర్వభంజనము = గర్వమడంచునది, పుండరీకము = తెల్లదామర, కుంఠితము = మొక్కవోయినది, మఘవుఁడు = ఇంద్రుఁడు, పతగరాజు + అధిరోహణ + ఉద్భాసి = పక్షులకు రాజైన గరుత్మంతుని నెక్కి ప్రకాశించు వాఁడు.

కాటుక కొండ పొగరడంచు నీలవన్నె మేనితో తెల్లదామరల జయించు వాలుగన్నులతో, మొసలివంటి కుండలముల కాంతులు సూర్యుని తేజము నధిగింపగాను వక్షము నందు కౌస్తుభమణితో లక్ష్మి ఆటలాడుకొనఁగ శంఖ చక్రాదులగు నాయుధములతో ఇంద్రుఁడు లోనగు వేల్పులు సేవింప పక్షీంద్రుని వాహనముగ, జేసికొన్న శ్రీ మహావిష్ణువు ప్రత్యక్షమయ్యెను. (20 పు.టీ)

ఈ విధంగా ఉన్న ఈ వ్యాఖ్య లఘుటీక మాదిరిగా కాక లఘు వ్యాఖ్యలు అనదగి ఉంది. శబ్దార్థాలు, శబ్ద విభాగం, పద్య గూఢార్థం, భావం వివరింపబడ్డాయి.

పాఠభేదాలు ఇచ్చారుగాని సాధుపాఠం గ్రహించిన విధానాన్ని పేర్కొనలేదు. ఈప్రబంధ శైలి సరళమైనది. కనుక ప్రతిపదార్థాల అవసరం అంతగా లేదు. అయినా కళాపూర్ణోదయానికి శబ్దార్థాలతో కూడిన విపులమైన వ్యాఖ్య ఇదే.

**మల్లాది సూర్యనారాయణ శాస్త్రి వ్యాఖ్య:-**

మల్లాది సూర్యనారాయణ శాస్త్రి గారు గొప్ప పండితులు. కళాపూర్ణోదయానికి 'భావప్రకాశికాటీక' వ్రాశారు. ఈవ్యాఖ్య ముఖ్యోద్దేశం ఈప్రబంధంలో సందర్భాల అనుసరించి భావాన్ని తెలుపుతూ వివేచించడం. ఈవ్యాఖ్య ప్రథమ ముద్రణ 1938లో జరిగింది ద్వితీయ ముద్రణలో మొదటి ముద్రణలోని పరిష్కరణ దోషాలు సవరించి 518 పుటలలో ముద్రించారు. పీఠికలో సూరన వంశం, కాలం, కృతులు, కవితా పటుత్వం, ఈప్రబంధ వైశిష్ట్యం వివరించారు. ప్రతికథకు పరస్పర సంబంధం, ప్రధానకథతో సమన్వయిస్తూ విశ్లేషించారు.

ఇందులో వ్యాఖ్య ఫుట్ నోట్సులో ఇవ్వబడింది. శబ్దార్థాలు చాలా తక్కువ ఇచ్చారు.

భావానికే ప్రాధాన్యం ఇచ్చారు. కావ్యంలో జాతీయాలు, లోకోక్తులు, చాలా ఉన్నాయి. వాటిని వివరిస్తూ, భగవద్గీత, న్యాయాలు మొదలైనవి ప్రమాణాలుగా ఇచ్చారు. ఈవ్యాఖ్యను వ్యాఖ్య అనే కన్నా విమర్శ అంటే సరిపోతుంది.

ద్వితీయాశ్వాసంలో 189 పుట 278 పద్యం నుండి 282 పద్యం వరకుగల మాయా నలకూబర, నలకూబరులను; రంభనని పెట్టిన వైనం చెప్పబడింది. ఈ సందర్భంలో భావప్రకాశికా వ్యాఖ్య సారాంశం ఇది:-

రూప మొక్క విధముగా నున్నట్లే యుద్ధ పాటవము కూడ సమానముగా నుండుట కనిపెట్టి రంభ యనుమానపడి, యొక రహస్య విషయమడిగి తెలియజెప్పినవాఁడు సత్య నలకూబరుఁడని నిశ్చయింప నుపాయమూహించినది. ఆపరీక్షలో మొదటి వాఁడు మాయావియైనట్లు స్పష్టపడినది. దానిలో నలకూబర రూపము దాల్చిన మణికంధరుని యాట గట్టినది. పైగా సత్య నలకూబరుని వలన శాపము లభించినది. ద్వారక చెంత రంభానలకూబరుల మాటలలో కళాపూర్ణుని సుద్ది వచ్చినది. అది క్రింద నుండి విన్న కలభాషిణి

ఆ విషయము తెలియజెప్పుమని నారదునడిగినది. ఆసమయమున
మణికంధరుడు దూరముగా నుండుటచే ఆవిషయమతనికి
తెలియలేదు.... ఈ కథ మణిస్తంభుని చే చెప్పించక కవిగారే
చెప్పినచో నిది యుండగు. పాఠకుల చిత్త మాకర్షించి
యుండదు. అందుచే శ్రోతయైన యాకుభాషిణియు మణికంధరులు
కృత్రిమ నలకూబరులు యెట్లు, గని సిద్ధుడతాను తపోవనములో
నన్ను మరగన్న యద్భుత విషయ వివరముల చెప్పుడు
వినిపింపుమనా యన్న యాశ్రమములో నుండి సుముఖాసత్తి ప్రశ్నకు
బదులు చెప్పుటగా నీ కథ చెప్పినట్లు కవి తేనివి చిత్రించి
రసపోషణ, పాత్రపోషణ, కథాపోషణముల వివేకము
వినరీకరించెను."

ఈ విధంగా భావప్రకాశిక వ్యాఖ్యలో
కథా సంవిధాన విధానాన్ని పాత్రపోషణ, రసపోషణ మొదలైన
అంశాలు వ్యాఖ్యానించారు. విచిత్రలేక చమత్కార కథా
వైచిత్రి ఉన్న కళాపూర్ణోదయ వంటి ప్రబంధానికి ఇటువంటి
విమర్శ సహిత వ్యాఖ్యయే అవసరం. శాస్త్రిగారి వ్యాఖ్యానం వలన
'విమర్శకు పునాది వ్యాఖ్యయే' అనే మాట ఋజువవుతుంది.

## 4.14. ప్రభావతీ ప్రద్యుమ్న వ్యాఖ్యలు :-

పింగళి సూరన విభిన్న వైవిధ్యం గల మూడు ప్రయోగాలలో మూడవది 'ప్రభావతీ ప్రద్యుమ్నము' అనే ప్రబంధం. ఈ కావ్య కథకు మూలం హరివంశము, సూరన మూలకథలో కొన్ని మార్పులు, చేర్పులు చేసి 5 ఆశ్వాసాలలో 806 గద్యపద్యాల ప్రబంధంగా మలచాడు. ఈ ప్రబంధంలో శ్రీకృష్ణుని కుమారుడగు ప్రద్యుమ్నుడు వజ్రనాభుడనే రాక్షస కుమార్తెను ప్రభావతిని వలచి పరిణయమాడిన విధానం వర్ణింపబడింది. దృశ్య కావ్య మనిపించే ఈ ప్రబంధంలోని శుచిముఖి యనే హంస పాత్ర ప్రసిద్ధమైనది. ఈ హంస వాక్చాతుర్యం, కార్యసాధన సూరన నేర్పుతో చిత్రించాడు. ఈ హంసి సరస్వతీ దేవి దగ్గర విద్యలు నేర్చుకొంది. కవిత్వం చెప్పగలదు. ఈ హంస లేకపోతే వజ్రనాభుని కథే లేదు. ఇది కృష్ణునితో, ప్రద్యుమ్నునితో, వజ్రనాభునితో, ప్రభావతితో, చంద్రవతీ గుణవతులతో ఇలా అందరితో ఎలా మాట్లాడాలో అలాగా మాట్లాడి అందరి మన్ననను పొందింది. శృంగార నైషధంలో శ్రీనాథుని హంసకన్నా ఈ శుచిముఖి నేర్పరాలు అంటే ఆశ్చర్యం లేదు.

ఈ ప్రబంధానికి వెలసిన వ్యాఖ్యలు రెండు.

1. పురాణపండ మల్లయ్య శాస్త్రి వ్యాఖ్య
2. వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి వ్యాఖ్య

**పురాణపండ మల్లయ్య శాస్త్రి వ్యాఖ్య :-**

మల్లయ్య శాస్త్రిగారు కళాపూర్ణోదయానికి భావప్రకాశికా వ్యాఖ్య వ్రాశారు. ఈ ప్రభావతీ ప్రద్యుమ్నానికి లఘుటీక వ్రాశారు. దీన్ని సహకారంగా తీసుకొనే వెంపరాలవారు విపులమైన సంపూర్ణమైన వ్యాఖ్య రచించారు. మల్లయ్య శాస్త్రి గారి లఘుటీకలో ఈ కావ్యం 1951లో గార్డియన్ ప్రెస్ 770 ట్రిప్లికేన్ హైరోడ్ మద్రాస్ వారు 220 పుటలలో ముద్రించారు. లఘుటీక కావ్యం వరకు 60 పుటలలో ఉన్నది. టీక ప్రారంభంలో టీకా తాత్పర్యము అన్నారే కాని తాత్పర్యం ఇవ్వలేదు. కొన్ని పద్యాలకు అత్యవసరమైన చోట్ల అన్వయం కోసం పద్య భాగాన్ని పేర్కొన్నారు. శబ్దార్థాలు కూడా కఠిన పదాలకే ఇవ్వబడ్డాయి. ఈ వ్యాఖ్య వెంపరాల సూర్యనారాయణ శాస్త్రిగారికి సంపూర్ణ వ్యాఖ్య వ్రాయడానికి ఎంతగానో ఉపయోగపడింది. ఆ వ్యాఖ్యను చూడండి.

వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి వ్యాఖ్య :-

ఈ వ్యాఖ్య సంపూర్ణమైనది. వెంపరాలవారు పురాణ పండ మల్లయ్య శాస్త్రిగారి లఘుటీక, వావిళ్ళ వారి ప్రతి సహాయంగా తీసుకొని, ప్రభావతీ ప్రద్యుమ్న ప్రబంధానికి నిర్దిష్టమైన సంపూర్ణ వ్యాఖ్య ఉండాలన్నదే లక్ష్యంగా వ్రాసినట్లు అనిపిస్తుంది.

పీఠికలో అనేక అంశాలు చర్చించారు. సూరన గూర్చి, కవిగూర్చి, కవిసృష్టిని గూర్చి, అష్టదిగ్గజ కవుల చర్చ, సూరన దేశం, కాలం, ప్రతిభ, వ్యుత్పత్తి, తర్క, సంగీత, కావ్య, వ్యాకరణ, శాస్త్ర వేత్తృణ నైపుణ్యం, లోకజ్ఞత .... ఇట్లా మొదలైన అంశాలు వివరించారు. ప్రభావతీ ప్రద్యుమ్నము పై చెప్పిన అనేక అంశాలతో కూడియున్న ప్రబంధం కనుక ఈ అంశాలు వివరించారు. ఇంకా మూల హరివంశంలో కథను, సూరన చేసిన మార్పులు వ్యాఖ్యానించారు.

ఈ వ్యాఖ్యలో ప్రబంధాన్ని 1964 లో వెంకటరామా గ్రంథమాల విజయవాడ వారు 388 పుటలలో

ప్రచురించారు. ఈ వ్యాఖ్యలో అర్థాలు, తాత్పర్యము, వివరణము, అలంకారము, వ్యాకరణ విశేషము అనే శీర్షికలు ఉన్నవి. అర్థ తాత్పర్యాల తర్వాత వ్యాకరణాంశాలకు ప్రాధాన్యం ఎక్కువ ఇచ్చారు. సాధుపాఠనిర్ణయానికై తెలుగు, సంస్కృత కావ్యవ్యాకరణాలు నిఘంటువులు, అలంకార, తర్క శాస్త్రాలు ప్రమాణాలుగా చూపారు. నానార్థాలు ప్రకృతి వికృతులు, జాతీయాలు, కవి సమయాలు, వ్యుత్పత్త్యర్థాలు, వ్యంగ్యం, ధ్వని, వాచ్యార్థం, లక్షణార్థాలు, విశ్లేషించారు. అన్వయ ముఖంగా అర్థాలు ఇస్తూ, అర్థం చెప్పనవసరం లేని పదాలకు అదే విధంగా పేర్కొన్నారు. అర్థాలలోనే సంధిపద విచ్ఛేదనం చేశారు. సాధు శబ్దార్థ నిరూపణకు ఓ పద్యంలోని ముఖ్యాంశాలు చూడండి.

"నీవకద ప్రభావతియన నున్నమున్న
తరుణ నీవింటి రాగవల్లరియె బోటి
పేరు? నీవి పుడన వింటి మీరిరువురు
నేయెఱుక మఱచెదరు సూ పోయివత్తు" (3 ఆ. 64 ప)

ఈ పద్యానికి అర్థ తాత్పర్యాలు ఇచ్చిన తర్వాత

వ్యాకరణాంశాలను ఈ విధంగా పేర్కొన్నారు:"......'చూ'
చూడుము - అనుదాని రూపాంతరము - డు వర్ణము లోపించు
ట యేలాటి గణ కార్యంబు నొంది - చుమ్ము, అగును. ఎందులకని
ఎపిలు మాత్రమేయను ప్రయుక్తమై వుటె ఆదేశము కాగా
చూ+ము+ఎ, ఏ - చూ+వు+ఎ, ఏ - చూవె అనియగును.
చూ+ము అనుస్థితి యందు మధ్యమము వర్ణమునకు లోపము
వచ్చి - చూ అని, యీ కళలమీద గసడదవాదేశమునంది
'సూ' అనియు, ద్రుత ప్రకృతికము మీద సరళాదేశము
నొంది 'జూ' అనియు నగుచున్నది. బహువచనము నందు-
చూడు, డు - అనిదానిలోని డు' లోపించె నిర్ణయత్వముగానే
హ్రస్వమై చుడు, చుండు అనియు చూ+డు+ఎ, ఏ
అనునపుడు 'రు జె' ఆదేశము నొంది - చూరె - చూరే అనియు
రూపొంది కళలపై గసడదవాదేశమును ద్రుత ప్రకృతికమ్మై
సరళాదేశమును బొంది - సుడు, సుండు, సూరె, సూరే
అనియు, 'జుడు' జుండు, జూరె, జూరే అనియునగుచున్నది.
ఇది యిట్లుండగా - ఏకవచనమున ప్రయోగింపదగు 'చూ'
అనునది యీ పద్యమున బహువచనాంతమగు 'మఱచెదరు'

అనుదానికను ప్రయుక్తమగుటచే 'చూ' అనునది అన్వయమని కాని, ఏది పరమైనను 'చూ+ము' లోని మువర్ణకము వలెనే చూ+డు లోని డుజ్వర్ణకమును లోపించునదని కానియని కోదగును. ఈ లోపాదేశాదుల కింత దాక ననుశాసనము పుట్టలేదు."

పద్యంలోని 'సూ' అన్నది చూడుము అర్థ బాధకంగా పేర్కొని, ఈ 'సూ' ప్రయోగమే అసాధువనీ, వ్యాకరణ సమ్మతం కాదనీ విశ్లేషించారు. వ్యాకరణ ప్రమాణాలు చూపుతూ చేసిన చర్చ నిర్దుష్టమైనది.

వసుచరిత్ర, ఆముక్తమాల్యద మొదలైన మహాప్రబంధాలకు వ్యాఖ్య వ్రాయడం సామాన్య పండితులకు అసాధ్యం. క్రింది పేర్కొనే పద్యవ్యాఖ్య చూడండి. వెంపరాల వారి పాండిత్య ప్రకర్ష, వేదం వారి పాండిత్య ప్రకర్షను జ్ఞప్తికి తెస్తుంది.

ప్రభావతీ కోరిన మీదట శుచిముఖి తన విద్యలను వజ్రనాభునికి వినిపించే సందర్భంలోని పద్యాలు :----

"కాణాదంబును గౌతమీయమును, సాంఖ్యంబున్ భుజంగాగ్రణీ
వాణీ మార్గము జైమినీయ మతమున్ వ్యాసోక్త శాస్త్రంబులన్
గాఢించెన్ గడు పూర్వపక్షములు జోకన్ బెంచుచున్, బెంచియు
క్షేపప్రౌఢిఁ దిరస్కరింపుచు, తుదిన్ సిద్ధాంతముల్ నిల్పుచున్
(48.61 ప)

అర్థము:- పూర్వపక్షముల్ = వాదమునకు, ప్రశ్నరూపమగు మొదటి యభిప్రాయములను, జోకన్ = వేడుకతో, కడున్ = అధికముగా, పెంచుచున్ = వృద్ధి చేయుచు, పెంచి, అట్లు వృద్ధి చేసి ఆక్షేపప్రౌఢిన్ = క్షేపింపని - ఎక్కువైన నేర్పుతో, తిరస్కరింపుచున్ = నిరాకరించుచూ - ఖండించుచు, తుదిన్ = చివరకు, సిద్ధాంతముల్ = తగిన యుక్తియుతములను (ప్రమాణములచే నిర్ణీతమగు విషయ సిద్ధాంతమనఁబడును) నిల్పుచున్ = స్థిరపరచుచు కాణాదంబును = (కణాదుఁడను ఋషిచే ప్రోక్తమైన) వైశేషికమను శాస్త్రమును, గౌతమీయమును = (గౌతమముని ప్రోక్తమగు) న్యాయశాస్త్రమును, సాంఖ్యంబున్ = (కపిల ఋషి ప్రోక్తమగు) తత్త్వశాస్త్రమును, భుజంగాగ్రణీ మార్గమున్ = భుజంగ = సర్పములలో అగ్రణీ = ముఖ్యుడగు

శేషుని యవతారమగు) పతంజలి యొక్క, వాగ్మార్గమున్ = వాక్కుల యొక్క పద్ధతిని - యోగ శాస్త్రము లేదా వ్యాకరణ శాస్త్ర మహాభాష్యమును, జైమినీ మతమున్ = జైమిని మహర్షి ప్రోక్తమగు పూర్వ మీమాంసా మతమును, వ్యాపారశాస్త్రంబున్ = వ్యాసునిచే ప్రోక్తమగు నుత్తర మీమాంసా శాస్త్రమును, వక్కాణించెన్ = వ్యాఖ్యానించెను. అనగా స్ఫుటముగా నుపన్యసించెనని భావము.

తాత్పర్యము:- వైశేషికము, న్యాయము, సాంఖ్యము, యోగము, పూర్వోత్తర మీమాంస శాస్త్రములు - వీనినే షడ్దర్శనము లందురు. కొందరు యోగమునకు మారుగా "పాణినే ర్జైమినే-శ్చైవ వ్యాసస్య కపిలస్య చ, కణాదస్యాక్షపాదస్య దర్శనాని షడేవహి" అని పాణినీయమును చెప్పిరి. ఈ యాఱింటి యందు నొక్కొక్క (దర్శనమును) శాస్త్రము నెత్తుకొని యందెన్ని యో పూర్వపక్షములను జేయుచు, ఆ చేసిన వానిని నన్నింటిని తన నేర్పు బలిమిని ఖండించి తుదకు నన్నింటియందును సిద్ధాంతములను స్థిరపఱుచుచూ స్ఫుటముగా నుపన్యసించెను. ఏ శాస్త్రమందెన్ని పూర్వపక్షములు గానర్పునో వాని నన్నిటినీ

ఆ శాస్త్ర పద్ధతినే ఖండించుచూ, సిద్ధాంతములను నిలుపుచు వచ్చెనని భావము.

vi. వైశేషికము, దీనినే కాణాదమందురు (కణాదుడు చెప్పెను గాన) విశేషమగు పదార్థముగలదనువారు వైశేషికులు. 'నిత్యములగు పరమాణువుల మొదలగు వాని యందు పరస్పర భేదమును తెలుపు ధర్మము విశేషము. ఈ మతమున ద్రవ్యాదులగు సప్త పదార్థముల ననుసరింపబడును. ఈ సారముని వలన దుఃఖ నాశరూపమగు మోక్షము వచ్చును." అని యిందు + చెప్ప, బడును.

గౌతమీయము:- గౌతమునిచేత రచింపబడిన న్యాయశాస్త్రము. దీని యందు ప్రమాణ, ప్రమేయ, సంశయ, ప్రయోజన, దృష్టాంత, సిద్ధాంతావయవ, తర్క, నిర్ణయ, వాద, జల్ప వితండా, హేత్వాభాస, ఛల, జాతి, నిగ్రహస్థానములు' అను పదారు పదార్థములు నిరూపింపబడును. ఈ పదార్థ తత్త్వము నెఱుగుట వలన మోక్షము కలుగునని యిందు, చెప్పబడును.

సాంఖ్యము:- ఇది నిరీశ్వరము. సేశ్వరము అని ద్వివిధము.

నిరీశ్వర సాంఖ్య దర్శనము:- దీనికి. కపిలాదులు కర్తలు.

ఈమతమున 'ప్రకృతి మహత్తు, అహంకారము, శబ్ద, స్పర్శ, రూప రస గంధములు, త్వక్చక్షుః, శ్రోత్ర, జిహ్వ, ఘ్రాణములు, మనసు, పృథివ్యప్తేజోవాయ్వాకాశములు, పురుషుడు, అని పదార్థములు (తత్త్వములు) ఇరువదియైదు. ఇందు ప్రకృతి ప్రధానమను పేర పరసహాయము గొంచకయే ప్రపంచ నిర్మాణము చేయుననియు, ఈ ప్రకృతి కంటె వేఱగు పురుషు నెఱుంగుటయే మోక్షము' అనియు చెప్పబడెను. అద్వైతులీ ప్రకృతినే 'మాయ' అనియందురు.

సేశ్వర సాంఖ్యదర్శనము:- దీనికి పతంజలి ప్రభృతులు కర్తలు కపిలాదులచే నిరూపింపబడిన మీఁది యిరువదియైదు తత్త్వములే కాక ఈశ్వరుఁడు అను నింకొక తత్త్వము కూడ జేర్పబడుటచే నీ దర్శనమున తత్త్వము (పదార్థము) లిరువదియాఱు.

పాతంజలము:- దీనిని యోగశాస్త్రమందురు. మనసును బాహ్య పదార్థముల నుండి మరలించి భగవంతుని యందు నిలుపుట యోగము. యమనియమాదులెనిమిదియు నీ యోగమున కంగములు అని యందు వివరింపబడును.

వారిచే చెప్పబడిన సేశ్వర సాంఖ్యమిదియే.
జైమినీయము:- జైమినిచే రచింపబడిన పూర్వ మీమాంసా శాస్త్రము. యజ్ఞాది కర్మముల స్వరూపమును, వాని ఫలములను, నాకర్మముల నొనర్ప నధికారముగల వారిని నీశాస్త్రము నిరూపించెను.

వైయాసకము:- వ్యాసప్రోక్తములగు బ్రహ్మసూత్రములను పేర ప్రసిద్ధమగు నుత్తర మీమాంస జీవుని కంటె వేఱుగాని బ్రహ్మ యొక్క స్వరూపము చక్కగ నిందు విచారింపబడెను. పాణినీయమునే గ్రహించిన పక్షమున శబ్దమే బ్రహ్మము. ఆశబ్ద బ్రహ్మము వర్ణములచే స్ఫుట మొనర్పబడినట్టియు, అర్థములను స్ఫుట మొనర్చునట్టియుగాన 'స్ఫోటము' అను సంజ్ఞతో వ్యవహరింపబడును. ఆశబ్ద బ్రహ్మమును (స్ఫోటమును) పొందుటకు సాధనము శబ్దానుశాసనము (వ్యాకరణము) అధికారి యా శాస్త్రమందు నిష్ణాతుఁడు. బ్రహ్మమును బొందగోరు వాఁడు వ్యాకరణ నవశ్యము పఠింపదగును. అని యీదర్శన సిద్ధాంతమైనట్లు మహాభాష్యకారుల యు, వాక్యపదీయకర్త యొక్కయు నిర్ణయము."

ఈ సుదీర్ఘమయిన సిద్ధాంతాల స్థాపనా
వ్యాఖ్య వెంపరాల వారి శాస్త్ర పరిజ్ఞానాన్ని తెలియజేస్తుంది
ఈ వ్యాఖ్య వేదంవారి ఆముక్తమాల్యద వ్యాఖ్యలో
“జగదుద్ధతికిని జేజము ప్రధానమైన .....” (3.ఆ.8ప)
అనే పద్య వ్యాఖ్యను పోలి యున్నది. చూడు. (ఆముక్త. వేదం. వ్యాఖ్య

ఆ పద్యం తరువాతి పద్యాలు వ్యాఖ్య కూడ
ఇదే విధంగా చేయబడింది. “స్వమతి ప్రౌఢ దృష్టానుమానములు
సంస్థాపించు నేవేళ నెక్కి మతంబప్పుడు .....” (4ఆ.62ప)
“కావ్యనాటకాలంకారగానమదన, శాస్త్రపరిచయ
మహాయంబు .....” (4ఆ.64.ప)
“నటు, రొకండు భద్రనాముండు మునుగ్రక్రు, చాటు,
దాపసపచ నాట్య నేరుపు (4ఆ.67ప.)
మొదలైన పద్యాలలోని ఉపాధిగ్రస్తత్వము; వ్యాప్తి భంగము
వంటి కావ్యదోషాలను, కావ్యం, నాటకం, అలంకారశాస్త్రం,
గానశాస్త్రం, మదనశాస్త్రం, వంటి పాండిత్య విశేషాన్ని తెల్పే
శాస్త్ర విషయాలను, సాత్త్వికం, ఆంగిక, ఆహార్యకం, వాచికం,
వంటి చతుర్విధాభినయముల గూర్చిన అంగాలు.....మొదలైన

ఈ వ్యాఖ్యల్లో చర్చిస్తూ, విశ్లేషించారు.

సూర్యనారాయణ శాస్త్రిగారు సాధుపాఠ నిర్ణయంలో కూడా చక్కని వ్యాఖ్యనందించారు. సాధుపాఠ శబ్దార్థ గ్రహణానికి సంబంధించిన ఓ ఉదాహరణము చూడండి.

"కఱదల పులుగిడిదాన్,
మెఱుగునాకో విరిరి విరియూఘలకముపై,
బఱపెడు, జాడ్పుల" నానా
మెఱుగుంబాదిక మురాళి వ్రుదు మధురోక్తిన్"

ఈ పద్యానికి అర్థ తాత్పర్యాలు ఇచ్చి వివరణములో 'కఱదలు' పాఠ చర్చ ఈ విధంగా చేశారు. "కఱదలు (కఱదులు – అపపాఠము) – దీనిని "కఱవలు" రూపాంతరముగా గనబడుచున్నది. కఱద – 1. వాక్కు 2. మాయమాటలు 3. సంకోచములు 4. చేష్టలు, పనులు 5. చమత్కారములు, వింతలు. మొదటిదాన, దక్కియగిలిన యర్థము లందు నిత్య బహువచనాంతము అని సూర్యరాయాంధ్ర నిఘంటువు. 5వ అర్థమునకు దాహరణముగా నీపద్యము చూపెను.

కళాపూర్ణోదయమున కలందల ప్రాపత్తైమనులు గానని యట్టి కలతో వచింపగా, నెఱిగిన నీకు నాకలియు నెప్పులు నాయనుమారు అను పద్యము నందలి 'కలంద' శబ్దమును సరిచేసి చూడ - చమత్క్రి (గడుసరి) పిట్ట, చమత్కారియగుబిడ్డ, అనికాని, మాయలమారి పిట్ట, మాయలమారి బిడ్డ, అనికాని యర్థము గ్రహించినచో ప్రకరణాను కూలముగా నుండునని ఊహించుచున్నది."

సాధు పాఠమైన కలందు శబ్దార్థ నిర్ణయాన్ని నిఘంటు ప్రమాణాలతో విశ్లేషించారు.

ఈవిధంగా వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి గారి ప్రభాకర ప్రద్యుమ్న వ్యాఖ్యను సర్వవిధాలా సంపూర్ణమైన ప్రామాణిక వ్యాఖ్యల్లో ఒకటిగా సుస్థిర స్థానాన్ని (సంపాదించ గలుగుతుంది.) పొందగలదు.

## 4.15. వసుచరిత్ర వ్యాఖ్యలు:

శ్లేష ప్రబంధాలలో వసుచరిత్రకు విశిష్ట స్థానం ఉంది. భట్టుమూర్తి వ్రాసిన ఈ వసుచరిత్ర ప్రబంధాలలోనే శ్రేష్ఠమైనదిగా ఎంచబడుతుంది. గిరిక, శుక్తిమతి కోలాహల పర్వతాల పుత్రిక. గిరికను వసుమహారాజు వివాహమాడిన

వృత్తాంతమే ఈ ప్రబంధ వస్తువు. ఈ కథను మహా భారతం నుండి గ్రహించి, వర్ణనలు చేర్చి, 6 ఆశ్వాసాల ప్రబంధంగా రూపొందించారు. ఈ ప్రబంధంలో కథకన్న కవితా పాండిత్యం, భావోన్నతి, రసపోషణ, శ్లేష ధ్వని వంటి కవితా ప్రతిభకే ప్రాధాన్యత మెందు. ఈ ప్రబంధ శైలి ప్రౌఢ మైనా మృదు మధురంగా ఉంటుంది. ఈ ప్రబంధంలోని శ్లేష చాలా ప్రాచుర్యాన్ని పొందింది. తర్వాత కాలంలో ఈ ప్రబంధాన్ని అనుసరించిన ప్రబంధాలు అనేకం. ఈ కారణం గానే వాటిని పిల్లవసు చరిత్రలు అనడం తెలుగు సాహిత్యంలో పరిపాటి అయ్యింది. అందుకే శ్లేషకావ్య నాయకుడు రామరాజ భూషణుడు.

సోమకవి విద్వజ్జన రంజనీ వ్యాఖ్య

ఇట్టి ప్రౌఢ శ్లేష ప్రబంధానికి వ్యాఖ్యాన అవశ్యకత గుర్తించి వ్రాశారు. ఈ వ్యాఖ్య తెలుగు వ్యాఖ్యాన సంప్రదాయంలో వెలసిన వ్యాఖ్యానాల పరంపరలో మొదటిదిగా చరిత్ర పరిశోధకులు నిర్ణయించారు.

వసుచరిత్రకున్న వ్యాఖ్యలు గూర్చి శేషాద్రి రమణకవులు మావిళ్ళవారి ప్రభృతులు పత్రికలలో చర్చించారు. ఈ ప్రబంధానికి గల పూర్వ వ్యాఖ్యలు ఇవి:

1. సోమ కవి వ్యాఖ్య
2. ములపాక బుచ్చయ్య శాస్త్రి వ్యాఖ్య
3. జూలూరి అప్పయ్య శాస్త్రి వ్యాఖ్య
4. శిష్టు కృష్ణమూర్తి వ్యాఖ్య
5. వేద పెరుమాళ్ళయ్య వ్యాఖ్య

వీటిలో జూలూరి వారి, శిష్టు కృష్ణమూర్తి గారి వ్యాఖ్యలు అలభ్యం కాగా నేడు అందుబాటులో ఉన్న వసుచరిత్ర వ్యాఖ్యలు ఇవి:-

1. సోమకవి వ్యాఖ్య
2. పూర్వకవి కృత వ్యాఖ్య
3. వేదపెరుమాళ్ళయ్య వ్యాఖ్య
4. సత్యనారాయణ బుక్ డిపో ముద్రణ

సోమకవి వ్యాఖ్య:-

తెలుగు వ్యాఖ్యాన సంప్రదాయంలో

ప్రసిద్ధమైనదీ, ప్రాచుర్యం పొందినదీ సోమకవి వ్రాసిన
వసుచరిత్ర వ్యాఖ్య. దీనికి సోమకవి విద్వజ్జనరంజనీవ్యాఖ్య
అని పేరు పెట్టాడు. ఈ వ్యాఖ్య సంపూర్ణంగా లభించక పోవడంవల్ల
ప్రచురణ కర్తలు పండితులచేత పూరింపజేసి ప్రచురించారు.
ఈ వ్యాఖ్యను సోమకవి సుమారు క్రీ.శ 1650లో వ్రాసినట్లు
పండితుల అంచనా. దీనిని 1915లో వావిళ్ళ రామస్వామి
శాస్త్రులు అండ్ సన్స్ వారు 510 పుటలలో ముద్రించారు.
దీనికి పీఠిక శొంఠి భద్రాద్రి రమణ శాస్త్రులు వ్రాశారు.

ఈ వసుచరిత్రకు వ్యాఖ్యాన ఆవశ్యకతను
సోమన గూర్చి ఈవిధంగా పేర్కొన్నారు. "... ఈయుత్తమ
గ్రంథము వ్యాఖ్యాన సహాయము లేకున్నచో, గవి భావము
లన్నియు నవగతమగుట కష్టము. పలువురీ గ్రంథమునకు
వ్యాఖ్యలు వ్రాసిరిగాని యందు నిజము రాష్ట్రమునందలి
వేము వాడ వాసియు రాజేశ్వర స్వామి భక్తుడును,
బహుగ్రంథ కర్తయునగు సోమనాథకవికృతమగు
విద్వజ్జన రంజనీ వ్యాఖ్య విపులముగాంగ సరసముగా
నున్నటుల దోచుచున్నది. ఇంచేన ముద్రిత ప్రతులందన్నింట

యందును సోమనాథుని వ్యాఖ్యానము సంగ్రహింపబడి ముద్రితమై యున్నది..... సోమనాథుని వ్యాఖ్య సంపూర్ణ ప్రతియు నేటను లభింపదయ్యెను. ముద్రిత వ్యాఖ్యా భాగమసంగ్రహముగ నుండెను. బ్రౌన్ దొరవారు చిరకాలము క్రిందట వసుచరిత్రమునకు జూలూరి అప్పయ్య పండితుల వారిచే వ్యాఖ్య వ్రాయించి ప్రకటించిరిగాని అది కేవల ప్రతి పదార్థ రూపమైనదిగ గోచరించెను. అందుచే పూర్వాంశములు దృష్టాంతములు, అలంకార సమన్వయములు వ్యాకరణ సిద్ధాంతములు సమకూర్చి యీ ముద్రణమందు... పొందుపరచితిమని పీఠిక ....

(పీఠిక)

ఈ వ్యాఖ్యలో టీక అన్వయ క్రమంలో ఉంది. భావార్థం ప్రత్యేకించి ఇవ్వలేదు. శ్లేషలోని రెండు అర్థాలూ ఇస్తూ అవసరమైన చోట ఎక్కడికక్కడ భావార్థం ఇచ్చారు నిఘంటు ప్రమాణాలు, రసచర్చ, వ్యాకరణాంశాలు, ఆలంకారిక విలువలు, ప్రమాణాలూ, పాఠాంతరాలు, సాధుపాఠ నిర్ణయ చర్చలు చేర్చబడ్డాయి. ఈ క్రింది పద్యం సంపూర్ణ శృంగార రస నిష్పత్తిని

నిరూపింపగలది. ఈవ్యాఖ్యాన విధానం తెలియుటకు ఉదాహరణ:
"అనుపమకాంతి వైభవ సమన్వితు నావసురాజు, గాంచుప
ద్మిని సరసాంత రంగమున మించె వినూతన రాగ కందళం
బౌనరెన ఇంపు వాసనలు నుత్కళికల్ముల సిక్తె నల్లన
ల్లిన నిగిడెం బ్రమోద వరళాస్తి యమై యవిం బూపుమమ్మెదల్
(3.81.49ప)
అనుపమ కాంతి వైభవ సమన్వితున్ = కాంతి యనగా లావణ్యంబును
ప్రకాశంబును ని॰ 'కాంతి శ్శోభావ రణ్యమో' అని అమర.
ముత్యములలో తిరిగెడు నీరువలె ననయములందు ప్రకాశించునది.
లావణ్యమనిపించు కొనును, అనుపమ = సమానరహితమైన
కాంతి వైభవ = లావణ్య సంపద, తోడ సమన్వితున్ = కూడు
కొనిన, ఆవసురాజున్ = ఆవసురాజనెడు. అనుప
ప్రకాశ సంపదతో గూడిన యావసురాజు ననగా సూర్యుని
ఇక్కడ వసువులనఁగా బంగారము. ని॰ 'వసుర్మా దేవభేదేషు
యోక్త్రాగ్ని ధన దాంతుషు, మధురే చ త్రిషు క్లీబే సలిలే
ధన రత్నయో" అనినా..... ఈ విధంగా కోశ, వ్యాకరణ
శాస్త్ర ప్రమాణాలు ఇస్తూ, విశేషాంశాలు పేర్కొంటూ
సుదీర్ఘ వ్యాఖ్య ఇవ్వబడింది. పద్యవ్యాఖ్య చివరిలో

స్పష్టమైన, విస్పష్టమైన రసనిష్పత్తికి సంబంధించిన చర్చ చేయబడింది. ఈ పద్య వ్యాఖ్య రస చర్చను గమనించాలి. - - - నల్లనల్లనయనగా వేల ప్రకారమని చెప్పవచ్చును. 'ప్రకారే గుణవచనస్య' యనెడు పాణినీయ సూత్రము చేత ద్విరుక్తము. 'ప్రకృతి వద్విక్రృతిః' అని నన్నయభట్టారకుడు

ఇక్కడ శ్లిష్టసావయవ రూపకాలంకారము. ఇక్కడ రస విచారము చేయబడుచున్నది. భావమనగా మనోవికారము. ని. 'వికారో మానసో భావం' అని. అమర. భావము. సజాతీయమైన నాయకాంత ఆసక్తి చేతను, విజాతీయమైన భీత్యాదికము చేతను గెల్వబడక సజాతీయవిజాతీయముల స్వస్వ రూపముగా, జేయుచు ననుభవ పర్యంతము నిలిచియుండెనేని స్థాయీభావ మనిపించుకొనును. శ్లో. సజాతీయై... స్థాయీ వలవణాకరః' రతియనగా సంభోగ విషయమైన యిచ్ఛా విశేషము. ఇందుకు, బద్యము. క. వెరుగుల (...... రతియన, బరగున్" రతియనెడి స్థాయి భావమునకు ఉత్పత్తి కారణము విభావమనిపించుకొనును. శ్లో. విభావః కథ్యతే యత్ర రసోత్పాదన కారణమ్' రసమనగా రతియని తెలియవలెను. ఆ విభావమాలంబనమనియు, నుద్దీపనమనియు

రెండు విధంబులై యుండును. ఆలంబనమనగా రత్యాదులకు విషయీభూతమైన నాయకానాయకులు. ఉద్దీపనమనగా రూప యౌవన లావణ్యాది సుగుణములను, హావభావాది చేష్టలను నూపురాంగదాద్యలంకారములును, మలయానిల చంద్రచందనాది తటస్థములును నిట్లు నాలుగు విధములు గలవై యుండును.

శ్లో. ఆలంబనం తు రత్యాదేర్విషయం..... హావభావాదికా మతాః"

శృంగార చేష్టలు పదునెనిమిది విధములై యుండును.

శ్లో॥ హావో భావశ్చ హేలా చ..... శృంగార చేష్టాస్స్యురష్టాదశ విధా మతాః' హృదయస్థితమైన రతి నభివ్యక్తము సేయుచున్న భ్రూవిక్షేప కటాక్షాదిక మనుభావమనిపించు కొనును. శ్లో॥

"భ్రూవిక్షేప.... యథాసీయ మనుభావ ఇతీరితః' పరగాఢమ్మునైన...

..... అనుపకారంటియను సోపద్యములో రీతిగా పరమయిన యర్థమందు సంపూర్ణమైన శృంగార రసమును చెప్పినాడు.

కాంతి యుద్దీపన భావము. వసుధుఖులుంచిన విభావము. సరసాంతరంగమున వించె వినూతన రాగ కందళాంబనగా ననురాగ యుక్తమయిన యంతరంగమునం దాయనురాగము పూర్ణమయ్యెననుట. అనురాగమనగా రతియనెడు స్థాయిభావము.

కందళ పదం పరిపూర్ణత్వమును తెలుపుచున్నది. వినూత్న పదము సుపుష్పితము మించెననెడి పదము పూర్ణత్వమును చెప్పుచున్నది. అపరిపూర్ణమయిన స్థాయి భావమునియు, పరిపూర్ణమయిన రసమునియు గ్రహింపవలయును. అఖండ వాసనలనగా సాత్త్విక భావములు. ఉత్కళికలనగా సంచార భావములు. చూపులనగా ననుభావములు. ఈరీతిగా విభావానుభావ సాత్త్విక సంచారి సముల్లసితమయి స్థాయి భావమయిన యనురాగ కందళము సంపూర్ణమయిన శృంగార రసమని గ్రహింపవలయును. ఇక్కడ రసవిచారము తెలియను, జేయని యెడల పద్యార్థము స్పష్టముగా తెలియదు కనుక గ్రంథ విస్తరమగునని వెఱవక విపులముగా వ్రాయబడెను." (226 పు)

ఈ పద్య వ్యాఖ్యలో చేసిన రసచర్చ భావి వ్యాఖ్యాతలకు మార్గదర్శకం. సామాన్యపాఠకులకు అలంకారిక పరిజ్ఞానాన్ని కలిగిస్తుంది. సోమకవి వ్యాఖ్యాన అంతర్విధానం గ్రహించడానికి నిక్షిప్తమైన ఈ ఒక్క పద్య వ్యాఖ్య చూచిన చాలు. అందునా రసనిష్పత్తిని పద్యభావానికి అన్వయించి

విశ్లేషించడం ఆదర్శప్రాయమైనది. మరో పద్య వ్యాఖ్యను చూడండి. శుక్తిమతిని గూర్చి చెప్పిన పద్యం..

"జీవనమెల్ల సత్కవి నిషేవిత మానసమెల్ల స్వచ్ఛమున్
పావనభాగ గభీరతల పట్టు ప్రచారములెల్ల విశ్వధా
త్రీవలయ ప్రకాల ఫల దేశికముల్లవకంబు వెల్లము
క్తారళ విభ్రమాస్పదము నానది పెంపు నుతింపశక్యమే.
(౨ఆ. 1. 5. ట)

జీవనమెల్ల సత్కవి నిషేవితము = జీవనమనగా నోదకంబును బ్రతుకును, ని. 'సలిలే పిచ జీవనమ్' అని. నా. కవులనగా జలపక్షులచేత ననుభవింపబడుచున్నదని యర్థము. బ్రతుకంతయును శ్రేష్ఠులైన కవిజనులచేత ననుభవింపబడుచున్నదని యర్థాంతరము. ఆశయమెల్ల స్వచ్ఛము పావనభాగ గభీరతల పట్టు = ఆశయమనగా మడుగునును మానంబును, మడుగంతయును నిర్మలత్వము యొక్కయు. భావనత్వము యొక్కయునగాధత్వము యొక్కయును స్థానమని యర్థము. మానస నిష్కల్మషత్వము యొక్కయు (పవిత్రత్వము యొక్కయు గంభీరత్వము యొక్కయు స్థానమని యర్థాంతరము ప్రచారములెల్ల విశ్వధాత్రీవలయప్రకాల ఫల దేశికముల్.

ప్రచారములనగా జలప్రవాహములను, ఆవర్తములను... అనగా. ఐక్కిదనములు, నవకమనునది దేశ్యశబ్దము. ముక్తావళీ= ముక్తమైన వారికిని, విభ్రమాస్పదములు= మోహాస్పదములని యర్థాంతరము. "పరిత్యక్తేపి ముక్తస్స్యాన్ముక్తా ముక్తాఫలస్త్రియామ్" అని. నా. అనది పెంపునటింప శక్యము = కాబట్టియు శుక్తిమతీనది యెన్న ఘనత కానియాడ నలవి యగునా అనగా నలవి గాదనుట."

ఈ వ్యాఖ్యలో శబ్దార్థాలు; ఆయా వాక్య అర్థాలు పూర్తి అయ్యాక అర్థాంతరాలు తాత్పర్య విధానంలో పేర్కొన్నారు. శ్లేష పద్యం కనుక శబ్దార్థాలకు నిఘంటు ప్రమాణాలు చూపారు. అయితే ఇదే పద్యానికి వేవప్పెరుమాళ్ళయ్యగారి వ్యాఖ్య ఇంకా విస్తృతంగా స్పష్టంగా ఉంటుందని తెలుస్తుంది. (చూ. వేవప్పెరుమాళ్ళయ్య వ్యాఖ్యపుట)

వసు చరిత్రకు సోమకవి వ్యాఖ్యలో వ్యాకరణాంశాలను కూడా గమనిద్దాం. ఈ వ్యాఖ్యలో వ్యాకరణాంశాల పేర్కొన్న విధానానికి ఓ ఉదాహరణ చూడండి.

"వాలు దాలు వన్ విలోలగతిం దొంగతి పెప్పుల .....(తెలు. కావ)
ఈ పద్యంలోని 'దాపున' శబ్ద సాధుత్వాన్ని ఈ విధంగా వ్యాఖ్యానించారు ..... "దాఁపు శబ్దమునకు డత్వము వచ్చుటకుం బ్రమాణము. చే. 'ఢంఖ ఢిండీర ఢోలికా ఢాకి మాది, శబ్దముల కాది వర్ణము లసంస్కృతమున, నుపరి వర్గ ద్వితీయమై యొప్పునట్లు, దెనుఁగున దకారము పవర్గమునరు చుండు.' చే. 'డాక డగ్గఱి డిగ్గియ డాయ డోయి డాపలను డిగ్గ మను వైకృతముల మొదల, డాక డగ్గఱి డిగ్గి డాయు, డోయు, డాపలను డిగ్గమని డాక డంగికు నిల్చు' అని యప్పకవీయమున."

అప్పకవి ప్రయోగాన్ని ప్రమాణంగా ఇచ్చి 'దాపున' శబ్ద సాధుత్వాన్ని నిరూపించారు. ఈ వ్యాఖ్యలో సంస్కృతాంధ్ర లక్షణ గ్రంథాలు సమానంగా ఉద్ధరింపబడ్డాయి. తెలుగు వ్యాఖ్యాన ప్రారంభదశ ఏ మాత్రం పేలవమయినదిగాను, లోపాలతో కూడినదిగానూ కాదని చెప్పడానికి సోమకవి వ్యాఖ్య ఓ తార్కాణం.

## పూర్వకవికృతవ్యాఖ్య:

గుడిమెళ్ళ వెంకటవరదాచార్యుల

వాక్సలేనియమముద్రాక్షరశాలలో 1894లో ముద్రించిన ఈ వసుచరిత్ర వ్యాఖ్య నేడు శిథిలావస్థలో ఉన్నాయి. 317 పెద్దపుటలలో, పద్యాలు పేరాలుగా ఉన్నాయి. ఏ పాదానికి ఆపాదం ప్రత్యేక పంక్తులలో లేవు.

అన్వయముఖంగా టీక, కొన్ని పద్యాలకు తాత్పర్యం ఇవ్వబడ్డాయి. రసాది అంగాలు, శబ్దసాధు పాఠ నిర్ణయము, కోశ ప్రమాణాలు ఇచ్చారు. ఆంధ్రశబ్ద చింతామణి, శబ్దానుశాసనము వంటి వ్యాకరణ గ్రంథాలను ఉద్ధరించారు. ఆశ్వాసాంత వ్యాఖ్యానగద్యలేదు. ముఖపత్రము ఈ విధంగా దీనివ్యాఖ్యానం స్ఫూర్తి ఇవ్వబడింది.

"పూర్వకవిప్రణీత వ్యాఖ్యాద్వయాను సారంబుగ రచియింపబడిన ప్రతిపదటీకారూపంబగు వ్యాఖ్యానంబు ఒకానొక పండితులచే పరిష్కరింపబడి ...."

"అనుపమ కాంతి వైభవ.... ఈ పద్యవ్యాఖ్య సోమన వ్యాఖ్యను చూపి ఉంది. అలువాలువాసేవిలాలోలగల

తూంగలి చెప్పులనాని....." ఈ పద్యానికి అన్వయక్రియంలో శబ్దార్థాలు ఇచ్చి పద్య విశేషాన్ని ఈవిధంగా పేర్కొన్నారు.

"..... సంపూర్ణ చంద్రుని మీద చకోర పక్షిశ్రేణి వ్రాలినట్లు గానే విభావీర దాత... వసురాజు మీద ప్రవేశించెను. అనగా నీపద్యార్థమందు లజ్జాతిశయము స్ఫురించుచున్నది గనుక ముగ్ధమని తెలియవలెను. ఉదయద్యౌవనా| ముగ్ధా| లజ్జా విజిత మన్మథా| లజ్జయనునది సంచారి భావము. చేతస్సంకోచనం స్త్రీణామనురాగ ప్రథాదిభిః - అని చెప్పబడి యున్నది నవలాయనునది దేశ్య పరము గనుక హ్రస్వము రాలేదు. దీర్ఘాన్ గాం హ్రస్వ స్సాన్యస్య దేశ పదేన చైక మిష్యతే - అని శబ్దానుశాసనమున సూత్రము."

ఈవిధంగా సంచారి భావాన్ని వివరించి, వ్యాకరణాంశాలు సూత్రప్రమాణంగా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలో టీక, తాత్పర్యం, విశేషాంశాలు విడివిడిగా యుంటే బాగుండేది. ఇది ప్రాచీన ముద్రణ కాబట్టి ర్ఘు - ఘూ ణ వర్ణజర్ఘ - గన్ ఈవిధంగా ముద్రించబడ్డాయి.

తేవప్పెరుమాళ్ళయ్య గారు క్రోడీకరించిన వ్యాఖ్య.

ఈ వ్యాఖ్య 1920లో ఆర్. వెంకటేశ్వర అండ్ కంపెనీ వారిచే ఆనంద ముద్రణాలయంలో ముద్రింపబడింది. ఇందులో మొత్తం పుటలు 667. ఉపోద్ఘాతం సుమారు 48 పుటలు ఉన్నది. ఈ ముఖ పత్రంలో "వెంజనగరము తేవప్పెరుమాళ్ళయ్యగారిచే అనేక పూర్వ వ్యాఖ్యానములను క్రోడీకరించి వ్రాయబడినది." అని ఉంది. వ్యాఖ్య ఆశ్వాసాంత గద్యలో "... వెంజనగ దేవరాజ నామధేయ విరచితంబగు ... " అని ఉంది. ఈ వ్యాఖ్యాన అంతర్విధానం ఈ విధంగా ఉంది.

ఈ వ్యాఖ్యలో అర్థాలు, వ్యాకరణాంశాలు అలంకారాలు, రససమీక్ష నిరూపణ, ఇతర కావ్య ప్రయోగాలు, నిఘంటు ప్రమాణాలు, మొదలైన అంశాలున్నాయి. ఈ వ్యాఖ్య వసుచరిత్ర వ్యాఖ్యలో ఉత్తమమైనదిగా చెప్పుకోవచ్చు. ఈ వ్యాఖ్యానం ఇతర వ్యాఖ్యానాల విధానం కన్నా కొంత భిన్నమైనదనీ; స్పష్టమైనదిగా చెప్పవచ్చు. ఉదాహరణకు ఈ పద్య వ్యాఖ్యను చూడండి.

" జీవన మెల్ల సత్కవి నిషేవిత మాశయ మెల్ల నచ్ఛతా
పావనతాగభీరతల పట్టు ప్రచారము వెల్ల విశ్వధా
(శ్రీ వరము ప్రాణాల షట్ జనకమ్ముల్ల వకంబు వెల్లము
స్త్రావళి విభ్రమాస్పదము లా నది పెంపు నుతింప శక్యమే (౭౮.౧౦౪౫)

అ. శుక్తి మతీ నదిని వర్ణించు చున్నాడు - ఇటు నదీ పరముగాను, ధార్మికురాలి పరముగాను అర్థ ద్వయము. జీవన... నిషేవము. జీవన మనగా జలమును, బ్రతుకును, 'సలిలేపి చ జీవనమ్' నా.నా. కవులనగా జలపక్షులును, కవిజనులును - జీవనమెల్లన్ = (నదీ) జలమంతయు సత్కవి నిషేవము = శ్రేష్ఠమైన జలపక్షుల చేత సేవింపబడు చున్నది. (ధార్మి) బ్రతుకంతయును శ్రేష్ఠులయిన కవి జనుల చేత ననుభవింపబడు చున్నది. కవిజనుల భరణము నందే యావజ్జీవమును వినియోగించు చున్నదనుట — ఆశయమెల్ల - పట్టు, ఆశయ మనగా మడుగును. మనస్సును. ఆశయ మెల్లన్ = (నదీ) మడుగలవియును, అచ్ఛతా పావనతా గభీరతల పట్టు = నిర్మలత్వమునకు ఉనికియు, పావనత్వమునకు ఉనికియు, అగాధత్వమునకు ఉనికియు స్థానము, మడుగు లేటియై

పవిత్రమైె శోభ గలిగి యుండు ననుట (ధాత్రి) మనస్సు నిష్కల్మషము యొక్కయు, పవిత్రత్వము యొక్కయు, గంభీరత్వము యొక్కయుస్థానము. ప్రచారము... దేశికములే- ప్రచారములనగా జలప్రవాహములును ప్రవర్తనములును ప్రచారము ఎల్లనే = (నదీ) జలప్రవాహమన్నియును, విశ్వధాత్రీవలయ = సమస్త భూతములకును, త్రికాలపుల దేశికములే = ముక్కారు పంటలుగలుగ జేయుచున్నవి. (ధాత్రి) ప్రవర్తములన్నియు సమస్త భూజనులను గాల త్రయ ఫలములను దెలియ జేయునట్టివి. భూతకాల పుణ్యసూచనములును, భవిష్యత్తుల శుభ హేతుకములును వర్తమాన కాల పురోభంజకములునని యాశయము. నవకంబు = స్పదములు = నవ = (నదీ) నూతనమయిన, కంబులు ఎల్లనే = శంఖములన్నియును, మహాపాళి = ముత్యముల సమూహములు, విభ్రమ = చుట్టు రేకలకును ఆస్పదంబులు = ఆధార భూతములు శంఖములన్నియు ముత్తెములు కలిగి చుట్టు రేకలతో గూడి యుండు ననుట ఇట విభవ శబ్దము ప్రభవార్థాశ్రయమయిన రేఖలకుపలక్షకము.

నవ కంబులు = (ధాత్రి) కోమలత్వములు - అనగా। ఆర్ద్రతనములు ఇది శేష్యము. ముక్తావళీ = ముక్తులయిన వారికిని, విభ్రమ ప్రదములు = భ్రమను కలిగించుట కాస్పదములు - ముక్తులను గూడ మోహ పెట్టునట్టివనుట. పరిత్యక్తైషి ముక్తా స్స్పృశ్యన్ముక్తా ముక్తా ఫలే ప్రీతియామ్' నానా. ఆనది పెంపు = ఆసక్తిమతి యొక్క ఘనతను. నుతింపన్ శక్యమే = కొనియాడ దరమా - తరము కాదనుట. అలం. శ్లేషము."

ఈ వ్యాఖ్యలో శ్లేషను వ్యాఖ్యానించిన తీరు మిగిలిన వ్యాఖ్యల కన్నా భిన్నంగా ఉంది. ఈ పద్యం ఎలా చదవాలో వ్యాఖ్యాత ముందుగానే సూచించడం, శ్లేషార్థాలు అన్వయించు కోవలసిన విధానాన్ని ప్రారంభంలోనే పేర్కొనడం విశేషంగా చెప్పవచ్చు. వ్యాఖ్యలో శుక్తిమతి ముక్తులను కూడ మోహ పెట్టునట్టి గొప్ప చనవనము గలదని సప్రమాణకంగా భావనిర్ధారణ చేయబడింది. పదిల శ్లేషార్థాన్ని సులభంగా గుర్తించడానికై, ఆయా పదాల ముందు నదీ, ధాత్రి అని సూచించడం జరిగింది. ఈ విధంగా ఈ వ్యాఖ్య శ్లేష కావ్య వ్యాఖ్యలకు మార్గదర్శనం కాగలదు.

పోలుకుచ్చి సుబ్రహ్మణ్య శాస్త్రిగారు ఉత్తర హరివంశవ్యాఖ్యకు ఈ విధానాన్నే పాటించారు. నదీపరంగా, ధార్మికురాల పరంగా అర్థాలు, వివరణలు స్పష్టంగా ఇవ్వబడ్డాయి. ఇంతవరకు పేర్కొన్న వసుచరిత్ర వ్యాఖ్యలన్నీ సమగ్రంగా ఉన్నాయి. కాగా ఈ వ్యాఖ్య సంక్షిప్తంగా పూర్తయ్యిందని పేర్కొనవచ్చు.

---

**సత్యనారాయణ బుక్ డిపో రాజమండ్రి వారి వ్యాఖ్యాప్రతి:**

ఈ ముద్రణలో వీరు ఇంతవరకు పేర్కొన్న వ్యాఖ్యలలో వలె అన్ని విషయాలు వ్యాఖ్యానించలేదు. మూలపద్య గద్యాలకూ టీకా, తాత్పర్యం, విశేషార్థాలు ఉన్నాయి. ప్రకటన కర్తలు వ్యాఖ్యాన పరిచయంలో ఈ విధంగా పేర్కొన్నారు.

"ఈ పొత్తము ప్రతిపద్యమునకును, గద్యమునకును టీకాతాత్పర్యాదుల వ్రాయబడినవి. విశేషార్థములు వివరింపబడినవి. విపుల వ్యాఖ్యానములు గూడిన పెద్ద పొత్తమును జదివి యర్థము చేసికొనుట యెంత కష్టమో, టీకాతాత్పర్యాదిరహితమగు మూలమును

చదివి భావమును గ్రహించుటయు, నంటకష్టమే. కనుక విద్యార్థులు, సామాన్యజనులు గూడ వసుచరిత్రమును చదివి యందలి కవితా మాధుర్యము నాస్వాదించుటకు వీలుగా నుండుటకు మేము ఈ నూతన ఫక్కి ననుసరించితిమి...... ......"

ఈ వ్యాఖ్య మిగిలిన వ్యాఖ్యలతో పోలిస్తే వసుచరిత్రకు లఘు వ్యాఖ్య అనవచ్చు. ఇది 1938లో 412 పుటలలో సత్యానంద ప్రెస్‌లో ముద్రించబడింది. వ్యాఖ్యాత పేరు పేర్కొలేదు. ఈ వ్యాఖ్యలో తాత్పర్యానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. తాత్పర్యంలోనే విశేషాంశాలు పేర్కొన్నారు.

"వలుదగుబ్బలు ప్రసేవకవృత్తి దగుగుబ్బ..." (2.30)

ఈ పద్యానికి శబ్దార్థాలు ఇవ్వలేదు. తాత్పర్యంలో ముఖ్యాంశాలు ఈవిధంగా పేర్కొన్నారు:"..... చేతి కదియముల ధ్వనులు, రాగములుగల తాళప్రచారమున కనుగ్రహము నిచ్చు చుండెను. (కాలము, మార్గము, క్రియ, అంగము, గ్రహము, జాతి, కళ, లయ, యతి, ప్రస్తారము-

అనునవి పదియును వాద్యప్రాగములు, అనుగ్రహములనగా గీత వాద్యములు రెండును సమముగా నడుచునట్టి సమగ్రహములు) ..... " ఈ వ్యాఖ్యలో ఆభరగాలు కదలిక విశ్లేషించబడింది. పదవాద్యప్రగాలను గీత వాద్యాలను సమన్వయించబడింది.

ఈ విధంగాయున్న వసుచరిత్రము వ్యాఖ్యలలో ప్రాచీనమైనది, సోమనాథుని వ్యాఖ్య. ఈ వ్యాఖ్య చాలా వరకు సంపూర్ణంగాయున్న వేదప్పెరుమాళ్ళయ్యగారి వ్యాఖ్య మరింత సంపూర్ణంగా ఉంది. కాగా సత్యనారాయణ బుక్ డిపోవారి వ్యాఖ్య సామాన్య పాఠకుడికి, అంటే కేవలం కథ కోసం చదివే పాఠకుడిని ఉద్దేశించి వ్రాయబడింది.

## 4:16. పాండురంగ మాహాత్మ్య వ్యాఖ్యలు:

స్కాంద పురాణాన్ని మూలంగా రచింపబడిన క్షేత్ర మహాత్మ్య కావ్యం ఈ పాండురంగ మహాత్మ్యము. భీమనదీ తీరంలోని పుండరీక క్షేత్ర మహాత్మ్యాన్ని వర్ణించే ప్రబంధం ఇది. ఇందులో భక్త పుండరీకుని వృత్తాంతం, నిగమశర్మ కథ,

సుశీల కథలు ప్రాచుర్యం ఉన్నవి.

ఈ ప్రబంధ రచనలో తెనాలి రామకృష్ణుడు చూపిన కథా కథన కౌశలం మిక్కిలి రమ్యమైనది. ఇది ప్రౌఢ ప్రబంధం. దీర్ఘ సంస్కృత సమాసాల వల్లను, అపరిచిత పదప్రయోగాల వల్లనూ కూడు కాని, పఠితకు కొంత క్లేశాన్ని కలుగ జేస్తుంది. ఇందులోని సామెతలు, జాతీయాలు, సందర్భోచితంగా ఉన్నాయి. గంభీర భావ ప్రకటనం, రస, పాత్ర పోషణం నిర్దుష్టంగా గలిగి ప్రబంధాలలో మంచి స్థానాన్ని పొందినది.

పాండురంగ మహాత్మ్య ప్రబంధానికి క్రింద పేర్కొన్న మూడు వ్యాఖ్యలున్నాయి.

1. తెన్మఠము శ్రీ రంగాచార్యులచే ముద్రింపబడిన వ్యాఖ్య
2. వంతరం రామకృష్ణరావు వ్యాఖ్య
3. బులుసు వెంకట రమణయ్య వ్యాఖ్య.

**తెన్మఠము శ్రీరంగాచార్యులవారి ముద్రణం:-**

వీరు ముద్రించిన టీకా కర్త పేరు ఇవ్వలేదు. ఈ లఘుటీక 1922లో ది హాబ్సన్ అండ్ కో బ్రిమినెర్ ప్రెస్

మద్రాసులో ముద్రించారు. 229 పుటలలో యున్న ఈ కావ్యంలో లఘుటీక పద్య సంఖ్యలో ఫుట్ నోట్సులో ఉంది. అన్ని శబ్దాలకు అర్థాలు ఇవ్వలేదు. భావార్థం లేదు. కానీ టీక కొంత వరకు అన్వయ క్రమంలో పద్యభాగాన్ని ఆవిష్కరిస్తుంది. వ్యాకరణ అలంకార, ఛందో విషయాలు లేవు. ఇచ్చిన టీక కూడ చాలా ఇరుకుగా, పద్య సంఖ్య, పదాలు వెతుక్కోవలసి వస్తుంది. ఉదాహరణకు ఒక పద్య టీకను చూద్దాం.

మాలిని. "కుపిత శమన చక్షుః క్రూర దుర్వార కీలా
స్థపుటిత మగు మగ్నిన్ దగ్ధిహా కీర్తియల్
గ్గ పడియె మధుపాన క్షీబ జాయా తనూజా
త పరిజ నగ్గయుతంబై దైవ దుర్భావ దృష్టిన్ (3ఆ. 89)

శమన= యముని దైన, చక్షుః= కన్నుల వలని, దుర్వార= నివారింప గూడని, కీలా= మంటల చేత, స్థపుటితము= ఆక్రమింపబడినది. దగ్ధిహా కీర్తియల్లు= ఆ చండాలునియిల్లు, మగ్గి= కాలి, మధుపాన=... పరిజనయుతము= కల్లుత్రాగుట చేత మత్తు గొన్న పెండ్లాము బిడ్డలు పని వాండ్రు వారిలో గూడ కూడినది. దైవ దుర్భావ దృష్టిన్= దైవము యొక్క చెడ్డ

వనపు చూపు చేతను." ఈ పద్యటీకలో కొన్ని శబ్దాలకే అర్థాలు ఉన్నాయి. అవసరమైన అనేక పదాలకు అర్థాలు పేర్కొనలేదు. టీక చివరలో పద్యభావం తెలిసే విధంగా కొంత అన్వయం ఇచ్చారు. ఏమైనా ఈటీక పాఠకునికి కొంతవరకే ఉపయోగపడగలదు. ఈటీక అసంపూర్ణం.

**వంతరాం రామకృష్ణ రావు వ్యాఖ్య:**

వంతరాం రామకృష్ణ రావు గారి వ్యాఖ్య రెండు భాగాలుగా ముద్రింపబడింది. మొదటి భాగం ప్రథమాశ్వాసం; రెండో భాగం ద్వితీయాశ్వాసం. మొదటి భాగం 1965లో 253 పుటలలో ముద్రింపబడింది. రెండో భాగం 1985లో 291 పుటలలో ముద్రింపబడింది. ఈ వ్యాఖ్య పేరు సంజీవని. పీఠికలో ఈ వ్యాఖ్యాన రచన 1981 నవంబరులో ప్రారంభమై 1982 నవంబరులో పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.

ఏ పద్యం క్రింద ఆపద్యానికి అన్వయ క్రమంలో ప్రతిపదార్థం, వ్యుత్పత్త్యర్థాలు, వ్యాకరణ విశేషాలు, ఇతర కావ్య ప్రమాణాలు, పద్యవివరణ, కోశ ప్రమాణాలు, అలంకారాలు, శబ్దస్వరూపం పేర్కొన్నారు.

ఫుట్ నోట్సులో పాఠాంతరాలు ఇచ్చారు. తాత్పర్యం కొన్ని చోట్లనే పెట్టున్నారు.

పుండరీకుని పరిచయం చేస్తున్న ఈ పద్యం, వ్యాఖ్య ఈ విధంగా ఉంది.

"అలికుల వేణీ! విస్మరచితాఖిల పుణ్యుఁడు శేష గణ్యుఁడ
నల్ప ఘన వివేక పాక ఖని యార్య జన స్తవనీయ చర్యుఁడు
జ్జ్వల గుణరత్న రత్ననిధి సత్యదయార్జన శాంతి దాంతి వా
సలగతి పుండరీకుఁడను సన్ముని ② వాల్లు నాకందు పెంపునన్

వ్యా. అలకుల వేణీ = తుమ్మెదల గుంపు వంటి జడగలదానా! ఓ కాంతా? విస్మ = ఆశ్చర్యము, రచిత = చేయబడిన అఖిల = సర్వములయిన, పుణ్యుఁడు = సుకృతములుగలవాడు అశేష గణ్యుఁడు = మిక్కిలి గణింపఁదగిన వాడు, అల్పఘు = మిక్కిలి గొప్పదయిన, వివేక పాక = వివేకము యొక్క పరిపాకమునకు, ఖని = గనియైన వాఁడు, ఆర్యజన = సజ్జనుల చేత, స్తవనీయ = కొనియాడఁదగిన చర్యుఁడు = ఆచారము గలవాడు, ఉజ్జ్వల = దీప్తములయిన, గుణరత్న = సద్గుణము లనెడు మణులకు, రత్ననిధి = సముద్రమైన వాడు, సత్యదయా

చేతను, దయా = కరుణ చేతను, ఆర్జవ = ఋజుత్వము చేతను, శాంతి = విషయ నివృత్తి చేతను [శాంతి: = విషయేభ్య ఇంద్రియోపరమః - శబ్దకః] దాంతి = తపః క్లేశ సహిష్ణుత చేతను, [దాంతి - తపః క్లేశ సహిష్ణుతా- శబ్దస్తో.] మాంసల = మిక్కిలి పెంపొందిన, గతి = స్వరూపము గల వాడు, [గతిః = స్వరూపము - శబ్దక] అగు. పుండరీకుడు అను = పుండరీకుఁ డనెడు, సన్ముని = ఉత్తముడైన మౌని, బకండు = బకుడు, పెంపునన్ = అతిశయముగా పొల్చున్ = ఒప్పును.

అలంకారము — రూపకము

— ఫుట్ నోట్సులో —

1. చైద్యుడు - అ; చర్యుడు - ర, క, గ
2. పొల్చు - ర, అ, వాల్చు - గ

ఈ విధంగా రామకృష్ణారావు గారి సంజీవని వ్యాఖ్య వేదం వారి వ్యాఖ్యాన పద్ధతిలో సాగిన సంపూర్ణ వ్యాఖ్య. ఈ వ్యాఖ్య పూర్తి కావ్యానికీ ఉంటే బావుండేది.

## బులుసు వెంకటరమణయ్య వ్యాఖ్య :-

వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్‌వారు 1969 లో ముద్రించిన పాండురంగమాహాత్మ్య ప్రబంధానికి బులుసు వెంకటరమణయ్యగారు వ్యాఖ్య వ్రాశారు. ఈ ప్రబంధం 378 పుటలలో ఉంది.

ఈ వ్యాఖ్యలో టీక అవసరమైన పదాలకే ఉంది. అలంకారాలు, తాత్పర్యం, పేర్కొన్నారు. వ్యాకరణాంశాలు అవసరమైన చోట్ల సూత్ర పూర్వకంగా విశ్లేషించారు. పద్యానికి మూలమైన స్కాంద పురాణాంశాలు మార్పులు, చేర్పులు వివరించారు. పాఠభేదాలు ఫుట్ నోట్సులో ఇచ్చారు. అవసరమైన చోట్ల పూర్వటీకా విధానాన్ని పేర్కొన్నారు. ఛందస్సు వివరించలేదు. వ్యాఖ్యాన రీతికి ఒక్క ఉదాహరణం

" లయగ్రాహి

ఆగమసముద్ధరణరాగరసలంపటు! సుధా
గమనియామక! రసాగరిమకారీ!
భోగపదవీనివసిత భాగవత! భూగగన భాగపరిపూ
ర్ణ సర భాగవపురగా!

త్యాగ గుణధుర్య! మునియోగ పరిరక్షక! హాలా
గల సముద్వజయ! సాగమ లంపటా
త్యాగ! కలికాల కలుషాగకులిశాంక! కాన
సాగిన కృపన్ మనువు యోగమిల! మమ్మున్
(౪౪.౨౯౫)

టీ. ఆగమ..... లంపట = వేదమునుద్ధరించుటయందలి ప్రేమయను రసమున (నేరమున) తగిలియున్నవాడా: (ఇందు మత్స్యావతారము సూచితము] సుధాగిరి వనియామక! = అమృత ప్రాప్తిని నియమించిన వాడా! = కూర్మమూర్తీ! [ఇందు కూర్మావతారము గోచరించుచున్నది.] రసాగరిమకారీ! = భూమికి గొప్ప తనమును కలిగించిన వాడా! ఆపన్నయగు భూమిని రక్షించినవాడా? [ఇటు వరాహావతారము గ్రాహ్యము]. భాగవద పేనిమిల్ భాగవత్!= ఐశ్వర్య మార్గమున ఉంచబడిన (గొప్ప భాగముల నొసంగిన) గొప్ప భక్తుడు (ప్రహ్లాదుడు) కలవాడా! [ఇటు నృసింహావతారము ఊహ్యము] భూ.... వపురగ్రా != భూమ్యాకాశాలు నిండిన మహోత్కృష్టమైన పాదములు కలవాడా (ఇందు వామనావతారము హ్యము. ఇందు పూర్వటీకలో 'వపురగ్రా = దేహము కొనగల వాడా!'

అనియున్నది. త్యాగగుణ మాధుర్య = గొప్పగా దానము చేయు గుణముచే పేరుబడిన వాడా! ఇందు పరశురామావతారము సూచితము. ముని.... రక్షక! = మునియైన విశ్వామిత్రుని యాగమును రక్షించిన వాడా! [ఇటు రామావతారము స్పష్టీకృతము] ముసలాంగళసమద్ధ్విజయ = నాగలి వలన వచ్చిన యుద్ధ విజయముకల వాడా! [ఇందు బలరామావతారము స్పష్టము. అతనికి ముసలము ఆయుధము] సౌగతమతాత్యోద్యోగ: బౌద్ధమతమునకు, తగిన ప్రయత్నము కలవాడా (ఇచ్చట బౌద్ధావతారము గ్రాహ్యము] కలి.... శాలిక! కలికాలము నందలి పాపములనెడి పర్వతములకు వజ్రాయుధమైనవాడా! [ఇందు కల్క్యవతారము సూచితము ఇట్లీ పద్యమున దశావతారములను వర్ణితములు] మనవు = రక్షింపుము.

అలంకారము: రూపకము.

ఈ పద్య వ్యాఖ్యలో శబ్దార్థాలు ఏ పదానికి ఆ పదంగా కాక, పదబంధానికి ఇచ్చి, పద్యభావాన్ని అవేళ్ళలో ఇచ్చారు. దశావతారాలను తెలియజేసే ఈ పద్య వ్యాఖ్య పాఠకుడికి పద్యార్థాన్ని స్పష్టపరుస్తుంది. టిప్పణికలను

కూడా క్రోడీకరిస్తూ వెలువడం వల్ల పత్రికకు పూర్ణటీకా స్వరూపం కూడా విశదమవుతుంది. ఈ పాండురంగమాహాత్మ్య వ్యాఖ్యలలో పాటూరు రామకృష్ణారావుగారి వ్యాసం పూర్ణమైనదిగా కాగా బులుసు వారి వ్యాఖ్య విలువైన స్థానం పొందగలదు.

## 17. నిరంకుశోపాఖ్యాన వ్యాఖ్య :

కందుకూరి రుద్రకవి రచించిన ఈ నిరంకుశోపాఖ్యానములోని ఇతివృత్తం తెనాలి రామకృష్ణుని పాండురంగ మహాత్మ్యంలోని నిగమశర్మ కథను పోలి ఉంటుంది. ఈ కావ్యాన్ని రుద్రకవి, కందుకూరి గ్రామంలో వెలసిన సోమేశ్వరునికి అంకితమిచ్చినాడు. ఈ ప్రబంధంలో వేశ్యమాట కృత్యాలు, క్రౌర్యం, నిరంకుశుడు. జీర్ణ దేవాలయంలో శివలింగాన్ని చూసి తనతో జూదమాడరమ్మని బలవంతపెట్టడం వంటి ఘట్టాలు హృద్యమైనవి. ఈ కావ్యశైలి సరసమై, ప్రౌఢ సంస్కృత రీతులు, జాతీయాలు, వర్ణనలు మొదలైనవి రమణీయంగా ఉండటం వల్ల దీనిని ప్రబంధంగా గుర్తించవచ్చు. ఇది 4 ఆశ్వాసాల కావ్యం. దీనికి స్వర్ణ సుబ్రహ్మణ్య కవి, సుధాతరంగిణీ వ్యాఖ్య వ్రాసారు.

1951లో ఆంధ్ర శిల్ప కళా పరిషత్తు వారు 328 పుటలలో ముద్రించారు. వ్యాఖ్యలో సుమారు 210 గ్రంథాల దాకా ఉద్ధరింపబడ్డాయి.

ఈ విధంగా 'పండిత అభిప్రాయములు' అన్న శీర్షికలో చెళ్ళ పిచ్చయ్య శాస్త్రిగారు ఈ వ్యాఖ్యానాన్ని సూక్తి పేర్కొన్నారు.

---

"......'నిరంకుశోపాఖ్యానము' స్వతంత్ర కావ్యములలో చేరినది. ఇమ్మహాకావ్యమునకు సుధాతరంగిణీ వ్యాఖ్య వ్యాఖ్య' (స్వర్గ సుబ్రహ్మణ్య కవి కర్తృక) యుభయ వాఙ్మయ రసపిపాసకుల వారను భావింపదగి యున్నది. ఇందు సందర్భోచితముగా వివిధ నిఘంటువులు, వ్యాకరణాలంకారాది శాస్త్రములు, సకల రీత్యాభినయ భరత కళాలక్షణ గ్రంథములు, పెక్కులు ఉదాహరింపబడినవి. "కవిసమయములు" "త్రిక్కుల సాదృశ్యాలు" "కవి హృదయము" "లోకోక్తులు" 'న్యాయములు' మున్నగు కవితా సామగ్రి సమగ్రముగా హృదయంగమముగా వివరించి సంధానింపబడినవి. ....మరియు నీ వ్యాఖ్య వ్యాఖ్యాతకుగల భాషాభివృద్ధియందలి నిరంతరాభినివేశము,

వన్నె మిత్తు బహుగ్రంథ పర్యవలోకనము ప్రకటించు చున్నది..."
ఈ వ్యాఖ్యాన విధానాన్ని అంతర్గతంగా చూస్తే పెచ్చియ్య శాస్త్రి గారు చెప్పిన మాటలు అక్షర సత్యాలని తెలుస్తుంది. ఈ వ్యాఖ్యలో అర్థము, తాత్పర్యము యన్న శీర్షికలున్నాయి. సులభమైన సరళమైన పదాలకు అర్థాలు ఇవ్వక, కఠిన పదాలకే అర్థాలు ఇచ్చారు. అర్థాలు ఇస్తూనే సాధు శబ్ద నిర్ణయం, ఇతర కవి ప్రయోగాలు, శబ్దాలంకార, అర్థాలంకారాలు, ఛందో లక్షణం, సమన్వయం, వ్యాకరణాలు, నిఘంటువుల ప్రమాణం మొదలైన విషయాలతో సమగ్ర వ్యాఖ్య వెలయించారు. ఈ కారణంగా ఈ వ్యాఖ్య వ్యాఖ్యాన సంప్రదాయంలో వికాసానికి దోహదపడుతుంది. ఈ వ్యాఖ్యాన విధానం ఈ విధంగా ఉంది.

ఈ క్రింది పద్యం నిరంకుశుడు జన్మించినందు ముద్రబ్రాహ్మణుడు ఆనందించిన వైనాన్ని వర్ణిస్తుంది. ఈ పద్యమూ, సుబ్రహ్మణ్య కవి వ్యాఖ్య రెండూ శ్రేష్ఠమైనవే.

" వైదిక శేఖరునకు, బు
ధోదయ కాలమ్మునందు నుద్భవమలె
మే దురపుల కాంకురములు

మోదారంభంబునకును మొలకలువాఱెన్ (1ఆ. 88పద్యం)

అ॥ వైదిక శేఖరునకున్ = వేదమునభ్యసించిన వారిలో శ్రేష్ఠుడయిన యజ్ఞసురశర్మకు, పుత్రోదయకాలమ్మునందున్ = కొడుకు పుట్టినట్టి సమయమున, ఉద్భావములు = పుట్టినవి.

తా= అయినట్టి, మేదురపులకాంకురములు - దట్టమైన గగుర్పాటు యొక్క మొలకలు, ఉదా: "వ. మేనంబుల కలిప్పులుం బొడమెను" స్వా.మ. మోదారంభమునకును = సంతోషముయొక్క మొదలికి, మొలకలువాఱెన్ = అంకురములెత్తెను అనునట్లుండెను.

ఈ పద్యమున 'కాలమ్ము' అను ప్రయోగమునకు "సూ. స్యాదమహతాం విభక్తౌ నోఽశ్చము. అదుపరి పునర్వు బాహ్యుచాం "నన్న" "సూ. మూర్ధన్యాదిక శబ్దే భోగము బాహ్యులంచ అష్వరం. చెపరే మస్యబిందు స్వాప్యన్త్వపరే మ్రుళానం భవేత్."

అథ! మొలకలువాఱెన్' అను ప్రయోగమునకు "సూ. క్విబన్త ధృనన్య శబ్దస్య లాదుతాగ్ర ర్షేవ్య వక్షతః" అథ. ఉదా: "ఎ. శే. కమలషండంబు నాగలోకంబు దరిరు, బాన్సు కల్యాణమున జవలు లానసంబు, నింటులుపలువాఱె "నిర్వధవు, గూర్తి' గొనరు చున్న విరాఱె" స్వా.మ. 'హా' అనుటకు

"సూ యాయురవ్యర్థ క్రతమా" శబ్దబం. ఇందు 'పులకాంకురములు మొదారంభమునకు, మొలకలు వారెనో" అనుటచే నుత్ప్రేక్షాలంకారము. "సంభావనమథోత్ప్రేక్షా ప్రకృతస్య సమేనయత్" కా.ప్ర.

ఉ॥ వేదాధ్యయన పరులలో శ్రేష్ఠుడయిన యాసురశర్మకు సుతుడు జన్మించిన కాలమున, బుట్టిన గగుర్పాటు తనయానందమున కంకురములవలె నుండును.

ఈ కంద పద్యానికి గల వ్యాఖ్యలో ప్రతి పదానికీ అర్థాలే గాక; ఆయాపదాల పద్య భావాన్ని నిర్దుష్టపరచిన విధానాన్ని, పదసార్థకతను, సాధుశబ్దార్థ నిర్ణయానికై సంస్కృతాంధ్ర వ్యాకరణ ప్రమాణాలు; ఇతర ప్రామాణిక కవి ప్రయోగాలు చూపారు. ఆలంకారికంగా కూడా ఈపద్యాన్ని విశ్లేషించవచ్చు. కొన్ని పద్యాలకు అలంకార వివరాలు విశ్లేషించి శాస్త్రీయమైన వ్యాఖ్య వ్రాశారు. వ్యాఖ్యకు గ్రహించిన భాష గ్రాంథికం. ఈ వ్యాఖ్య ఈ కావ్యానికి నిర్దుష్టమైనది.

## 18. సారంగధర చరిత్ర విశేషాలు:

దక్షిణాంధ్రయుగ కవులలో అనుమానికమ్ము చెప్పదగినవాడు చేమకూర వేంకటకవి. ఇతని ప్రథమ రచన సారంగధర చరిత్రము. "ఇది శృంగార రసాభాసముతో కూడి వస్తు స్వభావమును బట్టి కొంత జుగుప్స కలిగించుచున్నది." (ఆంధ్ర వాఙ్మయ చరిత్ర 163) అని దివాకర్ల వెంకటావధాని అన్నారు. రాజరాజ నరేంద్రుని భార్య చిత్రాంగి తన సవతి కుమారుడైన సారంగధరుని వలచి, వలపింప ప్రయత్నించిన కథే ఈ కావ్య ఇతివృత్తం. చేమకూర వారి ఈ సందర్భంలో కాళిదాసు కథా వైచిత్రిని పాటించారనవచ్చు. కాళిదాసు 'అభిజ్ఞాన శాకుంతలం'లో దుష్యంతుడు శకుంతలను దుర్వాసుని శాపకారణంగా మరచినట్లు కథ చిత్రించారు. ఇదే విధంగా చేమకూర వారు చిత్రాంగి సారంగధరుని భార్య అవుతున్నట్లు భావించి మాటామాటగా, చివరకు వృద్ధరాజు పత్ని అయినట్లు సన్నివేశాన్ని కల్పించి ఆమె పట్ల కొంత సానుభూతి కలిగే విధంగా చిత్రించారు.

సారంగధర చరిత్రకు ఆశ్వాసాంత, అంత పద్య గద్యాలు లేకపోవడంతో ముద్రణ కర్తలు విజయవిలాస ఆశ్వాసాంత్యాంత పద్యగద్యాలతో ఈ కావ్యాన్ని ముద్రించారు.

ఈ కావ్యానికి గల వ్యాఖ్యలు.

1. వేదం వేంకటరాయ శాస్త్రి వ్యాఖ్య
2. దీపాల పిచ్చయ్య శాస్త్రి వ్యాఖ్య
3. వావిళ్ల రామ స్వామి శాస్త్రులు అండ్ సన్స్ వారి ముద్రా వ్యాఖ్య

**వేదం వేంకటరాయశాస్త్రి వ్యాఖ్య:**

సారంగధర చరిత్రకు శాస్త్రిగారు వ్రాసిన టీక అతి సూక్ష్మమైనది. ఈ చిన్న టీకపై వెలసిన విమర్శల వర్షాన్ని దగ్గర చేరిస్తే సముద్రమంత కాగలదు. వేదం వారి వ్యాఖ్యానాలపై ధ్వజమెత్తిన వారిలో తాపీ ధర్మారావుగారు, దీపాల పిచ్చయ్య శాస్త్రిగారు ముఖ్యులు. వేదం వేంకటరాయ శాస్త్రి గారి సారంగధర చరిత్ర లఘు టీక మీద, శాస్త్రి గారి వ్యాఖ్యానాల మీద దీపాల పిచ్చయ్య శాస్త్రి గారు దుమ్మెత్తిపోశారన వచ్చు. పిచ్చయ్య శాస్త్రిగారి మాటలు ఇవి..

"వారి ప్రతిలో నాబుద్ధికి తోచ కల్పిన పాఠదోషములు 510. వారి టీకలో నాదృష్టి కందిన అర్థదోషములు 385. వెరసి 895. ఒక అయిదింటు మాట కేమి 900 అనండి అసలు పద్యసంఖ్య ఆరు వందల యెనభై లెక్క చేసుమండీ." (జటకాశి 11 పు. పీఠిక) ఇంకా ఈవిధంగా అన్నారు. "అసలు పద్యములు 689. అందులో 90 కి వ్యాఖ్యానము లేనేలేదు. 471 కి లఘుటీక ఒకటి-రెండు పదములలోనే ముగిసినది. మిగిలిన 128 పద్యములకు మాత్రమే కొంచెము విపులమైన టీక, ఆ కొంచెము టీకలోను వేసిన తప్పులు 385." (జటకాశి పీఠిక పు 15)

ఈ పై మాటలు బట్టి వేదంవారి సారంగధర చరిత్రల లఘుటీక ఎంతలోప భూయిష్ఠమైనదో తెలుస్తుంది. అయితే వేదంవారి పాండిత్యంపై నమ్మకం విశ్వాసమున్న దీ.వ. శాస్త్రి గారితో సహా, ఎల్లరూ ఈటీక వేదంవారిది కాదనే వాదిస్తారు. ఏది ఏమైనా ఈ లఘుటీకతో ఈ కావ్య స్వరూపం ఇది:-

వేటపాలెం గ్రంథాలయములో ఉన్నప్రతిలో ఆద్యంత పుటలు లేవు. పుటలు 180 పై చిలుకున్నాయనవచ్చు.

ఏపద్యం క్రింద ఆపద్య టీక ఉంది.

ఇట్లు మహావన ప్రాదుర్భావంబున, తేజరిల్లి, శాస్త్రంబులు క్రోడీకరించి పురాణంబులు వ్యర్థమంబులుగా వించి.....' [౧౪, ౫౩వ] ఇందులోని ప్రాదుర్భవంబై – అని మూలంలోయుంటే శాస్త్రిగారు 'ప్రాదుర్భరంబునన్' అని ఇచ్చారు. ఈ విధమైన దోషాలను దీపాల పిచ్చయ్య శాస్త్రి గారు అనేకం చూపియున్నారు.

**దీపాల పిచ్చయ్య శాస్త్రిగారి జితకాశి వ్యాఖ్యానం :-**

వీరు వ్రాసిన సారంగధర చరిత్ర వ్యాఖ్యపేరు జితకాశి. ఈ వ్యాఖ్యకు ఆ పేరు పెట్టడానికి కారణం అర్థం కాదా శాస్త్రిగారు పేర్కొన్నారు. "నా యీ టీక 'జితకాశి' వివాదము మూలమున నుదయించినది. కావున 'జితకాశి' యనియే నామకరణము చేసితిని. జితకాశి= జయశీలము. 'జితకాశిన్= victorious, proud of victory (ఆప్టే)" (జితకాశి. పీఠిక. 77పు) అని పీఠికలో అన్నారు. ఈ మాటలు బట్టి వేదంవారి టీక, అర్థ, పరిష్కరణ మొదలైన అంగాలలో తప్పులున్నాయని స్పష్టం చెప్పారు. ఇంకా వేదం వారి పరిష్కరణాదులలో దోషాలు

ఎందుకో, ఎట్లాగో నిరూపించారు. విద్యార్థులు, పాఠకులు ఆ తప్పులనే వల్లె వేస్తారనే వ్యథతో తన వ్యాఖ్య వ్రాస్తున్నట్లు చెప్పుకున్నారు. ఈ కావ్యానికి, వ్యాఖ్య 520 పుటలు కాగా వేదం వారి వ్యాఖ్యను విమర్శిస్తూ వ్రాసిన పీఠిక పుటలు 82. దీనిని తెనాలి భారతీ ముద్రణాలయం 1942లో ముద్రించారు.

పీఠికలో పిచ్చయ్యశాస్త్రిగారు తన వ్యాఖ్యానాన్ని గూర్చి ఈ విధంగా చెప్పుకున్నారు. "..... నేనీ టీకను వాడుక భాషలోనే వ్రాసితిని. అర్థానుస్వార శకటరేఫముల గొడవ వ్యవహార భాషలో ప్రవేశపెట్టుట నా స్వమతము గాన ఆరెంటిని నే నుజ్జగించితిని."
(పీఠిక 70 పు)

ఆశ్వాసాద్యంత పద్య గద్య వ్యాఖ్యలు వ్యాఖ్యానించలేదు. తాపీ ధర్మారావుగారి విజయవిలాస వ్యాఖ్యలో ఇచ్చిన ఆశ్వాసాద్యంత పద్యగద్యలు వాటివ్యాఖ్య ఇచ్చి పాఠ భేదాలు వివరాలు ఫుట్‌నోట్సులో చెప్పుకున్నారు. కావ్య వ్యాఖ్యలో టీక, తాత్పర్యం, ప్రామాణిక కవి ప్రయోగాలు, నిఘంటు ప్రమాణాలు, అలంకారాలు, వివరణ, వేదం వారి టీక, అపపాఠాలు, చర్చ, సాధు పాఠ నిర్ణయ చర్చ మొదలైన అంశాలు ఇందులో ఉన్నాయి.

సారంగధరుని వేట సందర్భంలోని ఈ పద్యం, వ్యాఖ్య ఇది.

"  భటుఁడొకఁడు పంది పోటున
  బాటు ద్రేలిన సూటి వెట్టి పుని యదల్పన్
  కిటి దూటి ముట్టెయున్ బెడ
  నటు చిమ్మిన గ్రమ్మునాటి యావల వెడలెన్ (౪.౧౦౫)

టీక:- భటుఁ డొకఁడు = శూరుడయిన ఒక వేటకాడు,
బాటు ద్రేలిన్ = బాటున ద్రేలిక, సూటి వెట్టి = మోపు చేసి +
పంది పోటునన్ = (పందులను పొడుచు) ఈటెతో
అదల్పన్ = అదలించగా, కిటి = ఒక పంది, దూటి = పైకి దుమికి
( దూటుట - rush in to run swiftly (బ్రౌను)
ముట్టెయునన్ = తనమూతి కొనతో అటువటు జిమ్మినన్ =
ఆయీటెను నెట్టి వేయగా (అది) గ్రమ్మునాటి = ఆపంది యొక్క
వక్షమున గ్రుచ్చుకొని ఆవల వెళ్ళెన్ = ఆవలివైపుకు
వెళ్ళిపోయెను.

వేటకాడొకడు బాటున ద్రేలి మోపున
పందిఈటె పట్టుకొని ఒక పంది నదలించగా, అది యొకటి
వాని మీదికి దుమికి ఆ ఈటెను ముట్టెతో నెట్టి వేసెను.

అట్లు చెప్పుటలో ఆ ~~కా~~ టి దాని బొమ్మ మీదికి జారి గుమ్మగాని వీపులోకి వెళ్ళి పోయెను. ఆ.వి.ఆ.

శా. పా. 'దూఁటి' (దూఁటి = చొచ్చి. పూ.టీ) ధాతువు 'దూఁటు' గాని 'దూటు' కాదు. (చూ 92. వ. పద్యము క్రింద) 'చొచ్చి' అనుట కంటెను 'పైకి దుమికి' అనుట ఉచితము. పూ.ము.న 'దూఁటి' 'దూటి'గా ముద్రితమై యుండును.

శా. పా. 'బాఁకి' - బాకి నంత మాత్రమున రొమ్ములో గుచ్చు కొని అవతలికి వెళ్ళిపోవునా? ('నాటి' వం.ల.పా)

పూ. టీ - భటుఁడు = సేవకుడు

'భటుడు' అనుపదమునకు, శూరుడు (యుద్ధ వీరుడు) సేవకుడు అని రెండర్థములు ("భటుడు - A servant or a soldier" (బ్రౌను) మొదలింటి పదిని పొడిచిన 'భటుడు' శూరుడగును గాని సేవకుడు కాడు. (కందము చెప్పినవాడే కవి; పందిని పొడిచినవాడే బంటు' అని లోకోక్తి) సేవకుడుగా పనివాడు. "సేవకుడు A servant, an attendant దాసుడు - తన సేవకుడైన your obedient servant, so and so". (బ్రౌను.)

పూ.టీ. పంది పోటునన్ = బరిసె చేతను' నిఘంటువులలో
'బరిస - బరిచె అనుపదములే గాని 'బరిసి' లేదు (చూ.నే.ర)
'బరిస బడిసె యను బరిఘ మొప్పు; బరిచె యాటెయనంగ
బర। గు।గుంటకము" (ఆం.భా. 2-217) శాస్త్రి గారు
'విజయ' టీకలోగూడ 'తోమర = బరిసెలు అనియే అన్నారు.
(చూ.పు.199)
ఇంకొక తంటా :- గా.పరి. టీకలో 'పంది పోటును' బంది
పోటుగా వ్రాసినారు (చూ. పు. 31)"

ఈ విధంగా ఈ వ్యాఖ్యలో వేపాల పిచ్చయ్య
శాస్త్రిగారు కేవలం సారంగధర చరిత్రకు పూర్వ వ్యాఖ్యాతలు
ఇచ్చిన అపపాఠాలతో పాటు, ఇతర కావ్యాలలో
పరిష్కర్తలు చేసిన దోషాలను కూడా వివరిస్తూ వ్యాఖ్య
వ్రాశారు. ఈ కారణం చేతనే ఇది విలక్షణ వ్యాఖ్య
అయింది.

ఇట్లు యౌవన ప్రాదుర్భావంబున
వేదవిద్యల్ శాస్త్రంబులు క్రోడీకరించి, పురాణంబులు
సద్ధర్మంబులు గాలించి = నీతులు విస్తరంబుగా దెలిసి
గజహయ రథారోహణంబు లభ్యసించి బహువిధాయుధ

సాధనల నారితేఱి సకలవిద్యా పారీణుండయ్యెనప్పుడు"
(14.53వచ)(28వ.పాఠం)

ఇందులో 'ప్రాదుర్భావంబున' అనే పదాన్ని దీపాలవారు 'ప్రాదుర్భవంతై' అని సవరించారు. ఇంకా 'ఆరితేఱి' అనే పదాన్ని గూర్చి ఈ విధంగా పేర్కొన్నారు.

ఆరితేఱి = నిపుణుడు అన్న అర్థాన్ని ఇచ్చి ఫుట్ నోట్సులో ఈ విధంగా వివరించారు. "శాస్త్రి వేదం పాఠం, 'ఆఱితేఱి' అని అఱు = నిండు, ఆఱు = నశించు (శ.ర) ఆఱుట అనగా 'నశించుట' కావున 'ఆఱిన' విస్మృతి మరల తేఱుట వచ్చినది. 'ఆఱితేఱిన వాడొక్క మన్మథుడు తప్ప మరి యెవ్వడును లేడు. (సీ. హరికంటె సెగ కోర్చు యాఱితేఱిన వారు। పలరు, విచ్చులు యాడి ములుకు వేయ .... "విజ 3.వ..." ఈ విధంగా విజయవిలాస ప్రయోగాన్ని పేర్కొన్నారు.

ఈ విధంగా వ్యాఖ్య ఇచ్చిన తర్వాత కావ్యం చివర్లో పునస్సమీక్షలో "గ్రంథము ముద్రణమయిన తరువాత మరల పరిశీలించుటలో కొన్ని మార్పులు చేర్పులు స్ఫురించినవి. వాని నిక్కడ తెలుపుచున్నాను."

అని మరికొన్ని విషయాలు పేర్కొన్నారు. ఈవిధంగా ఈ వ్యాఖ్య సారంగధర చరిత్రకు వెలసిన వ్యాఖ్యలలోనూ ఉత్తమమైనది. తెలుగు వ్యాఖ్యాన సంప్రదాయంలోనూ శ్రేష్ఠమైనది.

**వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ ముద్రించిన వ్యాఖ్య:**

వీరు ముద్రించిన టీక ఎవరు వ్రాశారో పేర్కొనలేదు. తొలిపలుకులో విధంగా ఈటీకా స్వరూపాన్ని పేర్కొన్నారు. "..... మేము ప్రకటించు టీక సంగ్రహరూపమైనను, మూలకారుని అభిప్రాయమును వ్యక్తము చేయుటకెంతయు ఉపయుక్తమైనదని మాత్రము చెప్పగలము. ఆలంకారికలో విడువబడిన కొన్ని విషయములిందు చూపింపబడినవి." (4పు)

ఈక్రింది పద్యం శ్లేష చమత్కారానికి సంబంధం ఉంది. ఈ వ్యాఖ్యలో శ్లేషార్థాలు ఇచ్చిన విధానం; అలంకారాన్ని పరామర్శించిన తీరు; శబ్దార్థ వివరణను గమనించవచ్చు.

"అరిది యౌవనము సరసులనరి పెనరి
యెనసి శాఖోపశాఖమై యింపు మీఱి

ప్రబలి తామర తంపరై పరిఢవిల్లి
యెదుటు, గన నయ్యె వాసనా పదములగుచు (14.109)

అరిదివనా, వనులు = అపూర్వములైన వృక్ష వాటికలును, సరసులు = సరస్సులును, అనగి పెనగి = కలసి మెలసి - దగ్గఱగా నుండి, ఎనసి = ఒప్పి, శాఖోపశాఖలై = పరంపరాభివృద్ధి పొంది, ఇంపుమీఱి = అందముగా నుండి, తామర తంపరై = బలిసి పరిఢవిల్లి = ప్రకాశించి, వాస…గుచున్ = సువాసనగలుగు స్థానములగుచు, కననయ్యెన్ = కానవచ్చెను; ఇందు వనులు శాఖోపశాఖలు కల్గియున్నవనియు, సరస్సులు తామర తంపరలై యున్నవనియు క్రమముగ విశేషార్థములను గ్రహింపనగును.

అర్థాంతరము:- అరిది = ఆహా! యువ = వనులు = ఎలప్రాయమునందున్న స్త్రీపురుషులు, అనగి పెనగి = కూడి మాడి, ఎనసి = కలసి - సుఖించి, శాఖోపశాఖలై = పెక్కు తెగలుగా నేర్పడి; తామర తంపరై = కుటుంబాభివృద్ధి పొంది; పరిఢవిల్లి = ఒప్పి, వాసనాపదములగుచున్ = అతిథులకు నెలవు దగిన గొప్పస్థానములుగా నుండి కననయ్యెన్.

[ జీవకారిలో 'వాసనాపదములు = పరిమళ స్థానములు ; నివాస స్థానములు, అనాపూర్వటీక సంగతము కాదని, చెప్పబడి వాసన పదములనియే గ్రహింపబడి 'నివాసస్థాన'మను అర్థమే అర్థవ్యయమునను గ్రహింపబడినది. కాని ఆర్యోల పదము 'ఆఘ్రాపులపడు గంధవ, తేటతూరుధుండు' - అని యుండుటచే 'పరిమళము' అనునర్థము కూరగ్రాహ్యమని తెలియుచున్నది.] "

ఈవ్యాఖ్యలో శ్లేషలో రెండు అర్థాలు ఇచ్చి; ఆతరువాత 'వాసనాపదములు' శబ్దార్థాన్ని నిరూపిస్తూ జీవకారిలోని అర్థంతో పాటు; 'పరిమళము' అన్న అర్థాన్ని కూడా చెప్పారు.

కొన్ని చోట్ల జీవకారి వ్యాఖ్యలోని పాఠాలను; అన్వయములను ఖండించడం కూడా జరిగింది.

" కనిసోత్త్రే ఘరి పుండరీకసనదిగ్ర స్తత్రుబ వ్యక్తదం
ఆని కాయెగాలటమేల్ నిరాకుల సముద్భూతాంబుతై వర్తిలన్...."
(౧౬.౮౭.ప)

ఈ పద్యంలోని 'వర్తిలన్' అన్న పదాన్ని జీవకారి వ్యాఖ్య 'వర్తిలెన్' గా మార్చిందన్నారు. 'వర్తిలెన్' సమాపక క్రియయనీ;

వర్తిలన్ క్రియకు బాల్యాలపద్యంలో అన్వయం లేదు. కనుక 'వర్తివెన్' అని పఠించవలసిన అవసరం లేదని వ్యాఖ్యానించారు.

"పులుగులార్లు నెల నంటు....." (14.62 ప)

ఇందులోని చెకుర్ల పేకలు = చెరచిన యాకులు అనే అర్థాన్ని జిల్కాని వ్యాఖ్య ఇచ్చిందన్నారు. పేకలు అంటే మాత్రం ఆకులు కాదనే శ్రీకాళహస్తి మహాత్మ్యంలో 'బసరుపాటిల తేకి పేకగాంగ" అన్న పద్యాన్ని ప్రమాణంగా ఇచ్చారు. పేకలు శబ్దార్థం ఆకులు కాదని జిల్కాని వ్యాఖ్యను ఖండించారు. ఈవిధంగా ఈ వ్యాఖ్య వున్న వ్యాఖ్య విమర్శలో కూడి లఘు వ్యాఖ్యగా వ్రాయబడింది. ఈ వ్యాఖ్య ఏ పద్యం క్రింద ఆ పద్యానికే వ్యాఖ్య ఉంటే బాగుండేది.

## 19. విజయ విలాస వ్యాఖ్యలు:

చేమకూర వేంకటకవి రచించిన విజయ విలాస ప్రబంధం తెలుగు సరస్వతికి అపూర్వ అలంకారం. విజయుడు, ప్రౌఢయైన ఉలూచిని, ముగ్ధ అయిన చిత్రాంగదను, మధ్య నాయిక అయిన సుభద్రను వివాహమాడి సాగించిన విలాసం మూడు ఆశ్వాసాలలో వర్ణించబడింది.

ఈ ప్రబంధంలోని సంవిధాన శిల్పాన్ని జి.వి.యస్ గారు ఈ విధంగా విశ్లేషించారు. "ముగ్ధ ప్రౌఢ మారటానికి కొంత కాలం పడుతుంది. మధ్య లక్షణాల మీద ప్రౌఢగా పరిణమిస్తుంది. ప్రౌఢ శృంగారంలో ప్రారంభమైన కావ్యం మధ్య శృంగారంలో ముగియటం, ఈ రెండింటికి వారధిగా ముగ్ధా శృంగారం నిబంధింపబడటం. ఇందులోని సంవిధాన కల్పం." [సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు 219పు]

ముగ్గురు నాయికలతో చేమకూర విజయుని విలాసాన్ని శ్లేష శృంగార కావ్యంగా మలచిన తీరు ప్రశంసనీయం ఇందులో రసపోషణకు ఏ మాత్రం లోటు లేకుండా సరసమనోహరమైన వర్ణనలు, మధుర గంభీర భావాలు, శ్లేషోక్తికి వక్రోక్తి అందంగా నిలపడం, చక్కని మనోహరమైన శబ్దాలంకారాలు, మాట ఒడుపులు, విరుపులు, చమత్కృతులను గుప్పిస్తూ అందరి మనస్సును రంజింపజేయగల ప్రబంధం ఇది. ఈ కావ్య సౌందర్యానికి ముగ్ధులైన తాపీ ధర్మారావు గారు, వేదం వారి వ్యాఖ్యకు వ్యాఖ్యయనీ, హృదయోల్లాసమనే సమగ్రమైన వ్యాఖ్యలు వ్రాశారు. ఈ కావ్యానికి మూడు వ్యాఖ్యలు ప్రసిద్ధమైనవి.

1. వేదం వేంకట రాయ శాస్త్రి వ్యాఖ్య
2. బులుసు వేంకట రమణయ్య వ్యాఖ్య
3. తాపీ ధర్మారావు హృదయోల్లాస వ్యాఖ్య

బూరాటి అప్పయ్య గారు కూడా ఈ ప్రబంధానికి వ్యాఖ్య వ్రాశారు. కాని అది ముద్రింపబడలేదు.

**వేదం వేంకటరాయ శాస్త్రి వ్యాఖ్య:**

వేదం వేంకటరాయ శాస్త్రిగారు వ్రాసిన విజయవిలాస వ్యాఖ్యను 1948లో వేదం వేంకటరాయ శాస్త్రి అండ్ బ్రదర్స్ చెన్నపురి వారు 228 పుటలతో ప్రచురించారు. ఈ వ్యాఖ్య పదచ్ఛేదములతో పద్య సంఖ్యతో ఇవ్వబడింది. ఈ కావ్య వ్యాఖ్య సారంగధర చరిత్రకు వేదంవారు వ్రాసిన వ్యాఖ్య అంత సామాన్యంగా లేదు కానీ, ఆముక్తమాల్యద వ్యాఖ్యవలె సంపూర్ణంగానూ ఉత్తమంగానూ లేదు. అవసరమైన పదాలకే అర్థాలు ఇచ్చారు. అదే విధంగా కొన్ని పద్యాలకే భావం ఇచ్చారు. కావ్యచమత్కారాలు అన్నిచోట్ల తెలుపలేదు. అలంకారాలు పేర్కొనలేదు. శ్లేషను వివరించలేదు. కొన్ని చోట్లనే ప్రామాణిక కవి ప్రయోగాలు చూపారు.

## బులుసు వేంకట రమణయ్య వ్యాఖ్య:

విజయవిలాసానికి వేదం వెంకట రాయశాస్త్రి
గారి వ్యాఖ్య తర్వాత ముద్రించబడిన సమగ్ర వ్యాఖ్య
బులుసు వెంకట రమణయ్య గారి ముకుర వ్యాఖ్య.
ఈ వ్యాఖ్య 1952లో వావిళ్ళ రామస్వామి అండ్ సన్స్
చెన్నపురి వారు 428 పుటలలో ముద్రించారు. విజ్ఞప్తి
vii పుటలలో వెంకట రమణయ్యగారు ఈ వ్యాఖ్య
వ్రాయడానికిగల కారణాలను ఈ విధంగా చెప్తున్నారు.
"190 లో శ్రీ వేదం వెంకట రాయ శాస్త్రులు గారు నిర్ణయించిన
పాఠములు వారి వ్యాఖ్య ప్రతిలో మారిపోయినవి. శ్రీవారు
వారి సవ్యాఖ్యప్రతి స్థాయిత్వములలో గూడి యున్నది. కొన్ని
పద్యములందు లుప్తములైనవి. ఆ వ్యాఖ్యానము వ్యాఖ్యాన
సాపేక్షమై, కొత్త హృదయము నాటిన 80 చోట్లలో నే మాత్రం
ఉపయోగింపకున్నది. శ్రీ వెంకటరాయ శాస్త్రులు గారి టీక
సమగ్రముగ గాక, చాలచోట్ల కఠిన విషయములను వెలసి
కొనుటకు మాత్రము ఉపయోగించునట్లు విద్వద్రహస్యమై
యుండుటచే సామాన్య జ్ఞానముగల జిజ్ఞాసువుల కంత కుదిరిన

విపులమగు వ్యాఖ్య ఆవశ్యకమయి యున్నది....” ఈవిధంగా వేదం వారి వ్యాఖ్య సర్వజన రంజకం కాదని సూచించారు. అయితే వేదం వారి వ్యాఖ్యను కొంత వరకు సమర్థిస్తున్నట్లు వీరి మాటల్లో తెలుస్తుంది. ఏదిఏమైనా వేదం వారి వ్యాఖ్య సమగ్రమైంది కాదని, విజయవిలాసానికి వ్యాఖ్యాన అపేక్ష ఉందని గ్రహించి బులుసువారు ఈ వ్యాఖ్య వ్రాశారు.

ఈ వ్యాఖ్యాన విధానం ఇలా ఉంది. టీక, తాత్పర్యం, విశేషాంశాలు, అలంకారము అన్న శీర్షికలున్నాయి.

సుభద్ర అర్జునుని (యతిరూపంలోని) గుర్తించిన తరువాతి ఆమె మనోభావాలు తెలియజెప్పే ఈ వ్యాఖ్య ఇది.

“ నాలోని యతి నీలకచ నవ్వు మొగంబులేమి కొంచె వంచియుం
తే వెలి నివ్వెఱగున్ మునిఁగి యాతని బాహ్యనిగా నాకించుమున్,
భావము కందళించి యును నమ్మక యమ్మక చెల్లి! యారకే
సవతులనర్పుచుంటి' నని సిగ్గున దిగ్గున లేచి పోవగన్ (176 పద్య. 265పు)

టీక: నాతిని = అని యతడు పలుకగా విని, ఆ నీలకచ = యతి(లు) నల్లని తల వెంట్రుకలు కలయ సుభద్ర, నవ్వుమొగంబు: నవ్వుతో గూడిన తన ముఖమును అట = ఆవైపు కాంచవంచి,

ఎంతేన్, వెఱన్ = ఎక్కువైన భయము నందను, నివ్వెఱన్ =
ఆశ్చర్యము నందును, మునిఁగి, ఈతనిన్ = ఈ యోగిని,
పార్థనిగాఁన్ = అర్జునునిగా మునె్ = ఇదివఱకు, కాంచ = కాంచ
వఱకును, భావమునన్ = మనస్సునందు, తలంతుయును = అనుకొని
యున్నాను, నమ్మక = నమ్మక లేక, అమ్మక చెల్ల = ఆహాహా!
ఔరకే = యథార్థమేఱు! గకయే, సేవలు ఒనర్చుచుంటిని = సేవలు
చేయుచుంటిని, అని = అనియనుకొని, సిగ్గునన్ = సిగ్గుతో,
కిగ్గునన్ = వాటేయున, అంది పద్యములకు నన్వయము."

ఈ పద్యాలకు ప్రత్యేకించి తాత్పర్యం అవసరం
లేదనుకున్నారేమో, తాత్పర్యం ఇవ్వలేదు. వేదం వారు
పేర్కొన్న శబ్దార్థాల కన్నా ఎక్కువ పదాలకు అన్వయం
ఇచ్చారు. వారి కొన్ని వాక్యాలలో అలంకారాలు పేర్కొన్నారు.
బాపే వారు ఈ పద్య వ్యాఖ్య ఇంకా వివరంగా ఇచ్చారు.
చూడు (వ్యా. వ్యా. పు)

**బాపే ధర్మారావు హృదయోల్లాస వ్యాఖ్య:**

విజయ విలాసానికి గల వ్యాఖ్యలలో
శ్రేష్ఠమైనది, ప్రామాణికమైనది బాపే ధర్మారావు గారి

హృదయోల్లాస వ్యాఖ్య. ధర్మారావు గారు పూర్వపు వ్యాఖ్యాతలు చూపని విశేషాలమీద, అందచందాలమీదా, అర్థ వివరణాలమీద దృష్టిని కేంద్రీకరించి కవిహృదయం ఆవిష్కృతమయ్యే సాధుపాఠ నిర్ణయాలు పూర్వపు వ్యాఖ్యానాలలోని దోషాలు తెలియజేస్తూ సరియైన వ్యాఖ్యానం అందజేయడమే తన లక్ష్యంగా భావించారు.

కవి తన కావ్యంలో ఆవిష్కరించిన సౌందర్యాన్ని వ్యాఖ్యాత సన్మార్గంలో పాఠకులకు అందజేయడమే ధ్యేయం. ఈ కారణం చేతనే అప్పే ధర్మారావు గారు వేదం వెంకటరాయ శాస్త్రిగారి వ్యాఖ్యలోని దోషాలను, ఇతర వ్యాఖ్యాతలు చేసిన తప్పులను చూపి సాధు మార్గాన్ని సూచించారు.

అప్పే ధర్మారావు గారి హృదయోల్లాస వ్యాఖ్య 1988లో 670 పుటలలో విశిష్టరచనలలో ముద్రింపబడింది.

ఈ వ్యాఖ్యానంలో అర్థము, తాత్పర్యము, విశేషాలు, చమత్కృతులు, పాఠాంతరాలు, అలంకారము, మొదలైన శీర్షికలతో వివరణ ఉంది. ఛందస్సు, వ్యాకరణాంశాలు

ఎక్కువగా వివరించక, సాధుపాఠనిర్ణయాన్నే, అర్థనిర్ణయాన్నే నిఘంటు ఇతర ప్రామాణిక కవి ప్రయోగాలను ఎక్కువగా వివరించారు.

శ్లేష సౌందర్యాన్ని, భావ, పద సౌందర్యాలను, పదసార్థకతను వివరిస్తూ పూర్వ వ్యాఖ్యానాల దోషాలు తెలిపి, సాధుపాఠాన్ని ప్రామాణికంగా నిరూపిస్తూ వ్యాఖ్యానించ డమే ఈ వ్యాఖ్యాన అంతర్విధానం, లక్ష్యం.

అర్జునుడు తన్ను గూర్చి సుభద్రతో చెప్పుకున్నప్పుడు సుభద్ర ప్రవర్తనను తెలియజేసే ఈ పద్య వ్యాఖ్య, వేదం వారి వ్యాఖ్యను విమర్శిస్తూ ప్రామాణిక భావాన్ని నిరూపిస్తోంది.

"నా విని యా వినీల కచ నవ్వు మొగంబున తోడ వంచియుం
తే వెలినివ్వెఱన్ మనసి,గి "యూతని, బొర్జునగా నూరించుటమున్
భూవకు నం వలంచుటయును నమ్మక యుమ్మక చెల్లి! యూరకే
సేవలొనర్చు చుండు" నని సిగ్గున దిగ్గన వాలె పోకగన్ (2ఆ.176ప)

అర్థము:- నాన్ = అని చెప్పగా, ఆ వినీలకచ = మిక్కిలి నల్లని ముంగురులు కలది, ఆ సుభద్ర, నవ్వు మొగంబు = సంతోషముతో

కూడిన తన ముఖమును, అటు కొంత వంచి, ఎంతేనన్ = ఎక్కువైన, వెలనివ్వెఱన్ = భయముతో కూడిన ఆశ్చర్యముతో, మునియై, (ఇట్లు తన మనస్సులో అను కొన్నది.) "ఈలనినన్ = ఈ యతిని, పార్థునిగాన్ = అర్జునునిగా, మున్ = ఇంతకు ముందు, భావమునన్ = మనసులో, ఒకించుక = కొంచెము, తలంచియును = అనుకొనికూడా, నమ్మక = నమ్మకము కలుగక, అమ్మక చెల్ల = అయ్యో! ఊరక = నిష్ప్రయోజనముగనే, సకల, ఒనర్చుచుంటిని" అని (తలంచి) సిగ్గునన్, డిగ్గనన్ = ఉన్నపాటున, లేచి, పోవగన్ = పోవుచుండగా...

తాత్పర్యము: ఆ మాటలు విని, సుభద్ర, భయముతో కూడిన ఆశ్చర్యముతో, "అయ్యో! అర్జునుడని అనుమానించి కూడా, ఇన్నాళ్ళు వృథాగా సేవ చేశాన్" అని సిగ్గుతో దిగ్గున లేచి పోతూగా ...

విశేషము:- పద్యములో మొదటి రెండు పాదాలు నాలుగు యతులే అన్నీ, తవెల, నివ్వెల అను ప్రాసలతో ఆరంభించాడు. తరువాత రెండు పాదాలలోను. చివరను నమ్మక - అమ్మక అనేన్ని సిగ్గున - డిగ్గన అన్నాడు. పద్య రచనలో ఇదొక సొగసు.

అర్జునుడు నేనే అర్జునుడని చెప్పగానే సుభద్రకు సంతోషమూ, సిగ్గూ భయమూ, ఆశ్చర్యమూ అన్నీ కలగడం చూపారు - సంతోషముతో నవ్వింది, సిగ్గుతో తలవంచుకుంది, ఎవరేమనుకుంటారో అని భయము. ఈ సన్నివేశమంతా ఇలాగ జరగడానికి ఆశ్చర్యము.

పై 139వ పద్యంలో తాను మానించి కూడా నమ్మక ఊరకే సేవ చేశానే అన్న సిగ్గుతో దిగ్గన లేచి పోయింది."

ఈ విధంగా ఈ వ్యాఖ్యలో సుభద్రలో కలిగిన ప్రతి మనోభావాన్ని చెప్పను విశ్లేషించారు. వ్యాఖ్య పద్య సందర్భాన్ని పద్య హృదయాన్ని వ్యక్త పరుస్తుంది.

శబ్దార్థ నిర్ణయంలో ధర్మారావు గారు ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఉదాహరణ.. కాక పద్యం.....

కన్నె నగుమోముతోడం/బున్నమ చందురుని సాటి/బోలప వచ్చున్
నెన్నుదురు తోడ మారో/ని మున్నందము/జూడ లేక మోవకయున్నన్
(14.197 ప)

ఈ పద్యానికి అర్థాలు ఇచ్చి, విశేషాలను రెండు పెద్ద పుటలలో వివరించారు. ఇందులో ముఖ్యమైనది: 'లేక మోవకయున్నన్' అనే శబ్ద స్వరూపం, శబ్దార్థాలలో ఈ శబ్దార్థం ఇది. లేక మోవకయున్నన్ = (ఓడిపోయి). లేక మోసిన అవమానము పాలు కాక. ఉండి ఉంటే" అని. విశేషంలో..!' ఈ చిన్న పద్యం కూడా పండితులనూ, పరిష్కర్తలనూ, వ్యాఖ్యాతలనూ మూడు వందల సంవత్సరాలకు పైగా చికాకుపాలు చేసింది. జూలూరు వారు, నోరి వారు, వేదము వారు, బులుసు వారు అసంతృప్తి కరమయిన (అసందర్భమయిన అని అనవచ్చునేమో) అర్థాలు చెప్పి తప్పించుకోవలసి వచ్చింది." అన్నారు. ఈ పదానికి జూలూరి వారు – 'లేకయనగా బాలు, కన్ను, అది మోసే పనికి ఏర్పడక పోయి నట్టయితే'...అని, శబ్దరత్నాకరం — 'లేక = బాలు' అర్థం ఇచ్చి కవి ప్రయోగము ఈ లేకను లేకగా ఇచ్చారన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వేదం వారు "బాలు మోయు పనిని (బరువా వేరని) చేయకున్న యెడల---" ఈ విధంగా ఇతర వ్యాఖ్యాతల అభిప్రాయాలు పేర్కొని, చేమకూర వారి ఈ పద ప్రయోగంగా

మరో పద్యానికి చెప్పిన అర్థాన్ని ఈవిధంగా సాధించారు. మూడవ ఆశ్వాసంలో అర్జునుడికి సారథ్యం వహించిన సుభద్రకు గాయం తగిలిన సందర్భంలో....

“ఒకించుక రేక మోవని....” అనే పద్యంలో రేకయంటే ఆయుధం వల్ల గలిగిన గంటు, గాయము అని చెప్పిన మరికొన్ని ప్రమాణాలు చూపారు. ఇట్టి వ్యాఖ్య ప్రతి పద్యానికి ఉన్నది.

ఈవిధంగా ఉన్న ఈవ్యాఖ్య కవి హృదయాన్ని ఆవిష్కరించే సంపూర్ణ వ్యాఖ్య. అందుకే వ్యాఖ్యాత దీనికి హృదయోల్లాసము అని పేరు పెట్టాడు. తెలుగు వ్యాఖ్యాన చరిత్రలో వ్యాఖ్యకుగల స్థానాన్ని ఈవ్యాఖ్యల లక్ష్యాన్ని ఏటుకూరి ప్రసాద్ గారు ఈవిధంగా చెప్తున్నారు.

“బాపిరాజు తమ వ్యాఖ్యకు హృదయోల్లాసమంటూ పేరు పెట్టడంలో కవి హృదయాన్ని ఆవిష్కరిస్తాననీ, పాఠకుల హృదయాలను అలరిస్తాననీ అంటున్నారనవచ్చు. లేదా నన్నెచోడుని ఉంచి తమ హృదయానికి ఉల్లాసంగా కారణ వ్యాఖ్యని ఈ పేరులో వెల్లడించి ఉంటారనవచ్చు. ఉల్లాసమంటే

అధ్యాయమన్న అర్థమూ ఉంది. పాఠకుల దృష్టిలో తెలుగు కావ్య వ్యాఖ్యాన చరిత్రలో ఇలాగ నూతనాధ్యాయం అన్న అర్థం స్ఫురింప చేయడం కూడ వారి ఆశయమే. దీనికితోడు ఉల్లాసమంటే ఇలాగ యజితే, చమత్కార కవి హృదయాన్ని...

(టాపీ ధర్మారావు జీవితం – రచనలు పుట 559, 560)

" . . . – – – . జీవిత లక్ష్యంగా, తపస్సుగా చేసిన ఈ వ్యాఖ్యానం వల్ల తెలుగు సాహిత్యజనం నోళ్ళలో విజయ విలాసానికి – టాపీ పర్యాయపదంగా ఉంటుంది." అన్నారు. ప్రామాణికమైన, సంపూర్ణమైన వ్యాఖ్యాన పరంపరలో ఈ హృదయోల్లాస వ్యాఖ్య ఒకటిగా రాణింపగలదు.

## ౧. చంద్రికా పరిణయవ్యాఖ్య.

జటప్రోలు సంస్థానాధిపతులైన సురభి మాధవరాయ ప్రభువు రచించిన ఈ చంద్రికా పరిణయ ప్రబంధం ఆరు ఆశ్వాసాలు కలది. చంద్రికా పరిణయమన్న ప్రబంధం ఒకటి బాలసరస్వతి కూడా వ్రాశాడు. అందులో కాశీరాజు కుమారుడు చంద్రికను భీముడు వివాహమాడిన ఇతివృత్తం ఉంది. కానీ మాధవరాయ కృతియైన ఈ చంద్రికా పరిణయంలో చంద్రికాసుచంద్రుల వివాహం వర్ణింపబడింది. ఈ కావ్యం శైలిపరంగా చూస్తే పిల్లవసుచరిత్రలలో ఒకటిగా అనిపిస్తుంది. శ్లేష, యమకాలంకారాలు వంటి శబ్దాలంకారాలు ఈ కావ్యంలో అనేకం ఉన్నాయి. వీటినిబట్టి చూస్తే మాధవరాయ ప్రభువు పాండిత్యపాటవాలు, ప్రతిభ ప్రశంసనీయము.

ఈప్రబంధానికి అ. శేషశాస్త్రులు, వె. సదాశివశాస్త్రులు కలసి శరదాగమ. వ్యాఖ్య వ్రాశారు. 1904లో ఆనందప్రెస్ మద్రాసు వారు 642 పుటలలో ముద్రించారు. కావ్యాంతంలో శుద్ధాశుద్ధ పద పత్రం కూడా ఉంది.

ఈ వ్యాఖ్యలో టీక అన్వయముఖంగా సాగింది. తాత్పర్యం ఇవ్వలేదు. వ్యాకరణ, కోశ, ఆలంకారిక, ప్రమాణాలు చూపారు.

సుబాహుడు జైత్రయాత్రకు బయలు దేరినప్పుడు మ్రోగిన భేరీ ధ్వనిని వర్ణించే ఈ పద్య; పద్య వ్యాఖ్య ఈ విధంగా ఉన్నాయి.

"గళదర్గళంబు। బనేచరజన రక్షాదక్ష గోత్రంబు। బా
చలదుర్వీవలయంబు ఘనరుద ఖిలాశాకంబు భిద్యన్నభ
స్స్థలమై ఘూర్ణము భ్రశ్యద్వృక్షమురగ వ్యగ్రాసనాంబునై
యలరెం దన్నవిపాల జైత్రగమ బంభారావ మప్పట్టునన్"
(12. 151)

టీ: అప్పట్టునన్= ఆసమయమందు; తన్నవిపాల జైత్ర గమ బంభారావము - తన్నివిపాల - ఆ సుబాహుని యొక్క, జైత్ర = జయార్థమైన, గమ = ప్రస్థాన సూచకమగు 'ప్రస్థానం గమనం గమః' అని యమరుడు, బంభా = భేరి యొక్క, 'పటహో భేర్యాం' అని అమర శేషము, ఆరావము = ధ్వని, గళదర్గళంబున్= పడుచున్న సూరువుడు గలదియు, వనేచరజమున్ = మిక్కిలి

కూలుచున్న వృక్షములు గలదియు, పనిపట్టచ్ఛల్లము.
యజ్ఞగుండము; 'నీ గ్రంథకర్త సంస' అను సూత్రముచే
నభ్యాసమునకు నీగాగమము. దిఙ్మర్జిల గోత్రంబునన్= దిగ్గజ
పడుచున్న గిరి సంఘములు గలదియు, చాచలయుక్తనల
యంబునన్= మిక్కిలి చలించుచున్న భూవలయము
గలదియు, పక్షిదశిలా సాకంబునన్= పగులుచున్న
సకల దిక్కులు గలదియు, ఆకాశబ్బాంట బహువ్రీహి
కర్మధారయము. 'ఆపోనస్ఫీలర సాన్యామ్' అని వికల్పము
చేత త్రిస్సము లేదు. భిద్యన్న భస్థలమేఘౌఘమునన్=
చీలుచున్న గగనగత మేఘముల గుంపు గలదియు,
భ్రశ్యద్వృక్షమునన్= పడుచుని వ్రాలుచున్న దిక్కులు గలదియు,
భ్రంశు అధః పతనే యనుటచేత భ్రంశుధాతువు
పతనార్థకంబు. రసాతల ద్వ్యాస నాదంబునన్= మ్రోగుచున్న
బ్రహ్మాండంబు గలదియు; నలరెన్= ఒప్పెను.
అత్యుక్త్యలంకారము.”

ఇది శ్రీపద్య వ్యాఖ్య. వ్యాఖ్యలో టీక,
వ్యాకరణాంశాలు, భావం సవివరంగానే ఇచ్చారు.

కానీ (ప్ర)వేశించి తాత్పర్యం ఇస్తే బాగుండేది.
ఉన్న వ్యాఖ్య ప్రామాణికంగా, సంపూర్ణంగా ఉన్నది. వ్యాఖ్యాతలు
అలంకారాలను కూడా పేర్కొన్నారు. అలంకారాన్ని విశ్లేషించిన
విధానానికి ఉదాహరణ చూడండి. "సీతాకాంత బాల
సంగతి విరాజిల్లుటు . . . . ." (1ఆ.152ప)
ఈపద్యము నందు రథము విషయ భేదముచే నానారూపముగ
లోకము చేత నుల్లేఖింపబడుటం జేసి యుల్లేఖాలంకార భేదము.
శ్లో. 'ఏకేన బహుధోల్లేఖేప్యసౌ విషయ భేదతః' అని
లక్షణము. లోకుల చేత ననియుల్లేఖి కర్త బహుత్వము
వివక్షిత మగునని శ్లో 'బహుభిర్బహుధోల్లేఖాదేకస్యోల్లేఖ
ఇష్యతే' అని యుల్లేఖాలంకార భేదమగును."

ఈ వ్యాఖ్యలో ఉల్లేఖాలంకార భేదాన్ని
సప్రమాణికంగా, పద్యభావాన్ని అన్వయిస్తూ వ్యాఖ్యానించారు.
ఈ విధంగా ఈ వ్యాఖ్యలో వ్యాకరణాంశాలూ, కోశ
ప్రమాణాలూ, ఆలంకారిక విశేషాంశాలు, ధ్వని మొదలైన
ఆలంకారిక విలువల చర్చిస్తూ, సంపూర్ణమైనదిగా ఉంది.
శేష శాస్త్రులు; సదాశివ శాస్త్రులు. ఈ వ్యాఖ్యకు శారదాగమ

వ్యాఖ్య అని పేరు సార్థకమైనదిగా రూపొందించారు.

## 4.21. భద్రా పరిణయ వ్యాఖ్య:

కేకయ రాజు కుమారి భద్రాదేవి, శ్రీకృష్ణుని అష్టమహిషులలో ఒకటి. శ్రీకృష్ణ భద్రాదేవుల వివాహము ఈ కావ్య కథ. అల్లమరాజు సుబ్రహ్మణ్య కవి వ్రాసిన ఈ కావ్యం నాలుగు ఆశ్వాసాలలో ఉంది. దీన్ని 1912లో పురాణపండ మల్లయ్య శాస్త్రి గారి వ్యాఖ్యానంతో 376 పుటలలో విద్వజ్జన మనోరంజనీ ముద్రాక్షరశాల పిఠాపురం వారు ముద్రించారు.

లలిత పదాలతో మనోహరమైన శైలిలో ఉన్న ఈ కావ్యానికి మల్లయ్యశాస్త్రిగారు ప్రతిపదార్థ, భావాలు వివరిస్తూ వ్యాఖ్య వ్రాశారు. కావ్య శాస్త్ర ప్రమాణాలు ఇస్తూ, వ్యాకరణాంశాలు కన్న పద్య సౌందర్యాన్ని తెలియ పరచడానికి ప్రయత్నించారు. అందుచేతనే పద్య భావానికి ఎక్కువ ప్రాధాన్యత నిచ్చారు.

ఈ క్రింది పద్యం భద్రాదేవి చెలువు సంపదలు గూర్చి వర్ణించబడి. దీని వ్యాఖ్య ఇది.

"సారం బేర్పడ జెప్పితిన్ సరసతా సంగీత నృత్య క్రియా
పారీణత్వము కావ్య నాటక కళా ప్రాగల్భ్యము నందెనలం
కార ప్రౌఢియు నెల్ల శాస్త్రములను దర్శించుటన్ గుణోదారత్వం
గాంచ నేర్చెడు రస ప్రబంధ రచనా శుంభైక చాతుర్యమున్ (2-38 ప)

సారంబు = ముఖ్యాంశము, ఏర్పడన్ = స్పష్టపడునట్లు,
సరసము = రసములతో కూడినది (మనోహరమైనదని అర్థము)
తా = పారీణత్వము, తా = అగు, సంగీత = గాన విద్యయొక్కయు,
నృత్యక్రియా = చేయి కన్ను మొదలగు వానిచే భావము
దెలుపు నాట్యము యొక్కయు, పారీణత్వమున్ = అవతల యొడ్డు
చూచుటను (ప్రావీణ్యమని యర్థము) కావ్య నాటక
కళా ప్రాగల్భ్యము, కావ్య = రఘువంశాదుల యొక్కయు,
నాటక = శాకుంతలాదుల యొక్కయు, కళా = చిత్రము
వ్రాయుట మొదలగు వాని యొక్కయు, ప్రాగల్భ్యము = నైపుణ్యము
అందెనలంకార ప్రౌఢియున్ = అందున్ = ఉపమాదుల యొక్క
నేర్పును, (కావ్యములకు నాటకములకు రసమునకు శబ్దార్థ
ద్వారమున శోభా హేతువులగు కారణములు) నెల్ల శాస్త్రములన్ =
వ్యాకరణమును, దర్శించుటన్; గుణో = చాతుర్యమున్,

గుణ = ప్రసాద మాధుర్యాదుల చేతను, (పురుషునకు శౌర్య విద్యాదులు వలె రసమున కుత్కర్షము గలిగించు ప్రసాద మాధుర్యాదులు గుణములనంబడు) ఉదార = అధికమయినట్టియు, శృంగార స్ఫార రస = అధికమైన శృంగార రసముతో గూడినట్టియు, ప్రబంధ = కావ్యాదుల యొక్క, రచనా = రచనల యందు, అఖండ = సంపూర్ణమైన, ఏక = ముఖ్యమగు, చాతుర్యమున్ = నైపుణ్యమును, చెప్పితిన్ = ఉపదేశించితిని."

ఈ వ్యాఖ్యలో పద్యంలోని అన్ని పదాలకు అర్థాలు, భావంలో అన్వయం చూపిస్తూ ఇచ్చారు. అయితే పద్య పద విభాగంలో గమనించవలసిన అంశం ఒకటి ఉంది. సరసమౌ సంగీతనృత్యక్రియాపారీణత్వము - అన్న పదబంధంలో సరసము, ఔ సంగీత నృత్య క్రియా పారీణత్వము - అని 'ఔ' వర్ణం సరసము అనే పదానికి చెందింగా చెప్పవలసి యుంది. కాని వ్యాఖ్యలో 'మై' సంగీత నృత్య అన్నారు. రూపక సమాసంలో సరసమైన సంగీత నృత్య క్రియల - - - అని ఉంటుంది. కనుక ఈ పదచ్ఛేదాన్ని సవరించవలసి ఉంటుంది.

## 4.22. ప్రద్యుమ్న చరిత్ర వ్యాఖ్య:

ముప్పరాల సుబ్బరాయ కవి రచించిన ఈ కావ్యంలోని కథ – శ్రీకృష్ణ రుక్మిణీల పుత్రుడైన ప్రద్యుమ్నుని, శంబరాసురుడు దొంగిలించి సముద్రంలో పడవేయడం, దానిని చేప మింగగా దాన్నుంచి ప్రద్యుమ్నుడు బయట పడడం, దానిని రతి దేవి పెంచడము, ప్రద్యుమ్నుడు రుక్మవతిపై మరులు కొనటం, శుకవాణి అనే చెలికత్తె రుక్మవతి, ప్రద్యుమ్నుల మధ్య దూత్యకృత్యం జరపడం, రుక్మవతితో ప్రద్యుమ్నులని వివాహం జరపటమనేది ఇది ఆరు ఆశ్వాసాల కావ్యం.

ఈ కావ్యానికి జోతెడ్డి చెన్నారెడ్డి గారు లఘు వ్యాఖ్య వ్రాశారు. ఈ వ్యాఖ్యానాన్ని 145 పుటల కావ్యం, లఘు వ్యాఖ్య 112 పుటలలో 1974లో వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాచ్య పరిశోధనాలయం వారు ముద్రించారు. ఇందులో ఉపోద్ఘాతం లేదు.

ఈ వ్యాఖ్య కావ్యాంతంలో ఉంది. ఈ కారణంగా పద్య సంఖ్య ఇచ్చి అవసరమైన పదాలకే

అర్థాలు ఇచ్చారు. ఈ లఘు వ్యాఖ్యలలో ఇంకా సంధిపదాలను విడదీయడం, వ్యాకరణపరంగా విషయాలు వివరించడం, ఇతర ప్రామాణిక కవి ప్రయోగాలు ఉదాహరించడం, లోకోక్తులు, జ్యోతిశ్శాస్త్రాల అంశాలు పేర్కొనడం మొదలైన అంశాలు ఉన్నాయి.

" పంచశర చైత్రయాత్ర సాగించఁ బూని
చైత్రుఁడు పదీయు భట సమాజమ్ముఁ బిలువ
నాకు యోగినార్థులు చేసెనోయనంగ
కూయనుచు, కోయిలల పింపు కూయదొడఁగె (2ఆ.18ప)

ప్రాసయతి చెల్లు నిమిత్తము 'సాగించఁబూని' యని ప్రయోగింపబడినది. ఏనితో ఆగమ చకారమునకు పకారమాదేశమై 'సాగింపబూని' కావలయు. ఇట్టి సందర్భములలో గొందరు పూర్వకవులును ఇట్టి ప్రయోగములు చేసియున్నారు. ఉదా: 'పలుచబై సంతోష పలుచబైతి' పాండురంగ మాహాత్మ్యము - ఆశ్వా 3 పద్య 36." ఇది ఈ లఘు వ్యాఖ్య యందలి విషయమై వ్యాకరణాంశాలు; ప్రామాణిక కవి ప్రయోగాలు చూపారు. శబ్దార్థాలు ఇవ్వలేదు.

శబ్దార్థాలు అవసరం లేదనుకొని యుంటారు.

"అంబరవ్యాప్తమహాపరాగాళిక

జలధరోచ్చలిత హంసవలయంబు

గాఢమరీచికా కపట తరంగిణీ

జలబుబ్బ పరిచరచ్ఛంబరంబు ..." (౭౪.౫౫౮)

ఈ సీసపద్యానికి శబ్దార్థాలు ఇవ్వక ఇందలి శబ్ద స్వరూపాన్ని ఈ విధంగా పేర్కొన్నారు." ఈ సీసమున ప్రథమపాదము యొక్క ఉత్తరార్థమునగల 'తాత్' శబ్దము పాదిరి యందలి నామవాచకములతో నన్వయించు చున్నది. తాత్+జ = ఆతపుని కుమారుడు-(యముడు), తాత్+ ఉరగము = ఆపదముట్టగాలి హాయువము - సుడిగాడు, తాత్+ సఖుండు = ఆదామాగ్నికి మిత్రుడు, స్పర్శకుడు - వాయువు. (ఆరవ పంక్తియందు 'తాపిరి స్థానమున 'తాపితి' యని చదువు కొనవలెను. తాత్+ ప్రియము - చంద్రదీధితులకు ప్రియమైనది (కలువనము); తాత్+ నివార్యము = అలభ్యము (సూర్యుని) యుల్క= అనగా సూర్యునకు స్వస్థానమైన సింహరాశి (జ్యోతిశ్శాస్త్రము) ప్రత్యేక కాలము కారణమునకే

నీన పరాన్నము ప్రక్షేప్యదాసుడను.”

టీకా శబ్దాన్ని పద్యానికి అన్వయించి లఘు వ్యాఖ్య ఇచ్చారు. ఈ కావ్యానికి ఇంకా విస్తృతమైన వ్యాఖ్య వ్రాయవలసి ఉంది. అయితే ఉన్న వ్యాఖ్య పాఠకులకు చాలా వరకు మార్గదర్శకం కాగలదు. పాఠకులకి అవసరమైన చోట్ల అంటే ఎక్కడైతే వ్యాఖ్య అవసరం ఏర్పడుతుందో అట్టి చోట్ల వ్యాఖ్య విస్తారంగా; స్పష్టంగా ఇవ్వబడింది.

## ౩. దాశరథి చరిత్ర వ్యాఖ్య:

ద్వ్యర్థి, త్ర్యర్థి, శ్లేష కావ్యాల లాగే తెలుగులో అచ్చ తెలుగు కావ్యాలు కూడా వెలిశాయి. అటువంటి అచ్చ తెలుగు కావ్యాలలో ఒకటి ఈ దాశరథి చరిత్ర. ఇది నిరోష్ఠ్య నిర్గద్య అచ్చ తెలుగు కావ్యం. దీని రచయిత ఉబ్బరాజు హనుమంతరాయ శర్మ పాకయాజి. పొన్నిగంటి తెలగనార్యుడు అచ్చతెలుగు పద్యం చెప్పడం కష్టమంటూ, అచ్చతెలుగు కావ్యం యయాతి చరిత్ర వ్రాసి ప్రసిద్ధికెక్కాడు. అయితే హనుమంతరాయ శర్మ

నిరోష్ఠ్య, నిర్గర్భ, అచ్చ తెలుగు కావ్యం వ్రాసి తన పాండిత్యాన్ని చాటుకున్నాడు. ఈ కావ్యం అంతగా ప్రసిద్ధికెక్కలేదు. కావ్యం 3 ఆశ్వాసాలలో శ్రీరామ చరిత్రను పేర్కొంటున్నది.

ఈ కావ్యానికి అబ్బరాజు సీతారాముడు వ్యాఖ్య వ్రాశాడు. ఇది లఘుటీక మాదిరిగా ఉన్నది.

తెలుగు వారికి తెలుగు పదాల కంటే సంస్కృత పదాల గూర్చి పరిజ్ఞానమే బాగా ఉంటుంది. అక్షమపదాల వాడిక కారణంగానే తెలుగు పదాలకు అర్థాలు చెప్పాల్సిన అవసరం ఎంతో ఉంది. ఈ అవసరాన్ని గుర్తించి కాబోలు ఈ టీకలో కఠిన పదాలకు అర్థాలు ఇచ్చారు. 1927లో ఆంధ్ర గ్రంథాలయ ముద్రాలయం, బెజవాడలో కర్లపాలెము కోదండరామ శర్మచే ఈ వ్యాఖ్య ముద్రింపబడినది.

ఈ వ్యాఖ్యలో అన్ని పదాలకు అర్థాలు లేవు. కేవలం కొన్ని పదాలకే అర్థాలు ఇచ్చారు. వ్యాకరణాది, నిఘంటు, కావ్యాది ప్రమాణాలు లేవు. ఈ టీకలో తెలిపిన శబ్ద అర్థాలు ఈ విధంగా ఉన్నాయి.

"కానక కన్న సంతానంగ నేటికి ....." (1889 ప; రాదారి = రాజమార్గము, బాదారి = బాహ్యమార్గము, అనే నెలవేల్పులు = భూసురులు, ఏలాటిని = ఏయితర వస్తువును, కానకున్ = కనమెడకు, కన్నయ = దశరథుడు ---- వంటి అర్థాలు ఇచ్చారు.

## 24. కుమారాభ్యుదయ వ్యాఖ్య:

వావిలకొలను సుబ్బారావు వ్రాసిన ఈ కావ్యం 3 ఆశ్వాసాలలో ఉంది. వ్యాఖ్య లంకపల్లి వెంకట సుబ్బయ్య 'సుమనోల్లాసము' అనే పేర వ్రాశారు. ఈ కావ్యాన్ని కోదండ రామ సేవక ధర్మ సమాజము అంగలకుదురు వారు 342 పుటలలో 1976లో ముద్రించారు. ఈ కావ్యంలో ప్రథమాశ్వాసంలో అనంగ జాముదునంగు పసుకథ, ద్వితీయాశ్వాసంలో రుక్మిణీ పరిణయం, తృతీయాశ్వాసంలో ప్రద్యుమ్నుని చరిత్ర చెప్పబడ్డాయి.

ఈ వ్యాఖ్యలో అర్థాలు, ఇతరకావ్యలక్ష్యగ్రంథ ప్రమాణాలు ఇచ్చారు. తాత్పర్యం లేదు. అవసరమైన పదాలకే అర్థాలు ఇచ్చారు. అవసరమైన చోట్ల వ్యాకరణ

వివరాలు ఇచ్చారు. ఇందులో సు॥ గారు 55 గ్రంథాలు ఉద్ధరింపబడ్డాయి. ఛందో విశేషాలు వివరించారు. సందర్భ పరంగా పద్యభావాన్ని కొన్ని చోట్ల వ్రాస్తున్నారు. కొన్ని పద్యాలకు 'స్పష్టము' అని వదిలేశారు. వాటికి శబ్దార్థాలు కూడా ఇవ్వలేదు.

క్రింది పద్యం కందం దీనిని ఖడ్గబంధము అన్న ఛందస్సులో కూర్చి ఈ విధంగా చూపారు.

॥ శిరమురసురపరవరమురఁ
కరధృతదరచక్ర నందకకమలచాపా
సురఘృన్నుతస్థాయక
కరపద సామ్యస్రనీల కంధరరూపా



(38.325 పుట)

ఈవిధంగానే గోమూత్రికాబంధము, పాదగోపనము మొదలైన పద్యాలు కూడా ఈ విధంగానే వివరించారు.

మఱొక ఉదాహరణ:

సీ॥ మంజీరరవవిధమునరంబిల్లునొకవేళ
నొకవేళ గర్ణికయొలపు, జూపు, .......
బాటి మీఱిన గోపురకూటు వాటి
సాటి దాటిన యావీధి సౌధవీథి
హేళని విరాళి విహరించు బాలికలను
సరస పూర్ణ కళాసీమ చందమామ ॥ (2 ఆ. 36 ప)

రంబిల్లు = రభ్యలు ఘట్ట్యా దేనాంబినోన్న హావిలావు తౌ భవత్య'
అని నన్నయ భట్టీయము -, సల్లలితైక పదముపై నిల్చుదుట
యగుట. యనగ నెఱ్ఱెడ ఘనురా! బిల్లులు (ప్రభ విల్లులు
శోభిల్లులు వర్తిల్లులు నా.గ. చేనుపై యునికిన్ – ఆంధ్ర॥ భూ॥
గనుక ఉపసర్గ సమేతమైనను చెప్పవచ్చును. సముద్భాసిల్లెనా
రాఘవపాండవీయము, ఆమేడల యందు, తిరుగు బాలికల
కొకరి కొకరి కొకొరిక విధముగా బంధ్రుహు పయింప దగి
యున్నాడని మంజీర = అందె, కర్ణిక = కమ్మ, కర్ణ వేష్టన = పోగు
పారిహార్యము = కాల్పున నలంకారార్థమై పెట్టే వలయము,
పత్త్ర పాశ్య = పాపట బొట్టు."

ఈ విధంగా ఈ పద్య వ్యాఖ్య ఉన్నది. ఇందులో కొన్ని శబ్దాలకు అర్థాలు, వ్యాకరణ విశ్లేషణ ఇచ్చారు. అయితే ఈ పద్యంలోని శబ్దాలంకార సౌందర్యాన్ని పేర్కొనలేదు. ఈ పద్యం అనుప్రాసతో కూడి చక్కని శబ్దాలంకారంతో చదువరులను ఆకట్టుకుంటుంది.

ఈ వ్యాఖ్య సంపూర్ణమైనది కాకపోయినా నిర్దుష్టమైనదే.

శ్రీ రంభయే భోగియంటె ద్వ్యర్థి (ద్వ్యర్థి కావ్య) శ్లోకాలను పరిశీలిద్దాం.

# ఐదవ అధ్యాయం

# ద్వ్యర్థి త్ర్యర్థి కావ్యప్రబంధ వ్యాఖ్యలు

తెలుగు వ్యాఖ్యాన ప్రక్రియ ద్వ్యర్థి కావ్య వ్యాఖ్యలతో ప్రారంభమవడం విశేషం. శ్లేషను ఆధారంగా చేసికొని రెండర్థాలను కల్పించి ఒకొక్క అర్థంలో ఒక్కొక్క కావ్యాన్ని నడిపే వింత ప్రక్రియ ద్వ్యర్థి కావ్య సృష్టి. పాండిత్యంలో కవి ప్రతిభను పరీక్ష బాగా అని పొగడుతారు. ద్వ్యర్థి కావ్యం చిత్రకవిత్వ ప్రవృత్తికి చెందింది. కావ్యం మొత్తం రెండు అర్థాలను అన్వయించుకుంటూ పోయే పాఠకుడి దృష్టి రసంవైపు పోవడం కొంత కష్టమవుతుంది. కావ్యరచన ఎంత కష్టమో కావ్య పఠనం కూడ అంత కష్టమవుతుంది. అందుకే ద్వ్యర్థి త్ర్యర్థి కావ్యాలు పండితుల ప్రక్రియగా ప్రసిద్ధి చెందాయి. ఇతర ప్రబంధాల లాగా ప్రజాదరణ, ప్రచారము అంతగా పొందలేక పోయాయి. అయినా ఈ కావ్యాలకు పండితాదరణ ఉంది. కనుక నేటికీ తెలుగు వాఙ్మయంలో విశేషస్థానాన్ని పొంది నిలిచాయి.

తెలుగు సాహిత్యంలో వ్యాఖ్యాన సహితంగా అందరికీ అందుబాటులో ఉన్న ద్వ్యర్థి త్ర్యర్థి కావ్యాలు, గద్య, కవిత్వ కావ్య వ్యాఖ్యలు ఇవి:

ద్వ్యర్థి కావ్యాలు:

1. రాఘవపాండవీయము - పింగళిసూరన - 4 ఆశ్వాసాల కావ్యం
2. హరిశ్చంద్రనలోపాఖ్యానము - రామరాజభూషణుడు - 5 ఆశ్వాసాల కావ్యం
3. రావణదమ్మీయము - పిండిప్రోలు లక్ష్మణకవి - 2 ఆశ్వాసాల కావ్యం

త్ర్యర్థి కావ్యాలు:

1. యాదవరాఘవపాండవీయము - లక్ష్మీనారాయణశాస్త్రి - 4 ఆశ్వాసాల కావ్యం
2. సారంగధరీయము - పోకూరి కాశీపత్యావధానులు - 4 ఆశ్వాసాల కావ్యం

గర్భకవిత్వ కావ్యం:

1. నిర్వచన భారతగర్భరామాయణము - రావిపాటి లక్ష్మీనారాయణ - ఏకాశ్వాస కావ్యం.

వీటిలో పింగళిసూరన రచించిన రాఘవపాండవీయ కావ్యానికి ముద్దరాజు పెదరామన 1580లో ఆదర్శవ్యాఖ్య వ్రాసాడు. తెలుగు వ్యాఖ్యాన సంప్రదాయంలో లభిస్తున్న వ్యాఖ్యల్లో మొదటి వ్యాఖ్య పెదరామనదే. దీని తర్వాత హరిశ్చంద్ర నలోపాఖ్యానానికి సుమారు 1600లో చిత్రకవి అనంతయ్య వ్రాసిన వ్యాఖ్య వచ్చింది. ఆ తర్వాత వసుచరిత్రకు సోమన వ్రాసిన విద్వజ్జన రంజనీ వ్యాఖ్య. ఈ మూడు గ్రంథాలకే అప్పట్లో వ్యాఖ్యాన అపేక్ష ఉండేదని తెలుస్తుంది.

మిగిలిన కావ్యవ్యాఖ్యాలన్నీ తర్వాతి కాలంలో సంతరించుకున్నవే. తెలుగులో లభిస్తున్న మొదటి మూడు వ్యాఖ్యాలూ శ్లేష కావ్యాలకు సంబంధించినవి కావడం గమనార్హం.

ఇదే విధంగా త్ర్యర్థి కావ్య వ్యాఖ్యాలూ తర్వాత వ్రాయబడ్డాయి. ఈ వ్యాఖ్యల బాహిరంతర విధానాలను పరిశీలిద్దాం.

## 1. రాఘవపాండవీయ వ్యాఖ్యలు :

పింగళి సూరన రచించిన రాఘవపాండవీయం ద్వ్యర్థి ప్రబంధాల్లో మొదటిది. దీనికి మూలం శ్లేషోక్తి. సూరన ద్వ్యర్థి కావ్య ప్రక్రియతో భవిష్యత్తు నిర్మించుకోవాలని భావించాడు. కానీ ఈ ప్రబంధం యుగ ప్రవృత్తిని క్రొత్త మలుపు త్రిప్పిందే కానీ ఆశించిన ఫలితం దక్కక పోయింది. అయితే ద్వ్యర్థి త్ర్యర్థి కావ్యాల్లో ఈ రాఘవపాండవీయానికి గల ప్రాశస్త్యం ప్రశ్నాతీత ప్రశంసలు మరే ఇతర ద్వ్యర్థి కావ్యాలకూ లభించలేదు.

సూరన పాండిత్య ప్రకర్షకు ఈ కావ్యం ఒక తార్కాణం. పాండిత్య పరంగాను కావ్యగుణాల పరంగాను శ్రేష్ఠమైంది ఈ ద్వ్యర్థి కావ్యం. ఇంత ప్రసిద్ధి పొందడానికి ఈ

ప్రబంధంలోని కొన్ని వర్ణనలు, సాముఖ్యా కావ్యాలలో ఉండే కవితా చమత్కారాలు రసభావౌన్నత్యం మొదలైన ప్రబంధగుణాలు ప్రస్ఫుటించడమే. ఈ ప్రబంధాన్ని సూరన ఆరువీటి పెద్దతిమ్మరాజుకు అంకితం చేసాడు.

ఈ ప్రబంధం రామాయణ, భారత కథలు రెంటినీ జోడించి వ్రాయబడిన ప్రబంధం. నాలుగు ఆశ్వాసాల ఈ ప్రబంధంలో సూరన ప్రతిభ, సంస్కృతాంధ్ర భాషాపాండిత్యం ప్రకటితమవుతుంది. ఈ ద్వ్యర్థికావ్యానికి గల వ్యాఖ్యలు ఇవి:

1. ముద్దరాజు పెదరామన వ్యాఖ్య
2. ఎ.వి. నరసింహ పంతుల వ్యాఖ్య
3. ఈ. భాష్యకాచార్యుల వ్యాఖ్య
4. వ్యాఖ్యాత పేరులేదు.

**ముద్దరాజు పెదరామన వ్యాఖ్య:**

పెదరామన ఈ వ్యాఖ్యను 1580 ప్రాంతంలో వ్రాసినట్లు పరిశోధకుల అంచనా. దీనిని 1873లో 426 పెద్దపుటలలో పసల పార్థసారథి నాయని వారి స్వకీయ విద్వన్మనోహర తరంగిణీ ముద్రాక్షరశాలలో ముద్రించారు. దీనినే 1921లో వావిళ్లవారు కూడా ముద్రించారు. ఈ వ్యాఖ్యపేరు ఆదర్శము.

ఈ వ్యాఖ్యలో భారత రామాయణార్థాలు వేరు వేరుగా ఇచ్చారు. పద్యాన్ని చదవగానే ప్రథమంగా పాఠకుని స్ఫురించే భావాన్ని అనుసరించి కొన్ని పద్యాలకు మొదట భారతార్థం; తర్వాత రామాయణార్థం; కొన్ని పద్యాలకు మొదట రామాయణార్థం, తర్వాత భారతార్థం ఇచ్చారు. అర్థాలు ఇచ్చినప్పుడు తత్సంబంధిత నిఘంటు, కావ్య ప్రమాణాలు ఇచ్చారు. అర్థాలు అన్వయ క్రమంలో ఇవ్వబడ్డాయి. సులభమైన పదాలకు అర్థాలు ఇవ్వక కేవలం పదాన్ని ఇచ్చి ఊరుకున్నారు. తాత్పర్యం ఇవ్వలేదు. కాని, అవసరమైనచోట్ల పద్యభావం అర్థంకావడానికి భావ సమన్వయం ఇచ్చారు. వ్యాఖ్యానానికై ఉపయోగించిన భాష వ్యావహారికం అనదగిన సులభగ్రాంథికం.

ఈ వ్యాఖ్యలో శబ్దార్థాలతో పాటు, శబ్దసాధుత్వం, పాఠనిర్ణయానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడింది. ఇందులో తెలుగు వ్యాకరణాలైన ఆంధ్రశబ్దచింతామణి; అథర్వణకారికావళులు ఉద్ధరించినట్లు కనబడదు. ఆంధ్రభాషాభూషణాన్ని ప్రమాణాలకై చూపడమైంది.

తెలుగువ్యాఖ్యాన సంప్రదాయంలో మొదటి వ్యాఖ్య అయిన ఈ ఆదర్శ వ్యాఖ్యకు, నేడు అనేక కావ్యాదులకు వ్రాయబడుతున్న వ్యాఖ్యలకు అంతగా వ్యత్యాసం లేకపోవడం గమనించదగింది. వ్యాఖ్యాన లక్షణాలను బట్టి పెదరాముని మల్లినాథ సూరి వ్యాఖ్యానాలను ఆదర్శంగా తీసుకున్నాడా! అనిపిస్తుంది. అయితే తెలుగులో వ్యాఖ్యాన సంప్రదాయం పెదరామునకు ముందు ఇంకా ఉండి ఉంటుందని ఈ వ్యాఖ్యాన పటుత్వం చూస్తే అనిపిస్తుంది. ఈ వ్యాఖ్యాన అంతర్విధానం తెలుసుకోవడానికి ఒకటి రెండు పద్య వ్యాఖ్యలను పరిశీలిద్దాం.

"ఉదుటున నల్లురిగి యతం
డది ప్రాయశ్చిత్త తీర్థయాత్రా విలస
ద్వదలక ఘూతయాపేయన్
పదములగతి ఘూనె వృథయె సత్సంగరముల్[1]

భా.. అతండు = అర్జునుఁడు, అది = పడకింటిలోని ధర్మరాజు వద్దకి, బోయిన ప్రతిజ్ఞా భంగదోషమును. తే 'ప్రాపి పదము

1. రాఘవపాండవీయము, 2ఆశ్వా. 93 ప.

వెలిగాఁగ, ప్రథమమెల్ల నరయనాకాఁ కఁటచో ద్వితీయార్థమిచ్చు'
పూతముసేయన్ = పరిశుద్ధము చేయ, గతి = గమనము,
పూనెను. 'సత్సంగరముల్ = సత్పుల ప్రతిజ్ఞలు 'ప్రతి
జ్ఞాజి సంవిదాపత్సు సంగరః' అనిరి. వృథయె = వ్యర్థము
గాదు అని అర్థాంతరన్యాసాలంకారము.

రా॥ అతండు = కార్తవీరుఁడు, అది = ధేనుచౌర్యదోషము
ను, పూతముసేయ, ప్రాయశ్చిత్త = పాపపరిహార కర్మమునకు,
తీర్థ = శ్రేష్ఠమైన - ప్రవేశాస్పదమైన దనుట 'యోనౌ జలావతా
రేచ మంత్రాద్యష్టాదశ స్వపి, పుణ్యా క్షేత్ర తథా పాత్రే
తీర్థం స్యాచ్చ' అని హలయు. యాత్రా = యుద్ధయాత్రయా
విలచేత, పదములగతి = పద్ధతిని, పూనెను, సత్సంగర
ముల్ = శ్రేష్ఠ యుద్ధములు, వృథయె = ఎంత పాపాత్ముఁడైనను
యుద్ధమందు బడినను సద్గతిని బొందును గనుక ఇందుకు
స్మృతి 'ద్వావిమౌ పురుషౌ లోకే సూర్య మండల భేదినౌ,
పరివ్రాడ్యోగ యుక్తశ్చ రణే చాభిముఖో హతః' ఇటనఁగా.
ప్రియము, జెప్పవలె లేదా లెస్సగా, బోట్లాడవలెననుట."

ఈ పద్యావ్యాఖ్యలో అలంకారాన్ని, స్మృతి,

వ్యాకరణ, నిఘంటువు ప్రమాణాలను చూపి వివరించారు. అది శబ్దార్థాన్ని ఇస్తూ, ప్రథమా విభక్తికి, ద్వితీయా విభక్తి అర్థాన్ని ఇచ్చిన ప్రమాణం చూపారు. అలంకారం పేరు పేర్కొన్నారు. ప్రత్యేకించి లక్ష్యలక్షణ సమన్వయం చేయలేదు.

శబ్దార్థ నిర్ణయానికి సంబంధించి ఒక పద్య వ్యాఖ్య గమనించండి.

"అనిలజుఁ, డధికతమస్థితి
నొనరెడి తమి రామ దుఃఖ ముడుపుటకు నయం
బున, దత్సతీ శిరోమణి
గొని చన, గనియమిత దర్పగురు సంభ్రముఁడై[1]."

రా॥ అనిలజుఁడు = హనుమంతుఁడు, అధికతము = మిక్కిలి నధికమైన, స్థితిన్ = మర్యాదచేత 'మర్యాదా ధారణాస్థితిః' అని అ. ఒనరెడి, తమిన్ = వేడుకచేత, రాముని యొక్క దుఃఖ ముడుపుటకు, తత్సతీ = ఆ సీతయొక్క, శిరోమణిని గొని చనఁ గని = పోవువాఁడై, అమితమైన, దర్ప = గర్వముచేత

1. రాఘవపాండవీయము: 4 ఆశ్వా. 21 ప.

గురు = ఘనమైన సంభ్రమము గలవాఁడై, అరిగెనని మొదటి పద్యమునం గ్రియ.

---

భా॥ అనిలజుఁడు = భీముఁడు, అధికమైన, తమః = అంధకారము యొక్క, స్థితిన్ = నిలకడచేత, తమిన్ = రాత్రియందు 'రజనీ యామినీ తమీ' అని అ. రామ = ద్రౌపదియొక్క, తత్పతి శిరోమణిన్ = ఆ పతివ్రతారత్నమైన ద్రౌపదిని, నియమిత: అణఁపఁబడిన, కడమసరి"

ఇక్కడ 'స్థితిన్' శబ్దార్థం రామాయణంలో 'మర్యాద చేత' అని అమరకోశ ప్రమాణాన్నిచ్చారు. భారతార్థంలో 'నిలకడచేత' అని వ్యావహారికార్థాన్ని పేర్కొన్నారు. ఇదే విధంగా తమిన్ శబ్దార్థాన్ని వివరించారు. ఈ విధంగా శబ్దార్థ నిర్ధారణాలు చేయబడ్డాయి.

ఎ.వి. నరసింహ పంతులు వ్యాఖ్య :

నరసింహపంతులు వ్రాసిన రాఘవపాండవీయాన్ని ఆర్. వేంకటేశ్వర అండ్ కో ఆనందప్రెస్, మద్రాసువారు 642 పుటలతో ముద్రించారు. ఉపోద్ఘాతంలో ఈ వ్యాఖ్య ప్రయోజనాన్ని, ఆశయాన్ని ఈ విధంగా పేర్కొన్నారు. ...

"... ఈ ప్రౌఢగ్రంథము సామాన్య జనసముదాయంబునకును ప్రయోజన పడుటకును, పద్యాలంకారము ప్రతిపదార్థ తాత్పర్యములను సమగ్రముగ తేటమాటలతో వ్రాసినాను..."

ఈ వ్యాఖ్యలో టీక, తాత్పర్యం ఇవ్వబడ్డాయి. మొదట రామాయణార్థం, తర్వాత భారతార్థం ఇవ్వబడింది. ఇందులో ముఖ్యంగా అర్థాలు, తాత్పర్యానికి ప్రాధాన్యం కనిపిస్తుంది. వ్యాఖ్య సరళగ్రాంథికంలో సాగింది. టీక అన్వయ క్రమంలో ఇవ్వబడింది. తాత్పర్యం తర్వాత కోశ ప్రమాణాలు, కావ్య, అలంకారాదులు, కావ్యగుణాలు విశ్లేషింపబడ్డాయి. కొన్ని చోట్ల అలంకారాల పేర్లు ఇచ్చి ఊరుకున్నారు. ఈ వ్యాఖ్యాన స్వరూపం తెలుసుకోవడానికి ఒక ఉదాహరణం పరిశీలిద్దాం.

క్రింది పద్యం రామాయణార్థంలో పరశురామ గర్వభంగం, భారతార్థంలో ఖాండవ వన దహనం సందర్భాలను చెప్పేది. ఈ పద్య వ్యాఖ్య చూడండి.

" తన కనలు చేష్టలంత భీతిని ఘటింప
మగిడి శరణన్న, దన్మహి మయు, దదాత్త
తన్నయా దైన్యము గణించి దయ దలిర్ప
గాంచె నే మన! నప్పుడా రాచపట్టి'[1]

రామాయణము: టీ. అంతన్ = అంతట, తనకలుచేష్టలు = (రాముడు) తనకోప విచేష్టితములు, భీతిన్ ఘటింపన్ = పరశురామునకు భయముప్పతిలం జేయ, మగిడి = మళ్ళీ, శరణు + అన్నన్ = రక్షింపుమనగా, తత్ + మహిమయున్ = ఆ పరశురాముని ప్రభావమును, తత్ + ఆత్తతన్ = ఆతని శ్రేష్ఠత్వమును, తత్ + మహాదైన్యమున్ = అతని యధికమగు దీన భావమును, గణించి = తలంచి, దయదలిర్పన్ = కరుణ పెంపొందగా, ఏమనన్ : ఏమి చెప్పను? అప్పుడు ఆరాచ

---

1. రాఘవపాండవీయము. 2ఆశ్వా. 107ప.

పట్టి కాఁచెన్.

తా।। శ్రీరాములకోప విచేష్టితంబులం జూచి భీతిచెంది పరశు
రాముఁడు మిగుల శరణానఁగా దయదలిర్ప, నాతని యాత్మ్యస్త్యా
దుల గణించి రక్షించెను.

భారతము:-

టీ. తనకు = (మయుఁడను) తనకు, అనలు చేష్టలు = అగ్నిదేవుని పనులు, అంత భీతిన్ ఘటింపన్ = చాల భయము గలిగింపఁగా, తత్+మహిన్ = ఆ ఖాండవ వన భూమి యందు, మయున్, మయుని, తదా = అప్పుడు, ఆర్త = పొందుబడిన, తత్ = ఆ మయుని యొక్క, మహాదైన్యమున్ గణించి = గొప్పదీన భావంబుం జూచి, దయ తలిర్పన్ = కరుణ దైవారఁగా, అప్పుడు, ఆ రాచపట్టి, కాఁచెన్, ఏమనన్ = అతని యాశ్రిత 'వాత్సల్య మేమి చెప్పను.

తా।। ఆఖాండవ వనమునందున్న మయునకు అప్పుడు యగ్ని విచేష్టితములు ప్రాణభయమును గలిగింపఁగా మిగుల దీనభావముం జేసి శరణు వేఁడెను. అట్టి యెడ నర్జునుఁడు అతని రక్షించెను."

ఈ వ్యాఖ్యలో పరశురాముని ఘనతను గ్రహించి రాముడు పరశురాముని రక్షించెనని అన్వయించడం విశేషం. అవతార పురుషుడైన పరశురాముని పౌత్కృష్ట్యాదులను రక్షించ గల శక్తి రామునికే ఉన్నదని ఇందలి భావం. అయితే ఈ భావాన్ని ఈ భాష్యకారులు ఇంకా స్పష్టంగా వ్యాఖ్యానించారు.

శబ్దభేదము; కోశప్రమాణాలను పేర్కొన్న విధానం తెలుసుకోవడానికి మరో పద్య వ్యాఖ్యను గమనించండి.

" అప్పుడాయార్య సభ యాతతాద్భుతప్ర
మోద మందాక్ష వృత్తి గ్రేల్గానిచియుండె
నంత రారమ్ము మనుజప యజ్ఞ ఫలము
వాసి గెదు గానుమని విభావ సూర్యవంశుడు'.

రామాయణము: టీ. అప్పుడు, ఆయార్యసభ = ఆయార్యుల తోడి సభ, ఆతత = విస్తారమైన, అద్భుత = ఆశ్చర్యము చేతను, ప్రమోద = సంతోషము చేతను, మంద = స్తిమితమైన, అక్ష =

1. రాఘవపాండవీయము. 1 ఆశ్వా. 60 ప.

ఇంద్రియవ్యాపారములుగల, వృత్తిన్ = వ్యాపారముచేత, కేల్మో
గిచి యుండెన్ = చేతులజోడింపును గలిగియుండెను. అంతన్ =
అప్పుడు, విభావసూర్యపుత్రుండు = ప్రాజాపత్యా పురుషుండు,
మను జప = ఓ నృపాలుండా! రారమ్మ = రమ్మరమ్మ, యజ్ఞ
ఫలము గాసంగెదం గనుము = నీ చేసిన యజ్ఞంబు వలన
ప్రయోజనంబు గాసగెదను. అని.

తా॥ అప్పుడాయార్యా సభ అద్భుత ప్రమోదములచేత నింద్రి
యవ్యాపారములను మఱచి కేల్మోగిచి యుండెను. అంత
ప్రాజాపత్యా పురుషుండు ఓ నరపాలకా! రమ్మరమ్మ, నీ
సమాచరించిన యజ్ఞఫలంబొసంగెదనని. అక్షము = ఇంద్రి
యము అనుటకు "అక్షోరథస్యావయవే పాచకే౽పి వ్యాక్షమింద్రి
యమ్" అని. అమ.

భారతము: టీ. అప్పుడు, ఆ యార్యా = ఆ కుంతీదేవి,
సభయు, ఆతత అద్భుత ప్రమోదమందాక్ష వృత్తిన్ = భయ
ము. ఆశ్చర్యము, సంతోషము, లజ్జ, వీని వ్యాపారముల
తో, గూడినదై, కేల్మోగిచి యుండెను = చేతులు జోడిం
చుకొని యుండెను. అంతన్ = అప్పుడు, విభావసూర్య

ఘండు = సూర్యుని పుత్రుఁడగు యముఁడు, రారమ్మని = రమ్మని రమ్మని, మనుజపయజ్ఞఫలముఁ = మంత్రజపమనెడి యజ్ఞ-మునయొక్క ప్రయోజనమును (అనఁగా సంతాన ప్రాప్తిని అనుట) ఒసఁగెదన్ కొనుము = ఇచ్చెద నంగీకరింపుము. అని.

తా. ఆ కుంతీదేవి యప్పుడు దేవతాకర్షణము అప-చారమయినందున భయమును, మంత్రశక్తి వలన నాశ్చర్యమును, పుత్ర ప్రాప్తికై సంతసమును, పరపురుష దర్శనంబునం జేసి సిగ్గును గలదై చేతులను మోడ్చి యుండఁ-గా యముఁడు రారమ్మని మంత్ర జపము వలని ప్రయో-జనమును బొందుము అని.

మందాక్షము = సిగ్గు, అనుటకు "మందాక్షం హ్రీస్త్రపా వ్రీడా" అని అమరము."

ఈ విధంగా ఈ వ్యాఖ్యలో నైఘంటుక ప్రమా-ణాలు పేర్కొంటూ శబ్దార్థాల పేర్కొబడ్డాయి. ద్వ్యర్థి-త్ర్యర్థి కావ్యాలలో, శ్లేషకావ్యాలలో పదవిభాగం చాలా ముఖ్యమైనది. వ్యాఖ్యాత పదచ్ఛేదం సరిగ్గా చేస్తే వ్యాఖ్యా-నం చేయడంలో కృతకృత్యుడైనట్లే.

## ఈ. భాష్యకాచార్యుల వ్యాఖ్య:

వేదం వేంకటరాయశాస్త్రి గారి వ్యాఖ్యానాలను ఆదర్శంగా గ్రహించి వ్రాయబడిన వ్యాఖ్యల్లో ఈ. భాష్యకాచార్యుల రాఘవపాండవీయ వ్యాఖ్య ఒకటి. ఈ వ్యాఖ్యపేరు కవిభావ ప్రకాశికా వ్యాఖ్య. 1932లో ఆర్. వేంకటేశ్వర అండ్ కంపెనీ, మద్రాసు వారు ఆనందముద్రాక్షరశాలలో రెండవ కూర్పుగా ముద్రించారు. ఉపోద్ఘాతం ఎ.వి. నరసింహపంతులు గారు వ్రాశారు. ఈ గ్రంథం 760 పుటలలో ఉంది. ఆశ్వాసాంత వ్యాఖ్యగద్య కూడా ఉంది.

ఈ వ్యాఖ్య కూడా ఎ.వి. నరసింహపంతులుగారి వ్యాఖ్య మాదిరిగా సంపూర్ణంగా ఉంది. మొదట రామాయణార్థం, తర్వాత భారతార్థం పేర్కొన్నారు. తాత్పర్యం తర్వాత పద్యంలోని వ్యాకరణాంశాలు, కోశప్రమాణాలు, కావ్య, నిఘంటు ప్రమాణాలు ఇచ్చారు. టీక అన్వయక్రమంలో ఇవ్వబడింది. ఈ వ్యాఖ్యాన అంతర్విధానం తెలియడంకోసం ఒకపద్యవ్యాఖ్యను పరిశీలిద్దాం. ఎ.వి. నరసింహపంతులు గారి వ్యాఖ్యావిధానాన్ని పేర్కొంటూ ఉదహరించిన పద్య వ్యాఖ్యనే, ఈ భాష్యకాచార్యుల వ్యాఖ్యానించిన విధానం తెలుసుకోవడానికి చూద్దాం.

రామాయణార్థంలో పరశురామగర్వభంగ ఘట్టం భారతార్థంలో ఖాండవ వన దహన ఘట్టం తెలియజేసే ఈ పద్య వ్యాఖ్య చూడండి.

"తన కనలు చేష్ట లంత భీతిని ఘటింప
మగిడి శరణన్న, దన్మహిమయు, దదాత్త
తన్మహా దైన్యము గణించి దయ దలిర్ప
గాచెనేమన! నప్పుడా రాచపట్టి[1]:

రామాయణ: అంతన్: అంతట, తనకనలు చేష్టలు: [రాముడు] తన కోప విచేష్టితములు, భీతిన్ ఘటింపన్: పరశురామునకు భయము గలుగజేయ, మగిడి = మళ్ళీ. శరణు + అన్నన్ = రక్షింపుమనగా, తత్ + మహిమయున్: ఆ పరశురాముని ప్రభావమును, తత్ + ఆత్తతన్ = ఆతని శ్రేష్ఠత్వమును, తత్, ఆ మహాదైన్యమున్ = ఆతని యధికమగు దీనభావమును, గణించి = తలచి, దయ తలిర్పన్: కరుణ యతిశయింపగా, ఏమనన్ = ఏమి చెప్పను? అప్పుడు, ఆ రాచపట్టి, కాచెన్.

1. రాఘవపాండవీయము. 1ఆశ్వా.60ప.

తా॥ శ్రీరాముని కోపవిచేష్టితములం జూచి భీతి చెంది పరశురాముఁడు మరల శరణుపొందఁగా దయగలిగి, యాతని దీనత్వమును గణించి రక్షించెను.

ఇట్లు పరశురాముని రక్షించుట దీనుఁడను భావమున మాత్రమే కాక వేదార్థ పరిజ్ఞానవంతుఁడగుటచే నీతఁడు గొప్పవాఁడగునని తలఁచుటయు నగును. "శ్రుతవంతః సర్వేభ్యో గరీయః" అను గౌతమ ధర్మసూత్రమే యిందులకుఁ బ్రమాణము.

భారత : తనకున్ = [మయుఁడు] తనకు, అనలుచేష్టలు = అగ్ని దేవుని కార్యములు, అంత భీతిన్, ఘటింపన్ = చాల భయము గలిగింపఁగా, తత్ + మహిన్ = ఆ ఖాండవ వన ప్రదేశమునందు, మయున్ = మయుని, తదా = అప్పుడు, ఆర్త = పొందఁబడిన, తత్ = ఆ మయుని యొక్క, మహా దైన్యమున్, గణించి = గొప్పదీన భావము చూచి, దయ తలిర్పన్ = కరుణ యతిశయింపఁగా, అప్పుడు, ఆ రాచపట్టి, కాచెన్, ఏమనన్ = ఆతని యాశ్రిత వాత్సల్యమేమి చెప్పను.

తా॥ ఆ ఖాండవ వనమునందున్న మయునకు అప్పుడ యగ్ని విచేష్టితములు ప్రాణభయమును గలిగింపగా నత-డు మిగుల దీన భావమున శరణు వేడెను. అట్టి యెడ నర్జును, డతని రక్షించెను.''

ఈ విధంగా ఈ. భాష్యకారాచార్యుల వ్యాఖ్యలలో పరశురాముని_ రాముడు కరుణించి రక్షించెనని; అందు-కు కారణం పరశురాముడు దీనుడనియు, అంతకుమించి వేదార్థ పరిజ్ఞానవంతుడైన జ్ఞాని అని విశ్లేషించారు. అందుకే ధర్మసూత్రాన్ని ప్రమాణంగా ఇచ్చారు. మిగిలిన వ్యాఖ్యల్లో వేరొకబడని విషయాన్ని ఈ భాష్యకారాచార్యుల వ్యాఖ్యలలో చూడవచ్చు.

## కుమారోదయవ్యాఖ్య:

కుమారోదయం రాఘవపాండవీయంలోని ప్రథమాశ్వాసం. రామాయణార్థంలో రామాదుల జననం, భారతార్థంలో కౌరవపాండవుల జననం చెప్పే విషయమే ఈ భాగం. ఈ భాగాన్ని విజయసారథి ప్రచురణాలవారు దీపికా వివరణంతో ముద్రించారు. కావ్యవిశిష్టత, ద్వ్యర్థి కావ్యాలచరిత్ర మొదలైన అంశాలు 38 పుటలు. కావ్యం, వ్యాఖ్య కలిపి 78 పుటలలోను ఉంది. వ్యాఖ్యాత పేరు లేదు.

ఇందులో మొదట రామాయణార్థం, తర్వాత భారతార్థం చెప్పబడ్డాయి. తాత్పర్యం, అర్థప్రమాణాలు ఇచ్చారు. 'ప్రమాణం' అనే శీర్షికతో ప్రమాణాలివ్వడం ఒక విశేషం. కావ్య, వ్యాకరణ, ఆలంకారిక ప్రమాణాలకన్న, అర్థ ప్రమాణాలకు నిఘంటువుల నుద్ధరించడంతో ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. ఈ వ్యాఖ్యా విధానం తెలుసుకోవడానికై 2వ పద్యవ్యాఖ్యను చూడండి.

" ప్రతిపదంబును నిజ పురోహిత మహాను
శీలనమున సదీక్షా విశేషుఁడగుచు

నవఘమతులైన మునులతో నాత్మయోగ
మొకటి కొదలేక యుండ, జేయుచును వేడ్క.[1]"

రామాయణార్థంలో 'శ్రుతి పదంబును = శ్రుతిపదిలో' అన్న అర్థాన్ని ఇచ్చి ప్రమాణంగా "పదం వ్యవస్థితి త్రాణస్థాన లక్ష్మాంఘ్రి వస్తుషు" అన్నారు. 'పురోహిత : హితకాంక్షయగు వశిష్ఠుని' అని ఇచ్చి ప్రమాణంగా "పురోధాస్తు పురోహితః" అన్నారు.

భారతార్థంలో 'పురోహిత' శబ్దాన్ని పుర+ఊహిత అని పదచ్ఛేదం చేసి అర్థాలు ఇచ్చారు. 'మహానుశీల మునన్' అన్న శబ్దబంధాన్ని 'మహత్ + అనుశీల మునన్ = భావ పరిచయముచే' అర్థాన్ని ఇచ్చి, 'ప్రశస్తే ఒభ్యర్హితే చ నవ' అని ప్రమాణం పేర్కొన్నారు. ఇదే విధంగా 'సత్ + కామ + విశేష = కోరికను పొందుటలో నాసక్తి గలవాడు' అనుచున్ "నిర్వర్ణ దంత ధ్యానం దర్శనాలోకనేక్షణం' అని; 'ఆత్మ' ఆత్మ దేహమనో బ్రహ్మ' అని; 'యోగము = పరబ్రహ్మోపాసనము' 'యోగస్సప్తత సర్నభి: క్రతుః' అని ప్రమాణా-

---

1. రాఘవపాండవీయము 1ఆశ్వా 59 ప

లు పేర్కొన్నారు. అంతేగాక ఈ పద్యభావానికి పోలిక గల సంస్కృత రాఘవపాండవీయ శ్లోకాన్ని పేర్కొన్నారు.

ఈ విధంగా కుమారోదయ వ్యాఖ్య సంపూర్ణమైనదిగా ద్వ్యర్థికావ్య అవగాహనాశక్తిని కలిగిస్తుంది. ఇట్టి ఈ వ్యాఖ్య పూర్తి ప్రబంధానికి ఉంటే బాగుండేది.

## 5. 2. హరిశ్చంద్ర నలోపాఖ్యాన వ్యాఖ్య:

తెలుగు సాహిత్యంలో వసుచరిత్ర వంటి అపూర్వ శ్లేష కావ్యాన్ని సృష్టించి తెలుగు సాహిత్య వికాసానికి దోహదపడినవాడు రామరాజభూషణుడు. రామరాజభూషణుడు వ్రాసిన ద్వ్యర్థి కావ్యమే హరిశ్చంద్ర నలోపాఖ్యానము. ఇది 5 ఆశ్వాసాల కావ్యం. ద్వ్యర్థి (త్ర్యర్థి కావ్యాలలో ఇదే పెద్దది.

పింగళి సూరన రామాయణ భారత కథలను జోడించి రాఘవపాండవీయం వ్రాయగా రామరాజభూషణుడు హరిశ్చంద్ర నలుల కథలను జోడించి హరిశ్చంద్ర నలోపాఖ్యానాన్ని రచించాడు. రామాయణ భారత కథలకు ఉన్నట్లు పోలికలు ఈ హరిశ్చంద్ర నల కథలకు అంతగా లేవు. అయినా భట్టుమూర్తి తన అసాధారణ పాండిత్య ప్రతిభలతో అద్భుతమైన శ్లేష కూర్చాడు.

ఈ ప్రబంధానికి సుమారు 1600 ప్రాంతంలో చిత్రకవి అనంతయ్య ప్రకాశికా వ్యాఖ్య వ్రాశాడు ఈ వ్యాఖ్య తెలుగు వ్యాఖ్యాన సంప్రదాయంలో రెండవ వ్యాఖ్యగా ప్రఖ్యాతి గాంచింది. దీనిని వావిళ్ళ వారు 1930లో

ముద్రించారు. ఇందులో 424 పుటలు కావ్యం కాగా 170 పుటలు పీఠిక ఉంది. పీఠిక వఝల చినసీతారామస్వామిశాస్త్రి గారు వ్రాశారు. పీఠికలో హరిశ్చంద్ర నల కథల సామ్య భేదాలు; వాటిని భట్టుమూర్తి సమ్మిళితం చేసి రచిం-చిన విధానం; కావ్యాంశాలు మొదలైన అంశాలు పద్యసంఖ్య-లతో వివరించారు.

ఈ వ్యాఖ్యాన ప్రయోజనం; వ్యాఖ్యాత ఆశిం-చే ఫలం వ్యాఖ్యాన ఆశ్వాసాంత గద్యలో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యాంత గద్యను చూడండి.

"... చిత్రకవి పెద్దిరాజ తనూజ పురాంతనాధునా తన కఠిన ప్రబంధార్థ బోధన సమర్థమాన సాంభోజ సుధీ-జన విధాయమానంతయ నామధేయ విరచితంబైన ..."

అంటే హరిశ్చంద్రనలోపాఖ్యానం ద్వ్యర్థి కావ్యం కనుక; కఠిన ప్రబంధం కనుక సుబోధకం కావడానికి ఈ వ్యాఖ్య వ్రాయ-బడింది అని ఆశ్వాసాంత వ్యాఖ్య గద్య పరమార్థం.

ఈ వ్యాఖ్యలో మొదట హరిశ్చంద్రుని పర-మైన అర్థాలు; తర్వాత నలుని కథకు పరమైన అర్థాలు ఇవ్వబడ్డాయి. తాత్పర్యం పేర్కొనలేదు. ఈ వ్యాఖ్య అయి

విధానాన్ని తెలుసుకోవడానికి ఈ పద్యవ్యాఖ్యను గమనిద్దాం.

"తడయకాద్విజరాజు సంతతియు నిదుర
వోవఁగా నలిఁగి యున్నిద్ర భావ యుక్తి
నమరెనా పతిత త్రాణ సమయు మెలఁగి
భయద భల్లూకజంతు దుర్గాంత పదవి నంత"[1]

టీ. హరి: ఆద్విజరాజు సంతతియు = ఆ నక్షత్రకు, నిదుర వోవఁగా = నిద్రింపఁగా, అలిఁగి = అలికినవాఁడై, ఆపతి = ఆ హరిశ్చంద్రుఁడు, తత్త్రాణ సమయము, తత్ = వారియొక్క త్రా-ణ సమయము, ఇందు, ప్రథమాంతమైన పతి శబ్దము మీఁది తకారము, దకారముగాక యున్నది.

నల: ఆ ద్విజరాజసంతతి = ఆ చంద్రవంశముగలవాఁడు, నలుఁడనుట, నిదురపోవగా, అలిఁగి = భయపడి, ఉన్నిద్ర భావయుక్తిన్, ఉన్నిద్రభావమేలు కానుటయొక్క, యుక్తిన్ = యో-గముచేత, ఆ పతిత త్రాణసమయము. ఎఱిఁగి, ప్రయోగ-ము – "విముఖిత సమరాటోపాటు పంక్తిరథుఁడు" "గృహమేధి

1. హరిశ్చంద్రనలోపాఖ్యానము. 3ఆశ్వా. 43ప.

తదివ్యశేష మహిమము" వెలయు, నఖిల భువనములలోన వారణా
నగరి పరమ తల్లినా, దనర్చి (రాఘవపాండవీయము)"

ఈ విధంగా ఈ వ్యాఖ్యలో 'పతి' శబ్దంపై నున్న 'త' 'ద'కారంగా కాలేదని సూచించారు. ఇంకా రాఘవపాండవీయ ప్రయోగాన్ని ప్రామాణికంగా చూపారు. అలాగే శబ్దార్థాన్ని హరిశ్చంద్రునికథలో 'ఆశకిన వాడై' అనే పదాని కథార్థంలో 'భయపడి' అని పేర్కొన్నారు.

ఈ వ్యాఖ్య రాఘవపాండవీయ వ్యాఖ్యలంతగా శ్రేష్ఠమైనది కాదు. కాని, పఠితకు కావ్యభావాన్ని అందించగలదు.

## ౯: 3. లంకావిజయము:

పిండిప్రోలు లక్ష్మణకవి వ్రాసిన ఈ ద్వ్యర్థికావ్యానికి 'రావణదమ్మీయము' అనే పేరు కూడా ఉంది. ఈ కావ్యంలో రాఘవార్థాన్ని మాటుపెట్టుకొని రావణుని అట్టువల్లె కనబడుతుంది. ఈ కావ్యం నిర్బంధశ్లేషబంధురమైందిగా పీఠికలో చెప్పారు. ఇది రెండు ఆశ్వాసాల కావ్యం. ఈ కావ్యకథను గూర్చి దివాకర్ల వేంకటావధానిగారు ఈ విధంగా అన్నారు. "రావుధర్మరాయుడనే వెలమకులజుడీతని నేలకొంత అపహరింపగా ఇతడాగ్రహమున నతనిని రావణుని తోడను, శైలాపహరణ వృత్తాంతమును రామాయణకథ తోడను పోల్చి యీ ద్వ్యర్థికావ్యమును రచించెను."[1]

అపహరింపబడ్డ భూములను బ్రౌనుదొర సహాయంతో తిరిగి పొందాడని కొత్తపల్లి వీరభద్రరావుగారు పేర్కొన్నారు.[2]

ఈ కారణం చేతనే ఈ కావ్యంలో రాఘవపరంగాను

---

1. దివాకర్ల వేంకటావధాని: ఆంధ్రవాఙ్మయచరిత్ర. పుట.86.
2. కొత్తపల్లి వీరభద్రరావు: సి.పి.బ్రౌన్.

లక్ష్మణకవి పరంగాను శ్లేష సాగింది. కావ్యంలో అక్కడక్కడ వ్యాకరణదోషాలు కూడా ఉన్నాయి. ఈ కావ్యాన్ని 1797లో వ్రాసి ఉం-టాడని చారిత్రకుల అంచనా.

ఈ కావ్యాన్ని 1915 లో 344 పుటలతో వావి-ళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ వారు ముద్రించారు. వ్యాఖ్యా-త పేరు ఇవ్వలేదు. ఈ కావ్యం ఇదివరలో 1877లో తప్పులతో కాకినాడలో ముద్రింపబడింది. అప్పటి వ్యాఖ్యను కూడా కొంత సవరించి ముద్రించినట్లు ప్రకాశకులు పేర్కొ-న్నారు.

ఈ వ్యాఖ్యలో మొదట రాఘవార్థం ; తర్వాత లక్ష్మణకవి పరమైన అర్థం ఇవ్వబడింది. కొన్ని ప్రమాణాలు తాత్పర్యం ఇవ్వబడ్డాయి.

రాముడు శివధనుర్భంగం చేశాక పరశురా-ముడు రాముని వద్దకు వచ్చి మాట్లాడిన మాటలు గల ఈ పద్య వ్యాఖ్య గమనించండి.

"సత్త్వ శక్తిదాత సర్వజ్ఞ ధర్మదా
రామ సుకృతి దివ్య ధామ ముఖ్య

కరుఁడటంచు విన్నకతన వచ్చితి మొగి

వినుఁ గనంగ రభస వినుమదింప[1]

రాఘు. 'సర్వజ్ఞ ధర్మ్ముఁడా = శివధనుస్సు గలవాఁడా 'దాతంది తం' అమరము.

లక్ష్మణ: సర్వజ్ఞ ధర్మ్ముఁడు = సర్వముం దెలిసిన స్వభావము గల వాఁడు, "ధర్మాః పుణ్యాయమన్యాయ స్వభావాచారసోమపాః" అమరము."

ఈ విధంగా వ్యాఖ్యలో కోశప్రమాణాలు చూప-బడ్డాయి. ఈ కావ్యం రసవంతమైన కవిత్వం కలది కాకపోవడం చేత, కావ్యవస్తువు గొప్పదిగా కాకపోవడం చేతను అంతగా ప్రసిద్ధి పొందలేదు.

---

1. లంకావిజయము. 1ఆశ్వా. 123ప.

## 5.4. యాదవరాఘవపాండవీయవ్యాఖ్య:

ఇది త్ర్యర్థి ప్రబంధం. లక్ష్మీనారాయణశాస్త్రి రచించిన ఈ కావ్యం 1964లో పరిపల్లి విశ్వనాథశాస్త్రిగారి ఆనందజ్యోత్స్న టీకతో ముద్రింపబడింది. ఈ ప్రబంధం 4 ఆశ్వాసాలలో ఉంది. 240 పద్యాలతో ఉంది. ఈ త్ర్యర్థి కావ్య వ్యాఖ్యలో యాదవ, పాండవ, రాఘవ కావ్యార్థాలు ఇవ్వబడ్డాయి. అవసరమైన చోట పదవిభాగం చేసి అర్థాలు ఇచ్చారు. కొన్ని సులభమైన పద్యాలకు కేవలం యాదవార్థం ఇచ్చి మిగిలిన పాండవ, రాఘవ అర్థాలు ఇవ్వలేదు. తాత్పర్యం అన్ని పద్యాలకు లేదు. వ్యాకరణాది అంశాలకు ప్రాధాన్యం ఇవ్వలేదు.

ఈ క్రింది పద్యం యాదవార్థంలో దేవకి దుఃఖాన్ని, ఆక్రందనను విన్న ఉగ్రసేనుని; పాండవార్థంలో మృగరూపంలో ఉన్న ముని దంపతుల విలాపాన్ని, ఆక్రందనను విన్న పాండురాజును, రాఘవార్థంలో శ్రావణుని దుఃఖాన్ని, ఆక్రందనను విన్న దశరథుని వర్ణించేది. ఈ పద్యవ్యాఖ్య గమనించండి.

" సాయకహతి, దెగి యటా

తోయమునగ బ్రభావిలాప మాలించి మనం

బాయెడ భగ్నవఁ గలఁగఁగఁ

బాయని శౌర్యశ్రీ గలుగు పార్థివుఁడలరెన్.[1]

యాదవ: పాయక హాళిన్ + తెగి = కంసుని హింసకు పా-
ల్పడి దేవకి, హాహాహాయనఁగ - తండ్రి వెలుగెత్తి
పిలిచి దుఃఖించ, ప్రజా విలాపము ఆలించి కూతుకు-
య్యాలించి, మనంబు + ఆయెడ + భగ్నవ + కలఁగఁగ - హృద-
యము ముండగా, పాయని + శౌర్యశ్రీ + కలుగు + పార్థి-
వుడు + అలరెన్ - శౌరియను కీర్తి గాంచిన ఉగ్రసేనుం-
డు అలరెన్ - అడరెన్ (దిద్దుబాటు) ఆర్తుఁడై పోటు
పడెను.

పాండవ: మృగరూపములు విడిచి స్వరూపము లందిన
మునిదంపతులు దెబ్బతిని విలపించ పాండురాజు
వారల విలాపమాలించి దీనుఁడయి యడలేగెను.

రాఘవ: దశరథుడు మునుల విలాపమాలించి మనసు
కలఁగ నా శ్రవణుడు పడి యున్న ప్రదేశమున కేగెను.

---

1. యాదవరాఘవపాండవీయము. ౨ఆశ్వా.13ప.

ఈ విధంగా వ్యాఖ్యలో యాదవార్థంలో శబ్దార్థాలు, పదవిభాగం మొదలైనవి గాయించి, పాండవ, రాఘవార్థాలల్లో తాత్పర్యం పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలో ఈ విధానం ఎక్కువగా కనబడుతుంది. వ్యాఖ్య అంత శ్రేష్ఠమైంది కాకపోయినా పాఠకుడికి కావ్యకథా పరిజ్ఞానాన్ని కొంత వరకు అందించగలదు.

## 5. సారంగధరీయవ్యాఖ్య :

పోకూరి కాశీపత్యావధానులు రచించిన ఈ కావ్యం త్ర్యర్థికావ్యం. దీనిలో శివపార్వతుల కల్యాణం, తారాశశాంకం, సారంగధర కథ లనే మూడు కథలు చెప్పబడ్డాయి. ఇది నాలుగు ఆశ్వాసాల ప్రబంధం. దీన్ని వ్యాఖ్యాన సహితంగా 1990 మేలో తెలుగువిశ్వవిద్యాలయం 467 పుటలతో ముద్రించింది. వ్యాఖ్య సంపూర్ణమైంది కాదు. కేవలం కఠిన మనిపించే పద్యాలకు, కఠినపదాలకు టీక ఇవ్వబడింది. కొన్ని పద్యాలకు శివకథలో మాత్రమే శబ్దార్థాలు ఇచ్చి మిగిలిన రెండుకథలపరంగా ఏమీ వ్రాయలేదు. కొన్ని పద్యాలకు "టీక సుగమము" అన్నారు. కథలోని మార్పు, సామ్యాలు మొదలైన కావ్య విశేషాలు వ్రాయలేదు. శబ్దార్థ నిర్ణయంలో కోశప్రమాణాదులు ఇవ్వలేదు. తాత్పర్యం వ్రాయలేదు. వ్యాఖ్యాత పేరు చెప్పలేదు.

ఈ వ్యాఖ్య విధానాన్ని తెలియడానికి ఒక ఉదాహరణం.

" వినవె యతి సుందరాంగ మా వెలది యూను,
గాంచి కల్యాణ మందుగా పెంచి విభుని
దర్శనము లేక వ్యాకులతను వహించె
వనిన విని మతి రేవికి యుల్లనియె నతడు.[1]

టీక: శివకథలో. యతి సుందరాంగ = ఋషి వంటి, మనోహర మైన శరీరము గలవాడా, ఈమెగాంచి : కల్యాణమందుగా పెంచి, శంకరుని బడసి పెండ్లియాడగా, తలంచినదియై, విభుని దర్శనము లేక = శంకరుని గమగాన లేకయునియును,

చంద్ర సారంగధర కథలో. అతి సుందరాంగ = మిక్కిలి మనోజ్ఞమైన శరీరము గలవాడా, భర్తమగమగాని శుభముల నొందగా, తలంచినదై, వాడుని పొందుకువ కానరాక, అనియు నర్థము. ఉత్తమన్న విషయము సుగమము."

ఈ విధంగా వ్యాఖ్యలో శివార్థంలో టీక ఇచ్చి; సారంగధర, చంద్రాక్షలా అవసరము కున్నంత వరకే

1. యాదవరాఘవపాండవీయము : 3ఆశ్వా. 113ప.

అర్థాలు ఇచ్చారు. స్పష్టంగా పద్య పదార్థాలు, తాత్ప-
ర్యం వేరుగా లేదు.

# ఆరవ అధ్యాయం

# గర్భకవిత్వకావ్య వ్యాఖ్య

## 1. నిర్వాచన భారతగర్భరామాయణ వ్యాఖ్య:

ప్రతిభాపాటవాలు, పాండిత్య ప్రకర్షను ప్రదర్శించి పండితులను మెప్పించాలనే ప్రయత్నాలు శ్లేష ద్వ్యర్థి త్ర్యర్థి కావ్యాలు వెలశాయి. అదే విధంగా నిర్వాచన, నిరోష్ఠ్య కావ్యాలు వచ్చాయి. అట్టి వాటిలో ఒకటి రావిపాటి లక్ష్మీనారాయణ వ్రాసిన నిర్వచన భారతగర్భ రామాయణము.

రామాయణార్థం ముందుగాను, ఆ తర్వాత భారతం దాని గర్భ భాగంగాను నడచిన కావ్యం ఇది. దీన్ని 1933లో మొదటిసారిగా వేంకటేశ్వర ముద్రాక్షరశాలలో 66 పుటలలో ముద్రించారు. వ్యాఖ్యాత పేరు లేదు. ఇది ఏకాశ్వాస కావ్యం. వ్యాఖ్యలో ఎక్కువగా కఠినపదాలకే అర్థాలు ఇచ్చారు. కాని, ఈ కావ్య విశిష్టతను గుర్తించి ముద్రించిన విధానం శ్లాఘనీయం. పద్యంలోంచి మరోపద్యాన్ని సూచించడం వల్ల పఠితకు ఈ కావ్యవిధానం, కావ్యాన్ని చదవవలసిన విధానం అవగతం కాగలదు. ఉదాహరణగా ఒక పద్యాన్ని చూడండి.

" రా॰ చతుర్విధ కందము:

నీతిగ దివిజ వితానము
భాతిన్ ఘన కేసరి శిశు వర్గ బనఁగా గణం?
భూత కరుణాత్ముల నియెడు
ఖ్యాతిన్ జననాథ సుత నికాయము దనరెన్.

భారత కందము:

ఘన కేసరి శిశు వర్గం
బనఁగా భూత కరుణాత్ముల నియెడు ఖ్యాతిన్
జననాథ సుత నికాయము
దనరెన్ నీతిగ దివిజ వితానము భాతిన్![1]

'భూత కరుణాత్ముల నియెడు' నుండియు 'జననాథ సుతనికాయము' నుండియు జరిపినను కందపద్యములు వచ్చును లేక సుగమము."

ఈ విధంగా పద్యంలోని శబ్దార్థాలు ఇవ్వక, ఒకే పద్యం రామాయణ, భారతార్థాలకు ఏ విధంగా వర్తిస్తుందో పేర్కొన్నారు.

---

1. నిర్వచన భారత గర్భ రామాయణము - ౨౮ పద్యం.

రామాయణం. చంపకమాల

"మనములు నెమ్మిచుక్ (మిగుల మాన్య చరిత్రులు మేటి మత్స్య)లౌ
చననది, గో, తికా, (పురము సద్రుచి, జైరి మొదమంది)తా
మునయుముగా మదిక్ (మఱువ, బాక హితంబును మాఱు
రూప్యలం)
తను, బడి వంత, జాలు ధృతి, దాత్మ ధరించిరి లగ్గమించు(గక్![1]

భారత గీతము :

మిగుల మాన్య చరిత్రులు మేటి మత్స్య
పురము సద్రుచి, జైరి మొదమంది
మఱువ, బాక హితంబును మాఱురూప్య
లధృతి, దాత్మ ధరించిరి లగ్గమించ

టీ. రా. కోతికాపురము = బుష్యమూకాద్రి. మాఱురూప్యలంతను, బడివంతన్ - అంతట 'దుఃఖముచే కళావిహీనులై. లగ్గ = శ్రేయము, మత్స్యలాంచన నది - శబరి మాటలు. వంత = దుఃఖము"

ఈ పద్య ప్రాప్తిలో భారతార్థంలో శబ్దా

---

1. నిర్వచన భారత గర్భ రామాయణము 75ప.

లు ఇవ్వాలేదు. బహుశః ఇవ్వనవసరం లేదని భావించి ఉంటారు. పద్యాలు ఈ విధంగా ఒక దానికి మరో పద్యాన్ని ఇవ్వడమే ఈ వ్యాఖ్య ప్రత్యేకత.

# ఉపసంహారం

వ్యావహారికాంధ్రభాష ఇతర భాషల
ప్రభావంచేత క్రమక్రమంగా అనేక పరిణామాలకు గురిఅవుతుంది
ఈ కారణంచేత ప్రాచీనాంధ్రసాహిత్యం అనేకమందికి అర్థం కాకుండ
పోతుంది. ఈ నేపథ్యంలో వ్యాఖ్యాన ప్రక్రియ ఉద్భవించింది.
తెలుగులో వ్యాఖ్యాన ప్రక్రియకు సంస్కృతవ్యాఖ్యాన ప్రక్రియ
ఆదర్శమైంది.

తెలుగులో వ్యాఖ్యానప్రక్రియ ప్రాచీనకాలం నుండే
ఉండి ఉంటుంది. కాని మనకులభిస్తున్న వ్యాఖ్యల్లో పెదరాముని
రాఘవపాండవీయానికి వ్రాసిన వ్యాఖ్య మొదటి తెలుగు
వ్యాఖ్యగా చారిత్రక పరిశోధకులు గుర్తించారు. రాఘవ
పాండవీయ వ్యాఖ్య మొదలు ఆధునిక సాహిత్యవ్యాఖ్యలన్నీ
సంస్కృత కావ్య వ్యాఖ్యాత అయిన మల్లినాథసూరి వ్యాఖ్యలను
అనుసరించినవే.

ఈ విధంగా వెలువడిన తెలుగు వ్యాఖ్యల్లో
ప్రామాణిక వ్యాఖ్యలు అనేకం. ఇవి పాఠకునికి సాహిత్య
అవగాహనను కల్గిస్తున్నాయి. ప్రామాణిక వ్యాఖ్యాతలుగా
పెదరామన, పోమన, వేదంవేంకటరాయశాస్త్రి, వావిళ్ల
రామస్వామి శాస్త్రులు, బులుసు వేంకటరమణయ్య :

తాపీధర్మారావు మొదలైనవారు ప్రముఖులుగా పేరు పొందారు.

గ్రంథపరిష్కార విషయంలోను, కావ్యపరమార్థ విషయంలోను కలిగే విభేదాల కారణంగా వ్యాఖ్యలకు ఉపవ్యాఖ్యలు, ఒకే గ్రంథానికి అనేక వ్యాఖ్యలు వ్రాయబడ్డాయి. ఈ విధంగా వ్రాయబడ్డ వ్యాఖ్యల్లో ఆముక్తమాల్యదకు సంజీవనీవ్యాఖ్య; విజయవిలాసానికి హృదయోల్లాసవ్యాఖ్య, సారంగధరచరిత్రకు శీలకాశీ వ్యాఖ్య, బులుసువెంకటరమణయ్యవ్యాఖ్య మొదలైనవి ముఖ్యమైనవి.

ఇలా మొత్తంమీద ఒక కావ్యానికి ఉండే అనేక వ్యాఖ్యలని పరిశీలించిన పరిశోధనలో కావ్యానికున్న నిగ్గు తేలుతుంది. అంతే కాక కావ్యంలోని సర్వమర్మాలూ తెలిసి కవిహృదయం అవగతమవుతుంది. కవికున్న విశేషప్రతిభని పాఠకునికి తెల్పి చూపి పెట్టాతుంది.

ఇంతటి వ్యాలని వెలయించడానికి వ్యాఖ్యాతకున్న పాండిత్యం తెలియడం కూడా గమనించదగిన అంశమే.

ఏ వ్యాఖ్య ఏ కోణంలో నుంచి చేయబడింది, ఏ వ్యాఖ్య ఏ మాత్రపు సమగ్రతని సంతరించుకున్నది, ఏ వ్యాఖ్య ఎంత ఎత్తుకి మాత్రమే వెళ్ళగలిగింది అనేదానికి సహృదయులే ప్రమాణం.

## అనుబంధము

# 1. పరిశోధనకు ఉపయోగించిన వ్యాఖ్యాన గ్రంథసూచి

1. ఆంధ్రమహాభాగవతము:

1. ఆదినారాయణయ్య, బొగ్గుల : 1909. గజేంద్రమోక్షము. మద్రాసు: వేమూరు వేంకటకృష్ణమ సెట్టి అండ్ సన్స్. ఆనంద ముద్రాక్షరశాల.

2. ఆదినారాయణయ్య, బొగ్గుల : 1924. రుక్మిణీకల్యాణము. మద్రాసు: ఎ.కణ్ణాసెట్టి అండ్ కంపెనీ, చైనాబజార్.

3. నాగేశ్వరశాస్త్రులు, పాలపర్తి: 1887. చెన్నపురి: సుమనోల్లాసిని ముద్రాక్షరశాల.

4. వేంకటకృష్ణశర్మ, చెన్నుభట్ల : 1948. రుక్మిణీకల్యాణము.

5. వేంకటరమణయ్య, బులుసు : 1962. హైదరాబాదు: రవీంద్రపబ్లిషింగ్ హౌస్.

6. వేంకటసుబ్రహ్మణ్యశర్మ, జనమంచి : 1949. గజేంద్రమోక్షము. కడప: రాయల్ అండ్ కో పబ్లిషర్స్ అండ్ బుక్ సెల్లర్స్.

7. సుందరరామయ్య, కొత్తపల్లి : 1933. రుక్మిణీకల్యాణము. ఏలూరు: వేంకటరామా అండ్ కో.

8. హరిసర్వోత్తమరావు, గాడిచర్ల : 1972. జులై. శ్రీరామచరిత్రము. విజయవాడ: సర్వోదయప్రెస్.

9. వ్యాఖ్యాత పేరు లేదు : 1925. గజేంద్రమోక్షము.
ఏలూరు: రామా అండ్ కో.

10. వ్యాఖ్యాత పేరు లేదు : 1923. గజేంద్రమోక్షము.
చైనాబజార్ రోడ్. మద్రాసు: ఎకణ్ణాన్ సెట్టి అండ్ కంపెనీ.

11. వ్యాఖ్యాత పేరు లేదు : 1913. గజేంద్రమోక్షము.
మద్రాసు : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

12. వ్యాఖ్యాత పేరు లేదు: 1923. రుక్మిణీ కల్యాణము.
మద్రాసు: ఆర్. వేంకటేశ్వర అండ్ కంపెనీ.

13. వ్యాఖ్యాత పేరు లేదు: 1923. రుక్మిణీ కల్యాణము
బెజవాడ : మారుతీరాం అండ్ కో అండ్ సుందరరాం అండ్ కో.

14. వ్యాఖ్యాత పేరు లేదు : 1926. ధ్రువోపాఖ్యానము.
చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

15. వ్యాఖ్యాత పేరు లేదు: 1929. ప్రహ్లాదచరిత్ర.
తెనాలి: రామకృష్ణా ప్రింటింగ్ వర్క్స్.

16. వ్యాఖ్యాత పేరు లేదు : 1930. వామనచరిత్ర.
రాజమహేంద్రవరము: ఆర్యపుస్తకాలయము.

17. వ్యాఖ్యాత పేరు లేదు : 1966. కుచేలోపాఖ్యానము. చెన్నపురి : వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

18. వ్యాఖ్యాత పేరు లేదు : 1920 గద్యప్రభూత కుచేలోపాఖ్యానము. చెన్నపురి : వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

ఆంధ్ర మహాభారతము :

19. నీలకంఠశాస్త్రి, ఓరుగంటి : 1977. తిక్కయజ్వ హరిహరనాథ తత్త్వము. గుంటూరు-6 : శాంతివత్రి శ్రమము.

20. ప్రజ్ఞాచార్యులు, పళ్ళెపూర్ణ : 1972. ఆది పర్వం 4ఆశ్వా. గుంటూరు : చతుర్వేదుల పార్థసారథి(ప్రకా) భారతగ్రంథమాల.

21. ప్రజ్ఞాచార్యులు, పళ్ళెపూర్ణ : 1972. ఆదిపర్వం 5ఆశ్వా-8వఆశ్వా. గుంటూరు : చతుర్వేదుల పార్థసారథి(ప్రకా) భారతగ్రంథమాల.

22. ప్రజ్ఞాచార్యులు, పళ్ళెపూర్ణ : 1972. సభాపర్వం 1,2 ఆశ్వా. గుంటూరు : చతుర్వేదుల పార్థసారథి (ప్రకా) భారతగ్రంథమాల.

23. ప్రజ్ఞాచార్యులు, పళ్లెపూర్ణ : 1972. అరణ్యపర్వం 1,2 ఆశ్వా. గుంటూరు: చతుర్వేదులపార్థసారథి (ప్రకా). భారతగ్రంథమాల.

24. ప్రజ్ఞాచార్యులు, పళ్లెపూర్ణ : 1972. అరణ్యపర్వం 3,4 ఆశ్వా. గుంటూరు : చతుర్వేదుల పార్థసారథి (ప్రకా). భారతగ్రంథమాల.

25. ప్రజ్ఞాచార్యులు, పళ్లెపూర్ణ : 1973. అరణ్యపర్వం 5 నుండి 7వ ఆశ్వా. గుంటూరు : చతుర్వేదుల పార్థసారథి (ప్రకా). భారతగ్రంథమాల.

26. పళ్లెపూర్ణ ప్రజ్ఞాచార్యులు : 1972. విరాటపర్వం 1,2 ఆశ్వా. గుంటూరు : చతుర్వేదుల పార్థసారథి (ప్రకా). భారతగ్రంథమాల.

27. ప్రజ్ఞాచార్యులు, పళ్లెపూర్ణ : 1972. విరాటపర్వం 3 నుండి 5వ ఆశ్వా. గుంటూరు : చతుర్వేదుల పార్థసారథి(ప్రకా). భారతగ్రంథమాల.

28. పార్థసారథి, వేలటూరి : 1927. విరాట ద్రోణ
చెన్నపురి : గోపాలముద్రణాలయము.

29. పార్థసారథి, వేలటూరి : 1925. ఆనుశాసనిక పర్వం. చెన్నపురి : గోపాల్ ముద్రణాలయము.

30. వేంకటరంగాచార్యులు, ఉత్పల : 1968 ఆది, సభా పర్వాలు. హైదరాబాదు : రవీంద్ర పబ్లిషర్స్

31. వేంకటరంగాచార్యులు, ఉత్పల : భీష్మ ద్రోణ పర్వాలు. హైదరాబాదు : రవీంద్ర పబ్లిషర్స్.

32. శివరామకృష్ణమూర్తి, తూమాటూరి : విరాటపర్వం 2 భాగం. తెనాలి : ఆంధ్రగ్రంథమండలి.

33. శివరామకృష్ణమూర్తి, తూమాటూరి : అనుశాసనిక పర్వం. తెనాలి : ఆంధ్రగ్రంథమండలి.

34. శివరామకృష్ణమూర్తి, తూమాటూరి : శాంతిపర్వం తెనాలి : ఆంధ్రగ్రంథమండలి.

35. సీతారామమూర్తి, కోగంటి : 1973. ఉద్యోగ పర్వం 1, 2 ఆశ్వా. గుంటూరు : చతుర్వేదుల పార్థసారథి (ప్రకా). భారతగ్రంథమాల.

36. సీతారామమూర్తి, కోగంటి : 1974. ఉద్యోగ పర్వం. 3, 4 ఆశ్వా. గుంటూరు : చతుర్వేదుల పార్థసారథి (ప్రకా). భారతగ్రంథమాల.

37. సీతారామమూర్తి, కోగంటి : 1974 భీష్మపర్వం
గుంటూరు : చతుర్వేదుల పార్థసారథి(ప్రకా).
భారతగ్రంథమాల.

38. సీతారామమూర్తి, కోగంటి : 1975. ద్రోణపర్వం
గుంటూరు : చతుర్వేదుల పార్థసారథి (ప్రకా). భారత
గ్రంథమాల.

39. సుందరరామమూర్తి, చదలవాడ ; సూర్యనారాయణ
శాస్త్రి, దండిగుంట : 1915.

40. సుబ్బరామశాస్త్రి, చివుకుల : శాంతిపర్వం. తెనాలి:
ఆంధ్రగ్రంథమండలి.

41. సుబ్బరామశాస్త్రి, చివుకుల : శాంతిపర్వం 3,4 ఆశ్వా.
తెనాలి: ఆంధ్రగ్రంథమండలి.

42. పదుగురువ్యాఖ్యాతలు : 1983. ప్రసన్నకథావిపంచి.
హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.

43. వ్యాఖ్యాత పేరు లేదు: 1924. సావిత్ర్యుపాఖ్యానము.
మచిలీపట్నం: శారదాముద్రాక్షరశాల.

44. వ్యాఖ్యాత పేరు లేదు: 1927. నలోపాఖ్యానము.
ఏలూరు: రామా అండ్ కో.

45. వ్యాఖ్యాతలపేరు లేదు : 1967. నలోపాఖ్యానము.
చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.
46. వ్యాఖ్యాతపేరు లేదు : 1961. విదురనీతి. చెన్నపురి:
వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

3. ఆంధ్రవాల్మీకి రామాయణము :

47. సుబ్బారావు, వావిలకొలను : అంగలకుదురు:
కోదండరామసేవకధర్మ సమాజము. దాసరిపేట.

4. ఆముక్తమాల్యద :

48. రామస్వామిశాస్త్రులు, వావిళ్ల : 1969. చెన్నపురి:
వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.
49. వేంకటరాయశాస్త్రి, వేదము : 1964. మదరాసు:
వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్.

5. ఉత్తరహరివంశము :

50. జయరామశాస్త్రి, చదలువాడ : 1994. 1భాగం.
హైదరాబాదు: తెలుగుగోష్ఠి. రామనగర్.
51. జయరామశాస్త్రి, చదలువాడ : 1996. 2భాగం.
హైదరాబాదు: తెలుగుగోష్ఠి. రామనగర్.

52. వేంకటరావు, నిడదవోలు: 1972. హైదరాబాదు: విజయభాస్కర పబ్లిషర్స్.

53. సుబ్రహ్మణ్యశాస్త్రి, పోతుకుచ్చి: 1987. తెనాలి: మోటుపల్లివారి వీధి.

6. కళాపూర్ణోదయము:

54. విజయరామశాస్త్రి, చదలువాడ: 1965. చెన్నపురి: వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

55. సూర్యనారాయణశాస్త్రి, మల్లాది: 1957. రాజమహేంద్రవరము: అద్దేపల్లి అండ్ కో, సరస్వతీ పవర్ ప్రెస్.

7. కాశీఖండము:

56. శరభేశ్వరశర్మ, మల్లంపల్లి: 1992(1భా). హైదరాబాదు: తెలుగువిశ్వవిద్యాలయం. వ్యాఖ్యాస్రవంతి.

57. శరభేశ్వరశర్మ, మల్లంపల్లి: 1993(2భా). హైదరాబాదు: తెలుగువిశ్వవిద్యాలయం. వ్యాఖ్యాస్రవంతి.

8. కుమారసంభవము:

58. మృత్యుంజయరావు, జొన్నలగడ్డ: 1994. హైదరాబాదు: తెలుగువిశ్వవిద్యాలయం, వ్యాఖ్యాస్రవంతి.

59. రామకృష్ణకవి, మానవల్లి :

60. వేంకటరమణయ్య, నేలటూరి : 1978. హైదరాబాదు : ఆంధ్రసాహిత్య అకాడమి.

61. వేంకటరమణయ్య, బులుసు : 1972. చెన్నపురి : వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

9. కుమారాభ్యుదయము :

62. వెంకటసుబ్బయ్య, లంకపల్లి : 1976. ఒంగలేటుదురు : కోదండరామసేవక ధర్మసమాజము. దాసకుటీర.

10. చంద్రికాపరిణయము :

63. మల్లయ్యశాస్త్రి, పురాణపండ : 1912. పిఠాపురం శ్రీవిద్వజ్జన మనోరంజనీ ముద్రాక్షరశాల.

11. దాశరథీచరిత్ర :

64. సీతారాముడు, అబ్బరాజు : 1927. బెజవాడ : ఆంధ్రగ్రంథాలయ ముద్రాయము.

12. నిరంకుశోపాఖ్యానము :

65. సుబ్రహ్మణ్యకవి, పన్నాల : 1951. పత్తెనపల్లి : ఆంధ్రశిల్పకళాపరిషత్తు.

13. నిర్వచనభారతగర్భ రామాయణము:

66. వ్యాఖ్యాతపేరులేదు : 1933. గుంటూరు : వేంకటే శ్వర ముద్రాక్షరశాల.

14. పారిజాతాపహరణము :

67. కుప్పుస్వామయ్య, వాగప్పుడి : 1929. చెన్నపురి: ఆంధ్రపత్రికా ముద్రాక్షరశాల.

68. రామమూర్తి, దూసి : 1968. చెన్నపురి : వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్.

15. పాండురంగమాహాత్మ్యము:

69. రామకృష్ణారావు, వంతరాం : 1965(1భా). పాలకొల్లు: వం.బాల్యమ్మ, వీరభద్రప్రింటింగ్ ప్రెస్.

70. రామకృష్ణారావు, వంతరాం : 1986(2భాగం). పాలకొల్లు: వం. బాల్యమ్మ, వీరభద్రప్రింటింగ్ ప్రెస్.

71. వేంకటరమణయ్య, బులుసు : 1968. చెన్నపురి: వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

72. వ్యాఖ్యాత పేరులేదు: 1922. మదరాసు: దిహ డ్జైన అండ్ కో, జీమెవె ప్రెస్.

16. ప్రద్యుమ్నచరిత్ర :

73. చెన్నారెడ్డి, జీరెడ్డి: 1974. తిరుపతి: వేంకటేశ్వర విశ్వవిద్యాలయం. ప్రాచ్యపరిశోధనాలయం

17. ప్రభావతీప్రద్యుమ్నము :

74. మల్లయ్యశాస్త్రి, పురాణపండ: 1951. మద్రాసు: గార్డెన్ ప్రెస్ 770. ట్రిప్లికేన్ హైరోడ్.

75. సూర్యనారాయణశాస్త్రి, వెంపరాల: 1964. విజయవాడ: వేంకటరామాగ్రంథమాల.

18. భద్రాపరిణయము :

76. మల్లయ్యశాస్త్రి, పురాణపండ: 1912. పిఠాపురం శ్రీవిద్వజ్జన మనోరంజనీ ముద్రాక్షరశాల.

19. మనుచరిత్ర :

77. అనంతాచార్యులు, కామందూరు: 1936. మద్రాసు ఆర్. వేంకటేశ్వర అండ్ కంపెనీ.

78. అప్పయ్య, ఝాలూరి: 1851. మద్రాసు: భువనగిరి చిన్న రంగయ్యసెట్టి వారి ముద్రాక్షరశాల.

79. రామగోపాలకృష్ణమూర్తి, కంభంపాటి: 1960. విజయవాడ: కల్యాణి గ్రంథమండలి.

80. ఉత్తరవ్యాఖ్యానాలను క్రోడీకరించినది : చెన్నపురి: వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

81. విలక్షణులచే రచింపబడినది : 1863. చెన్నపురి: వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

82. వ్యాఖ్యాతపేరు లేదు: 1919. చెన్నపురి : ఆనంద ముద్రాక్షరశాల.

20. యాదవరాఘవపాండవీయము:

83. విశ్వనాథశాస్త్రి,పరిపెల్లి : 1964. హైదరాబాదు: పరిపెల్లి విశ్వనాథశాస్త్రి.

21. రాఘవపాండవీయము :

84. నరసింహపంతులు,బి.ఎ : మద్రాసు : ఆర్. వేంకటేశ్వర్ అండ్ కో.

85. పెదరామన,ముద్దరాజు : 1873. మద్రాసు: కలపపార్థసారథినాయని స్వకీయ విద్యాన్నదతరంగిణి ముద్రాక్షరశాల.

86. భాస్కరాచార్యులు,ఈ : 1932. మద్రాసు: ఆర్. వేంకటేశ్వర అండ్ కంపెనీ, ఆనందరెడ్.

87. వ్యాఖ్యాత పేరు లేదు: తిరుపతి: విజయసార్థి ప్రచురణాలు.

22. లంకావిజయము:

88. వ్యాఖ్యాత పేరు లేదు: 1915. చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

23. వసుచరిత్ర :

89. సోమకవి : 1915. చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

90. పూర్వకవికృత వ్యాఖ్య : 1894. చెన్నపట్టణము: నడిమెళ్ల వేంకటవరదాచార్యులవారి వాక్సతీనిలయముద్రాక్షరశాల.

91. పూర్వవ్యాఖ్యానాల నుద్ధరించి : 1920. మద్రాసు: ఆర్. వెంకటేశ్వర అండ్ కంపెనీ. ఆనందముద్రాలయము

92. వ్యాఖ్యాత పేరు లేదు: 1938. రాజమండ్రి: సత్యనారాయణా బుక్ డిపో. సత్యానందప్రెస్.

24. విజయవిలాసము:

93. ధర్మారావు, తాపీ : 1968. హైదరాబాదు. విశిష్టరచనలు. చికిడపల్లి.

94. వేంకటరమణయ్య, బులుసు : 1952. చెన్నపురి: వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్.

95. వెంకటరాయశాస్త్రి, వేదము : 1948. చెన్నపురి: వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్. లింగచెట్టి వీధి.

25. విష్ణుపురాణము :

96. వ్యాఖ్యాత పేరులేదు : 1955. చెన్నపురి : వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

26. శివరాత్రిమాహాత్మ్యము :

97. మృత్యుంజయ రావు, జొన్నలగడ్డ : 1995. హైదరాబాదు: వ్యాఖ్యాస్రవంతి. తెలుగు విశ్వవిద్యాలయం.

27. శృంగారనైషధము :

98. వేంకటరాయశాస్త్రి, వేదము : 1961. మద్రాసు: వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్.

28. శృంగారశాకుంతలము :

99. వ్యాఖ్యాత పేరులేదు : 1955. చెన్నపురి : వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

29. శ్రీకాళహస్తి మాహాత్మ్యము :

100. వెంపయ్యశాస్త్రి, చిలుకూరి : 1967. హైదరాబాదు:

వేంకటరామా అండ్ కో.

101. వేంకటరమణయ్య, బులుసు: 1966. చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

30. సారంగధరచరిత్రము:

102. పిచ్చయ్యశాస్త్రి, బెపాల: 1942. తెనాలి. భారతీ ముద్రణాలయము.

103. వేంకటరాయశాస్త్రి, వేదము: చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

104. వ్యాఖ్యాతపేరు లేదు: 1959. చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

31. సారంగధరీయము:

105. వ్యాఖ్యాతపేరులేదు: 1990. మే. హైదరాబాదు: తెలుగువిశ్వవిద్యాలయము.

32. హరవిలాసము:

106. వేంకటరమణయ్య, బులుసు: 1958. చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

33. హరిశ్చంద్రనలోపాఖ్యానము:

107. అనంతయ్య, చిత్రకవి: 1930. చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

34. హరిశ్చంద్రోపాఖ్యానము:

108. సుబ్రహ్మణ్యం, జి.వి: 1977. హైదరాబాదు:
మాధవీ బుక్ సెంటర్, సుల్తాన్ బజార్.

# 2. పరిశోధనలో ఉపయోగించిన

# ఇతర గ్రంథసూచి

1. చిన్నయసూరి, పరవస్తు : బాలవ్యాకరణము

2. నారాయణరెడ్డి, సి : 1989. ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు. ప్రయోగములు, హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజ్ఞాన భవన్.

3. ప్రసాద్, ఏటుకూరి : 1989. తాపీధర్మారావు జీవితం రచనలు, హైదరాబాదు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ విజ్ఞాన భవన్.

4. భావనారాయణ, తోట : 22.4.94. 'వావిళ్ళ వైభవం మళ్ళీ చూడగలమా?' ఆంధ్రప్రభ, ఆదివారం.

5. మండేశ్వరరావు, వరలి : 1984. సాహిత్యం-విమర్శ, హైదరాబాదు:

6. రాజేశ్వరశర్మ, అమరేశం : 1973. ఆంధ్రవ్యాకరణ వికాసము (1 భా) కామారెడ్డి ప్రాచ్యవిద్యాపరిషత్తు.

7. రాజేశ్వరశర్మ, అమరేశం : 1986 మార్చి. శ్రీవేదము వేంకటరాయశాస్త్రి వ్యాఖ్యాన, నాటక సమాలోచనము, హైదరాబాదు: ఆంధ్రసారస్వత పరిషత్తు. తిలక్ రోడ్

8. రామదాసయ్యంగార్, వేలటూరి : 1970. సాహిత్యోపన్యాసాలు

'వేదము వేంకటరాయశాస్త్రులు వారి వ్యాఖ్యానములు'
హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.

9. రామానుజాచార్యులు, బృందావనం; శంకరరావు, గుమ్మా: 1977 మల్లినాథసూరి జీవితము-రచనలు, శ్రీను పబ్లికేషన్స్, తెలుగు అకాడమి.

10. రామారావు, ఎస్వీ: 1984. అన్వీక్షణం, సికిందరాబాదు: పసిడి ప్రచురణలు.

11. వీరభద్రయ్య, ముదిగొండ: 1990. విమర్శ మౌలికలక్షణాలు. హైదరాబాదు: తెలుగు అకాడమి.

12. వీరభద్రరావు, కొత్తపల్లి: 1988. సి.పి. బ్రౌన్. హైదరాబాదు: గాయత్రీ ఆర్ట్ ప్రింటర్స్.

13. వేంకటావధాని, దివాకర్ల: 1981. ఆంధ్రవాఙ్మయచరిత్రము. హైదరాబాదు: ఆంధ్ర సారస్వత పరిషత్తు, తిలక్ రోడ్.

14. శ్రీరామచంద్రుడు, పుల్లెల: 'సంస్కృత వ్యాఖ్యాన విమర్శ సంప్రదాయం', హైదరాబాదు: సంస్కృత భాషా ప్రచార సమితి. నాంపల్లి స్టేషన్ రోడ్డు.

15. శ్రీరామమూర్తి, కొర్లపాటి : 1992. తెలుగుసాహిత్య చరిత్ర.
విశాఖపట్టణము : రమణశ్రీ ప్రచురణలు.

16. సత్యనారాయణశాస్త్రి, మధునాపంతుల : 1973. ఆంధ్రరచయితలు(1భా). రాజమహేంద్రవరము: సరస్వతీ పవర్ ప్రెస్.

17. సీతారామాచార్యులు, బహుజనపల్లి : ప్రౌఢవ్యాకరణము.

18. సుబ్రహ్మణ్యం, జి.వి : 1991. సాహిత్యచరిత్రలో చర్చనీయాంశాలు. హైదరాబాదు: తెలుగు అకాడమి.

19. సుబ్రహ్మణ్యం, జి.వి : 1981. పారస్పాత్యవ్యాసములు(1 సంపు). (సంపా). 'విజయవిలాసవ్యాఖ్యాన విధానము' హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.

20. వ్యాఖ్యాతలు అనుసరించదగిన సామాన్యనియమాలు : తెలుగు విశ్వవిద్యాలయం. వ్యాఖ్యస్రవంతి.

21. శబ్దరత్నాకరము.

22. సమగ్ర ఆంధ్రవిజ్ఞాన కోశము 8 వ సంపుటము.

23. శ్రీనివాసరావు. ఎమ్: 1997. 'వసుచరిత్ర వ్యాఖ్యానాలు పరిశీలన' హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయానికి ఎం.ఫిల్ పట్టంకై సమర్పించిన సిద్ధాంతవ్యాసం. హైదరాబాదు.